మన తెలంగాణ/మంథని: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వ పథకాల్లో భాగస్వాములను చేస్తామని ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా, మంథని ప్రెస్‌క్లబ్ కార్యాలయాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వపరంగా తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గడిచిన పదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, అందువల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులందరికీ భాగస్వామ్యం కల్పిస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా పాత్రికేయులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పత్రికలు ప్రజలకు వారధిగా పనిచేయాలని హితవు పలికారు. ప్రజల సంక్షేమం ఈ ప్రాంత అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై పాత్రికేయులు తమ ఆలోచన విధానాన్ని వార్తల రూపంలో అందజేయాలని కోరారు. మంథని ప్రాంత జర్నలిస్టుల సమస్యల కోసం తాను రాజకీయాలకు వచ్చినప్పటి నుంచి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో వారి అభివృద్ధి కోసం అనేక విధాలుగా సహకరించానని అన్నారు. మంథనిలో ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి సిఎస్ఆర్ నిధులు మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. పాత్రికేయులకు ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాస్ పథకాల మంజూరు కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబును ప్రెస్‌క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఇటీవల టియుడబ్ల్యుజె జిల్లా ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా ఉపాధ్యక్షుడు కొమురోజు చంద్రమోహన్, కోశాధికారి తగరం రాజు, కార్యవర్గ సభ్యులు లక్కాకుల నాగరాజును శాలువాలతో మంత్రి శ్రీధర్‌బాబు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంథని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, ఉపాధ్యక్షుడు బర్ల సంపత్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సహాయ కార్యదర్శి గంధం అంజిబాబు, ప్రెస్‌క్లబ్ సభ్యులు అంకరి ప్రకాష్, కంది కృష్ణారెడ్డి, అర్ల బాబు, పెండ్యాల రామ్‌కుమార్, బాసాని సాగర్, ఒజ్జల శ్రీనివాస్, లింగాల సురేష్, దొరగొర్ల రవీందర్, కేసారపు రవి, బండారి సమ్మయ్య పాల్గొన్నారు.

కెటిఆర్ వల్లే ధరణికి దరిద్రం పట్టింది

రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

మన తెలంగాణ / హైదరాబాద్ : బిఆర్ఎస్ పాలనలో ఐటి మంత్రి కెటిఆర్ తీసుకువచ్చిన దరిద్రపు ధరణి వల్ల 30 లక్షల కుటుంబాలు భూమి హక్కులు ఉండి కూడా పట్టాలు ఇవ్వక వివిధ సమస్యలతో అనేక రకాలుగా నష్టపోయారని రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అప్పట్లో మాజీ సిఎం కెసిఆర్ రెవెన్యూ శాఖ నిర్వహిస్తున్న సమయంలో భూదాన బోర్డును రద్దు చేసి అర్ధ రాత్రి దర్వాజాలు ఇరగ్గొట్టి దస్త్రాలు ఎత్తుకెళ్లారని ఆరోపించారు. దివంగత ప్రధాని ఇందిరా గాంధీ పేదలకు అసైన్డ్ చేసిన భూములను రియల్ ఎస్టేట్ వాళ్ళకు వేలం వేసి అమ్మిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానిదేనన్నారు. ఐటి శాఖ మంత్రిగా కెటిఆర్ ఒక దివాళా తీసిన అమెరికా కంపెనీకి తెలంగాణ రైతాంగ భూముల వివరాలను అప్పగించారని, రైతు బ్యాంకు ఖాతా నంబర్లను, వారి ఆధార్ కార్డు వివరాలు అమెరికా కంపెనీకి ఇచ్చారని తెలిపారు. 30 లక్షల రైతుల కుటుంబాల జీవితాలను విదేశీ కంపెనీ చేతిలో పెట్టి రైతుల జీవితాలతో ఆడుకున్న ఘనత కెసిఆర్ ప్రభుత్వానిదని ఆరోపించారు. రెవెన్యూ శాఖ నిర్వహించి రైతులను నమ్మించిన మాజీ సిఎం కెసిఆర్, ఐటి శాఖ మంత్రిగా రైతులను మోసం చేసిన కెటిఆర్ ఇద్దరూ నేరస్తులేనని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో మిర్చి రైతులు మార్కెట్లో న్యాయ మైన ధర ఇవ్వలేదని గట్టిగా అడిగినందుకు ఆ రైతులకు బేడీలు వేసిన ఘనత నాటి కెసిఆర్ ప్రభుత్వ నిర్వాకానికి నిదర్శనమన్నారు.

రైతులకు అందుబాటులో ఏఐ

తక్కువ కూలీ ఖర్చుతో అధిక దిగుబడి: మంత్రి తుమ్మల

మన తెలంగాణ / హైదరాబాద్ : రాష్ట్రంలో ఇకపై ఏఐ టెక్నాలజీతో వ్యవసాయం చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని, రైతులకు అందుబాటులోకి ఏఐ టెక్నాలజీ తీసుకువస్తున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. శనివారం సచివాలయంలో వ్యవసాయశాఖ అధికారులు , కృషివాస్ సంస్థ ప్రతినిధులతో మంత్రి సమావేశయమయ్యారు. ఈ సందర్భంగా కృషివా స్ సంస్థ యాప్‌లో తీసుకువచ్చిన మార్పులను మంత్రికి వివరించారు. ఏఐ టెక్నాలజీతో శాటిలైట్ ఇమెజింగ్ ద్వారా ముందస్తుగానే పంటలకు వచ్చే చీడ పు రుగులు, రసం పీల్చే పురుగులను గుర్తించి వాటిని తొలిదశలోనే నిరోధించేందు కు కొత్త టెక్నాలజీ ఉపకరిస్తుందని తెలిపారు. అంతేకాకుండా పంట బయటకు కనిపించే వాటినే కాకుండా పంట అంతర్గతంగా ఉన్న రోగాన్ని కూడా టెక్నాల జి ద్వారా గుర్తించి దానికి నివారణ చర్యలు కూడా సిఫార్సు చేస్తుందన్నారు. పొలంలో ఎక్కడ ఏ ప్రాంతంలో ఏ మొక్కకు తెగులు సోకిందో ముందు గానే గుర్తించి దానికి పిచికారి చేయాల్సిన మందును కూడా సూచిస్తుందని వివరించారు. రైతులు పొలం దగ్గరకి పోకుండా కూడా ఈ యాప్ ద్వారా పంట స్థి తిగతులను తెలుసుకోవచ్చని మంత్రి తుమ్మలకు వివరించారు. రైతు ఎంత వి స్తీర్ణంలో పంట వేశారు, ఎన్ని ఎకరాల్లో వేశారు అన్న డేటా కూడా రియల్ టై మ్‌లో వ్యవసాయ అధికారులకు లభిస్తుందన్నారు. ఎక్కడైతే తెగుళ్ళు ఏర్పడు తుందో, దానినే ముందుగా గుర్తించి, నివారణ దిశగా చర్యలు తీసుకోవడం వలన రైతులకు మిగతా పొలానికి తెగులు ఏర్పడకుండా నివారించి, తక్కువ కూలీ ఖర్చుతో, అధిక దిగుబడి పొందే అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ యాప్ ద్వారా దాదాపు అరవైకి పైగా పంటలను పరీక్షించిచే అవకాశం ఉందని, ఈ యాప్ ప్రస్తుతం ఆండ్రాయిడ్, కృషి వికాస్ వెబ్ సైట్లో అందుబాటులో ఉందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ఇలాంటి యాప్ లను వినియోగించడం వల్ల రైతుల విలువైన సమయం అదా కావడంతో పాటు, రైతులు తమ పంటలకు ఖచ్చితమైన నివారణ చర్యలు తీసుకునే వీలుకలుగుతుందని అభిప్రాయపడ్డారు. రైతులందరూ ఈ కొత్త టెక్నాలజీని వినియోగించుకోవా లని సూచించారు.

చేపలపులుసు తిని తెలంగాణకు ద్రోహం చేశారు

బిఆర్ఎస్‌పై జగ్గారెడ్డి గరం

మన తెలంగాణ/హైదరాబాద్/ప్రత్యేక ప్రతినిధి:నాటుకోడి, చేపల పులుసు కమ్మగా తిని తెలంగాణకు ద్రోహం చేశారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి) బిఆర్ఎస్‌పై ధ్వజమెత్తారు. నీళ్ళ పంచాయితీ పాపం బిఆర్ఎస్‌దేనని ఆయన శనివారం విలేకరుల సమావేశంలో తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టును యధేశ్చగా నిర్మించుకోవడానికి ఆంధ్రప్రదేశ్‌కు అవకాశం కల్పించిందని ఆయన విమర్శించారు. బనకచర్లపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో ప్రెస్ క్లబ్‌లో బహిరంగంగా చర్చించడానికి సిద్ధంగా ఉన్నానంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సవాల్ చేయడాన్ని జగ్గారెడ్డి ప్రస్తావిస్తూ, 'మీ తండ్రి కెసిఆర్‌ను ప్రతిపక్ష నాయకుని హోదా నుంచి తప్పించి మీరు అధిష్ఠించినప్పుడే సవాల్ విసిరే అర్హత వస్తుంది..' అని అన్నారు. ప్రతిపక్ష నాయకునిగా తనే అవుతారో లేక బామరిది హరీష్ రావును చేస్తారో కెటిఆర్ ఇష్టమని అన్నారు. ఇద్దరూ బ్యాక్ బెంచ్ నాయకులని ఆయన తెలిపారు. చర్చకు ఇప్పుడు ప్రెస్ క్లబ్ అన్నారు, రేపు కల్లు కంపౌండ్ అంటారేమోనని ఆయన అనుమానాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలందరూ ఏదైనా అంశంపై చర్చించుకోవడానికి అసెంబ్లీ ఉన్నత ర్వాత బయట ఎందుకని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలకు రండి చర్చిద్దాం అని అన్నారు. అసెంబ్లీలో చర్చిద్దాం అంటున్నారు, అసెంబ్లీకి వస్తే ఎమ్మెల్యేలను మార్షల్స్‌తో బయటకు పంపిస్తున్నారు కదా? అని ప్రశ్నించగా, సభా సమయాన్ని వృధా చేసినప్పుడే స్పీకర్ అటువంటి నిర్ణయం తీసుకుంటారని ఆయన తెలిపారు. సమస్యల పరిష్కారానికి సుహృద్భావమైన వాతావరణంలో ఎంత సేపైనా, ఎన్ని రోజులైనా చర్చించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తమ పార్టీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకట రెడ్డి, సంపత్ అసెంబ్లీలో స్పీకర్ పోడియం వద్దకు వచ్చారని ఏకంగా వారి సభ్యత్వాన్నే రద్దు చేశారని జగ్గారెడ్డి గుర్తు చేశారు. రిజర్వేషన్ అంశంపై ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రైల్ రోకోకు పిలుపు ఇవ్వడాన్ని ప్రశ్నించగా, ఆమె ఫ్లైట్ రోకో చేసినా తమకు అభ్యంతరం లేదన్నారు. రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నామని జగ్గారెడ్డి తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో పార్టీ నాయకులు అల్లం భాస్కర్, బి. ప్రభాకర్ రెడ్డి, కుమార్ రావు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

- ఆస్పత్రుల్లో మందులు, వసతులకు కొరత ఉండకూడదు
- అధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశం

మనతెలంగాణ/హైదరాబాద్ : సీజనల్ వ్యాధుల బారిన పడిన పేషెంట్లకు చికిత్స అందించేందుకు హాస్పిటళ్లలో అవసరమైన అన్ని వసతులతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో కేసులు ఎక్కువగా నమోదవుతున్న జిల్లాలు, గ్రేటర్ హైదరాబాద్‌లో యాంటిలార్వల్ ఆపరేషన్‌ను విస్తృతం చేయాలన్నారు. వ్యాధుల తీవ్రత ఎక్కువగా ఉన్న జిహెచ్ఎంసి జోన్లకు స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నివారణ, నియత్రణపై మంత్రి దామోదర రాజనర్సింహా శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, డిహెచ్ రవీందర్ నాయక్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్, మెడికల్ కార్పొరేషన్ ఎండీ ఫణీంద్ర రెడ్డి,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి చాలా జిల్లాల్లో డెంగీ కేసులు తక్కువగా నమోదయ్యాయని, గ్రేటర్ హైదరాబాద్‌లో స్వల్పంగా కేసులు పెరిగాయని అధికారులు తెలిపారు. 19 జిల్లాల్లో పది కంటే తక్కువ కేసులు నమోదు కాగా, మిగిలిన జిల్లాల్లో పది కంటే ఎక్కువ కేసులు నమోదయ్యాయన్నారు. గతేడాదితో పోలిస్తే టైఫాయిడ్ కేసులు చాలా తక్కువగా నమోదయ్యాయని పేర్కొన్నారు. డెంగీ, ప్లేట్‌లెట్స్ పేరిట పేషెంట్లను దోచుకునే ప్రైవేట్ హాస్పిటల్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. సీజనల్ వ్యాధులపై ప్రతి సోమవారం నివేదిక ఇవ్వాలని అన్నారు. టైబల్ ఏరియాలపై ఎక్కువగా ఫోకస్ చేయాలని, ఐటిడిఏ పిఒలతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆరోగ్యశాఖ రూపొందించిన కరపత్రాలను ఈ సందర్భంగా మంత్రి ఆవిష్కరించారు.

త్వరితగతిన ఆస్పత్రుల నిర్మాణం

రాష్ట్రంలో సనత్‌నగర్, అల్వాల్, కొత్తపేట టిమ్స్ హాస్పిటల్స్, వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్ల నిర్మాణ పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని మంత్రి దామోదర రాజనరసింహా అధికారులకు దిశానిర్దేశం చేశారు. టిమ్స్ హాస్పిటళ్లు, వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులపై మంత్రి సమీక్ష చేశారు. ఆ సుపత్రుల నిర్మాణ పనులకు సంబంధించి సివిల్ వర్క్స్, ఎక్విప్‌మెంట్, డాక్టర్లు, సిబ్బంది నియామకం తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు.

ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టుల ఎంపిక జాబితా విడుదల

ఆయుష్ మెడికల్ ఆఫీసర్, ఎంఎన్‌జె హాస్పిటల్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు సంబంధించిన ఎంపిక జాబితాను (సెలక్షన్ లిస్ట్)ను శనివారం మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు విడుదల చేసింది. ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టులు 156 ఉండగా, ఎంఎన్‌జె ఆసుపత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 45 ఉన్నాయి. ఈ పోస్టులకు ఎంపికైన వారి వివరాలను మెడికల్ బోర్డు శనివారం ప్రకటించింది. ఈ పోస్టుల భర్తీతో ఆయుష్ వైద్య సేవలు మరింత మెరుగు అవుతాయని మంత్రి దామోదర రాజనర్సింహా హర్షం వ్యక్తం చేశారు.

ఆసుపత్రి నుంచి కెసిఆర్ డిశ్చార్జ్

• వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యుల సూచన

మన తెలంగాణ/హైదరాబాద్: బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్య మంత్రి కె.చంద్రశేఖర్‌రావు శనివారం ఉదయం సోమాజిగూడ యశోద ఆసుపత్రి డిశ్చార్జ్ అయ్యారు. సాధారణ ఆరోగ్య పరీక్షల్లో భాగంగా ఆయన గురువారం ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. బ్లడ్ షుగర్, సోడియం స్థాయిలు పర్యవేక్షించడానికి కెసిఆర్‌ను వైద్యులు ఆసుపత్రిలో చేరాల్సిందిగా సూచించారు. దీంతో ఆయన రెండు రోజులు ఆసుపత్రిలో ఉండి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందారు. సాధారణ వైద్య పరీక్షల నిర్వహణ అనంతరం కెసిఆర్ ఆరోగ్యం మెరుగ్గానే ఉందని, సోడియం లెవల్స్ కొద్దిగా పెరిగాయని యశోద వైద్యులు నిర్ధారించారు. కాగా, వైద్య పరీక్షల్లో భాగంగా ఒక వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని, ఆ తర్వాత, మరోసారి కొన్ని వైద్య పరీక్షలు నిర్వహించాలి ఉంటుందని యశోద వైద్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో.. రానున్న గురు, శుక్ర వారాల్లో వైద్య పరీక్షల నిమిత్తం మరోసారి యశోద హాస్పటల్‌కు అధినేత కెసిఆర్ వెళ్లనున్నారు. కాగా..పూర్తి ఆరోగ్యంతో వున్న కెసిఆర్ వైద్య పరీక్షల విరామ సమయంలో రాష్ట్రంలో సాగునీరు, రైతులు, వ్యవసాయం తదితర ప్రజా సమస్యలపై గత రెండు రోజులుగా పార్టీ సీనియర్లతో చర్చిస్తూ సమాచారం తీసుకుంటూ తదనుగుణంగా సూచనలిస్తున్నారు. ప్రస్తుతం కెసిఆర్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో డిశ్చార్జ్ అయి నందినగర్‌లోని నివాసానికి వెళ్లారు. ఆసుపత్రి నుంచి కెసిఆర్ డిశ్చార్ అయ్యే సమయంలో ఆయన వెంట సతీమణి శోభ, కుమార్తె కల్వకుంట్ల కవిత తదితరులు ఉన్నారు. నందినగర్ నివాసంలో కెసిఆర్‌ను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, గువ్వల బాల్‌రాజ్, జైపాల్ యాదవ్‌లు పరామర్శించారు.

ఓటరు లిస్టు నుండి చెన్నమనేని పేరు తొలగింపు

• ఆయన ఇంటికి నోటీసులు అతికించిన అధికారులు

మన తెలంగాణ/వేములవాడ: ఓటరు జాబితా నుంచి మాజీ ఎంఎల్ఏ చెన్నమనేని రమేష్‌బాబు పేరును తొలగిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలోని అతని స్వగృహానికి ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి, సిబ్బంది శనివారం నోటీసులు అతికించారు. ఇటీవల కాలం వరకు ఆయన పౌరసత్వ వివాదం కేసులో ఉన్నత న్యాయస్థానం చెన్నమనేని రమేష్‌బాబు భారతదేశ పౌరుడు కాదని, జర్మనీ పౌరుడు అని నిర్ధారిస్తూ తీర్పు ఇచ్చిన విషయం విదితమే. 2009లో కాంగ్రెస్ నేత, ప్రస్తుతం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.. చెన్నమనేని రమేష్‌బాబు భారతీయుడు కాదని, అక్రమ మార్గాల ద్వారా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకుని ఓటుహక్కు పొందాడని, దానిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీంతో విచారణ చేపట్టి రమేష్ బాబు భారతీయ పౌరుడు కాదని, జర్మనీ పౌరుడు అని కోర్టు తీర్పు ఇచ్చింది. గతంలో 2013లో హైకోర్టు రమేష్ బాబు ఓటరు జాబితాలో అక్రమంగా తన పేరును నమోదు చేసుకున్నట్లుగా తీర్పు ఇచ్చింది. హైకోర్టు చెన్నమనేని రమేష్ జర్మనీ పౌరుడేనని నిర్ధారించినందున ఎన్నికల ఓటరు జాబితా నుండి ఫామ్ 7 ప్రకారం పేరును తొలగిస్తామని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే జూలై 2వ తేదీలోపు సమాధానం ఇవ్వాలని వేములవాడలోని నివాసానికి రెవెన్యూ అధికారులు ఇటీవల నోటీస్ అంటించారు. అయితే, గడువులోగా పేరు తొలగింపుపై రమేష్‌బాబు నుంచి అభ్యంతరాలు రాకపోవడంతో ఓటరు జాబితా నుండి పేరును తొలగిస్తూ అతని నివాసానికి అధికారులు నోటీస్ అంటించారు.

ఎంఎల్ఏ ఏలేటికి సిట్ నోటీసులు

మన తెలంగాణ/హైదరాబాద్: ఎంఎల్ఏ, బిజెపి శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర రెడ్డికి ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు నోటీసులు జారీ చేశారు. జుబ్లిహిల్స్ కార్యాలయానికి వచ్చి వాంగ్మూలం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే శనివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా రామచంద్రరావు భాద్యతలు తీసుకుంటున్న నేపథ్యంలో రాలేనని మహేశ్వర రెడ్డి సిట్ అధికారులకు తెలిపారు. అయితే వచ్చే బుధ,శుక్రవారాల్లో ఒక రోజు విచారణకు రావాలని సిట్ అధికారులు మహేశ్వర రెడ్డికి తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు సాక్షుల స్టేట్‌మెంట్లను వరుసగా రికార్డు చేస్తున్నారు. ఇప్పటి వరకు 618 మంది ఫోన్లు ట్యాప్ అయినట్లు గుర్తించారు. వీటిలో 236 మంది వాంగ్మూలాలను ఇప్పటికే అధికారులు రికార్డు చేశారు. ఈ నేపథ్యంలో 2023 ఎన్నికల్లో బిజెపి శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర రెడ్డి ఫోన్ ట్యాప్ అయినట్లు అధికారులు గుర్తించారు.

కాంగ్రెస్ కార్యకర్తల కృషి వల్లే సమర భేరి సభ విజయవంతం

• పిసిసి చీఫ్ వ్యాఖ్య

మన తెలంగాణ/హైదరాబాద్/ప్రత్యేక ప్రతినిధి: తమ పార్టీ నాయకులు, కార్యకర్తల కృషి వల్లే సమర భేరి సభ విజయవంతమైందని పిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ తెలిపారు. సభ విజయవంతానికి కృషి చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా తరలి వచ్చారని అయన తెలిపారు. సభకు హాజరై ఇంటికి వెళుతున్న కార్యకర్త శ్రీను రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధ కలిగించిందని అన్నారు. శ్రీను మృతికి సంతాపం తెలిపారు. అయన కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు.

గాంధీ భవన్ ముఖాముఖికి స్పందన

ఇదిలాఉండగా గాంధీ భవన్‌లో నిర్వహిస్తున్న ముఖాముఖి కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తున్నదని, ప్రజలకు మేలు జరుగుతున్నదని పార్టీ నాయకులు తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరుకు చెందిన రామకృష్ణ నగరంలో మెడికల్ రిప్రజెంటిటివ్‌గా పని చేస్తున్న రామకృష్ణ భార్య క్యాన్సర్‌తో బాధ పడుతున్నారని, ఈ సమయంలో ముఖాముఖి కార్యక్రమానికి వచ్చి దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దీంతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఇచ్చిన ఎల్‌వోతో కార్పోరేట్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించడం జరిగిందని చెప్పారు.

త్వరలో మళ్లీ జిపిఓ అర్హత పరీక్ష

• అనర్హుల కోసం ప్రత్యేకంగా నిర్వహణ • ప్రతి రెవెన్యూ గ్రామానికి ఓ జిపిఓ • మంత్రి పొంగులేటి వెల్లడి • రెవెన్యూ ఉద్యోగ సంఘాల విన్నపానికి సానుకూల స్పందన

మన తెలంగాణ/హైదరాబాద్: గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి (జిపిఓ)ను నియమిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందుకోసం గతంలో వీఆర్ఓ, వీఆర్ఏగా పనిచేసిన వారికి జీపిఓలుగా అవకాశం కల్పించడానికి ప్రత్యేక పరీక్ష నిర్వహించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఇందులో 3,454 మంది అర్హత సాధించారని, రెవెన్యూ ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు వీఆర్ఓ, వీఆర్ఏలకు మరో అవకాశం కల్పించాలని నిర్ణయించామని, దీనికి సంబంధించి అర్హత పరీక్షను త్వరలో నిర్వహించాలని నిర్ణయించినట్లు మంత్రి వెల్లడించారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ కార్యదర్శి డిఎస్ లోకేష్‌కుమార్‌తో కలిసి రెవెన్యూ సంఘాలతో సమావేశమై రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారిని నియమించడంపై మంత్రి చర్చించారు.

అందరి సహకారంతో రెవెన్యూ సదస్సులు విజయవంతం

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని వీఆర్ఓ, వీఆర్ఏ ఓ వ్యవస్థలను రద్దు చేసి సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం లక్ష్యంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చామని, అదేవిధంగా సామాన్యులకు రెవెన్యూ సేవలను చేరువ చేయడానికి ప్రజా కోణంలో నిర్ణయాలు తీసుకొని గ్రామ పాలనా అధికారుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని ఆయన అన్నారు. మీ అందరి సహకారంతో రెవెన్యూ సదస్సులు విజయవంతమయ్యాయని మంత్రి పొంగులేటి సంతృప్తి వ్యక్తం చేశారు. భూ భారతి ఫలితాలు ప్రతి పేదవాడికి చేరేలా చట్టం అమలుకు క్షేత్రస్థాయిలో పనిచేయాలని మంత్రి కోరారు. పదవులు శాశ్వతం కాదని పదవిలో ఉన్నప్పుడు తీసుకున్న సంస్కరణలు విధాన పరమైన నిర్ణయాలు పదిమందికి మేలు జరిగేలా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి. లచ్చిరెడ్డి, కె. రామకృష్ణ, తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. రాములు, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. రాంరెడ్డి, వి. భిక్షం, ట్రెసా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి. రవీందర్ రెడ్డి, కె. గౌతమ్‌కుమార్, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సిసిఎల్ఏ యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్. రాంబాబు, క్రిష్ణచైతన్య, తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. ఉపేందర్ రావు, లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పోక్సో బాధితులకు గ్రీన్ చానల్ ద్వారా పరిహారం

• మంత్రి సీతక్క వెల్లడి

మన తెలంగాణ/హైదరాబాద్: 'పోక్సో' కేసుల్లో బాధితులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రభుత్వమే అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని, వారికి పరిహారాన్ని గ్రీన్ ఛానల్ ద్వారా అందించే ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. లైంగిక నేరాల పట్ల తెలంగాణ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని తెలిపారు. గంటల వ్యవధిలోనే నిందితులను అరెస్టు చేసి కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిలో 'లైంగిక నేరాల నుంచి బాలల సంరక్షణ' అనే అంశంపై శనివారం జరిగిన కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్ని చర్యలు చేపట్టినా దేశంలో లైంగిక నేరాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు చేపట్టామని, 90 శాతం కేసుల్లో నిందితులకు కఠినమైన జైలు శిక్ష పడేలా చేశామని అన్నారు.

మత్తు పదార్థాల పల్లే ఎక్కువగా లైంగిక దాడులు

లైంగిక దాడులకు సంబంధించి అసలు మూలాలను కనిపెట్టి వాటిని నియంత్రించే చర్యలు చేపట్టామని మంత్రి సీతక్క వెల్లడించారు. గంజాయి మత్తు పదార్థాల వల్లే ఎక్కువగా దాడులు జరుగుతున్నట్లు పోలీసు విచారణలో తేలిందని అన్నారు. అందుకే గంజాయి మత్తు పదార్థాలను కట్టడి చేసేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పోలీస్ శాఖలో ప్రత్యేకంగా నార్కోటిక్స్ విభాగాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. దీంతో పాటు చిన్న వయసు నుంచి పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని నిర్ణయించామని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా, మహిళా స్వయం సహాయక బృందాల సహకారంతో చిన్నారులు, కిశోర బాలికలు, కౌమార బాలికలు అందరికీ అవగాహన కల్పిస్తామని చెప్పారు. మహిళా ఆర్మీని సిద్ధం చేసి గ్రామాల్లో వేధింపులు, దాడుల పట్ల అప్రమత్తంగా ఉండేలా చేస్తున్నామని తెలిపారు.

డెడ్ అయిన పార్టీ డెడ్‌లైన్ పెట్టడం విడ్డూరం

• నీ సొంత చెల్లే.. నిన్ను నాయకునిగా గుర్తించడం లేదు • కెటిఆర్ వ్యాఖ్యలకు మంత్రి సీతక్క కౌంటర్

మన తెలంగాణ/హైదరాబాద్: డెడ్ అయిన పార్టీ డెడ్ లైన్ పెట్టడం విడ్డూరంగా ఉందని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క బిఆర్ఎస్ పార్టీని ఎద్దేవా చేశారు. 72 గంటల డెడ్ లైన్ అంటూ అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడని కెటిఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా భవన్‌లో శనివారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ నీ సొంత చెల్లే ..నిన్ను నాయకునిగా గుర్తించడం లేదని చెబుతోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ కేటీఆర్‌కు అర్థం కానట్లు ఉందని అన్నారు. కేటీఆర్ గుర్తింపు సమస్యతో బాధపడుతూ ఆయన ఏమి మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదని విమర్శించారు. అసెంబ్లీలో చర్చిద్దాం రా అంటే ప్రెస్ క్లబ్‌కు రమ్మనడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలు ఎమ్మెల్యేలుగా ఎన్నుకున్నది ప్రెస్ క్లబ్‌లో చర్చించడానికి కాదని అన్నారు. అసెంబ్లీలో చర్చించమంటే ప్రెస్ క్లబ్‌కు రావాలని కోరడం ఏమిటని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీకి రాడా, సమస్యలపై చర్చిద్దాం రా అంటే భయమెందుకు అంటూ సీతక్క కెసిఆర్‌కు గట్టి కౌంటర్ ఇచ్చారు.

ఉగ్ర మూలాలపై దర్యాప్తు వేగవంతం

• రాయచోటిలోని ఇద్దరు ఉగ్రవాదుల ఇళ్లలో పోలీసుల సోదాలు • ఢిల్లీకి పార్శిల్ బాంబు రెడీ.. అధికారుల సోదాల్లో బహిర్గతం • త్వరలో ఎన్ఐఎ అధికారుల చేతికి ఉగ్రవాదుల కేసు!

మన తెలంగాణ/హైదరాబాద్ : ఎపిలో ఉగ్రమూలాలపై దర్యాప్తు వేగవంతమైంది. ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ ఆలీ అలియాస్ మన్సూర్ ఢిల్లీకి పార్సిల్ బాంబు పంపేందుకు సిద్ధం చేసినట్లు పోలీసుల సోదాల్లో తేలింది. రాయచోటిలోని ఇద్దరి ఇళ్లలో పోలీసులు సోదాలు చేసినప్పుడు కీలక విషయాలు బహిర్గతమయ్యాయి. సిద్ధిఖీ ఇంట్లో పార్శిల్ బాంబులు కనుగొని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఢిల్లీ చిరునామాతో పార్శిల్ చేసి సిద్ధంగా ఉన్నట్లు తెలుసుకున్నపోలీసులు ఢిల్లీలో పేలుళ్లకు ప్లాన్ చేశారా? అన్న కోణంలోనూ దర్యాప్తు షురూ చేశారు. ఇప్పటికే తమిళనాడు ఇంటలిజెన్స్ పోలీసులతో పాటు రాయచోటి పోలీసులు దర్యాప్తు కొనసాగుతోంది. నేషనల్ ఇన్విస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఎ) అధికారులు కూడా త్వరలో రాయచోటి వచ్చి ఈ కేసును తాము తీసుకునే అవకాశాం ఉంది. మూడు ప్రధాన నగరాల మ్యాప్‌లతో పాటు రైల్వే రూట్ మ్యాప్ దొరకడంతో దేశంలో ఎక్కడెక్కడ పేలుళ్లకు ఈ ఇద్దరు ఉగ్రవాదులు ప్లాన్ చేశారన్న విషయంపై ఆరా తీయనున్నట్లు తెలిసింది. సిద్ధిఖీ ఇంట్లో ఎల్ట్రానిక్ పరికరాలు, మందుగుండు సామగ్రి, పాస్ పోర్టలు, బ్యాంకు పాస్ పుస్తకాలను పోలీసులు స్వాధీనం చేసు కున్నారు. వీరిద్దరి సెల్‌ఫోన్ కాల్స్ ఆధారంగా ఎవరెవరితో టచ్‌లో ఉన్నదీ తేల్చనున్నారు. ఎవరైనా ఇతర దేశాలలో ఉన్న ఉగ్రవాదులతో సంబంధాలున్నాయా? వీరికి నిధులు ఎక్కడి నుంచి అందుతున్నాయి? అన్న కోణంలోనూ పోలీసులు విచారిస్తున్నారు. విదేశాల నుంచి వీరికి ఆర్థిక సాయం అందించే అవకాశముందన్న అనుమానాలు లేకపోలేదు. వీరిద్దరూ ఒకరు చిన్న బట్టల దుకాణం, ఒక కిరాణా షాపు నడుపుతూ గుట్టుగా నిధులను సేకరిస్తూ పెద్ద కుట్రకు ప్లాన్ చేశారని పోలీసులు భావిస్తున్నారు. అందుకే బ్యాంకు లావాదేవీలను కూడా పరిశీలించాలని దర్యాప్తు సంస్థలు నిర్ణయించారు. 1999 బ్లాస్ట్‌ల తర్వాత తమను పట్టుకోలేదన్న ధీమాతో మరిన్న బాంబు దాడులకు వీరు పకడ్బందీగా ప్లాన్ చేసినట్లు అనుమానిస్తున్నారు. రిమాండ్‌లో ఉన్న అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ ఆలీ అలియాస్ మన్సూర్‌లను కస్టడీలోకి తీసుకుంటే పూర్తి విషయాలు వెల్లడయ్యే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. రాయచోటీలో ఇప్పటికే ఈ ఇద్దరు ఉగ్రవాదులతో సన్నిహితంగా మెలిగిన వారిని పోలీసులు అదుపు లోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద ఢిల్లీతో పాటు వీరు ఏ ఏ నగరాల్లో బాంబు పేలుళ్లకు కుట్రపన్నారన్న విషయంపై పోలీసులు ఆరా తీసే పనిలో పడ్డారు. మొన్న విజయనగరం, నేడు రాయచోటీలో ఉగ్రమూకల ఘటనలు వెలుగుచూడటంతో దర్యాప్తు సంస్థలు మొత్తంగా ఉగ్రమూలపైనే తమ దృష్టిని సారించాయి.

మరోసారి శాంపిల్ల సేకరణ!

• గల్లంతైన వారి ఆచూకీ కోసం ఆఖరి యత్నం • శిథిలాల్లో ఆనవాళ్ల కోసం గాలిస్తున్న సిబ్బంది • 'సిగాచీ' పేలుడులో 40కి చేరిన మృతులు

ఫ్యాక్టరీలో అవశేషాల కోసం శిథిలాల్లో వెతుకుతున్న సిబ్బంది

మన తెలంగాణ/సంగారెడ్డి బ్యూరో: జిల్లాలోని పాశమైలారం సిగాచీ ఫార్మా దుర్ఘటనలో మృతుల సంఖ్య శనివారం నాటికి 40కి చేరింది. ధృవ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మున్‌మున్ చౌదరి అనే కార్మికుడు శనివారం మృతి చెందాడు. దీంతో ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు దుర్మరణం పాలైన వారి సంఖ్య 40గా అధికారులు ప్రకటించారు. గత నెల 30 తేదీన ఉదయం సమయంలో ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించి అనేక కుటుంబాల్లో విషాదం నింపింది. ఆరు రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ ఎడతెగకుండా కొనసాగుతోంది. పేలుడు ధాటికి కుప్పకూలిన భవన శిథిలాలను ఎస్‌డిఆర్ఎఫ్, హైడ్రా సిబ్బంది తొలగిస్తున్నారు. ప్రమాద సమయంలో 143 మంది ఫ్యాక్టరీలో ఉన్నారని సంబంధిత యాజమాన్యంతో పాటు అధికార యంత్రాంగం ప్రకటించగా, శనివారం వరకు ఇంకా 9 మంది ఆచూకీ మాత్రం లభించలేదు. ఈ 9 మంది బతికి ఉన్నట్టా? లేకుంటే, చనిపోయినట్టా? అన్నది స్పష్టం కావడం లేదు. ఆరో రోజున కూడా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వెంకటేశ్ కుటుంబ సభ్యులు, మరికొందరి కుటుంబ సభ్యులు ఫ్యాక్టరీ దగ్గరికి వచ్చారు. తమ వారి కోసం ఇంకా వెతుకులాడుతున్నారు. కనిపించిన వారి నల్లా కాళ్లావేళ్లా పడుతున్నారు. తమ వారిని చూపండి, అంత్యక్రియలైనా చేసుకుంటాం.. అని వేడుకుంటున్నారు. క్షతగాత్రుల్లో 39 మంది పటాన్‌చెరు ఏరియా ఆస్పత్రిలో ఉండగా, గురువారం రాత్రి మరో మూడు డిఎన్ఎలు మ్యాచ్ అయ్యాయి. దీంతో ఇప్పటివరకు గుర్తించిన మృతదేహాల సంఖ్య 37కు చేరుకుంది. మరో రెండు మృతదేహాలను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది. పూర్తి శరీరాలు కాకుండా అవశేషాలు ఆస్పత్రిలో ఉన్నాయి. తమ వారి ఆచూకీ కోసం తిరుగుతున్న బంధువుల నుంచి మరోసారి రక్త నమూనాలను సేకరించి పంపించారు. వాటి డిఎన్ఏ మ్యాచింగ్ కోసం వైద్యులు, యంత్రాంగం ఎదురుచూస్తున్నారు. అందుబాటులో లేని వారికి ఫోన్‌లు చేసి పిలుస్తున్నారు. ఆదివారం సాయంత్రం వరకు చేరుకోవాలని, రక్తనమూనాలను ఇచ్చి వెళ్లాలని కోరుతున్నారు. దీంతో ఆచూకీ లభించని వారి కుటుంబాల వారు పటాన్‌చెరు ఏరియా ఆస్పత్రికి చేరుకుంటున్నారు. ఈ సారైనా తమవారి ఆచూకీ దొరుకుతుందేమోనని పలువురు కుటుంబ సభ్యులు, బంధువులు ఆశపడుతున్నారు. ఇదిలా ఉంటే, శిథిలాలను పారబోసిన దగ్గర ఇంకా ఏమైనా ఆధారాలు లభిస్తాయేమోనని సిబ్బంది వెతుకుతున్నారు. ఫార్మా ఫ్యాక్టరీ అవరణలో శుక్రవారం కొన్ని ఎముకలు లభించడంతో..వాటిని డిఎన్ఏ పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపించారు. సిబ్బంది శిథిలాల కుప్పల్లో ఆధారాలను వెతుకుతుండడం పరిస్థితి ఎంత విషాదకరంగా ఉన్నదో తెలియజేస్తోంది. ఇక వివిధ ఆస్పత్రుల్లో 23 మంది చికిత్స పొందుతున్నారు. వీరిలో నలుగురైదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.

మురుగు ముందు మీరు ఉండగలరా?

• మునిసిపల్ అధికారులపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సీరియస్

మన తెలంగాణ/సిటీ బ్యూరో: 'మీ ఇంటి ముందు ఇలా మురుగు ఉంటే ఒక్క నిమిషమైన ఉండగలరా..?' అంటూ జీహెచ్ఎంసి అధికారులపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్, యూసఫ్‌గూడ ప్రాంతాల్లోని ప్రజా సమస్యలపై శనివారం పర్యటించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అక్కడి సి బ్లాక్‌లో రోడ్డుపై డ్రైనేజీ ఓవర్ ఫ్లో అవుతూ ఇండ్ల ముందు 500 మీటర్ల దూరం వరకు పేరుకుపోయిన వరదనీటి మురుగును చూసి అధికారులపై మండిపడ్డారు. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతుందని స్థానిక ప్రజలు సమస్యను కిషన్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. అధికారుల దృష్టికి తెచ్చినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. దీంతో మీ ఇంటి ముందు ఇలా మురుగు ఉంటే ఒక్క నిమిషమైన ఉండగలరా..? అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మునిసిపల్ అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో సమస్యను పరిష్కరించాలని, చేయకపోతే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులను కిషన్‌రెడ్డి హెచ్చరించారు. ఈ క్రమంలోనే జీహెచ్ఎంసి కమిషనర్‌తో కిషన్ రెడ్డి ఫోన్‌లో తెలిపినట్టు అక్కడి వారు వెల్లడిస్తున్నారు.

హిట్లర్ వల్లే కాలేదు.. అమిత్ షా వల్ల ఏమవుతుంది?

• కమ్యూనిజాన్ని అంతం చేస్తామన్న కేంద్ర హోంమంత్రి ప్రకటనపై ఎమ్మెల్యే కూనంనేని ఎద్దేవా

మన తెలంగాణ/తొర్రూరు ప్రతినిధి: కమ్యూనిజాన్ని అంతం చేయడం కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సాధ్యమవుతుందా? అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. మహబూబాబాద్ జిల్లా, కురవి మండల కేంద్రంలో పార్టీ జిల్లా కార్యదర్శి విజయసారధి అధ్యతక్షన దివంగత పోగుల శ్రీనివాస్‌గౌడ్ ప్రాంగణంలో నిర్వహించిన పార్టీ జిల్లా స్థాయి 3వ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రస్తుత రాజకీయాలు, కమ్యూనిస్టుల వైఖరి, మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ఎన్‌కౌంటర్లు వంటి అంశాలపై ఆయన ఘాటైన వ్యాఖ్యలు చేశారు. 'అధికారం ఉన్నా లేకున్నా కమ్యూనిస్టులు ప్రజల కోసం పోరాడుతారు...తప్పు చేస్తుంటే చూస్తూ ఊరుకోం.. పాలకులను ప్రశ్నిస్తూనే ఉంటాం.. మాకు పదవులు ముఖ్యం కాదు మమ్మల్ని, ప్రజలను కాదనుకుని బిఆర్ఎస్ ఫాంహౌస్‌కు పోయింది.. ప్రజలకు నష్టం చేస్తే రేపు కాంగ్రెస్ గతి అంతే.. ప్రజలను ఇబ్బంది పెడితే పోరాటాన్నే ఎంచుకుంటాం' అంటూ వ్యాఖ్యానించారు. ముందుగా కురవి గ్రామ పంచాయతీ దివంగత పార్టీ నేతలు లియాకత్ అలీ, సూరీ ప్రాంగణం నుండి భారీ ప్రదర్శన చేశారు. ఎర్ర జెండాలతో కవాతు నిర్వహించారు.

మావోయిస్టులు మనవారే..

'మావోయిస్టులు మనవారే...కమ్యూనిస్టు పార్టీ పుట్టింది మనిషి కోసం, ప్రజలంతా కమ్యూనిస్టులు బతకాలని కోరుకుంటున్నారు.. మనుషులున్నంత వరకు ఎర్రజెండా ఉంటుంది' అని అన్నారు. సిపిఎం మనవాడే, సిపిఐ (ఎంఎల్) మనవాడే, కమ్యూనిస్టులంతా ఒక్కటే.. ఎర్రజెండాలన్నీ ఒక్క తల్లి పిల్లలే అన్నారు. కమ్యూనిజాన్ని లేకుండా చేస్తానని బిజెపి అగ్రనేతలు విరవీగుతున్నారని, అడాల్ఫ్ హిట్లర్ వల్లే కాలేదు.. ఆఫ్టాల్ అమిత్ షా వల్ల ఏమవుతుందని ప్రశ్నించారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం సాగిస్తున్న ఆరాచకం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నంబాల కేశవరావును అమిత్ షా అన్యాయంగా చంపించారని మండిపడ్డారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్నా దేశ ప్రజలకు దక్కింది శూన్యమన్నారు. కార్పొరేట్ శక్తులకు మద్దతుగా కేంద్రంలో పాలన సాగిస్తోందని అన్నారు. మతం పేరుతో చిచ్చుపెట్టాలని చూస్తున్న బిజెపి విధానాలతో రాబోయే రోజుల్లో మరింత ముప్పు ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టులను ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బయ్యారం ఉక్కు పరిశ్రమ సంగతి తేల్చాలి

ఎన్నికల సమయంలో నాయకులు చెప్పిన మాటలు నీట

మీడియాపై దాడుల జోరు... పార్టీల దారులు వేర్వేరు!

దేవులపల్లి అమర్
డెస్క్‌లైన్ హైదరాబాద్

> ప్రస్తుత పరిస్థితికొస్తే, 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక, అప్పటివరకూ ఉద్యమ సంస్థగా ఉన్న టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు ఓ రెండు చానళ్ళను 10 కిలోమీటర్ల లోతు గొయ్యి తవ్వి పాతి పెడతా నన్నారు. ఆ దెబ్బతో అయన పార్టీ అధికారంలో ఉన్న దాదాపు పది సంవత్సరాల్లో మీడియా చాలావరకు భయభక్తులతోటే మెలిగింది. అందుకు కారణం చాలావరకు ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభమైన మీడియా సంస్థలు, వాటి కేంద్ర కార్యాలయాల న్నీ హైదరాబాద్ లోనే ఉండడం, దాదాపుగా అవన్నీ ఆంధ్ర ప్రాంతంవారి యాజమాన్యంలోనే ఉండడం కావచ్చు.

ప్రతిపక్షం బలంగా ఉన్నా, బలహీనపడిపోయినా, అసలు ప్రతిపక్షం లేకపోయినా ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర నిర్వహించేది మీడియా. ప్రజా సమస్యల మీద గొంతెత్తే విషయంలో ప్రతిపక్షాలు, మీడియా రెండిటి బాధ్యత, పాత్ర ఒక్కటే. అందుకే ప్రముఖ పత్రికా సంపాదకుడు నార్ల వెంకటేశ్వరరావు 'పత్రికొక్కటున్న పదివేల సైన్యంబు, పత్రికొక్కటున్న మిత్రకోటి' అన్నారు. ఒక పత్రిక పదివేల సైన్యంతో సమానం అంటాడు. అలాగే ఒక పత్రిక ఉంటే కోటిమంది మిత్రులున్నంత బలం అంటాడు. ఆ పదివేల సైన్యం ప్రజల సమస్యలను పరిష్కరించడానికీ, ఆ కోటిమంది మిత్రులూ ప్రజల తరఫున నిలబడి పోరాడటానికీ అని నార్ల వారి అభిప్రాయం, అభిమతం కూడా.

మామూలుగా ప్రభుత్వ వ్యవహార శైలిని మీడియా విమర్శనాత్మకంగా చూస్తుంది. తప్పొప్పులను బేరీజు వేస్తుంది. ప్రభుత్వాలు సరైన బాటలో నడిచే విధంగా సలహాలు, సూచనలు ఇస్తుంది. సహజంగానే అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ పక్షాలకు మీడియా అవసరం పెద్దగా రాదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మీడియా గుర్తుకొస్తుంది. ఇదంతా ఒకప్పటి మాటేమో అనిపిస్తుంది. ఇప్పుడు అన్ని మారిపోయాయి. రాజకీయ పార్టీలు మీడియాను వేలుపట్టుకుని నడిపించే పరిస్థితి వచ్చింది. మీడియా ఏం చేయాలో రాజకీయ పక్షాలు చెప్పే పరిస్థితి దాపురించింది. అన్నీ తారుమారు, కలగాపులగం. రాజకీయాలకు, మీడియాకు మధ్య ఉండవలసిన గత పది సంవత్సరాల మీడియా వ్యవహార శైలి (బిహేవియర్) గనుక చూసినట్లయితే తెలంగాణలో ఒక్కు దగ్గర పెట్టుకుని ప్రవర్తించిన మీడియా ఆంధ్రప్రదేశ్ కు వెళ్లేసరికి ముఖ్యంగా గత ఐదేళ్లు, అక్కడి పాలక పక్షాన్ని ఎప్పుడు దింపేద్దామా అన్న పద్ధతిలోనే వ్యవహరిం చింది. తెలంగాణ ముఖ్యమంత్రి లాగా కాకుండా అక్కడ ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి వాటి వ్యవహార శైలిని తీవ్రంగా దుయ్యబట్టడంవరకే పరిమితమై ఉండటం అందుకు కారణం. తెలంగాణలో ప్రభుత్వానికి అడిగిమడిగి ఉండకపోతే తమ వ్యాపారం సాగదని తెలుసు, తమ పప్పులు ఇక్కడ ఉడకవని తెలుసు. ఇక్కడ కూర్చొని ఆంధ్రలో ఉన్న సర్కారు మీద ఎన్ని అవాకులు చవాకులైన పేలవచ్చు. ఇప్పటివరకు జరిగింది ఇదే. ఈ మీడియా సంస్థలు కూడా రాజకీయ నాయకులకంటే ఏం తీసిపోలేదు. సమయంకోసం వేచి ఉన్నాయనుకోవాలి.ఆ సమయం రానే వచ్చింది. 2023లో తెలంగాణలో అధికారం మార్పిడి జరగడం, ఆ తరువాత ఆరు మాసాల్లోనే 2024లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా అధికార మార్పిడి జరగడంతో ఈ మీడియా సంస్థలకు పట్టపగ్గాలు లేకుండా పోయింది.

> మామూలుగా ప్రభుత్వ వ్యవహార శైలిని మీడియా విమర్శనాత్మకంగా చూస్తుంది. తప్పొప్పులను బేరీజు వేస్తుంది. ప్రభుత్వాలు సరైన బాటలో నడిచే విధంగా సలహాలు, సూచనలు ఇస్తుంది. సహజంగానే అధికారంలో ఉన్నప్పుడు రాజకీయపక్షాలకు మీడియా అవసరం పెద్దగా రాదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మీడియా గుర్తుకొస్తుంది. ఇదంతా ఒకప్పటి మాటేమో అనిపిస్తుంది. ఇప్పుడు అన్ని మారిపోయాయి. రాజకీయ పార్టీలు మీడియాను వేలు పట్టుకుని నడిపించే పరిస్థితి వచ్చింది.

> గత పది సంవత్సరాల మీడియా వ్యవహారశైలి (బిహేవి యర్) గనుక చూసినట్లయితే తెలంగాణలో ఒక్కు దగ్గర పెట్టుకుని ప్రవర్తించిన మీడియా ఆంధ్రప్రదేశ్ కు వెళ్లేసరికి ముఖ్యంగా గత ఐదేళ్లు, అక్కడి పాలకపక్షాన్ని ఎప్పుడు దింపేద్దామా అన్న పద్ధతిలోనే వ్యవహరించింది. తెలంగాణ ముఖ్యమంత్రిలాగా కాకుండా అక్కడ ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి వాటి వ్యవహారశైలిని తీవ్రంగా దుయ్యబ ట్టడంవరకే పరిమితమై ఉండటం అందుకు కారణం. తెలంగాణలో ప్రభుత్వానికి అడిగిమడిగి ఉండకపోతే తమ వ్యాపారం సాగదని తెలుసు, తమ పప్పులు ఇక్కడ ఉడకవని తెలుసు. ఇక్కడ కూర్చొని ఆంధ్రలో ఉన్న సర్కారు మీద ఎన్ని అవాకులుచవాకులైన పేలవచ్చు. ఇప్పటివరకు జరిగింది ఇదే.

> 2024లో ఆంధ్రప్రదేశ్ లో కూటమి అధికారంలోకి వచ్చిన కొద్దిరోజులకే అక్కడ ఒక ఆంగ్ల దినపత్రిక కార్యాలయం మీద రాజకీయ కార్యకర్తలు దాడి చేసి విధ్వంసం సృష్టించారు. ఇటీవల ఆ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఒక ప్రముఖ తెలుగు దినపత్రిక కార్యాల యాల మీద గుంపులుగుంపులుగా రాజకీయ కార్యక ర్తలు దాడి చేసి ఒకే తరహాలో విధ్వంసానికి పాల్పడ్డారు. మీడియా మీద దాడి జరిగినప్పుడు బాధ్యతగా వ్యవహరించాల్సిన ప్రభుత్వంలోని పెద్దలు నిమ్మకు నీరెత్తినట్టు ఉండిపోయారు ఈ రెండు సందర్భాలలో.

గత పది సంవత్సరాల మీడియా వ్యవహారశైలి (బిహేవియర్) గనుక చూసినట్లయితే తెలంగాణలో ఒక్కు దగ్గర పెట్టుకుని ప్రవర్తించిన మీడియా ఆంధ్రప్రదేశ్ కు వెళ్లేసరికి ముఖ్యంగా గత ఐదేళ్లు, అక్కడి పాలకపక్షాన్ని ఎప్పుడు దింపేద్దామా అన్న పద్ధతిలోనే వ్యవహరించింది. తెలంగాణ ముఖ్యమంత్రిలాగా కాకుండా అక్కడ ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి వాటి వ్యవహారశైలిని తీవ్రంగా దుయ్యబట్టడంవరకే పరిమితమై ఉండటం అందుకు కారణం. తెలంగాణలో ప్రభుత్వానికి అడిగిమడిగి ఉండకపోతే తమ వ్యాపారం సాగదని తెలుసు, తమ పప్పులు ఇక్కడ ఉడకవని తెలుసు. ఇక్కడ కూర్చొని ఆంధ్రలో ఉన్న సర్కారు మీద ఎన్ని అవాకులు చవాకులైన పేలవచ్చు. ఇప్పటివరకు జరిగింది ఇదే. ఈ మీడియా సంస్థలు కూడా రాజకీయ నాయకులకంటే ఏం తీసిపోలేదు. సమయంకోసం వేచి ఉన్నాయనుకోవాలి.ఆ సమయం రానే వచ్చింది. 2023లో తెలంగాణలో అధికారం మార్పిడి జరగడం, ఆ తరువాత ఆరు మాసాల్లోనే 2024లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా అధికార మార్పిడి జరగడంతో ఈ మీడియా సంస్థలకు పట్టపగ్గాలు లేకుండా పోయింది.

ఒకటి రెండు మినహాయింపులు ఎక్కడైనా ఉండొచ్చు కానీ దాదాపుగా ఆంధ్ర ప్రాంతం వారి యాజమాన్యంలో ఉన్న మీడియా సంస్థలన్నీ అవి తెలుగు దినపత్రికలు కావచ్చు లేదా తెలుగు న్యూస్ ఛానళ్ళు కావచ్చు.. రెండు రాష్ట్రాల్లో ప్రతిపక్షంలో కూర్చున్న పార్టీలు భారత రాష్ట్ర సమితి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రెండిటి మీద తమ ప్రతాపం చూపించాలని నిర్ణయించినట్టు అర్థం అవుతున్నది. సంవత్సర కాలంగా అదే జరుగుతున్నది.

సత్యాన్వేషణ లక్ష్యంగా ఉండాల్సిన మీడియా వ్యాపారంగా మారిపోయింది. సరే, అది ఒక అనివార్యత, అంగీకరించక తప్పదు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు భారతదేశం అంతటా, ముఖ్యంగా జాతీయ మీడియాను చూసినా కూడా భారీ పెట్టుబడులతో, అధిక వ్యయంతో కూడుకున్నది కాబట్టి ఇది వ్యాపారంగానే మారింది. కనీస వ్యాపార నీతిసూత్రాలను కూడా గాలికి వదిలేసి ఒంటినిండా పులుముకోవడం. జాతీయ స్థాయిలో మీడియా చూడండి.. ఇంతకుముందు చెప్పినట్టు కొన్ని మినహాయింపులు ఉండవచ్చు కానీ మెజారిటీ మీడియా సంస్థల్ని విమర్శకులు ముద్దుగా 'గోదీ మీడియా' అని పిలుచుకుంటున్నారు. గోదీ మీడియా అంటే అధికార పక్షాల ఒళ్లో కూర్చొని వాళ్ళు చెప్పింది రాయడం, రాసిచ్చిందే చదవడం అని అర్థం.

రెండు తెలుగు రాష్ట్రాల దగ్గరికి వచ్చేసరికి మీడియా జాతీయ స్థాయిలో లాగా కాకుండా అధికారంలో ఎవరున్నా ఒక్క నాయకుడికోసమే పనిచేస్తూ ఉండటం. ఆ నాయకుడిని గద్దె నెక్కించడంకోసం తాపత్రయపడటం కనిపిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఏవిధంగా అయితేనేం ఆ కోరిక నెరవేరింది. అక్కడ జరుగుతున్న నిర్వాకం సరిపోలేదని ఆ నాయకుడిని తెలంగాణకు కూడా తెచ్చే ప్రయత్నంలో భాగంగానే మీడియా వ్యవహార శైలి ప్రస్తుతం ఉన్నదనే విమర్శలు ఎదుర్కొంటున్నది.

ఇటీవల తెలంగాణలో జరిగిన కొన్ని సంఘటనలు ఈ విమర్శలకు బలాన్ని చేకూరుస్తున్నాయని అనిపించక మానదు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024లో అధికారంలోకి రాగానే మళ్ళీ తెలంగాణలో పార్టీని బలోపేతం చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. కారణాలు ఏవైనా, 2015 తరువాత తెలంగాణలో ఆయన పార్టీ నిర్వీర్యం అయిపోయింది. 2018లో కాంగ్రెస్, కమ్యూనిస్టులతో కలిసి మళ్ళీ ఒకసారి తెలంగాణలోకి ప్రవేశించే విఫల ప్రయత్నం చేసారు. ఆయన నాయకత్వంలోని తెలుగుదేశంతో పొత్తు లేకపోతే ఆ ఎన్నికల్లోనే కాంగ్రెస్ తెలంగాణలో గెలిచి ఉండేదన్న మాటను కొట్టి పారేయడానికి వీలులేదు.

ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు ప్రదేశ్‌లో ఇటీవల మీడియా మీద జరిగిన దాడులను ఈ కాంగ్రెస్ మంత్రులు ఎందుకు ఖండించలేదు? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అయినా, ప్రతిపక్ష నాయకుడిని అయినా మీడియా పేరుతో వ్యక్తిగతంగా అప్రతిష్ఠపాలు చెయ్యడానికి ఎవరు ప్రయత్నించినా సహించి ఊరుకోదానికి వీల్లేదు. ఇక ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి 'సెలక్టివ్ రెస్పాన్స్' తీరు గురించి అంటారా? దానిని బట్టి ఆయన కు, మళ్లీ తెలంగాణ రాజకీయాల్లోకి ఆయనను తీసుకురావడానికి తపన పడుతున్న అభిమాన మీడియాకు ఏం జవాబు చెప్పాలో తెలంగాణ ప్రజలు నిర్ణయించుకుంటారు. మీడియా మీద జరిగిన దాడిని ఖండించాల్సిందే. అదే స్థాయిలో వ్యక్తిత్వ హననానికి పాల్పడే కల్పిత కథనాలను కూడా అందరూ ముక్తకంఠంతో ఖండించాల్సిందే. అది జరుగుతుందా?

> తాజాగా తెలంగాణలో ఒక టీవీ చానల్ కార్యాలయం మీద కొందరు రాజకీయ కార్యకర్తలు దాడి చేసి విధ్వంసం సృష్టించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని పెద్దలంతా ఆగమేఘాల మీద స్పందించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి కుమారుడయిన మరో ప్రముఖ మంత్రి ఆ దాడిని ఖండించారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న కొన్ని మీడియా సంస్థలకూ ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న పార్టీకి మధ్య ఉన్న సంబంధం ఇక్కడే అర్థం అవుతున్నది.

అమెరికాకు తల ఒగ్గితే భవిత అయోమయం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2025 జులై 8వ తేదీ నాటికి అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారతదేశానికి గడువు విధించిన నేపథ్యంలో వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్ నేతృత్వంలోని భారత బృందం, జేమీసన్ గ్రియర్ నేతృత్వంలోని అమెరికా బృందంతో వాషింగ్టన్‌లో 2 రోజుల చర్చలు జరిపింది. గోయల్ రెండు రోజుల క్రితం తిరిగి భారత దేశానికి వచ్చినప్పటికీ, వాణిజ్య కార్యదర్శి ఇంకా అమెరికాలో ఉన్నసమయంలో ట్రంప్ ఏకపక్షంగా భారతదేశంతో ఒక పెద్ద వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించాడు. ఇందులో భారతదేశాన్ని మరింత తెరవాలని స్పష్టమైన సందేశం ఉంది. అయితే వివరాలు ఇంకా వెల్లడించలేదు. ఇది ట్రంప్ 2025 మే 10న ప్రకటించిన అమెరికా మధ్యవర్తిగా ఇండో– పాక్ కాల్పుల విరమణ, దానితో అనుసంధానించిన అమెరికా– భారత వాణిజ్య ఒప్పంద ప్రకటన కొనసాగింపే. ఇది మరోసారి ఆర్ఎస్ఎస్ ప్రేరేపించిన మోదీ పాలన అమెరికా సామ్రాజ్యవాదానికి చేసిన దౌర్భాగ్యకర నయా వలసవాదానికి తలవంచే విధానాన్ని బయటపెడుతోంది. 2025 ఏప్రిల్ 2న ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా రక్షణాత్మక షరతులు, పరిమితులు విధిస్తూ జారీ చేసిన కార్యనిర్వాహక ఆదేశంలో భాగంగా ఉక్కు, అల్యూమినియంలపై 26% పన్నులు విధించడమే కాకుండా, భారత్‌లో తమ మార్కెట్‌కు అర్ధంకులు లేని ప్రవేశం కోసం డిమాండ్ చేశారు. ప్రపంచంలోని తూర్పున చైనా నుండి పశ్చిమ యూరప్, కెనడా వరకు పలు దేశాలు వెంటనే ప్రతిచర్యలు ప్రకటించాయి.లాటిన్ అమెరికా దేశాలు, ఆఫ్రికా దేశాలు కూడా ఈ ఏకపక్ష ట్రంప్ పన్నుల విధింపునకు వ్యతిరేకంగా గళమెత్తాయి. చైనా కౌంటర్ (ప్రత్యర్థిగా పన్నులుగా విధానానికి) టారిఫ్‌లకు ప్రతిచర్యగా ట్రంప్ చైనాతో రెండు దఫాల చర్చలతర్వాత వాణిజ్య ఒప్పందానికి వెళ్లాల్సి వచ్చింది. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి మాటలు పలికే మోదీ మాత్రం ట్రంప్ ఏకపక్షంగా బెదిరించే పద్ధతిలో పన్నులను విధించటం గురించి ఏమీ మాట్లాడకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. ఇప్పుడు ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంలో భారతదేశంలో తక్కువ వేతనంతో పని చేసే రంగాలైన టెక్స్‌టైల్, రత్నాభరణాలు, చర్మవస్తువులు, వస్త్రాలు, ప్లాస్టిక్, రసాయనాలు, రొయ్యలు, నూనెగింజలు, ద్రాక్ష, అరటిపండ్లపై అదనపు 26% పన్నుల నుండి పూర్తి మినహాయింపు కోసం వేదుకుంటుంటే, అమెరికా మాత్రం అధునాతన సాఫ్ట్ వేర్‌లు, పరిశ్రమల వస్తువులు, ఆటో లు, ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు, పెట్రో రసాయన ఉత్పత్తులు, మైన్, పాల ఉత్పత్తులు, ఆపిల్స్ ఇంతటితోనే కాకుండా జన్యుపరిణామం చేసిన పంటలపై డ్యూటీ మినహాయింపులు కోరుతోంది. ఈ ఒప్పందం ద్వారా 2025లో 191 బిలియన్ డాలర్లుగా ఉన్న ఇరు దేశాల వాణిజ్యాన్ని 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు పెంచాలన్నది లక్ష్యం. ఈ కొత్త ఒప్పందాన్ని 2025 జులై 8న ప్రకటించే అవకాశం ఉంది. స్వతంత్ర పరిశీలకుల ప్రకారం ట్రంప్ భారతదేశాన్ని మరింతగా తెరవాలి 'ఓపెన్ అప్ ఇండియా' అనేది 'స్టార్టప్ ఇండియా' చొరవను సూచిస్తుంది. ఇది స్టార్టప్‌లు, ఆవిష్కరణలకు మద్దతు ఇచ్చే పర్యావరణ వ్యవస్థను పెంపొందించే లక్ష్యంతో భారత ప్రభుత్వం ప్రధాన కార్యక్రమం. వ్యవస్థాపకత, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశాన్ని ఉద్యోగ సృష్టికర్తల దేశంగా మార్చడం దీని లక్ష్యం. ఈ చొరవ పన్ను మినహాయింపులు, నిధులకు సులభమైన ప్రాప్యత, మేధో సంపత్తి రక్షణకు మద్దతు వంటి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. కొత్తప్రకటన అధారంగా మోదీ పాలన అమెరికా ఉత్పత్తుల కోసం ఎరతివాచి పరచడానికి సిద్ధమవుతోంది. 2020 నివేదిక ప్రకారం ప్రపంచ బ్యాంకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇండెక్స్‌లో భారతదేశం 190 దేశాలలో 63వ స్థానంలో ఉంది. 2014లో 142వ స్థానం నుండి ఇది గణనీయమైన మెరుగుదల. 2021లో ప్రపంచ బ్యాంకు ఈ నివేదికను నిలిపివేసింది. కానీ అప్పటి వరకు భారతదేశం సాధించిన పురోగతి నియంత్రణ సంస్కరణలకు, మరింత వ్యాపార అనుకూల వాతావరణాన్ని సృష్టించడంలో దాని నిబద్ధతను హైలైట్ చేసింది. ఫలితంగా భారత ఔషధ పరిశ్రమపై తీవ్ర ప్రభావంపడడం, డిజిటలైజేషన్, కృత్రిమ మేధ (ఎఐ)వంటి సాంకేతిక విధానాలలో భారత్ కష్టపడి సాధించిన పురోగతిని దెబ్బతీసే పరిస్థితులు ఏర్పడుతాయి. సోయాబీన్, మొక్కజొన్న, ఆపిల్స్, పాలు మొదలైన వాటిపై అమెరికా ఒత్తిడి వల్ల వచ్చే కొత్త పన్ను మినహాయింపుల మొదటగా నష్టపోయేది,బలి పశువులు అయ్యేది రైతాంగమే. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులపై తక్కువ పన్నులు, జీపి (జెనిటికల్లి మాడిఫైడ్ జన్యుపరంగా మార్పిడి చేయబడింది ఉదాహరణకు బిటి విత్తనాలు) విత్తనాల స్వేచ్ఛా ప్రవేశం, అమెరికా అగ్రిబిజినెస్, బహుళజాతి కంపెనీల (ఎంఎన్‌సిల) స్వేచ్ఛా విస్తరణ భారత వ్యవసాయానికి ఘోర విపత్తుకావడం ఖాయం. ఇది 2020 సెప్టెంబర్‌లో ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) ఆదేశాల ప్రకారం కొవిడ్ సమయంలో నరేంద్ర మోడీ తీసుకొచ్చిన మూడు రైతు చట్టాలను గుర్తుకు తెస్తోంది. అదే విధంగా రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు అమెరికా – భారత పౌర అణు ఒప్పందాన్ని (సివిల్ న్యూక్లియర్ ఒప్పందాన్ని) కూడా ఈ వాణిజ్య ఒప్పందానికి అనుబంధంగా కలిపారు. దీనిలో భాగంగా అణుశక్తి చట్టాన్ని(అటామిక్ ఎనర్జీ చట్టం) సవరించడం, ప్రైవేట్ పెట్టుబడులకు అనుమతులు ఇవ్వడం, న్యూక్లియర్ ప్రమాదం జరిగితే కంపెనీల బాధ్యతను తగ్గించేలా సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ (అణు నష్టానికి పౌర బాధ్యత చట్టాన్ని) చట్టాన్ని సవరించడం మోడీ ప్రభుత్వం ప్రతిజ్ఞాబద్ధమైంది. 2025 బడ్జెట్‌లో విదేశీ న్యూక్లియర్ సంస్థలకు చిన్న మాడ్యులర్ రియాక్టర్లు నిర్మించడానికి మార్గం ఇచ్చినది. సారాంశంగా చెప్పాలంటే మోడీ పాలనకు ఉన్న అమెరికా సామ్రాజ్యవాద విధేయతే ఈ ట్రంప్ విధానాలకు లొంగిపోవడంలో ప్రతిబింబిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ట్రంప్ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సమయంలో రైతులు, కార్మికులు, అశేష భారత ప్రజల జీవనాధారాలను తృణప్రాయంగా విస్మరించి అమెరికా సామ్రాజ్యవాదానికి బానిసగా మారటం అత్యంత దురదృష్టకరం.

కొల్లిపర వెంకటేశ్వరరావు, 93923 25652

రామచంద్రుడు.. రణధీరుడేనా?



మాచనపల్లి శ్రీధర్
90527 89666

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరు అవుతారు అనే ఉత్కంఠకు తెరపడింది. మాజీ ఎంఎల్సీ బిజెపి సీనియర్ నేత రామచందర్ రావు పార్టీ నూతన అధ్యక్షునిగా నియమించబడ్డారు. ఈ నిర్ణయం కొంత మందికి నిరాశ కలిగించగా, మరి కొంత మందికి సంతోషాన్ని మిగిలించింది. కాంగ్రెస్ ప్రభుత్వం తో బలంగా కొట్లాడి రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో రాష్ట్రంలో అధికారంలోకి రావాలి అని బలంగా నిర్ణయించుకున్న వారికి ఈ నిర్ణయం చేదు గుళికలాగా మారింది. రామచందర్ రావు నిబద్ధతకు పార్టీలో సంవత్సరాలుగా వారు చేసిన సేవలకు ప్రతి ఒక్కరూ సంతృప్తికరంగానే ఉన్నప్పటికీ బలమైన నాయకత్వాన్ని బిజెపికి అందించి ఇప్పటికైనా తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలనే చాలా మందికి వారి సౌమ్యమైన వ్యవహార శైలి పట్ల మరో భావన కలిగి ఉంది. ఈ విషయం పట్ల ప్రమాణ స్వీకారం చేసిన రోజే నేరుగా స్పందించిన రామచంద్ర రావు నన్ను ఎవరైనా డమ్మీ అధ్యక్షుడు అని పిలిస్తే క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని, నేను నక్సలైట్లతో కొట్లాడాను సంవత్సరాలుగా పార్టీకి సేవ చేశాను. దూకుడు అంటే మాటలతో కాదు సిద్ధాంతానికి కట్టుబడి ఉండడం అని వారు వారి అభిప్రాయాన్ని వ్యక్తపరిచిన తీరు వారిపై ఇప్పటికే ఉన్న ఒత్తిడికి సాక్ష్యంగా నిలిచింది.

> దేశంలో జరిగే ఏ ఎన్నికల్లో బిజెపి గెలిచినా ఇక తెలంగాణలో గెలవడమే తరువాయి అని మీడియా సమావేశాల్లో ప్రగల్భాలు పలికే నాయకులు కనీసం వారి స్థానం కాకుండా వేరే ఏ ఒక్క స్థానాన్ని కూడా గెలిపించుకోలేకపోవడం, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం కంటే పార్లమెంట్ ఎన్నికల్లోనే పోటీ చేయదాని కి ఆసక్తి చూపించడం రాష్ట్రంలో ఆ పార్టీ స్థితిగతులకు ఉదాహరణగా నిలుస్తుంది.

తెలంగాణలో బిజెపి అధ్యక్షుల నియామకం ఎప్పుడు అయోమయానికి, అభద్రత భావానికి దారితీస్తూనే ఉంది. కెసిఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొట్లాడిన బండి సంజయ్ లాంటి నాయకుడిని ఎన్నికల ముందు తొలగించడం, ఇప్పుడు ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్ లాంటి దూకుడు స్వభావం గల బలమైన నాయకత్వాన్ని ముందుకు తీసుకురాకుండా సిద్ధాంతానికి కట్టుబడిన సౌమ్యమైన రామచందర్ రావుని అధ్యక్షునిగా నియమించడం బిజెపి అధిష్ఠానానికి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావాలి అనే భావన ఉందో లేదో అని చాలామంది విశ్లేషకులు బిజెపి సానుభూతిపరులు కూడా భావిస్తున్నారు.

క్రమశిక్షణకు, సిద్ధాంతానికి కట్టుబడి ఉండే భారతీయ జనతా పార్టీలో ఈ మధ్య కాలంలో పరోక్షంగా అసమ్మతి రాగం వినబడుతున్నది. నూతన అధ్యక్షుని నియమాకం తర్వాత కొంతమంది నాయకులు కార్యక్రమానికి హాజరు కాకుండా వ్యవహరించిన తీరు సందేహాలను కలిగిస్తుంది. రాజాసింగ్ లాంటి నాయకులు బహిరంగంగానే చేసిన ప్రకటనలు పార్టీకి రాజీనామా చేసిన తీరు బిజెపిలో ఉన్న అయోమయాన్ని తెలియజేసింది. దేశంలోనే బలంగా ఉన్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ విషయంలో నిర్ణయాలు తీసుకోవడంలో అనేక తప్పటడుగులు వేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నది. నిర్ణయాల్లో ఆలస్యం, లక్ష్యానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోక పోవడం, తెలంగాణ రాష్ట్రానికి ప్రకటించే ఇంచార్జీలు కూడా తరచుగా విఫలం అవుతుండడం, నాయకుల్లో పార్టీ కంటే వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యత పెరగడం, ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు సరైన గుర్తింపు లేకపోవడం, ఉపన్యాసాల్లో మాత్రమే కార్యకర్తలకు దొరికే ప్రోత్సాహం, కమిటీల్లో ఇతర విషయాల్లో పూర్తిగా నిర్లక్ష్యానికి గురికావడం, కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు అన్నట్లు తెలంగాణలో బిజెపి విఫలానికి అనేక కారణాలు రోజుకొకటి బయటపడుతున్నాయి.

దేశంలో జరిగే ఏ ఎన్నికల్లో బిజెపి గెలిచినా ఇక తెలంగాణలో గెలవడమే తరువాయి అని మీడియా సమావేశాల్లో ప్రగల్భాలు పలికే నాయకులు కనీసం వారి స్థానం కాకుండా వేరే ఏ ఒక్క స్థానాన్ని కూడా గెలిపించుకోలేకపోవడం, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం కంటే పార్లమెంట్ ఎన్నికల్లోనే పోటీ చేయడానికి ఆసక్తి చూపించడం రాష్ట్రంలో ఆ పార్టీ స్థితిగతులకు ఉదాహరణగా నిలుస్తుంది.

తెలంగాణ ప్రజలు కెసిఆర్‌కు ప్రత్యామ్నాయంగా ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో తప్పటడుగులు చేస్తున్నప్పటికీ బిజెపి క్షేత్రస్థాయిలో చేస్తున్న పోరాటాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఎన్నికల ముందు హడావిడి చేసే బిజెపి నాయకులు ప్రజా సమస్యలపై కొట్లాడే విషయంలో మాత్రం మీడియా పులుల్లాగా మారిపోతున్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎన్నో సమస్యలతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ అగ్ర నాయకుల మౌనం తెలంగాణ ప్రజలకు అనేక అనుమానాలను కలిగిస్తుంది. ఇది ఇలాగే కొనసాగితే ఇప్పుడు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన సీట్లు సగం కూడా రాబోయే ఎన్నికల్లో గెలుస్తారా అనే అనుమానం సొంత కార్యకర్తల్లోనే మిగిలి ఉంది.

ఇలాంటి క్లిష్ట తరుణంలో అధ్యక్ష బాధ్యతల స్వీకరించిన రామచంద్రరావు సంస్థాగత విషయాల పట్ల వారికి ఉన్న అవగాహనతో పార్టీని పటిష్టం చేస్తారా లేదా పెద్ద పెద్ద నాయకుల సూచనల మేరకు పనిచేసి సొంత ముద్ర వేయడంలో విఫలం అవుతారో కాలమే సమాధానం చెప్పాలి. బిజెపిలో ఉన్న సీనియర్ నాయకులు గతంలో అధ్యక్షులుగా పని చేసిన నాయకులు కూడా రామచందర్ రావుకు స్వేచ్ఛగా పనిచేసే అవకాశం ఇవ్వాలి. అలా కాకుండా వారి నిర్ణయాల మీదకే నూతన అధ్యక్షుడు పని చేయాలని కోరుకుంటే మాత్రం బిజెపి నావ పూర్తిగా మునిగే అవకాశం ఉంది. విద్యార్థి దశ నుంచి సమస్యలపై పోరాటం, ఆర్ఎస్ఎస్ వివిధ క్షేత్రాల సంఘటన పట్ల, క్షేత్రస్థాయిలో పార్టీ స్థితిగతుల పట్ల పూర్తి అవగాహన గల విద్యావంతుడైన రామచందర్ రావు ఎంత సామర్థ్యం గల నాయకుడు అయినప్పటికీ మారిన రాజకీయ పరిస్థితులు, రాజకీయాల్లో వాడుతున్న భాష, వ్యవహార శైలి వారి సౌమ్యమైన రాజకీయ విధానాలకు సరితూగుతాయో లేదా అనేది పెద్ద ప్రశ్నగా మిగులుతుంది. విషయ పరిజ్ఞానం విషయానికి కట్టుబడి మాట్లాడడం కంటే ప్రతిపక్షాలను తూలనాడడం, బూతులతో విరుచుకుపడడం ప్రస్తుత రాజకీయ స్టైల్. ఈ తరహా రాజకీయాలకు రామచందర్ రావు సరితూగి సత్తాను చాటుతారో లేదో కాలమే సమాధానం చెప్పాలి.

నర్సరీల్లో తొమ్మిది కోట్ల మొక్కలు సిద్ధం

- ఈ ఏడాది ఏడు కోట్ల మొక్కలు నాటాలి
- స్వచ్ఛదనం, పచ్ఛదనంపై వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క

మన తెలంగాణ/హైదరాబాద్: ఈసారి గత ఏడాది లక్ష్యానికి మించి ఏడు కోట్ల మొక్కలను నాటాలని నిర్ణయించినట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. నాటే మొక్కల్లో వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. ప్రస్తుతానికి నర్సరీల్లో దాదాపు తొమ్మిది కోట్ల మొక్కల వరకు సిద్ధం చేశామని చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో శనివారం స్వచ్ఛదనం, పచ్ఛదనంపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, డైరెక్టర్ సృజన, ఇఎన్‌సి కృపాకర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు, డిపిఓలు, డిఆర్‌డిఓలు, సీతఃఓలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం, పచ్ఛదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. గత ఏడాది ఆరు కోట్ల 90 లక్షల మొక్కలు నాటినట్లు నివేదిక ఇచ్చారని, అయితే నాటిన మొక్కల్లో ఎన్ని బతికాయో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని మంత్రి ఆదేశించారు. తాటి, ఈత, పండ్లమొక్కలను నాటాలని, చెట్లను ప్రజలకు ఆదాయంగా మారిస్తే వాళ్లే వాటిని సాదుకుంటారని తెలిపారు.

గ్రామస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలి

దోమలు, అంటురోగాలు రాకుండా నీటి నిలువ నివారణకు డ్రై డేను నిర్వహించి గ్రామస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఫాగింగ్, బ్లీచింగ్ నిత్యం జరగాలని, తాగునీటి ట్యాంకులను ప్రతి పదిరోజులకు ఒకసారి శుభ్రంచేయాలని చెప్పారు. స్వచ్ఛదనం పచ్ఛదనం నివేదికను రోజువారీగా నివేదించాలని సూచించారు. మొక్కలు నాటేందుకు గుంతలను సిద్ధం చేయాలని, ఇప్పటివరకు 50 శాతం గుంతలనే పూర్తి చేసినందున యుద్ధ ప్రాతిపదికన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించాలని అన్నారు.

మరో 30ఏళ్లు జీవించాలని ఆశగా ఉంది

నేడు 90వ పుట్టిన రోజు సందర్భంగా దలైలామా

న్యూఢిల్లీ: టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా వారసుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన తన మనసు లోని మరో విషయాన్ని బయటపెట్టారు. జులై 6న తన 90వ పుట్టిన రోజు వేడుక నిర్వహించుకోనున్న నేపథ్యంలో ఆయన అనుచరులు దలైలామా దీర్ఘాయుష్సు కోసం పలు ప్రార్థనలు నిర్వహించారు. టిబెట్ గురువు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేస్తూమరో 30–40 ఏళ్లు జీవించాలని ఉందనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

కొనసాగుతున్న అల్పపీడన ప్రభావం

రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వర్షాలు

మనతెలంగాణ/హైదరాబాద్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి కొనసాగుతొందని, ఈ ప్రభావంతో రాష్ట్రంలో నాలుగురోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదివారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతోపాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మరో మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

విహారయాత్రలో విషాదం

- ఇద్దరు మహిళలు మృతి
- వికారాబాద్ జిల్లా సర్పన్‌పల్లిలో ఘటన

మన తెలంగాణ/వికారాబాద్ జిల్లా ప్రతినిధి: విహారయాత్రలో విషాదం చోటు చేసుకుంది. వికారాబాద్ జిల్లా సర్పన్‌పల్లి సమీపంలోని విల్డర్‌నెస్ రిసార్ట్స్‌లో విహారయాత్రకువెళ్లి ప్రాజెక్ట్‌పలో బోటుపై ప్రయాణం చేస్తుండగా బోల్తాపడడంతో ఇద్దరు మహిళలు మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులు వికారాబాద్‌లోని ప్రభుత్వ, ఈషా ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. బీహార్ రాష్ట్రానికి చెందిన కొందరు పర్యాటకులు హైదరాబాద్ మియాపూర్‌లో ఉంటున్న తమబంధువుల ఇంటికి వచ్చారు. విహారయాత్ర కోసం వికారాబాద్ సమీపంలోని సర్పన్‌పల్లి గ్రామ పరిధిలోని బిల్వర్నెస్ రిసార్ట్స్‌కు వచ్చారు. అక్కడ వారు బోటుపై ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు పడవ బోల్తాపడింది. పడవలో ఇద్దరు నుండి ముగ్గురు మాత్రమే ప్రయాణించాల్సింది ఉండగా ఒకేసారి ఐదు నుంచి ఏడుగురు ఎక్కడంతో బరువు అధికమై బోల్తా పడింది. ఈత రాకపోవడంతో రీటాకుమారి (55), పూనంసింగ్ (56) ఇద్దరు మహిళలు మృతి చెందారు. పడవబోల్తా పడిన పడడాన్ని చూసిన సమీప గ్రామప్రజలు మరో ముగ్గురిని రక్షించారు.

సుఖ్‌బీర్ బాదల్‌ను దోషిగా ప్రకటించిన తఖ్త్ పాట్నా సాహిబ్

చండీగఢ్: బీహార్‌లోని తఖ్త్ శ్రీ పాట్నా సాహిబ్ ప్రధాన పూజారి శనివారం శిరోమణి అకాలీదళ్ చీఫ్ సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌ను తమ ముందు హాజరు కాకపోవడం, ఆదేశాలను విస్మరించినందుకు 'తంఖయ్య'(మతపరమైన శిక్ష కు దోషి)గా ప్రకటించారు. తఖ్త్ శ్రీపాట్నా సాహిబ్ సిక్కు మతం ఐదు తాత్కాలిక స్థానాలలో ఒకటి. అమృత్‌సర్‌లోని అకాల్ తఖ్త్ అత్యున్నత తాత్కాలిక స్థానం. గత సంవత్సరం ఆగస్టులో, బాదల్‌ను అకాల్ తఖ్త్ 'తంఖయ్య' అని ప్రకటించింది. తరువాత డిసెంబర్‌లో పంజాబ్‌లోని శిరోమణి అకాలీదళ్ ప్రభుత్వం 2007 నుండి 2017 వరకు చేసిన తప్పులకు 'తంఖహ్'(మతపరమైన శిక్ష) వేసింది. తఖ్త్ శ్రీపాట్నా సాహిబ్ జతేదార్, ప్రధాన 'గ్రంథి' జ్ఞాని బల్దేవ్ సింగ్ శనివారం బీహార్‌లోని పాట్నాలో బాదల్ 'తంఖయ్య'గా ప్రకటించారు.

సైఫ్ అలీఖాన్ చేజారిన రూ.15వేల కోట్ల ఆస్తి

భోపాల్‌లో పూర్వీకుల ఆస్తిని 'శత్రువు ఆస్తి'గా పేర్కొన్న కోర్టు

భోపాల్: మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో దాదాపు రూ.15 వేల కోట్ల పూర్వీకుల ఆస్తిపై సైఫ్ అలీఖాన్ ఆయన కుటుంబ సభ్యులు హక్కులను కోల్పోయారు. మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పుతో ఈ విషయం స్పష్టమైంది. భోపాల్ రాజకుటుంబ వారసత్వ వివాదంలో నటుడు సైఫ్ అలీఖాన్, అతడి సోదరీమణులు సోహా, సభా, తల్లి షర్మిలా టాగూర్‌లను ఆస్తుల వారసులుగా పేర్కొంటూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను మధ్యప్రదేశ్ హైకోర్టు కొట్టివేసింది. నిజానికి సైఫ్ అలీఖాన్ ముత్తాత కుమార్తె సాజిదా సుల్తానాకు మద్దతుగా గతంలో జరిగిన ఆస్తి పంపిణీని సవాల్ చేస్తూ నవాబ్ హమీదుల్లా ఖాన్ వారసులు దాఖలు చేసిన అపీలులో ఈ తీర్పు వచ్చింది. 1960లో సాజిదా సుల్తానాను భోపాల్ వారసులిగా గుర్తించి, గతంలో తీసుకున్న నిర్ణయంప్రకారం పూర్వీకుల ఆస్తిని సాజిదా సుల్తానాకు అప్పగించారు. 1960లో అప్పటి నవాబ్ మరణించిన సమయంలో వర్తించే 1937 ముస్లిం పర్సనల్ లా(షరియత్) చట్టం ప్రకారం ప్రైవేటు ఆస్తులను విభజించాలని కోరుతూ వారి వారసులు 1999లో ట్రయల్ కోర్టును ఆశ్రయించారు. విభజన తర్వాత పాకిస్తాన్‌కు వలసవెళ్లిన వ్యక్తుల ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి ఎనిమీ ప్రాపర్టీ చట్టం ప్రభుత్వానికి వీలు కల్పిస్తుంది. భోపాల్‌లోని పటౌడి కుటుంబం ఆస్తులను 'శత్రువుఆస్తి'గా ప్రకటిస్తూ, కస్టోడియన్ ఆఫ్ ఎనిమీ ప్రాపర్టీ డిపార్ట్‌మెంట్ 2014లో జారీచేసిన నోటీసులో పేర్కొన్నారు. సైఫ్ 2015లో ఆ ప్రకటనకు వ్యతిరేకంగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి తాత్కాలిక స్టే పొందారు. కానీ, కోర్టు 2024 డిసెంబర్ 13న స్టే ఎత్తివేసింది. భోపాల్‌లోని తన కుటుంబానికి చెందిన రూ.15 వేల కోట్ల విలువైన పూర్వీకుల ఆస్తులను శత్రువు ఆస్తిగా విభజించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, సైఫ్ అలీఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను మధ్యప్రదేశ్ హైకోర్టు తిరస్కరించడంతో అతనికి చట్టపరమైన సవాళ్లు పెరిగాయి. సైఫ్ అలీఖాన్ బాల్యంలో నివసించిన ఫ్లాగ్ స్టాఫ్ హౌస్, నూర్ ఉఫ్ సాబా ప్యాలెస్, దార్ ఉస్ సలాం, హబీబీబంగ్లా, అహ్మదాబాద్ ప్యాలెస్, కోహెఫిజా ప్రాపర్టీ వంటి ఆస్తులకు ఈ తీర్పు వర్తిస్తుంది. విభజన తర్వాత 1950లో సాజిదా సుల్తానా, అక్క అబిదాసుల్తానా పాకిస్తాన్‌కు శాశ్వతంగా వలసపోయింది. 1960లో సాజిదాను భోపాల్ నవాబ్ బేగంగా అధికారికంగా గుర్తించారు. 1995 సెప్టెంబర్ 20న సాజిదా సుల్తానా మరణించారు.

AUTHUM **భౌతం ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: 707, రహేజా సెంటర్, ఫ్రీ ప్రెస్ జర్నల్ రోడ్, నారిమన్ పాయింట్, ముంబయి- 400021.
బ్రాంచ్ కార్యాలయం : నం. 6-3-248/బి/1, ధ్రువ ఆర్కేడ్, 3ఏ అంతస్తు, రోడ్ నెం.1, నవీన్ నగర్, బంజారాహిల్స్, హైదరాబాద్-500034

స్వాధీనతా మరియు డిమ్‌ మ్ నోటీసు (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(2) ప్రకారం)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా, **భౌతం ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్** (పూర్వపు మెస్సర్స్ రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్, ("RCFL") తో యొక్క అధీకృత అధికారి **భౌతం ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ("AIIL")** నుండి విడిపోయినందున (ఎన్‌సిఎల్‌టి ఉత్తర్వు తేదీ: 10.05.2024ను అనుసరిస్తూ) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను డిమాండ్ నోటీసు జారీచేసి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్ లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద వారికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకమదారు క్రింద తెలిపిన **ఆస్తిని దిగువ తెలిపిన తేదీలలో స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **భౌతం ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం ఛార్జికి లోబడియుండును. సదరు నోటీసు స్వీకరణ తేదీ తరువాత 30 రోజులలోగా తనఖా పెట్టిన ఆస్తిని విడిపించుకొను హక్కు రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు కలిగి ఉన్నారని ఇందుమూలంగా కోరడమైనది.

క్ర.సం.	రుణ ఖాతా నెం.లు/ రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు మరియు చిరునామా వివరములు	డిమాండ్ నోటీసు తేదీ	భౌతిక స్వాధీనత తేదీ	డిమాండ్ నోటీసులో తెలిపిన మొత్తం (రూ.)
1.	రుణ ఖాతా నం: RLMRHYD000337060,RLMRHYD000337062, RLMRHYD000337063, RLMRHYD000337064, RLMRHYD000337065, RLMRHYD000337066, RLMRHYD000337067, RLMRHYD000337068, RLMRHYD000337069, RLMRHYD000337070 / నక్షత్ర హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్. రఘువీర్ రెడ్డి మాదిరెడ్డి, రవి కిరణ్ పి., పళ్లిక్ల సోలమన్ రెడ్డి.	02.11.2022	04.07.2025	తేదీ : 18.10.2022 నాటికి రూ. 1,38,59,124/- (రూపాయలు ఒక కోటి ముప్పై ఎనిమిది లక్షల యాభై తొమ్మిది వేల నూట ఇరవై నాలుగు మాత్రమే)

ఆస్తుల వివరణ : ఆస్తి వివరణ, ఆస్తి / సెక్యూరిటీ ఇంటరెస్ట్ వివరములు: ఎల్‌బి నగర్, రంగారెడ్డి టౌన్ రిజిస్ట్రేషన్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయము బడంగ్‌పేట్ గ్రామపంచాయతి క్రింద రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, బడంగ్‌పేట్ గ్రామం వద్ద సర్వే నం.లు 183, 184 మరియు 185 లలో 185 చ.గ.లు లేదా తత్సమానమైన 154.68 చ.మీ.ల. విస్తీర్ణంగల ప్లాట్ నం.లు 15 ఉత్తర భాగము & 16 లోగల భూమి యావదాస్తి
సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం. 17 దక్షిణం: ప్లాట్ నం. 15, దక్షిణ భాగము, తూర్పు: పొరుగు వారి భూమి, పడమర: 33' వెడల్పు రోడ్డు.

తేది : 04.07.2025 అధీకృత అధికారి,
ప్రదేశం : బడంగ్‌పేట్, **భౌతం ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్**

IDBI BANK **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్**, 3ఏ అంతస్తు, దోరే నం. 5-9-89/1 మరియు 2, చాపెల్ రోడ్, హైదరాబాద్-500001, తెలంగాణ. www.idbibank.in, ఇ-మెయిల్: dv.krishna@idbi.co.in
CIN:65190MH2004GOI148838

అమ్మకం ప్రకటన

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
అనుబంధం–IV–ఎ, (రూల్ 9(1) నిబంధనలను చూడుము)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9(1) తో చదువబడుతూ **స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.**

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) అగు **శ్రీ గోపి కృష్ణ ఇండుప్రియాల్ మరియు శ్రీమతి ఇండుప్రియాల్ అరుణ** మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క సెక్యూర్డ్ క్రెడిటరీస్ తనఖా/ కుదువ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తులను ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్‌గా అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెందిన బకాయి మొత్తము **తేదీ : 11.06.2025** నాటికి **రూ.75,54,890.10** (రూపాయలు డెబ్భై ఐదు లక్షల యాభై నాలుగు వేల ఎనిమిది వందల తొంభై మరియు పైసలు పది మాత్రమే) అను మరియు వేసుకొనుటకు సదరు ఆస్తిని **"ఎక్కడ ఎలా ఉంటో", "ఏది ఎలా ఉంటో"** మరియు **"ఏదైతే ఎలా ఉంటో అది అలాగే"** ప్రాతిపదికన **తేదీ: 22 జూలై, 2025**న అమ్మడమును, రిజర్వు ధర మరియు బయానా దిగువ విధంగా ఉన్నది.

ముఖ్యమైన తేదీలు	
బిడ్డు పత్రములు అమ్మకపు తేదీ	07 జూలై, 2025 నుండి
ధరాభీ తేదీ	07 జూలై, 2025 నుండి 20 జూలై, 2025 వరకు ఉ.10.30 గం.ల నుండి సా.5.00 గం.ల వరకు మధ్యన్న అనుమతితో ప్రతి పనిదినమన
బిడ్డు దాఖలు కొరకు ఆఖరు తేదీ	21 జూలై, 2025
బిడ్డు తెరచు తేదీ	21 జూలై, 2025
ఇ-వేలం తేదీ మరియు సమయం	22 జూలై, 2025న ఉ.11.00 గం.ల నుండి మ. 12.00 గం.ల వరకు

వివరములు			రిజర్వు ధర (రూ.లక్షలలో)	బయానా (రూ.లక్షలలో)
స్థిరాస్తి వివరాలు			రూ. 53.15	రూ.5.32
మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ మరియు మండలం పరిధిలో కాప్రా ఎల్లారెడ్డిగూడ పట్ట 50.12 చ.మీ.లకు సమానమైన 59.96 చ.గ.ల భూమి అవిభాజ్య వాటాతో పాటు (603.59 చ.మీ.లకు సమానమైన 722.00 చ.గ.లలో) స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కారు పార్కింగ్ ఏరియా మరియు కామన్ ఏరియాలతో కలుపుకొని 1421 చ.అ.ల బిల్టప్ ఏరియాతో సర్వే నెం.5ని/ఆ లో **"శ్రీ సాయి కెనిజెన్స్"**లోని 4ఏ అంతస్తు, నెం.401 గల రెసిడెన్షియల్ ఫ్లాట్ యావత్తు.				
దిక్కులు	ఫ్లాట్ యొక్క సరిహద్దులు	భవనం యొక్క సరిహద్దులు		
ఉత్తరం	ఖాళీ ప్రదేశం	15'-00" వెడల్పు రోడ్డు		
దక్షిణం	ఖాళీ ప్రదేశం	పి. పద్మావతి కి చెందిన ఇం.నం. 2-44/1 గల ఇల్లు		
తూర్పు	ఖాళీ ప్రదేశం	ఏండం ఐయుష్కు చెందిన ఇం.నం. 2-33/4/2 గల ఇల్లు		
పడమర	లిఫ్ట్, కారిడార్ మరియు స్టెయిర్ కేస్	40'-00" వెడల్పు రోడ్డు.		

సంక్షిప్త నియమ నిబంధనలు:

- ఆసక్తి గల బిడ్డర్లు చెల్లింపు దృవీకరణలతో పాటు పైన తెలిపిన దిరుగామాలో అధీకృత అధికారికి వ్యక్తిగతముగా కాపైన పత్రములు (ఫోటో గుర్తింపు మరియు నివాస గుర్తింపు) అగాన పాన్ కార్డ్ (తప్పనిసరి), ఆధార్ కార్డ్, పాస్‌పోర్ట్, ఓటర్‌ఐడి కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ మొగాను వాటితో పాటు దాఖలు చేయవలెను. ఆన్‌లైన్ బిడ్డు మరియు ఆసుతంచరం మరియు తిరస్కరించబడును. బిడ్డర్లు అవసరమైన పత్రములతోపాటు బిడ్డును మరియు పూర్తి చేసిన ఫార్మాట్‌లను వ్యక్తిగతముగా పైన తెలిపిన చిరునామా వద్ద అధీకృత అధికారిని సందర్శించి దాఖలు చేయవలెను.
- ఆసక్తి గల బిడ్డర్లకు ధరావత్తుపై ఎటువంటి వడ్డీ చెల్లించరు. బిడ్డు దాఖలు చేసిన తరువాత బిడ్డర్లు ఇ-వేలములో పాల్గొనలేక పోయినచో అట్టి ధరావత్తు రద్దు అగును. బిడ్డు తెరచు తేదీ నుండి 3 వేలల వరకు ఉత్కృష్ట బిడ్డర్ల ధరావత్తును అధీకృత అధికారి నిలిపివేయబడును.
- ధరావత్తు మరియు ఇతర నిర్దిష్ట పత్రములు స్వీకరించిన తరువాత అట్టి విషయములలో సరిగ్గా ఉన్నచో అట్టి ఆసక్తి గల బిడ్డర్లకు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ అంతరెస్ సిస్టమ్స్ లిమిటెడ్, ద్వారా ఇ-వేలములో పాల్గొనుటకు తప్పనిసరి అయిన "యూజర్ ఐడి & పాస్‌వర్డ్"ను వారి వ్యాలిడ్ ఇ-మెయిల్ విరుగామాలకు ఇ-మెయిల్ ద్వారా కేటాయించబడును.
- విజేత బిడ్డరు అమ్మకము ధరలో 25%ను (అంతకుముందు డిపాజిట్ చేసిన ధరావత్తు మినహాయించి) అమ్మకము ఖరారైన వెంటనే ఆదే రోజున డిపాజిట్ చేయవలెను. అమ్మకము ధరలో బ్యాలెన్స్ మొత్తమును అమ్మకము ఖరారైన తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించవలెను లేదా అధీకృత అధికారి ద్వారా చేసుకున్న ఒప్పందమునపై సమయమును పొడిగించుకొనవచ్చును. ఒక వేళ నిర్దిష్ట సమయములోగా విజేత బిడ్డరు బ్యాలెన్స్ మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనచో ధరావత్తుతో సహా అంతకుమందు చెల్లించిన మొత్తములన్నియు రద్దు అగును. విక్రయ తేదీ నుండి 3 వేలల వరకు మిగ్గురు అత్యధిక బిడ్డర్ల ధరావత్తును అధీకృత అధికారి నిలిపివేసెదరు.
- ధరావత్తు మరియు ఇతర అవసరమైన దాకుమెంట్లు స్వీకరించిన తర్వాత, అన్ని విధములుగా సరైనవని భావించినచో అర్హ ఆసక్తిగల బిడ్డర్లకు "యూజర్ ఐడి & పాస్‌వర్డ్"ను ఏర్పాటు చేసి వారి వ్యాలిడ్ ఇ-మెయిల్ విరుగామాకు ఇ-వేలం **సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ అంతరెస్ సిస్టమ్స్ లిమిటెడ్** ద్వారా ఇ-మెయిల్ పంపబడును (ఇ-వేలంలో పాల్గొనుటకు తప్పనిసరి)
- విజేత బిడ్డరు అమ్మకం ఖరారైన ఆదే రోజున (చెల్లింపు ధరావత్తును మినహాయించి) అమ్మకం ధరలో 25%ను వెంటనే డిపాజిట్ చేయవలెను. అమ్మకం ధరలో బ్యాలెన్స్ మొత్తమును అమ్మకము ఖరారు తేదీనుండి **15 రోజులలోగా** చెల్లించవలెను లేదా అధీకృత అధికారి ఒప్పందం మేరకు సమయం పొడగించబడును ఒకవేళ బ్యాలెన్స్ మొత్తమును విజేత బిడ్డరు నిర్దిష్ట గడువులోగా చెల్లించులలో విఫలమైనచో ధరావత్తుతో కలుపుకొని మొత్తం అంతయూ రద్దు చేయబడును.
- తదోఁ పరకు మరియు ఇకమ్మందు ఏవైనా బకాయిల (చట్టబద్ధ లేదా ఇతర విధములైన)పై అధీకృత అధికారి భార్యత వహించరు మరియు బకాయిలతో కలుపుకొని చెల్లించలేకపోయినచో విజేత బిడ్డరు పేరున ఆస్తిని ఐబిఐ చేయు సమయంలో ప్రాధాన్యతమగును మరియు అట్టి బకాయిలను విజేత కొనుగోలుదారు భుక్తతో భరించవలెను. వీటిపై సరియైన సమాచారం ఏర్పాటు చేయుటకు ఐబిఐ వారు ఎటువంటి భార్యత వహించరు. అంతేగాక స్థిరాస్తుల ఐబిఐ కొరకు అవసరమైన వ్యయములు అగాన స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్, ఖర్చులు, పన్ను బకాయిలు ఏవైనా ఉంటే మొగాను వాటిని విజేత బిడ్డరే భరించుట అవసరము.
- చట్ట ప్రకారం ఏదైన అధికారం నుండి బకాయిలు కొరకు లేదా ఏవైనా ఆసుపంలు సేకరించుట కొరకు లేదా స్థిరాస్తులు వివాదంలో ఏవైనా తప్పిదములు/ తీసివేతలు/ పుత్యాసములు /కొరతలు మొగు వాటి గురించి అధీకృత అధికారిగాని మరియు ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ వారు కానీ భార్యత వహించరు. ఈ అమ్మకం ప్రకటనలో ఏవైనా తప్పిదములు లేదా సృష్టతలు లేదా తీసివేతలకు మారా అధీకృత అధికారిగాని మరియు ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ వారు కానీ భార్యత వహించరు.
- ఎటువంటి ముందస్తు కారణం తెలుపకుండా అన్ని బిడ్డు లేదా ఏవైనా బిడ్డు స్వీకరించుటకు లేదా నిరాకరించుటకు అధీకృత అధికారి పూర్తి హక్కులు కలవు. ఒకవేళ అన్ని బిడ్డు నిరాకరించిన అధీకృత అధికారి దట్టంలోని సూచించిన విధానములో అప్పటికి ఏవైనా మార్గంలో ఆమ్మకము హక్కులు కలిగివున్నారు.
- అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు ఐబిఐ బ్యాంక్ వారి వెబ్‌సైట్ అగాన www.idbibank.in. కు అనుసంధానం చేసా రెఫర్ చేయడమైనది. ఏవైనా స్పష్టతల కొరకు ఆసక్తిగల పార్టీలు **శ్రీ వెంకట కృష్ణ రెడ్డి దేవిరెడ్డి**, DGM (బిలి: 040-67694111, ఇ-మెయిల్: dv.krishna@idbi.co.in) **మరియు శ్రీమతి ప్రియా మలిరెడ్డి**, AGM (బిలి: 8484012019, ఇ-మెయిల్: priya.malireddi@idbi.co.in) సంప్రదించవచ్చును.
- ఇ-వేలం సాఫ్ట్ కొరకు **మెస్ బి.ఎం.సుశ్మిత/ శ్రీమతి పూజా ఎం.** మొబైల్: 8951944383/ 9686196751, E-mail: sushmitha.b@antaressystems.com/ pooja.m@antaressystems.com, వెబ్‌సైట్: https://www.bankeauctionwizard.com, **అంతరెస్ సిస్టమ్స్ లిమిటెడ్, "హోంగసము"** నెం. 137/3, బెంగళూరు-మైసూర్ రోడ్డు, మెట్రో పిల్లర్ పి-696 ఎదురుగా, కెంగేరి, బెంగళూరు-560060ను సంప్రదించవచ్చును.

రూల్స్ యొక్క రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన 15 రోజుల నోటీసు

1. రుణగ్రహీతలు అయిన **శ్రీ గోపి కృష్ణ ఇండుప్రియాల్ మరియు శ్రీమతి ఇండుప్రియాల్ అరుణ** లకు తెలియజేయడమేమనగా సదరు రూల్స్‌లోని రూల్ 9(1) క్రింద బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా ఈ నోటీసు తేది నుండి 15 రోజుల తరువాత పైన తెలిపిన స్థిరాస్తి విక్రయించబడును.
2. అయినప్పటికీ సంబంధిత రుణగ్రహీతలు బకాయి మొత్తం **తేదీ: 11.06.2025** నాటికి **రూ.75,54,890.10 మరియు తేదీ. 12.06.2025** నుండి వర్తింపుతో దానిపై తదుపరి వడ్డీ, చార్జీలు, ఖర్చులతో చెల్లించినచో స్వాధీనం చేసుకున్న స్థిరాస్తులను తిరిగి పొందగలరు. ఒకవేళ సంబంధిత రుణగ్రహీతలు ఈ నోటీసు తేదీ నుండి రూల్ 9(1) ప్రకారం వర్తించు సమయంలోగా డిమాండ్ చేసిన విధ

మన తెలంగాణ క్లాసిఫైడ్స్

VILLA FOR SALE

★ Luxury విల్లా for SALE @ Pati, Patancheru | 2.48 Cr. (మార్కెట్ ధర 2.55 Cr.) Direct Owner, No Brokerage. **Call Ram: 6309179555.**

MT-24-2336

★ హయాత్ నగర్ లో విజయవాడ హైవేకి వీరభద్ర కాలనీ, నజ్ రిజిస్టర్ ఆఫీస్ దగ్గరలో G+2, 267 గజాలలో తూర్పు ఫేస్ ఇల్లు అమ్మబడును. 6300772131

MT-24-2327

OLD AGE HOME

★ 16 సంవత్సరాల అనుభవం గల గ్రేడ్ వృద్ధాశ్రమం & హోమ్ కేర్ సర్వీస్ మా దగ్గర మంచాన ఉన్నవారికి, మానసికంగా కృంగినవారికి పక్షవాతం గలవారి భార్యభర్తలకు డీలక్స్ ఎసి, నాన్ ఎసి రూమ్స్ ధార్మిక్, అంబులెన్స్ సౌకర్యం కలదు. మీ ఇంటి వద్దే అమలు. అనిందిత్య పంపగలం కేర్ టేకర్స్ ను, నర్సులను గంటలు, రోజులు, నెలకు లాగా పంపబడును సంప్ర: నిజాంపేట్ x రోడ్, జెఎన్‌టియు మెట్రో స్టేషన్, హైదరాబాద్ మరియు మెయిన్ రోడ్ సంగారెడ్డి 9550389673, 7331146128.

MT-24-2385

HOUSE FOR SALE MIYAPUR

★ Miyapur independent House: 100 sq.yd. G+1+Pent House is For Sale @ Rs. 1.10 cr. Rental Income Rs. 30,000/-. **Call: 90140 17188**

MT-24-2194

FLATS FOR SALE

★ **HMDA LAYOUT** Batasingaram (V) nearby village houses ready to construction, per sq.yds 19000/- (negotiable) with RERA number, full development. **7207671359.**

MT-24-2154

★ రూ.37,50,000/- కే ఉప్పల్ కి దగ్గర్లో కాచవాని సింగారం ప్రాంతంలో 2 BHK Flats అమ్మబడును. 10 + Amenities లోను సౌకర్యం కలదు. **ఫోన్ : 888 644 2225.**

MT-24-2378

ప్లాటు అమ్మబడును

★ 150 చదరపు గజాల ప్లాట్ నెం 23 శ్రీ లక్ష్మీ స్వామి హోమ్స్ దాతరపల్లి గ్రామం, యాదగిరిగుట్ట సంప్రదించండి: **7569604150**

MT-24-2392

PLOT FOR SALE

★ **HMDA Appr.** Plot for Sale 200 Sq. Yds @ Patancheru,367 Sq. Yds @ Shankarpally, RERA/ DTCP Appr. 348 Sq. Yds @ Yadagirigutta. Looking for Hafeezpet Plot Development. **Ph: 9032493766.**

MT-24-2381

★ లింగంపల్లి రైల్వేస్టేషన్ నుండి 3 Km వాకబుల్ డిస్టెన్స్ ఉంది. East Face 250 Yads, Open Plot కాంపౌండ్ తో ఉంది, అమ్మబడును. నెగోషియబుల్. **9989447082.**

MT-24-2378

★ **SALE Vasanthnagar, KPHB** Nr to JNTU metro stn & nexus mall, 267 sq.yds, S/F, clear title open PLOT, no mediators. Ph: 9490750764, 9490117931.

MT-24-2153

★ 10 Villa Plots Dtcp & Rera Approved In Heart Of Sadashivpet Town Residential Area. Ready To Construct. Layout With All Developed Facilities And Approach From 60ft Road. Bank Loan Available. Contact: 9030408799. 9246547179.

MT-24-2102

LAND FOR SALE

★ 11 acres land for sale Mumbai highway North Facing land Near Woxsen University, Kamkol Toll plaza,55 kms from Patancheru ORR Exit. Call 9640354915.

MT-24-1514

అద్దెకు ఇవ్వబడును

★ ఖానాపూర్ లో గోడౌన్స్ అద్దెకు ఇవ్వబడును. మరియు కోకాపేట్, ఖానాపూర్ లో లేబర్ రూమ్స్ అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి: **8019709927 / 9676209926.**

MT-24-2199

BUSINESS OFFER

★ మీకు తెలుసా? రియల్ ఎస్టేట్ రంగం లో స్థిరపడ్డ వారు నెలకు లక్షల్లో సంపాదించడానికి అవకాశం ఉంది. రియల్ ఎస్టేట్ లో పార్ట్ టైం /ఫుల్ టైం వర్క్ చేయడం ద్వారా మంచి ఆదాయం సంపాదించడం మరియు ఫీల్డ్ వర్క్ లేకుండా కస్టమర్స్ ని కనుక్కోవడం ఎలా అనే అంశం పై ఉచిత సెమినార్. **ఫోన్ : 9849416132.**

MT-24-2333

SHOPS FOR RENT

★ 2 Shops For Rent Ground, 1st Floor 1600 Sft Each, Punjagutta Main Road Beside Petrol Pump. **Call 9390124346, 9703392812.**

MT-24-2167

TELLAPUR

★ New Deluxe Gated community Flats, Villas TELLAPUR, MIYAPUR, MEDCHAL, Open Plots Medchal, Warangal Highway KOLANPAKA, Srisailam Highway MYSIGANDI, Bombay HighWay KANDI FARM LANDS JADCHARLA, NARAYAN KHED Contact Site Visit **SATYA GROUP Dr SATYAM MADE : 72071 33444 / 72072 33444**

MT-24-2322

HANGZ OVERSEAS CONSULTANTS

20 YEARS OF EXPERIENCE

1) We Do All Typs Of Visit Visa
2) Student Visa For All Countries
3) Very Cheap Flights Booking Globally
4) Europe Work Permit Available With Good Salary
A. Ukraine, B. Croatia, C. Belarus

AZHARBHAJAN WORK PERMIT ALSO AVAILABLE URJENT REQUIREMENTS

W/A 7569075575, 7997861910
Hangzoverseas@gmail.com

UMRAH TOURS PACKAGES
Starting From 78K For 15 Days
Deluxe 90K For 15 Days 88K

MT-24-2387

GUIDANCE: NRI/IQ: AP/TS/KAR/TN/PONDY

MD MS RADIO, GM, EM, PEADIA, TBCD, DERMAT, ANEASTHESIA, SPM, PSYCHIATRY, PATHO, MICRO PHARMACOLOGY, BIOCHEM., GENERAL SURGERY ORTHOPAEDIC, GYANACOLOGY (OBG) / ENT/OPTHAL

BDS, B.V.Sc, BAMS, BHMS

MBBS 18L / 20L / YEAR TN & pondycherry

9885799991 8187043456

MT-24-2382

HOUSE FOR SALE

★ Prem Nagar 8-4-403/10 150 Squyades Erragadda, 500018, Hyd PH:9948738858.

MT-24-2346

KK CONSTRUCTIONS

★ **COMPLETE CONSTRUCTION SOLUTIONS** (Material + Labour + GHMC Permission) We undertake residential & commercial building projects with end-to-end solutions: ✓ Quality Material & Skilled Labour✓ GHMC Permissions & Plan Approvals✓ Vastu-Compliant Designs✓ On-Time Project Completion-Rate starts from 1599/sq.ft (Depending on design & specifications) Hyderabad & Surrounding Areas Call: [9666883345] | WhatsApp Available.

MT-24-2323

LEASE / SALE

★ New Godown 1800 sft with 2 floor metal fabrication with Racks for sale @ as is where is/ lease @ Gajularamram. **9000240480 / 7207888295.**

SPA-34789

WANTED

★ 16 సంవత్సరాల అనుభవం గల గ్రేస్ హోమ్ కేర్ సర్వీసెస్ ఓల్డ్ ఏజ్ హోం కొరకు కేర్ టేకర్స్, ఆయాలు, వార్డ్ బాయ్స్, నర్సింగ్ స్టాఫ్, (స్త్రీ/పు), లెబ్ కాంర్స్, వంట చేసే వారు, వాచ్ మెన్, డ్రైవర్ ఫ్యామిలీ కావలెను భార్యాభర్తలకు ప్రాధాన్యత సెలరీ 18000/- నుండి 28000/- వరకు, విద్యా అర్హత అనుభవం అవసరం లేదు ఉచిత శిక్షణ, భోజన వసతి సంప్రదించండి: **8106471971 /9030764452** నిజాంపేట్ ఎక్స్ రోడ్, జెఎన్‌టియు మెట్రో స్టేషన్ దగ్గర, హైదరాబాద్.

MT-24-2386

★ Wanted fabricators & powder coaters, welders and painters contact: JLFLS, hyderabad. Cell: 9849030920.

MT-24-

LOST

★ I, Abdul Najeeb s/o Abdul Majeed R/o. 9-11-185/1/8 rethi galli Golconda lost my original sale deed doc no: 661/2021 sy no: 4/AA, plot no: 5, 100 sqyds surangal village moinabad chevella SRO while white washing my rented house if any body found may contact 9397303588.

MT-24-2348

★ I, mohammed misbah ul haq s/o md Noor ul haq R/o Raghava colony tolichowki holding ssc certificate memo registration num: 2322168642 lost by me while shifting house from minigulshan colony to raghava colony if anybody found may cont : 7993925419.

MT-24-2348

LOST OF DOCUMENT

★ I, M. Janardhana Rao S/o M. Ramachandrudu R/o Plot No.574, Swamy Ayyappa Society, Road No-33, Madhapur-81, Lost Sale Deed No.2846/92, Pertaining to MIG House, Moulali, SRO Vallabhanagar, While Traveling From Madhapur Area. Please Give a call to 9949296102 if traced.

MT-24-2257

LOSS OF PASSPORT

★ I, SYED MUZAFFAR ULLAH HUSSAIN S/o SYED MUSTAFA ALI, R/o H.No. 20-7-241/1, Qazipura, Hyderabad -T.S. Lost my Passport B.No. H7483160. has been lost from my House on 24-06-2025. If anyone found Call: 9182096109.

MT-24-2257

★ I, Syed Musharraf ullah Hussaini S/o Syed Mustafa ALI. R/o H.No. 20-7-241/1, Qazipura, Hyderabad -T.S. Lost my Passport B.No. H7483163. has been lost from my House on 24-06-2025. If anyone found Call: 9182096109.

MT-24-2257

CHANGE OF NAME

★ I, Aleem R/o 8-1-363/128, Flat No. 101, Abbas Gulshan, Aditya Nagar Colony, Tolichowki, Hyderabad Ts. changed my name as Mohammed Abdul Aleem S/o Md Shafi.

MT-24-2348

★ I, Ayesha R/o 8-1-363/128, Flat No. 101, Abbas Gulshan, Aditya Nagar Colony, Tolichowki Hyderabad Ts. Changed my name as Ayesha Hameed W/o Mohammed Abdul Aleem.

MT-24-2348

★ I. SESHARATNAM GUNTURU W/o SUBBA RAO GUNTURU (Late) R/o. 3-156/2 ,SAI RATNA ENCLAVE, Rampally X Roads Nagaram, Medchal-Malkajgiri dist, Pin 500083 change my name from SESHARATNAM to SESHARATNAM GUNTURU for all purposes.

MT-24-2348

TO-LET

COMMERCIAL SPACE FOR 10,000 SFT BANK, OFFICE, HOSTEL, INSTITUTE

KARMANGHAT 9440625379

MT-24-2200

MT-24-2330

CHANGE OF NAME

★ I, Aisha Begum W/o. Sayeed Bin Hassan Bamajboor R/o. 18-10-141. 142/1, Chandrayangutta, Bandlaguda, Hyd-T.S, have changed my name as "AYESHA BEGUM".

MT-24-2348

★ I, Syed Imran Javeed s/o Syed Gulam Jeelani Hussaini R/o 9-4-138/39/A grammar colony Tolichowki do here by change my name as (surname) SYED (Given name) IMRAN JAVEED for all purpose.

MT-24-2348

★ I, ZAIBUNNUSSA BEGUM SHAHNAAZ W/o Mohammed Liyakath Ali, R/o: 20-2-838, Kaman Sukhi Meer, Doodbowli, Charminar, Hyderabad, TG. Have Changed my Name as ZAIB UNNISSA BEGUM.

MT-24-2348

★ I, RIZWAN AHMED S/o. SYED SALEEM MAHMOOD, R/o. H.No:-22-3-509/A, Mandi Mir Alam, Purani Haveli, HYDERABAD-500002, T.G. have changed my name to SYED RIZWAN AHMED S/o. SYED SALEEM MAHMOOD.

MT-24-2348

★ I, ARSHAYA TABASSUM W/o. SYED RIZWAN AHMED, R/o. H.No: 22-3-509/A, Mandi Mir Alam, Purani Haveli, HYDERABAD-500002, T.G. have changed my name to ARSHYA TABASSUM W/o. SYED RIZWAN AHMED.

MT-24-2348

★ I, Mohammed Abdullah R/o: 20-6-103/1, Ghazi Banda, Charminar, Hyderabad, TG-65. in my passport no K7630937 my Father Name mentioned as MOHAMMED ABDUL QUADEER to Change My Father Name as MOHAMMED ABDUL QADEER.

MT-24-2348

★ I, NAREMNIZA W/o Mohammed Abdul Raheem R/o: 18-8-245/B/79, Moinbagh, Edi Bazar, Hyderabad, TG-59. Have Changed my Name as NAIM UNNISA.

MT-24-2348

★ I, Abdul Raheem S/o Abdul Kareem R/o: 18-8-245/B/79, Moinbagh, Edi Bazar, Hyderabad, TG-59. Have Changed my Name as MOHAMMED ABDUL RAHEEM.

MT-24-2348

★ I, THOPA VENKATA SIDDHARDHA R/O PLOT NO-94 AND 101, PEARL RESIDENCY, FLAT- G3, KNR COLONY, NIZAMPET, CYBERABAD- MEDCHAL - 500090, TELANGANA, INDIA. CHANDED MY NAME AS THOPA VENKATA SIDDHARTHA S/o. THOPA VENKATA SUBRAHMANYAM.

MT-24-2348

★ I, MAMATA RANI TULI R/O :H NO: 1-10-369/302, 8-3-222/11&12/103, PLOT NO. E-56, VAISHNAVI RESIDENCY 2. MADHURA NAGAR, HYDERABAD. PIN 500038, TELANGANA. CHANGED MY NAME AS "MAMATA RANI KAPOOR" W/O SUMEET ASHOK KUMAR TULI.

MT-24-2348

★ I, Gudipati Manjusree, W/o. Ramana Reddy Dubbudu, Resident of D.No. 1-65/1, Flat No. 502, Ista 1, Kakatiya Hills, Guttala Begumpet, Kavuri Hills, VTC Sheikpet, PO Jubilee Hills, Hyderabad, hereby declare that I have changed my name from "Manjula Dubbudu" to "Gudipati Manjusree".

MT-24-2348

★ MY SON, K SRI SANTOSH S/o NAGARAJU, RADHIKA (Mother), AGE: 6 YEARS, R/o. 7-84, MACHA BOLLARAM, VTC: ALWAL, MEDCHAL - MALKAJGIRI DISTRICT, TELANGANA - 500010. CHANGED MY SON'S NAME AS B. SRI SANTOSH S/o B. RAVI KIRAN, B. RADHIKA (Mother).

MT-24-2348

★ I BENITA HARRY R/o. 8-6-262, LB NAGAR, OLD BOWENPALLY, SEC'BAD -500009. TG Changed My Name As BENITA TONY W/o. GOPALA KRISHNA HARRY.

MT-24-2395

★ I, VALSA ROSE KOKKADAN R/o. H.No. 10-2-273, F.NO: 109, KEERTHI SUDARSHAN APRT, WEST MARREDPALLY, SEC'BAD-500026. TG Changed My Name As VALSA ROSE JOHNY KOKKADAN W/o. PYLAN JOHNY KOKKADAN.

MT-24-2395

★ I, Mohammed Asif Khan, R/o. H.No 1-35-115, V B P Nagar Rasoolpura, Secunderabad, Hyderabad. Ts 500003, changed my name As "MOHAMMED ASIF" for all purposes.

MT-24-2395

★ I, Asiya sultana R/o. 4-6-126/1, kumarpally, Hanamkonda, TG. Changed my name as ASIYA SULTHANA MOHAMMAD W/O. MOHAMMAD LIYAQATH ALI.

MT-24-2395

FLATS FOR SALE

- Deluxe 2BHK Flats
- Step into Comfort with our vaastu compliance
- Located in the heart of Bhongir
- East and West-facing units
- Flat Area from 1016 to 1170 Sq.ft...
- Ready to Occupy.

9666925000 9866585888

MT-2394

CHANGE OF NAME

I, RUDRAM POORNACHANDER GOUD S/o Rudram Shanker Goud & Mother Rudram Balamani & Wife Name: Rudram Renuk H/o:2-1-113 Bhavani Nagar Sangareddy Town & mandal Sangareddy Dist Telangana-502001 Have changed my name as RUDRARAM POORNACHANDER GOUD S/o RUDRARAM SHANKER GOUD & Mother Name: RUDRARAM BALAMANI & Wife Name: RUDRARAM RENUKA

MDK

CHANGE OF NAME

I, ATTAPURAM SURENDAR REDDY, S/o. ATTAPURAM Sathi Reddy, R/o.H.No.1-78, Malkapur Village, Choutuppal Mandal, Yadadri- Bhuvanagiri District, Pin code- 508252 Telangana State. in my school records my name has been erroneously recorded as SURENDAR ATTAPURAM instead of ATTAPURAM SURENDAR REDDY. I State that SURENDAR ATTAPURAM and ATTAPURAM SURENDAR REDDY refer to one and the same person that is myself.

MT-24-2348

CHANGE OF NAME

★ I, BOJANAPALLY RAVI KIRAN SWAMY S/o BOJANAPALLY SRINIVASA SWAMY, Resident of Tarnaka, Hyderabad-17, have lost my original passport (B2230972) on 25-06-2025, it is beyond recovery and now I am applicant of reissue of passport with my Aadhaar & Pan. Prior intimation to concern authorities to get my reissued passport

MT-24-2257

★ I, undersign MASARATH REHMAN KHAN W/O MOHAMMED REHMAN, R/o-Plot No.7, In Survey No. 32 Suleman Nagar, Attapur, R.R. Dsit, T.G. Changed my name MASARATH RAHMAN W/O MOHAMMED RAHMAN to MASARATH REHMAN KHAN W/O MOHAMMED REHMAN

MT-24-2257

★ I, Shaziya Begum W/o. Syed Kaleem Ali R/o. 18-13-6/M/7, Saleem nagar, Chandrayangutta Bandlaguda, Hyd TS. Changed my Name From Shaziya Begum to Shazia Begum.

MT-24-2257

★ I, HOOR IQBAL R/o HNo.10-2-318/1/37/C, Feroz Gandhi Nagar Nr.Firdous Masjid Vijayawada Nagar Cly Mallepally Hyd -500057 TS Changed My Name As HOORUNNISA BEGUM W/o.Mohammed Iqbal Rahman.

MT-24-2257

★ I, MUDUDUDLA UMARANI R/O. HNo. 1-1-531/A/2, GANDHI NAGAR, GOLCONDA X RIAD, HYDERABAD-80 TS CHANGED MY NAME AS GOSKE UMA W/O.GOSKE SUDHAKAR.

MT-24-2257

★ I, Madhva Kulkarni S/o. Srinivas Rao Kulkarni R/o. C-703, Aparna Sarovar Grande, Nallagandla, Serilingampally Mdl, Hyd - 500019, Changed my name to Madhav Kulkarni S/o. Srinivas Rao Kulkarni.

MT-24-2257

★ I, ALUKONDA CHAITANYARANI W/o. CHALLAKONDA GOVARDHAN REDDY R/o. 12-207/A/1/C VIDYA NAGAR, Kalwakurthy-Mdl, Nagarkurool - TS 509324 Changed My Name As CHALLAKONDA CHAITANYA.

MT-24-2257

★ I, QUARI MOHAMMED ALI KHAN, R/o. H.No. 16-9-683/E/1, Masjid Gally, Old Malakpet, Hyd- 500036, T.S. Changed my name as QARI MOHAMMED ALI KHAN S/o. MOHAMMED BASITH ALI KHAN.

MT-24-2257

★ I, NEREDUMALLI USHASRI, R/O. 19-191, SUVARNA VALLEY, RTC COLONY, AMEENPUR, SANGAREDDY, TS. I HAVE CHANGED MY NAME AS NEREDUMALLI VUSHASHRI W/O. NEREDUMALLI SATYANARAYANA.

MT-24-2257

★ I, Rakhi Lalwani Khanna, R/O. H.No. 88A, Eshwarpuri Colony, Sainikpuri, Secunderabad-500094, T.S. Changed My Name as Rakhi Khanna W/O. Rajesh Khanna.

MT-24-2257

★ I, SHAIK EQBAL resident of H.NO. 11-23-1162/1, L.B.NAGAR, WARANGAL DISTRICT Telangana I HAVE CHANGED MY NAME AS SHAIK IQBAL S/O. SHAIK RASOOL.

MT-24-2257

★ I, KASIVISWANANDHA RAO CHINTAPALLI. R/o F.No. B-218, WESTERN PLAZA, OU COLONY, SHAIKPET, HYD TS Changed My Name As KASIVISWANADHA RAO CHINTAPALLI S/o. APPALA SWAMY CHINTAPALLI.

MT-24-2257

★ I, VIJAYA AYAPATI , R/O. H.NO: F.NO: 224, BLOCK-B, WESTERN PLAZA, OU COLONY, SHAIKPET, HYDERABAD, TS. Changed My Name As VIJAYA KUMARI AYAPATI W/O. SUBBAIAH AYAPATI.

MT-24-2257

★ I, Mohana Rao Kotni,R/o. Block 4, Flat 806,Mangala Apts, Kondapur, Hyd-500084, have lost my original canada passport no P703937FS, while I was going for Xerox at Kondapur. If anyone found please contact: 9840966471.

MT-24-2257

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "మన తెలంగాణ" పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన తెలంగాణ Classifieds (క్లాసిఫైడ్స్)
9666799775
9848139980, 8106562588,
9000933614, 9000008350

పోస్ట్‌మేన్‌లను అనుమతించండి

- రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లపై సీరియస్
- సంఘాలకు అవగాహనకు ప్రత్యేక సమావేశాలు, నోటీసులు
- డిప్యూటీ కమిషనర్‌కు జీహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాలు

మన తెలంగాణ/సిటీ బ్యూరో : ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించరాదంటూ నగర ప్రజలకు జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కర్ణన్ ప్రత్యేక సూచన చేశారు. నగరంలో ప్రభుత్వ ఉద్యోగిని అధికారిక విధులను నిర్వర్తించకుండా అడ్డుకోవడం భారతీయ న్యాయ సంహిత, 2023లోని సెక్షన్ 221 ప్రకారం శిక్షార్హమైన నేరమని, నిబంధనలను పాటించకపోవడం కొనసాగితే అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చని సంబంధిత ప్రజలకు గుర్తు చేశారు. ప్రజా సేవచేసే వారి గౌరవాన్ని నిలబెట్టడానికి, హైదరాబాద్ పౌరులకు తమలా సేవలను సజావుగా, సమర్థవంతంగా అందజేయడానికి రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ఆర్‌డబ్ల్యూఏ)లు తమవంతు సహకారాన్ని అందించాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ్యంగా ఇంధనకు ఉత్తరాలు, పార్సిల్స్‌లను అందించే పోస్ట్‌మేన్‌లకు విధి నిర్వహణలో ఏలాంటి అటంకం కలిగించకుండా చూడాలని మునిసిపల్ డిప్యూటీ కమిషనర్‌లను కమిషనర్ కర్ణన్ ఆదేశించారు. పోస్ట్‌మేన్‌లకు అటంకాలు కలగకుండా సర్కిళ్ళ పరిధిలో అమలు జరిగేలా చూడాలని జోనల్ కమిషనర్‌లకు కర్ణన్ ఆదేశించారు.

– సంఘాలపై సీరియస్

కాలనీ సంక్షేమ సంఘాలు, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లు, బహుళ అంతస్తుల భవనాలు, ఆకాశహర్మ్యాలు, గేటెడ్ కమ్యూనిటీలకు, అపార్టుమెంట్లలోనూ పోస్టల్ వస్తువులను డెలివరీ చేయడానికి పోస్ట్‌మేన్‌లు ప్రయత్నిస్తున్నప్పుడు పోస్ట్‌మెన్‌లకు తరచుగా వస్తువులకు సంబంధిత వ్యక్తులను అందజేసే క్రమంలో పలు సవాళ్ళను ఎదుర్కోవాల్సి వస్తుందని, వారు నేరుగా పోస్టల్ అడ్రస్‌లో ఉన్నవారిని కలిసేందుకు, ఆ చిరునామాకు చేరుకునేందుకు వీలు కలగకుండా సెక్యూరిటీ సిబ్బంది నిరాకరించబడుతుందని లేదా అసవసరమైన అంక్షలను వారు ఎదుర్కొంటున్నారని జీహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ దృష్టికి హైదరాబాద్ పోస్ట్‌మాస్టర్ జనరల్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రేటర్‌లోని అన్ని డిప్యూటీ కమిషనర్లకు ప్రత్యేక సూచనలు కమిషనర్ చేశారు. పోస్ట్‌మేన్‌లతో పాటు ప్రజావసరాల నిమిత్తం విధి నిర్వహణలో భాగంగా ఆ ప్రాంతాలకు వచ్చే ప్రభుత్వ ఉద్యోగులకు తగిన సదుపాయాలను వినియోగించుకునేలా చూడాలని డిప్యూటీ కమిషనర్‌లను కమిషనర్ ఆదేశించారు. ప్రధానంగా వివక్షత లేకుండా ప్యాసింజర్ లిఫ్టులు, వాహనాలు నిలిపేందుకు పార్కింగ్, నేరుగా పోస్టల్, పార్సిల్ పరికరాలను అందజేసే వీలుండేలా చూడాలని, అందుకు ఆయా సంఘాలతో చర్చించి తెలియజేయాలని డిప్యూటీ కమిషనర్‌లను కమిషనర్ కర్ణన్ ఆదేశించారు.

– దిసిలకు ఆదేశాలు

రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్ యొక్క భద్రతా సిబ్బంది పోస్ట్‌మెన్‌లకు అడ్డంకులు లేదా ప్రవేశాన్ని నిరాకరించడం. పోస్ట్‌మెన్‌లు ప్యాసింజర్ లిఫ్ట్‌లను ఉపయోగించకుండా పరిమితం చేయడం. సర్వీస్ లిఫ్ట్‌లను మాత్రమే ఉపయోగించమని బలవంతంపెట్టడం. డెలివరీ వాహనాలకు నిర్దిష్ట పార్కింగ్ స్థలం లేకపోవడం, పోస్ట్‌మెన్‌లు వాహనాలను, డెలివరీ చేయని వస్తువులను పబ్లిక్ రోడ్లపై గమనించకుండా వదిలివేయవలసిరావడం. డెలివరీ సిబ్బందికి కలిగే మొత్తం అలస్యం, నిర్వహణ అసౌకర్యం, ముఖ్యమైన ప్రభుత్వ, వ్యక్తిగత కమ్యూనికేషన్‌ల సకాలంలో డెలివరీని ప్రభావితం చేస్తుంది. ఇవి ఎదురు కాకుండా ఆయా సంఘాలతో చర్చించి తగిన విధంగా వీలుండేలా చూడాలి డీసిలకు కమిషనర్ సూచించారు. పోస్ట్‌మెన్ వాహనాలకు ప్రాంగణంలో సురక్షితమైన, నియమించబడిన పార్కింగ్ స్థలాన్ని వినియోగించుకోవడం. పోస్ట్ ఆఫీస్ చట్టం, 2023 ప్రకారం అవసరమైన విధంగా ఆమోదించబడిన, సరిగ్గా లేబుల్ చేయబడిన లెటర్‌బాక్స్‌లను ఏర్పాటుచేసుకోవాలని వారికి సంఘాల ప్రతినిధులకు నోటీసులు, స్థానికంగా సమావేశాలు, మీడియా, కమ్యూనిటీ అవుట్‌రీచ్ మార్గాలను ఉపయోగించి, అన్ని రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లకు పూర్తి అవగాహనను కల్పించి, వారిలో మార్పునకు వెంటనే చర్యలు తీసుకోవాలని డీసీలకు కమిషనర్ కర్ణన్ ఆదేశించారు.

నిమ్స్ డైరెక్టర్‌కు మెడికల్ ఎక్సలెన్స్ అవార్డు

మన తెలంగాణ/పంజాగుట్ట : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ జిల్లా శాఖ అధ్వర్యంలో మెడికల్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వైద్య రంగంలో విశిష్ట సేవలందించిన డాక్టర్లు, వాలంటీర్లను సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖ వైద్యులకు మెడికల్ ఎక్సలెన్స్ అవార్డులు ప్రదానం చేశారు. ఈ అవార్డు గ్రహీతలలో నిమ్స్ డైరెక్టర్ డా.బీరప్ప ఉన్నారు. తెలంగాణ గవర్నర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై ఈ వేడుకలో పాల్గొన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షురాలు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ప్రముఖ వైద్యులు, రెడ్ క్రాస్ వాలంటీర్లు, ఆరోగ్య రంగానికి చెందిన వివిధ స్థాయి ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని భీమ్ రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్, స్వాగతోపన్యాసంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ హరి చందన దాసరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ వైద్యులు తమ కర్తవ్యం, నిబద్ధత, మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందిస్తారని, వారికి అవార్డులు అవసరం లేదని, కానీ సమాజం తరపున ప్రేమతో, కృతజ్ఞతతో ఇచ్చే గుర్తింపుగా ఈ అవార్డులు ఇవ్వబడుతున్నాయని అన్నారు. వృద్ధుల సమస్యల పట్ల దృష్టి సారిస్తూ, ఒంటరితనాన్ని ఒక ఆధునిక వ్యాధిగా అభివర్ణించారు. వృద్ధుల కోసం డేకేర్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, వారితో ప్రజల మధ్య మానవ సంబంధాలను మెరుగుపర్చాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం చివరగా రెడ్ క్రాస్ ఉద్యమం మౌలిక విలువలైన సేవా దృక్పథం, ఆరోగ్య సంరక్షణ, మానవ గౌరవం వంటి అంశాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ నిబద్ధంగా కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

జగ్జీవన్‌రామ్ ఆశయసాధనకు అందరూ కృషి చేయాలి

- బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపు

మన తెలంగాణ/ఉప్పల్ : అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్. దేశ సామాజిక న్యాయం సాధన కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిదని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ సర్కిల్ పరిధిలోని హబ్సిగూడ చౌరస్తాలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, ఎమ్మార్వో గౌతం కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మరువలేని దన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉపప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మి నారాయణ, మాజీ కౌన్సిలర్లు యాదగిరి, కైలాష్ పతి గౌడ్, కంచి మనోహర్, నవీన్ దినేష్, నరేంద్ర, రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు. కళాకారుల బృందం ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.

– విగ్రహావిష్కరణలో కాంగ్రెస్ నేతలు

హబ్సిగూడ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణలో కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గంఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గన్నారం విజయ్ కుమార్, అంబేద్కర్ సంఘం నాయకులు చింతల బాబు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు హెచ్ ఆర్ మోహన్, డివిజన్ ప్రధానకార్యదర్శి ధర్మ

హైదరాబాద్

ప్రేమ మోజులో భర్తను హత్య చేసిన భార్య

- మద్యం మత్తులో ఉన్న భర్తను గొంతు నులిమి హత్య
- పోలీసుల విచారణలో నిజం ఒప్పుకున్న భార్య

మన తెలంగాణ/నిజాంపేట్ : కలిసి నడుస్తా అంటూ అందరి ముందు వివాహం చేసుకున్న భార్యే ప్రియుడి మోజులో పడి భర్తను కాటికి పంపింది. మహబూబ్ నగర్ జిల్లా నారాయణ పేట మండలం రామకృష్ణయ్యపల్లి గ్రామానికి చెందిన అంజలప్ప (45), భార్య రాధ దంపతులు వలస కూలీలుగా హైదరాబాద్ బాచుపల్లిలోని వజ్ర ప్రతీక కన్స్ట్రక్షన్ సైట్‌లో పనిచేస్తున్నారు. ఇద్దరికీ ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య రాధ తరచూ తన ప్రియుడితో ఫోన్‌లో మాట్లాడుతుండటం వల్ల దంపతుల మధ్య కలహాలు పెరిగాయి. జూన్ 22న మద్యం సేవించి వచ్చిన భర్త అంజలప్పతో రాధకు ఘర్షణ జరిగింది. కాంట్రాక్టర్ వెంకటయ్య మధ్యవర్తిగా కలగజేసినా ఉద్రిక్తత తగ్గలేదు. అదే రాత్రి 11:30 సమయంలో భర్త మద్యం మత్తులో ఉండడాన్ని అవకాశంగా తీసుకున్న రాధ అతని ఛాతిపై కూర్చుని గొంతు నులిమి హత్య చేసింది. మరుసటి రోజు మద్యం మోతాదుకి మృతి చెందినట్లు నటించి, మృతదేహాన్ని స్వగ్రామం రామకృష్ణయ్యపల్లికి తీసుకెళ్లింది. అయితే మృతుడి గొంతుపై గాయాలు గమనించిన అంజలప్ప సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిజం వెలుగులోకి వచ్చింది. కేసు బాచుపల్లి పోలీసులకు బదిలీ చేయగా, వారు రాధను అదుపులోకి తీసుకొని విచారించగా తానే హత్య చేసినట్లు ఒప్పుకుంది. ప్రస్తుతం రాధను రిమాండ్‌కు తరలించిన పోలీసులు.

జర్నలిస్టుల కుటుంబాలకు వైద్య శిబిరం

- రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడి

మన తెలంగాణ/ఉప్పల్ : సమాచార సేకరణతో నిత్యం వృత్తిపరమైన ఒత్తిడిని ఎదుర్కొనే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. తాను గతంలో ఇచ్చిన హామీ మేరకు మేడ్చల్ జిల్లాలోని జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు త్వరలోనే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు. శనివారం ఉప్పల్ ఎస్ వి ఎం గ్రాండ్ హోటల్ లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్ అనంతరం టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా సీనియర్ జర్నలిస్టులు సుధీర్ బాబును కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించేందుకు తగిన ఏర్పాటు చేయాల్సిందిగా మల్కాజ్గిరి జోన్ డిసిపి పద్మజా రెడ్డిను కోరారు. వైద్య శిబిరంలో పాల్గొనదల చిన జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులతో కూడిన జాబితాను సిద్ధం చేసి తనకు సమర్పించాలని ఆయన ఆయన కోరారు. డిసిపి పద్మజా రెడ్డి మాట్లాడుతూ సిపి సుధీర్ బాబు ఆదేశాల మేరకు త్వరలోనే జర్నలిస్టు కుటుంబాలకు మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా హెల్త్ కమిటీ సభ్యులు కొలనుపాక చంద్రమౌళి, ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు పల్లా మహేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కిషోర్, నరోత్తం రెడ్డి, శ్రీనివాస్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

చేనేత పరిశ్రమలకు చేయూతనివ్వండి

– మంత్రి సీతక్క హితవు

మన తెలంగాణ/పంజాగుట్ట : చేనేత వస్త్రాలు ధరించి చేనేత పరిశ్రమకు తోడ్పాటు అందించాలని, కేంద్ర ప్రభుత్వం చేనేతకారులకు జీఎస్టీని తగ్గించాలని మంత్రి సీతక్క అన్నారు. శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట ఏర్పాటుచేసిన సిల్క్ ఎగ్జిబిషన్ ను శనివారం ఆమె ప్రారంభించారు. ఇక్కడి చీరలు చాలా అందంగా ఆకట్టుకునేలా ఉన్నాయని, చేనేతకారుల ఉత్పత్తులను తిలకించి అభినందించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం చేనేత కళాకారులకు చేయూతను అందిస్తూ వారి అభ్యున్నతికి తోడ్పడుతుందని, దేశంలోని ప్రముఖ రాష్ట్రాలకు చెందిన చేనేతకారుల ఉత్పత్తులకు ఒక వేదికగా చేర్చి వినియోగదారులకు అందించడం మంచి పరిణామమన్నారు. దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారులు వారి ఉత్పత్తులను సుమారు 70 స్టాల్స్ ఏర్పాటు చేశామని సిల్క్ ఇండియా సీఈఓ వినయ్ కుమార్ తెలిపారు. బోనాలు, వరలక్ష్మివ్రతం, పలు శుభకార్యాలకు అనువుగా పోచంపల్లి, మదనపల్లి, గద్వాల, వెంకటగిరి, చెందేరి, ఇక్కత్, నారాయన పేట్, బెనారస్, కొలకతాతో పాటు పలు నగరాలకు చెందిన వివిన్నమైన, అరుదైన చీరలను స్టాల్స్ ఏర్పాటుచేశామని, ఈనెల 13 వరకూ ఈ ఎగ్జిబిషన్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, డాక్టర్ వినయ్ కుమార్ పాల్గొన్నారు.

అత్యవసర సేవలకు స్వాట్ దళం

- హైదరాబాద్ కమిషనరేట్‌లో ప్రారంభం
- 35 మంది మహిళా పోలీసులతో ఏర్పాటు

మన తెలంగాణ/సిటీ బ్యూరో : హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళా పోలీసులతో స్వాట్ ఉమెన్ యాక్షన్(ఎస్‌డబ్ల్యూఏటి)ని కొత్తగా ఏర్పాటు చేశారు. ఈ బృందంలో 35 మంది మహిళా పోలీసులు ఉన్నారు. వీరికి క్రావ్ మాగా, నిరాయుధ పోరాటంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. స్వాట్ బృందం ప్రధానంగా ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలలో మహిళా నిరసనకారులను అడ్డుకోవడానికి వినియోగించనున్నారు. హైదరాబాద్‌లో కార్యక్రమాలు, పండగలు, ధర్నాలు, ఆందోళన సమయాల్లో మహిళా నిరసన కారులను అడ్డుకోవడానికి ఇప్పటి వరకు ఎలాంటి టీములు లేవు. దీంతో మహిళాలతో ప్రత్యేక టీములను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన పోలీస్ ఉన్నతాధికారులు కొంతమంది మహిళా పోలీసులను ఎంపిక చేసి రెండు నెలల పాటు శిక్షణ ఇచ్చారు. ఈ బృందాన్ని హైదరాబాద్ పోలీస్ కమిషన్ సివి ఆనంద్ ఈ నెల 3వ తేదీన ప్రారంభించారు. స్వాట్ బృందం కొత్త యూనిఫాం ధరించి, జూలై 4, 2025న తెలంగాణ సచివాలయం వద్ద మొదటిసారి విధుల్లో చేరారు.

రాచకొండలో ఆపరేషన్ ఎన్‌బిడబ్ల్యూ

- 30 రోజుల్లో 2,847 నాన్ బెయిలబుల్ వారెంట్లు
- సిబ్బందిని అభినందించిన సిపి సుధీర్‌బాబు

మన తెలంగాణ/సిటీ బ్యూరో : రాచకొండ పోలీసులు చేపట్టి ఆపరేషన్ ఎన్‌బిడబ్ల్యూ ఫ్రీ కమిషనరేట్ విజయవంతం అయింది. కమిషనరేట్ పరిధిలో ఉన్న వారెంట్లను అమలు చేసేందుకు కమిషనర్ సుధీర్‌బాబు ప్రత్యేకంగా తొమ్మిది ప్రత్యేక టీములను ఏర్పాటు చేశారు. నాన్‌బెయిలబుల్ వారెంట్లను అమలు చేసేందుకు ఈ టీములు ఎపి, మహారాష్ట్ర, రాజస్థాన్‌లో ఉన్న నిందితులను అరెస్టు చేశారు. ఈ ఆపరేషన్ 30 రోజుల్లో 2,847నాన్ బెయిలబుల్ వారెంట్లను అమలు చేశారు. చాలా రోజుల నుంచి వారెంట్లు పెండింగ్‌లో ఉండడంతో వాటిపై రాచకొండ సిపి ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఎస్సై, నలుగురు పిసిలతో కలిసి తొమ్మిది ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి వారెంట్లను అమలు చేశారు.

కేసులు లేవు.. కేవలం సెటిల్మెంట్లే!

- హైదరాబాద్ కమిషనరేట్ ఓపిఎస్‌లో ఓపెన్ దందా
- కన్సల్టెన్సీ పేరుతో కోట్లు దండుకుంటున్న వైనం
- సెకండ్ హ్యాండ్ కార్ల ముసుగులో మాఫియా అరాచకం
- ఫిర్యాదు ఏదైనా నో కేస్ అంటున్న పోలీసులు
- అడిగితే అడ్రస్ గల్లంతే

మన తెలంగాణ/పంజాగుట్ట : హైదరాబాద్ కమిషనరేట్‌లో అదో టాప్ పోలీస్‌స్టేషన్.. చూడటానికి మోడల్.. మోడ్రన్‌గా ఉండి.. ఎఫ్ఐ ఆర్‌ల నమోదులో టాప్‌లిస్ట్‌లో నిలిచింది. అందరికీ ఆదర్శం అంటూ పేరు గడించింది. అలాంటి పోలీస్‌స్టేషన్ ఇప్పుడు సెటిల్‌మెంట్లకు అడ్డాగా మారిందనే ఆరోపణలు అనేకం. ఫిర్యాదు ఏదైనా నో కేస్.. ఓన్లీ కాంప్రమైజ్ అంటున్నారు ఇక్కడి పోలీస్ అధికారులు. లేదంటే జస్ట్ ఎఫ్ఐ ఆర్ అండ్ నోటీసులు మాత్రమే అని చెబుతున్నారు. పుట్టెడు బాధతో వచ్చే పబ్లిక్ స్టేషన్‌కి వస్తే అధికారులు చెప్పే సలహాలకు దిమ్మతిరిగిపోవాల్సిందే. ఇదెక్కడి న్యాయం అంటూ మనసులో తపన పడాల్సిందే. ఖర్మకాలి ప్రశ్నించావో ఇక తమ బతుకు అధోగతే అంటున్నారు బాధితులు. సెకండ్ హ్యాండ్ వ్యాపారులతో షేక్ హ్యాండ్... సెకండ్ హ్యాండ్ వ్యాపారం.. సెకండ్ హ్యాండ్ అంటే తుప్పు పామాన్లు అనుకునేరు. సెకండ్ హ్యాండ్ కార్ల దందా ఇక్కడ దడ పుట్టిస్తోంది. రేణుక ఎల్లమ్మ దేవాలయం పేరు వింటే అందరికి భక్తి, ఆధ్యాత్మికం గుర్తుకు వస్తుంది. కానీ అక్కడ వ్యాపారం పేరు వింటే వెన్నులో వణుకు పుడుతుంది. కార్ కొనాలన్న మధ్య తరగతి కుటుంబాలే వీరి దందాకు పెట్టుబడి. అప్పోసొప్పో చేసి కార్ కొనేవారిని వ్యాపారులు నిలువునా ముంచేస్తారు. కారు కొన్నామన్న ఆనందం వారికి పట్టుమని పది రోజులు కూడా ఉండనివ్వరు. అదేంటి అనుకుంటున్నారా అక్కడికే వస్తున్నా.. కారు కొని కుటుంబంతో వెళ్తుండగా సడన్‌గా నలుగురు వ్యక్తులు అడ్డుపడతారు. అది మా కారు ఎలా కొన్నావ్ అంటూ బెదిరిస్తారు.. పేపర్లు చూపించి కారుతో ఉడాయిస్తారు.. చివరకు వ్యాపారి దగ్గరకు వెళ్తే దాన్ని మీకు అమ్మేశాను నాకు సంబంధం లేదు.. అనే సమాధానమే వస్తుంది. ఇక స్టేషన్‌కి వెళ్తే అధికారుల తీరు బాధితులను టైర్ పంచర్ అయ్యేలా చేస్తోంది. అందుకు ఓ ఉదాహరణ బాలాజీ సెకండ్ హ్యాండ్ కార్స్.. వ్యాపారిపై ఎఫ్ఐఆర్‌లు అనేకం ఉన్నా ఎప్పుడు స్టేషన్‌కి వచ్చింది లేదు. జైలుకి వెళ్లింది లేదు. పోనీ బాధితులకు తిరిగి డబ్బులు ఇచ్చాడా అంటే అది తన సర్వీస్ లోనే లేదు. ఎవరైనా కేసు పెట్టాలని వస్తే వారి చెప్పులు అరిగిపోవాల్సిందే తప్ప న్యాయం జరగదన్న విమర్శలు అనేకం. బాలాజీ కార్స్ ని ఆదర్శంగా తీసుకున్న అక్కడి సెకండ్ హ్యాండ్ కార్స్ వ్యాపారులు మరికొందరు ఇదే బిజినెస్ మొదలు పెట్టారు. ఇంకో కార్ కన్సల్టెంట్ యజమాని వెంకటేష్ ముదిరాజ్, తాను నిజాయతి పరుణ్ణి.. మీకు డబ్బులు ఇప్పిస్తాను అని మధ్యవర్తిగా రంగంలోకి దిగి బాధితులని ఒత్తిడి చేయకుండా ఆపుతాడు, చివరకు అయన ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు అని చెప్తాడు. ఇద్దరు కలిసి స్టేషన్ అధికారులకు షేక్ హ్యాండ్ ఇస్తూ అందినంత దోచుకుంటున్నారు. దీనితో ఆ ప్రాంతంలో కార్స్ మాఫియా రాజ్యమేలుతోంది. కన్సల్టెంట్స్ పేరుతో కోట్లు కొట్టేస్తున్నారు. ఎడ్యుకేషన్‌కి హబ్ గా వుండే ఆ ప్రాంతంలో వీసా కన్సల్టెన్సీలు, విదేశీ, స్వదేశీ జాబ్స్, సాఫ్ట్ వేర్ ఐటీ రంగాల్లో ఆసక్తి కరమైన ఉద్యోగాలు, ఎడ్యుకేషన్ సంస్థలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. అలా చిన్నగా మొదలైన వ్యాపారం సందు గొందుల్లో సగానికి పైగా బోర్డులు దర్శనం ఇస్తున్నాయి. వీటి నుండి వచ్చే నెలవారితో స్టేషన్‌లో కాసుల వర్షం కురుస్తోందన్న అభియోగాలు ఉన్నాయి.. కరెన్సీ కట్టలతో ఇక అసలు దందా మొదలైంది. విదేశాల్లో చదువు, ఉద్యోగం అంటూ అమాయక జనాలను లక్షల్లో వసూలు చేయడం, ఆ తరువాత ఆఫీస్ చుట్టూ తిప్పించుకోవడం మాములైపోయింది. న్యాయం కోసం స్టేషన్ మెట్లు ఎక్కితే.. అధికారుల నుంచి వచ్చే డైలాగ్ నో కేస్.. కేసు కడితే ఏమి రాదు.. వెళ్లి ఎంతోకొంత సెటిల్ చేసుకో.. దీనితో బాధితులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంటోంది. అదేమని ప్రశ్నిస్తే తప్పుడు కేసు.. టైం వేస్టు అంటూ బెదిరింపులే మిగులుతున్నాయన్న ఆరోపణలు అనేకం. ఇలా ఒకరు కాదు ఇద్దరు కాదు వందల సంఖ్యలో బాధితులు వున్నారు. నిత్యం ఆ స్టేషన్ ముందు నిలబడేది బాధితులే అన్న విషయం ఎవరికి అర్థం కాదు.. అడిగితే బెదిరింపులు బాధితులు స్టేషన్ కి వెళ్తే వారి అడ్రస్ గల్లంతే అనే విమర్శలు అనేకం వినపడుతున్నాయి. వ్యాపారులు, పోలీసులు భాయ్ భాయ్ అనుకునే సరికి బాధితుడికి బెదిరింపులే అని తెలుస్తోంది. ఫిర్యాదు ఏదైనా క్షణాల్లో స్టేషన్ నుండి వ్యాపారికి కాల్ వెళ్లడం ఆ తరువాత బాధితుడికి బాధలే అని పలువురు ఆరోపిస్తున్నారు. న్యాయం జరగాల్సిన చోట అన్యాయం తిష్ట వేస్తే ఇక మేము ఎవరికి చెప్పుకోవాలంటూ పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి స్టేషన్ అధికారులపై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకుంటే తప్ప కన్సల్టెన్సీ, కార్ల దందా మాఫియాకు చెక్ పడదని బాధితులు వేడుకుంటున్నారు. మరి దీనిపై ఉన్నతాధికారులు ఎలా రెస్పాన్స్ అవుతారో మరో ఎపిసోడ్ వరకు ఆగాల్సిందే.

అలెర్జీతో ప్రాణాలు కోల్పోయే ప్రమాదం

- వరల్డ్ అలెర్జీ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్
- గుండె జబ్బు కంటే ప్రమాదకరమైంది అలెర్జీ
- అలెర్జీ రాకుండా ఆహారం, పర్యావరణం విషయంలో జాగ్రత్తలు పాటించాలి
- సరైన సమయంలో చికిత్స అందిస్తే అలెర్జీని అరికట్టవచ్చు
- ఇప్పటికే 10 వేల మందికి ఇమ్యూనోథెరఫి ద్వారా అలెర్జీ చికిత్స

మన తెలంగాణ/గచ్చిబౌలి : గుండే వ్యాధి కంటే ప్రమాదకరమైంది అలెర్జీ వ్యాధి అని, దానిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని వరల్డ్ అలెర్జీ ఫౌండేషన్ అధ్యక్షుడు వ్యాకరణం నాగేశ్వర్ అన్నారు. అలెర్జీ వల్ల వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుందన్నారు. గచ్చిబౌలిలోని ఖాజాగూడలో వరల్డ్ అలెర్జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం వరల్డ్ అలెర్జీ వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిలేకర్ల సమావేశంలో వ్యాకరణం నాగేశ్వర్ మాట్లాడుతూ అలెర్జీ రావడం వల్ల వ్యాధి నిరోధక శక్తి తగ్గి అనేక వ్యాధులు రావడానికి కారణం అవుతుందన్నారు. గతంతో పోలిస్తే ఆటో ఇన్యూనిటీ కేసులు ప్రస్తుతం ఎక్కువగా నమోదు అవుతున్నాయని, కరోనా వచ్చినప్పటి నుంచి ప్రతి ఒక్కరిలో ఇదే సమస్య తలెత్తుతుందని ఆయన పేర్కొన్నారు. గత 20 సంవత్సరాల క్రితం నెలకు ఒకటో రెండో అలెర్జీ కేసులు నమోదు అయితే ప్రస్తుతం తరుచు నమోదు అవుతున్నాయని దానికి కారణం మనం ఇంట్లో ఉండే అతి సూక్ష్మమైన జీవిలు, పర్యావరణం మార్పులు, బొద్దింక విసర్జన పదార్థాలు, ముఖ్యంగా వయ్యరిభామా చెట్టు పువ్వుల ద్వారా కొన్ని కిలోమిటర్లు వ్యాపింస్తుందని, కోసోకార్ఫస్ చెట్ల ద్వారా కూడా అలెర్జీ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆయన తెలిపారు. అలెర్జీ వచ్చిన వారిలో అవయవాలు దెబ్బతినే అవకాశం ఉందని, ముఖ్యంగా మగవారిలో 30–40 సంవత్సరాలు, మహిళలో కోసోకార్ఫస్ చెట్ల ద్వారా 40–42 శాతం అలెర్జీ వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు అలెర్జీ వచ్చిన వారికి 10 వేలకు పైగా ఇమ్యూనోథెరఫి ద్వారా చికిత్స అందించడం జరిగిందన్నారు. అలెర్జీ రావడం వల్ల మరణాలు కూడా సంభవిస్తాయని, సరైన సమయంలో చికిత్స అందించాలని, ఆహార విషయాల్లో, వాతవరణ విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇక నగరంలో ఇ-వేస్ట్ కనిపించొద్దు

- రీసైక్లింగ్‌కు తరలించేందుకు 10 వాహనాలు
- అధికారులకు కమిషనర్ కర్ణన్ ఆదేశాలు
- జీహెచ్ఎంసి హెడ్‌ఆఫీస్‌లోనే 2.50 టన్నులు
- సాఫ్ట్‌వేర్ సంస్థలకు, ప్రభుత్వ కార్యాలయాలకు లేఖలు రాయనున్న కమిషనర్

మన తెలంగాణ/సిటీ బ్యూరో : నగరంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల(ఇ–వేస్ట్) పై జీహెచ్ఎంసి ఫోకస్ పెట్టింది. జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని ప్రతిష్ఠోర్‌లో ఇ–వేస్ట్ కనిపించడంతో వెంటనే తొలగించాలని అధికారులకు కమిషనర్ కర్ణన్ ఆదేశాలు జారీచేశారు. దీంతో గ్రేటర్ హెడ్ ఆఫీస్‌లో ఇ– వేస్ట్‌ను తొలగించగా ఒక్క జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోనే 2.50 టన్నులు ఇ–వేస్ట్ వెలువడింది. దీనిని మొత్తం డంపింగ్ యార్డుకు తరలించారు. దీంతో ఆశ్చర్యానికి లోనైన కమిషనర్ కర్ణన్ గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ఇ–వేస్ట్‌ను తొలగించాలని ఐటి విభాగం అడిషనల్ కమిషనర్ అనురాగ్ జయంతిని ఆదేశించారనేది సమాచారం. ముఖ్యంగా ఇ–వేస్ట్‌తో పర్యావరణానికి ప్రమాదం పొంచి ఉన్నందున దీనిని వీలైనంత త్వరగా డంపింగ్ యార్డుకు తరలించి రీసైక్లింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసి ఐటి విభాగపు అదనపు కమిషనర్‌ను కర్ణన్ ఆదేశించినట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. ఇ–వేస్ట్ తరలించేందుకు ప్రత్యేక వాహనాలను కేటాయించడం, వాహనాలపై ప్రత్యేకంగా ఫోన్ నెంబర్లు పేర్కొనడం, సాంకేతిక పరమైన సంస్థలకు తెలియజేయడం, నగరంలోనూ ప్రచారం చేయడం ద్వారా ఇ–వేస్ట్‌ను రీసైక్లింగ్ తరలించి పర్యావరణానికి ముప్పు తగ్గించేలా చూడాలని కమిషనర్ కర్ణన్ నిర్ణయించారు.

– ఇ - వేస్ట్‌కు 10 వాహనాలు..

జీహెచ్ఎంసి జోనల్, సర్కిల్ కార్యాలయాల్లోనూ ఇ–వేస్ట్‌ను తొలగించి డంపింగ్ యార్డుకు తరలించాలని కమిషనర్ కర్ణన్ ఆదేశించినట్లు తెలిసింది. గ్రేటర్ పరిధిలో ఇ–వేస్ట్ నాలాల్లోనూ, పార్కుల్లో, బహిరంగ ప్రదేశాల్లో నూ ఎక్కడ పడితే అక్కడ కనిపిస్తూ.. పర్యావరణానికి, పరిశుభ్రతకు భంగం కలిగిస్తున్నది గుర్తించిన కమిషనర్ కర్ణన్.. దీనికి పుల్ స్టాప్ పెట్టేలా చర్యలకు శ్రీకారం చుట్టాని నిర్ణయించినట్లు అధికారులు వివరిస్తున్నారు. ఇటీవల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఎస్ఆర్ క్రింద జీహెచ్ఎంసికి అందించిన 10 వాహనాలు గ్రేటర్‌లో ఇ–వేస్ట్ సేకరణకు కేటాయించాలని కర్ణన్ నిర్ణయించినట్లు సమాచారం. ఈ వాహనాలపై ఇ–వేస్ట్‌ను సేకరించేట్లుగా ఫోన్ నెంబర్లు లిఖించబడుతుందని, అక్కడక్కడ బోర్డులు కూడా ఏర్పాటు చేసేందుకు కూడా యోచిస్తున్నట్లు అధికారులు తెలిపారు . ఇ– వేస్ట్‌ను నిత్యం ఇంటింటికి చెత్త సేకరించే శానిటేషన్ వాహనాలకు విడిగా అందించాలని అధికారులు సూచిస్తున్నారు. విడి గా ఎలక్ట్రానిక్ పరికరాలను విడిగా అందించడం ద్వారా వాటిని రీసైక్లింగ్‌కు ప్రత్యేకంగా పంపించే వీలుంటుందనేది అధికారుల సూచన.

– సంస్థలకు లేఖలు..

ఇ వేస్ట్‌పై ముఖ్యంగా సాంకేతికపరమైన సంస్థలకు, కంపెనీలకు, వ్యాపార కేంద్రాలకు లేఖలు రాయాలని జీహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ నిర్ణయించినట్లు తెలిసింది. ఆ సంస్థలు తమతమ వద్దనున్న సాంకేతిక వ్యర్థాలను రీసైక్లింగ్‌కు తరలించే వాహనాలకు సమాచారం అందజేస్తే ఆ వాహనాలు వచ్చి ఆ వ్యర్థాలను తీసుకెళ్తాయని కమిషనర్ సూచించనున్నట్లు సమాచారం. గ్రేటర్‌లోని ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఇ– వేస్ట్‌ను రీసైక్లింగ్‌కు తరలించే వాహనాలకు అందించాలని, నగరంలో ఖాళీ ప్రదేశాల్లో పడేయరాదంటూ లేఖలు రాయాలని యోచిస్తున్నట్లు తెలిసింది. విద్యాసంస్థలు కూడా నగరంలో ప్రత్యేకంగా కేటాయించే వాహనాలను ఉపయోగించుకుంటూ ఇ –వేస్ట్‌ను డంపింగ్ యార్డుకు చేరేలా చూడాలని కమిషనర్ సూచించనున్నట్లు సమాచారం. నగరంలో ఎక్కడా ఇ–వేస్ట్ కనిపించకుండా చూడాలని జోనల్ అధికారులను ఆదేశించనున్నట్లు సమాచారం.

గంజాయి విక్రయిస్తున్న పదిమంది అరెస్టు



మన తెలంగాణ/సిటీ బ్యూరో : వేర్వేరు కేసుల్లో గంజాయి విక్రయిస్తున్న పది మంది వ్యక్తులను ఎక్సైజ్ ఎస్‌టిఎఫ్ సిబ్బంది శనివారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 21.334కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ధూల్‌పేట్, ఇందిరానగర్‌కు చెందిన రోహన్ సింగ్, యశ్వంత్ కలిసి గంజాయి విక్రయిస్తున్నారు. ఒడిసా రాష్ట్ర నుంచి గంజాయి ఇద్దరు వ్యక్తులు తీసుకుని వచ్చి వీరికి గంజాయి సరఫరా చేసినట్లు ఎక్సైజ్ సిబ్బందికి తెలిసింది. వెంటనే ఎస్‌టిఎఫ్ సిబ్బంది రోహన్ సింగ్ ఇంటిపై దాడి చేసి తనిఖీలు నిర్వహించారు. ఇంట్లో మొత్తం వెతికినా గంజాయి లభించలేదు, అనుమానం వచ్చిన ఎక్సైజ్ సిబ్బంది పూజ గదిలోని దేవుళ్ల ఫొటోల వెనుక తనిఖీ చేయగా న్యూస్‌పేపర్లలో గంజాయి చుట్టి పెట్టి ఉంది. వాటిని తీసుకున్న ఎక్సైజ్ సిబ్బంది విప్పి చూడగా 10.934కిలోల గంజాయి లభించింది. ఒడిసా రాష్ట్రానికి చెందిన స్వప్న మండల్, రాజా వీర్‌భద్రి, రోహిత్‌పై ఎక్సైజ్ సిబ్బంది కేసు నమోదు చేశారు. మరో కేసులో ధూల్‌పేట్, శివలాల్ నగర్‌లో గంజాయి విక్రయిస్తున్న సంకీర్ సింగ్, సుశీల్ సింగ్, సరితా, స్వప్న మండల్ అలియాస్ మీనా బాయ్ (ఒడిస్సా) వద్ద నుంచి 10.4కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నలుగురిని అరెస్ట్ చేసి రాజవీర్ బారిక్ అనే వ్యక్తి పరార్ లో ఉన్నట్లు కేసు నమోదు చేశారు. రెండు కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.10.75 లక్షలు ఉంటుందని ఎక్సైజ్ సిబ్బంది తెలిపారు. కాగా, ధూల్‌పేట్, బలరాం గల్లీలో గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో ఎక్సైజ్ సిబ్బంది దాడి చేసి దుర్గ భవానీ, కౌశిక్ సింగ్, శ్వేతాబాయ్, అఖిలేష్, పవన్ సింగ్, మనో సింగ్‌పై కేసు నమోదు చేశారు. వారి వద్ద నుంచి 2.186కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

మన తెలంగాణ/ఉప్పల్ : జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ పర్యవేక్షణలో ఉప్పల్ ఎక్సైజ్ అధికారులు సిబ్బందితో కలిసి చిలకానగర్, నాచారం, ఉప్పల్ పరిసర ప్రాంతాలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎండు గంజాయి రవాణా చేస్తూ అమ్మకాలు జరుపుతున్న ఇద్దరు వ్యక్తులైన కరీంనగర్ జిల్లాకు చెందిన అనుము అభిజిత్, లక్కకుల రుకేషలను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుండి 3.200 కిలోల గంజాయి, (1) సెల్ ఫోన్, హీరో ఫ్యాషన్ ప్రో బైక్ లను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ ఓంకార్ తెలిపారు. వీరిని విచారించగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని నీలేరు నుంచి కిలోకు రూ.3000 చొప్పున ఎండు గంజాయిని తెచ్చి అవసరమైన వారికి చిన్న ప్యాకెట్లుగా చేసి ఎక్కువ ధరకు విక్రయించి లాభం పొందుతున్నారని పేర్కొన్నారు. సబ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసులు, నరేష్ రెడ్డి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మనోజ్ రెడ్డికి వైద్య పురస్కారం

మన తెలంగాణ/విద్యానగర్ : ముషీరాబాద్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మనోజ్ రెడ్డి మెడికల్ ఎక్సలెన్స్ పురస్కారం అందుకున్నారు. వైద్య రంగంలో అందిస్తున్న సేవలకు గాను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ ఈ అవార్డులను అందజేసింది. శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మెడికల్ ఎక్సలెన్స్ పురస్కారాన్ని మనోజ్ రెడ్డికి అందజేసి అభినందించారు.

నవలలు, కథలు వ్యక్తిత్వ వికాసానికి దోహదం

– ప్రముఖ సాహితీవేత్త నందిని సిధారెడ్డి

మన తెలంగాణ/కాచిగూడ : నవలలు, కథలు వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని, అందుకే ప్రతి ఒక్కరూ గ్రంథ పఠనం చేయాలని ప్రముఖ సాహితీ వేత్త నందిని సిధారెడ్డి అన్నారు. ఇనాక్ రాసిన రంధినవల ఆత్మ విశ్వాసానికి ప్రతీక అన్నారు. గానసభ నిర్వహణలో జరుగుతున్న ఆచార్య కొలకలూ

హైదరాబాద్

బోనాల ఉత్సవాలు ఘనంగా జరుపుకుందాం

• ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపు

మన తెలంగాణ/మారేడుపల్లి : తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను మరింత పెంపొందించే విధంగా బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకుందామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆలయం ప్రాంగణంలో సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని 268 దేవాలయాలకు బోనాల ఉత్సవాల నిర్వహణ కోసం కోటి 62 లక్షల రూపాయల విలువైన ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ మేయర్ శ్రీలత, కార్పొరేటర్ లు, అధికారులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలను చాటిచెప్పే బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించాలని ఉమ్మడి రాష్ట్రంలో డిమాండ్ చేసినా అమలుకు నోచుకోలేదని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు గుర్తు చేశారు. బోనాలను వైభవంగా జరుపుకోవాలనే ఉద్దేశం తో దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాలకే కాకుండా ప్రయివేట్ ఆలయాలకు కూడా ఆర్థిక సహాయం అందించినట్లు వివరించారు. అదే పరంపరను కొనసాగిస్తూ ప్రస్తుత ప్రభుత్వం దేవాలయాలకు ఆర్థిక సహాయం అందిస్తుండటం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని ఆలయాల అలంకరణ, బోనాల ఉత్సవాల కోసం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 13 వ తేదీన జరిగే మహంకాళి జాతర, 14 న నిర్వహించే రంగం, అంబారీ పై అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలకు లక్షలాది మంది భక్తులు వస్తారని, అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలు అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రశాంత వాతావరణంలో బోనాల ఉత్సవాలు జరిగేలా అందరు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు కుర్మ హేమలత, టి.మహేశ్వరి, దీపిక, సికింద్రాబాద్ తహసీల్దార్ పాండు నాయక్, దేవాదాయ శాఖ అధికారులు శ్రీనివాస్ శర్మ, శ్రీదేవి, మహంకాళి అలయ చైర్మన్ కామేష్, వివిధ దేవాలయాల కమిటీ సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మనీలాండరింగ్ పేరుతో దోపిడీ

మన తెలంగాణ/సిటిబ్యూరో: మనీలాండరింగ్ కేసు నమోదు పేరుతో నగరానికి చెందిన వృద్ధుడి వద్ద నుంచి రూ. 53 లక్షలు కొట్టేశారు సైబర్ నేరస్థులు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకున్న హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం... హైదరాబాద్, అమీర్‌పేట్‌కు చెందిన వృద్ధుడు (77) గత నెల 18న రాజ్‌వీర్ కుమార్ అనే వ్యక్తి వీడియోకాల్స్ చేశాడు. తాను ఢిల్లీ పోలీస్ కమిషనరేట్ డిసిపిగా పరిచయం చేసుకున్నాడు. వీడియో కాల్‌లో పోలీసు యూనిఫాంలో కనిపించిన నిందితుడు, బాధితుడిపై మనీలాండరింగ్ కేసు నమోదైందని, బ్యాంక్ ఖాతాలను స్తంభింపజేస్తామని బెదిరించాడు. అరెస్ట్ వారెంట్ కూడా జారీ అయిందని, దర్యాప్తు జరుగుతోందని చెప్పాడు. కేసు దర్యాప్తులో భాగంగా బ్యాంక్ ఖాతాలోని డబ్బులు తాము చెప్పిన బ్యాంక్ ఖాతాలకు ట్రాన్స్‌ఫర్ చేయాలని, పరిశీలించిన తర్వాత తిరిగి పంపిస్తామని చెప్పారు. బాధితుడిని నమ్మించేందుకు నిందితుడు ఫైనాన్షియల్ డిపార్ట్‌మెంట్, ఆర్‌బీఐ నుండి అంగీకార పత్రం, సుప్రీం కోర్ట్ ప్రీజింగ్ ఆర్డర్, ఫండ్ పర్యవేక్షణ సర్టిఫికేట్, చట్ట అమలు తనిఖీ నోటీసు వంటి అనేక నకిలీ పత్రాలను పంపాడు. ఈ పత్రాలను చూసిన బాధితుడు నిజమని భయపడి సైబర్ నేరస్థులు చెప్పిన బ్యాంక్ ఖాతాలకు రూ. 53 లక్షలు పంపించాడు. డబ్బులు పంపించి రోజులవుతున్నా కూడా తిరిగి తన బ్యాంక్ ఖాతాలో డిపాజిట్ కాకపోవడంతో మోసపోయానని గ్రహించాడు. వెంటనే హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కెసిఆర్‌పై అనుచిత వ్యాఖ్యల పట్ల యూట్యూబ్ చానల్‌పై ఫిర్యాదు

మన తెలంగాణ/హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సిఎం కెసిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడా కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు శనివారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ గత నెల 25న ఓ యూట్యూబ్ ఛానల్ నిర్వహించిన ఇంటర్వ్యూలో కెసిఆర్‌పై తప్పుడు ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇంటర్వ్యూ నిర్వహించిన యాంకర్ సౌమ్యా రెడ్డి, పాల్గొన్న అడ్వకేట్ అరుణ్ కుమార్, ఛానల్ యాజమాన్యం మీద చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసుదేవ రెడ్డి, గాంధీ నాయక్, బమ్మెర రామ్మూర్తి, కురువ పల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

• మొహర్రం సందర్భంగా విధింపు

• మధ్యాహ్నం 12 నుంచి రాత్రి 10 గంటల వరకు అమలు

మన తెలంగాణ/సిటిబ్యూరో? బిబికా అలం సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ హైదరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ ట్రాఫిక్ జోయల్ డేవిస్ ఆదేశాలు జారీ చేశారు. ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అమలులో ఉండనున్నాయి. వాహనదారులు ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యామ్నాయమార్గాల్లో వెళ్లాలని కోరారు.

– సునరీగల్లి 'టి' జంక్షన్ వద్ద బిబికాఆలవ వైపు వాహనాలను అనుమతించరు. వాహనాలను దబీర్‌పుర దర్వాజా, గంగానగర్ నాలా, యాకుత్‌పురా వైపు మళ్లిస్తారు.

– షేక్ ఫైజ్ కమాన్ వైపు వాహనాలను అనుమతించరు. వాటిని జబ్బర్ హోటల్ వద్ద నుండి దబీర్‌పుర దర్వాజా లేదా చంచల్‌గూడ వైపు అవసరాన్ని బట్టి మళ్లిస్తారు.

– ఎతేబార్ చౌక్ నుండి వచ్చే వాహనాలను బడా బజార్ వైపు అనుమతించరు. ఎతేబార్ చౌక్ వద్ద నుండి కోట్లా అలిజా లేదా పురా హవేలీ వైపు అవసరాన్ని బట్టి మళ్లిస్తారు.

– ప్రధాన ఊరేగింపు గంగానగర్ నాలా, యాకుత్‌పురాకు చేరుకున్నప్పుడు, పురానీ హవేలీ నుండి వచ్చే ట్రాఫిక్‌ను ఎతేబార్ చౌక్ వైపు అనుమతించరు. వాటిని పురాణ హవేలీ వద్ద నుండి ఛత్తా బజార్, దబీర్‌పురా లేదా ఎస్.జె. రోటరీ వైపు మళ్లిస్తారు.

– ఊరేగింపు గంగానగర్ నాలాకు చేరుకున్నప్పుడు, మొగల్‌పురా, పోల్వా హోటల్ నుండి వచ్చే వాహనాలను ఎతేబార్ చౌక్ వైపు అనుమతించరు. వాటిని బిబి బజార్ ఎక్స్ రోడ్స్ వద్ద నుండి పారిస్ కేఫ్ లేదా తలాబ్ కట్ట వైపు పరిస్థితిని బట్టి మళ్లిస్తారు.

– ఊరేగింపు ఎతేబార్ చౌక్‌కు చేరుకున్నప్పుడు, మిట్టికాషేర్, మదీనా నుండి వచ్చే ట్రాఫిక్‌ను ఎతేబార్ చౌక్ వైపు అనుమతించరు. వాటిని గుల్జార్ హౌస్ వద్ద నుండి మదీనా లేదా మిట్టికాషేర్ వైపు మళ్లిస్తారు.

– ఊరేగింపు కోట్లా అలిజాకు చేరుకున్నప్పుడు, మొగల్‌పురా వాటర్ ట్యాంక్ నుండి వచ్చే ట్రాఫిక్‌ను చౌక్ మైదాన్ ఖాన్ వైపు అనుమతించరు. వాటిని హోఫెజ్ దంకా మసీదు వద్ద నుండి పారిస్ కేఫ్ లేదా బిబి బజార్ వైపు అవసరాన్ని బట్టి మళ్లిస్తారు.

– ఊరేగింపు చార్మినార్‌కు చేరుకున్నప్పుడు, షక్కర్‌కోట్ నుండి వచ్చే ట్రాఫిక్‌ను గుల్జార్ హౌస్ వైపు అనుమతించరు. వాటిని మిట్టికాషేర్ జంక్షన్ వద్ద నుండి ఘాన్సీ బజార్ లేదా చెలపురా వైపు మళ్లిస్తారు. ఎతేబార్ చౌక్ వద్ద ట్రాఫిక్‌ను కోట్లా అలిజా లేదా పురానీ హవేలీ వైపు మళ్లిస్తారు.

– ఊరేగింపు చార్మినార్‌కు చేరుకున్నప్పుడు, నాయాపూల్ నుండి వచ్చే ట్రాఫిక్‌ను చార్మినార్ వైపు అనుమతించరు. మదీనా ఎక్స్ రోడ్ వద్ద నుండి సిటీ కాలేజ్ వైపు మళ్లిస్తారు.

– ఊరేగింపు మీరాలం మండికి చేరుకున్నప్పుడు, చాదర్‌ఘాట్ రోటరీ, నూర్ ఖాన్ బజార్, సాలార్‌జంగ్ మ్యూజియం, శివాజీ బ్రిడ్జి నుండి వచ్చే ట్రాఫిక్‌ను పురానీ హవేలీ వైపు అనుమతించరు. సాలార్ జంగ్ రోటరీ వద్ద నుండి నాయాపూల్, శివాజీ బ్రిడ్జి, నూర్ ఖాన్ బజార్ వైపు మళ్లిస్తారు.

– ఊరేగింపు అలవా సర్తాక్ చేరుకున్నప్పుడు, చాదర్‌ఘాట్ రోటరీ నుండి వచ్చే ట్రాఫిక్‌ను కాళి ఖబర్ వైపు అనుమతించరు. చాదర్‌ఘాట్ రోటరీ వద్ద నుండి రంగ మహల్ లేదా కోఠి వైపు చాదర్‌ఘాట్ బ్రిడ్జి మీదుగా మళ్లిస్తారు.

– గౌలిగూడ లేదా అఫ్జల్‌గంజ్ నుండి వచ్చే ట్రాఫిక్‌ను సాలార్ ంగ్/శివాజీ బ్రిడ్జి వైపు అనుమతించరు. గౌలిగూడ వైపు సాలార్‌జంగ్ శివాజీ బ్రిడ్జి ప్రవేశద్వారం వద్ద అఫ్జల్‌గంజ్, గౌలిగూడ వైపు మళ్లిస్తారు.

–ఊరేగింపు అలవా సర్తాక్ చేరుకున్నప్పుడు, ట్రాఫిక్‌ను ఎస్.జె. రోటరీ వైపు అనుమతించరు. నాయాపూల్ వద్ద నుండి మదీనా వైపు మళ్లిస్తారు.

ఆర్టిసి బస్సులు...

జిల్లాల నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులను ఉదయం 10.00 గంటల నుండి రాత్రి 9.00 గంటల వరకు రంగ మహల్, అఫ్జల్‌గంజ్ వైపు మళ్లిస్తారు.

సికింద్రాబాద్‌లో...

సికింద్రాబాద్‌లో సాయంత్రం 4.00 గంటల నుండి రాత్రి 8.30 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయి.

– ట్యాంక్‌బండ్ నుండి కర్బల మైదాన్ వైపు వెళ్లే వాహనాలను చిల్డ్రన్స్ పార్క్ వద్ద నుండి కవాడిగూడ, బైబిల్ హౌస్, ఆర్.పి.రోడ్డు వైపు మళ్లిస్తారు.

– ఆర్.పి.రోడ్డు నుండి కర్బల మైదాన్ వైపు వెళ్ళే వాహనాలను బైబిల్ హౌస్ సమీపంలోని ట్రాఫిక్ ఐలాండ్ వద్ద నుండి (కవాడిగూడ ఎక్స్ రోడ్స్ మీదుగా) మళ్లిస్తారు. డి.బి.ఆర్. మిల్స్ 'టి' జంక్షన్ వద్ద ట్యాంక్‌బండ్ రోడ్డును కలుస్తుంది.

– సెంట్రల్ టెలిగ్రాఫ్ ఐలాండ్, రాణిగంజ్ మధ్య మహాత్మా గాంధీ రోడ్డు రాణిగంజ్ వైపు 'వన్ వే' గా ఉంటుంది. ట్రాఫిక్‌ను రాణిగంజ్ జంక్షన్ వద్ద నుండి మినిస్టర్స్ రోడ్డు (కిమ్స్ హాస్పిటల్) వైపు అవసరాన్ని బట్టి మళ్లిస్తారు.

రూ. 85 లక్షలతో రోడ్ల ఆధునీకరణ, డివిజన్ అభివృద్ధికి ప్రణాళికలు

• ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

మన తెలంగాణ/విద్యానగర్: బోలక్‌పూర్ డివిజన్ సమగ్రాభివృద్ధి కోసం అవసరమైన ప్రణాళికలు అమలు చేస్తున్నామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ చెప్పారు. డివిజన్ పరిధిలోనీ బంగ్లాదేశ్ మార్కెట్, సిద్ధిక్ నగర్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను శనివారం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ముఠా గోపాల్ మాట్లాడుతూ దశాబ్దాల క్రితం వేసిన అంతర్గత రోడ్లు గుంతలు పడి అధ్వానంగా మారడంతో 85 లక్షల రూపాయలతో వాటిని ఆధునీకరిస్తున్నామని తెలిపారు. నగరంలో ప్రసిద్ధి చెందిన చార్మినార్ ప్రాంతాన్ని తలపించే స్థాయిలో బోలక్ పూర్ బంగ్లాదేశ్ మార్కెట్లో వస్త్ర వ్యాపారం కొనసాగుతుందని వ్యాఖ్యానించారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు మెరుగైన వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నామని వివరించారు. రాక పోకలకు ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించి ఆధునిక సిసి రోడ్లు వేస్తున్నామని, ఇప్పటికే పెరిగిన జనాభాకు అను గుణంగా మురుగు, మంచి నీటి పైప్ లైన్లను ఆధునీకరిం చామనీ వెల్లడించారు. ప్రజల అవసరాలను తీర్చేందుకు రాజకీయాలకు అతీతంగా నియోజక వర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామనీ, ఇవన్నీ సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని కోరారు. అనంతరం స్థానిక బంగ్లాదేశ్ మార్కెట్ వ్యాపారులు ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను అభినం దిస్తూ ఘనంగా సత్కరించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముఠా జైసింహ, డివిజన్ పార్టీ అధ్యక్షుడు వై. శ్రీనివాసరావు, రహీం, ఉమాకాంత్, చాంద్ పాషా, శంకర్ గౌడ్, జునైద్ బోగ్దాది, మునవర్ చాంద్, ఆర్. శ్రీనివాస్,

మక్బూల్, జబ్బర్, సాయికుమార్, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, అజిపాషా, గోవింద్ రాజ్, ఆరిఫ్, సునీల్, ప్రవీణ్ కుమార్, జిహెచ్ఎంసి డీఈ సన్నీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రైతుల నుంచి అధిక కమీషన్ వసూలు చేస్తే చర్యలు తప్పవు

•• వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి

మన తెలంగాణ/ఎల్బీనగర్ : రైతుల వద్ద అధిక కమిషన్ వసూలు చేస్తే చర్యలు తప్పవని,రైతు సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం అని గడ్డిన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూధన్‌రెడ్డి తెలిపారు. గడ్డిన్నారం వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఎన్టీఆర్ మార్కెట్ లో కమిషన్ ఏజెంట్‌ల సమావేశంలో మార్కెటింగ్ డిపార్టుమెంట్ ప్రాంతీయ డిప్యూటీ డైరక్టర్ ప్రసాద్‌రావుతో కలసి శనివారం హాజరై ఆయన మాట్లాడుతూ.. రైతులు ఎలాంటి సమస్యలు ఉన్నచో మా దృష్టికి తీసుకురావాలని, ఇతరుల లైసన్స్ పేరుతో నడుస్తున్న బినామి ఎజెంట్లపై చర్యలు తీసుకుంటామని, రైతులు ముసుగులో నడుస్తున్న దళారి వ్యవస్థపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎల్. శ్రీనివాస్, కార్యదర్శి సాహిద్,

వైస్ చైర్మన్ భాస్కరచారి, సభ్యులు మచ్చేందర్‌రెడ్డి,పన్యాల జైపాల్‌రెడ్డి, లక్ష్మీ, గణేష్‌నాయక్, గోవర్ధన్‌రెడ్డి, అంజయ్య, ఇబ్రహీం, మధుసూదన్‌రావు కమిషన్ ఏజెంట్లు పాల్గొన్నారు.

బీబీకా ఆలంను సందర్శించిన మంత్రులు పొన్నం, అడ్లూరి లక్ష్మణ్

మన తెలంగాణ/హైదరాబాద్ : మొహర్రం సందర్భంగా మంత్రులు మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ శనివారం హైదరాబాద్, డబీర్ పురాలోని బీబీకా ఆలంను సందర్శించారు. ఈ సందర్భంగా బీబీకా ఆలంలో మంత్రులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సిలు అమీర్ అలీఖాన్, మీర్జా రియాజుల్ హసన్ ఎఫండీ, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ ఇతర మైనార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు అంతా మొహర్రం సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వందల సంవత్సరాల ఆనవాయితీగా వస్తున్న ఊరేగింపు కోసం ఏనుగును ఇప్పటికే తీసుకురావడం జరిగిందని తెలిపారు.

రాజేంద్రనగర్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా

•• ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ హామీ

మన లంగాణ / గండిపేట్: రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని రాజేంద్రనగర్ నియోజక వర్గం శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం మణికొండ మున్సిపల్ కమీషనర్ ప్రదీప్ కుమార్ అధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ వివిధ వార్డులలో మొత్తం 752.00 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాల కార్యక్రమంలో బాగంగా మున్సిపల్ పరిధిలోని 42.00 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన 18వ వార్డు లోని శివ నగర్ కమ్యూనిటీ హాల్ ని, 100.00 లక్షలతో ఆల్కపూర్ పార్క్ 1 లో జరుగుతున్న వాల్ పెయింటింగ్స్ మరియు అభివృద్ధి పనులను పరిశీలించారు. 75.00 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన 7వ వార్డు లోని స్పెక్టం విల్లాస్ వద్ద ఏర్పాటు చేసిన బాక్స్ కలవాట్ ని, వెంకటేశ్వర కాలనీలో 50.00 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు, 50.00 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన 6 వ వార్డు లోని అలిజాపూర్ రోడ్డు లో సెంట్రల్ మీడియన్ని, 60.00 లక్షల తో

17వ వార్డు లోని తిరుమల హిల్స్ పార్క్‌ని, 125.00 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన 14 వ వార్డు లోని శివాజీ నగర్ కమ్యూనిటీ హాల్ ని, 250.00 లక్షలతో 13వ వార్డు లోని మణికొండ మర్రిచెట్టు వద్ద ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హాల్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులెడుతుందన్నారు. ఇప్పటికే ప్రజల కిచ్చిన హామీలను అన్ని విధులుగా అభివృద్ధి చేస్తూ ముందు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్‌ను కస్తూరి నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శైలజా, యాలాల లావణ్య నరేష్, మేనేజర్ శ్రీధర్, డిఈ శివ సాయి, ఏఈ సంజయ్, మాజీ కౌన్సిలర్లు మరియు కో ఆప్షన్ సభ్యులు మరియు కాలనీవాసులు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

బాసర ట్రిబుల్ ఐటికి ఎంపికైన మజీద్‌పూర్ జెడ్పి స్కూల్ విద్యార్థిని కీర్తన

మన తెలంగాణ /అబ్దుల్లా పూర్‌మెట్ : మజీద్‌పూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన మండలి కీర్తన బాసర ట్రిబుల్ ఐటికి ఎంపికైందని ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. మండలి కీర్తన ఉత్తమ ప్రతిభ చాటి 10వ తరగతిలో మండల టాపర్‌గా నిలించింద న్నారు. ట్రిబుల్ ఐటి ప్రవేశాలకు చాల పోటీ ఉన్నప్పటికి తమ విద్యార్థిని ప్రతిభతో నిలబడిందన్నారు. ఈ సంద ర్భంగా విద్యార్థిని కీర్తనను ఉపాధ్యాయుల బృం దం, గ్రామ ప్రజలు అభినందించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నాక్షయింట్ **దాట్ల శ్రీనివాస రాజా తండ్రి వెంకటసత్యనారాయణ రాజా,** కొమరోలు మండలం, కూకటపల్లి ముస్లాపోలి, ఎం.ఎం. జిల్లా, టి.ఎస్. వారు **రిజిస్టర్ డీడ్ నం. 2376/2010** ప్రకారం తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, కూకటపల్లి మున్సిపాలిటి, హైదరాబాద్ గ్రామం వద్ద గల సర్వే నం. 122లో 25.00 చ.గ.ల. విస్తీర్ణంగల భూమి అవిభాజ్య వాటాతోపాటు (2033 చ.గ.లలో) 2140 చ.అ.ల. బిల్టప్ ఏరియాతో (కామన్ ఏరియాలతో కలిపి) **సెవెన్ హిల్స్ అపార్టుమెంట్స్** లోని అంజనాద్రి బ్లాక్ లోని 3వ అంతస్తులో యూనిట్ నం.1 లో గల అవి యావత్తు సంపూర్ణ యజమాని అయిన **కోమరి సిరి తండ్రి కోమరి రామకృష్ణరాజా** ఆస్తులను నరహరిస్తున్నారు. **శ్రీ రాజు శ్రీనివాసరాజా తండ్రి వెంకట సత్యనారాయణరాజా** తేది 25 జూన్, 2025న బిల్‌లోపై కె.ఎస్.డియా నుండి కూకట్‌పల్లి కి వెళ్తుండగా, ఇతని వ్యక్తిగత పనుల తరువాత **శ్రీ రాజు శ్రీనివాసరాజా తండ్రి వెంకటసత్యనారాయణ రాజా** కూకట్‌పల్లికి వచ్చినపుడు పైన తెలిపిన ఆస్తికి చెందిన ఒరిజినల్ దాక్యుమెంట్‌లలో ఒకటి **ఎజిమ్ నం. 2376/2010** పోయినట్లుగా కనుగొన్నారు. అందువలన పైన తెలిపిన ఆస్తికి సంబంధించిన పత్రాలు ఎవరికైన దొరికితే లేదా ఎవైన క్రయములు అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి **7 (ఏడు రోజులలోగా)** దిగువ సంతకం దారుని సంప్రదించవలసిందిగా / పత్రాలను అందజేయవలసిందిగా సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

సం/- ఎల్.వి.రామ కృష్ణ,
ఎన్.వెంకటేశ్వర్లు, న్యాయవాదులు,
శ్రీ కృష్ణ దా ఆసోసియేట్స్
సం, 12-5-37, గుమిమెడ్ రోడ్, మూసాపేట్,
హైదరాబాద్. మొబైల్: 63001 95600, 9885127694, 93908 55564

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నాక్షయింట్ **దాట్ల శ్రీనివాస రాజా తండ్రి వెంకటసత్యనారాయణ రాజా,** కొమరోలు మండలం, కూకటపల్లి మున్సిపాలిటి, ఎం.ఎం. జిల్లా, టి.ఎస్. వారు **రిజిస్టర్ డీడ్ నం. 2124/2010** ప్రకారం తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, కూకటపల్లి మున్సిపాలిటి, హైదరాబాద్ గ్రామం వద్ద గల సర్వే నం. 122లో 25.00 చ.గ.ల. విస్తీర్ణంగల భూమి అవిభాజ్య వాటాతోపాటు (2033 చ.గ.లలో) 2140 చ.అ.ల. బిల్టప్ ఏరియాతో (కామన్ ఏరియాలతో కలిపి) **సెవెన్ హిల్స్ అపార్టుమెంట్స్** లోని అంజనాద్రి బ్లాక్ లోని 4వ అంతస్తులో యూనిట్ నం.1 లో గల అవి యావత్తు సంపూర్ణ యజమాని అయిన **కోమరి సిరి తండ్రి కోమరి రామకృష్ణరాజా** ఆస్తులను నరహరిస్తున్నారు. **శ్రీ రాజు శ్రీనివాసరాజా తండ్రి వెంకట సత్యనారాయణ రాజా** తేది 25 జూన్, 2025న బిల్‌లోపై కె.ఎస్.డియా నుండి కూకట్‌పల్లి కి వెళ్తుండగా, ఇతని వ్యక్తిగత పనుల తరువాత **శ్రీ రాజు శ్రీనివాసరాజా తండ్రి వెంకట సత్యనారాయణ రాజా** కూకట్‌పల్లికి వచ్చినపుడు పైన తెలిపిన ఆస్తికి చెందిన ఒరిజినల్ దాక్యుమెంట్‌లలో ఒకటి **ఎజిమ్ నం. 2124/2010** పోయినట్లుగా కనుగొన్నారు. అందువలన పైన తెలిపిన ఆస్తికి సంబంధించిన పత్రాలు ఎవరికైన దొరికితే లేదా ఎవైన క్రయములు అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి **7 (ఏడు రోజులలోగా)** దిగువ సంతకం దారుని సంప్రదించవలసిందిగా / పత్రాలను అందజేయవలసిందిగా సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

సం/- ఎల్.వి.రామ కృష్ణ,
ఎన్.వెంకటేశ్వర్లు, న్యాయవాదులు,
శ్రీ కృష్ణ దా ఆసోసియేట్స్
సం, 12-5-37, గుమిమెడ్ రోడ్, మూసాపేట్,
హైదరాబాద్. మొబైల్: 63001 95600, 9885127694, 93908 55564

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నాక్షయింట్ **దాట్ల శ్రీనివాస రాజా తండ్రి వెంకటసత్యనారాయణ రాజా,** కొమరోలు మండలం, కూకటపల్లి మున్సిపాలిటి, ఎం.ఎం. జిల్లా, టి.ఎస్. వారు రిజిస్టర్ డీడ్ నం. 2126/2010 ప్రకారం తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, కూకటపల్లి మున్సిపాలిటి, హైదరాబాద్ గ్రామం వద్ద గల సర్వే నం. 122లో 25.00 చ.గ.ల. విస్తీర్ణంగల భూమి అవిభాజ్య వాటాతోపాటు (2033 చ.గ.లలో) 2140 చ.అ.ల. బిల్టప్ ఏరియాతో (కామన్ ఏరియాలతో కలిపి) **సెవెన్ హిల్స్ అపార్టుమెంట్స్** లోని అంజనాద్రి బ్లాక్, లో మొదటి అంతస్తు యూనిట్ నం.1లో గల అవి యావత్తు సంపూర్ణ యజమాని అయిన **కోమరి రామకృష్ణరాజా** తండ్రి కె.వి.ఎస్. వరమిత్ రాజు యొక్క ఆస్తులను నరహరిస్తున్నారు. **శ్రీ రాజు శ్రీనివాసరాజా తండ్రి వెంకట సత్యనారాయణ రాజా** తేది 25 జూన్, 2025న బిల్‌లోపై కె.ఎస్.డియా నుండి కూకట్‌పల్లి కి వెళ్తుండగా, ఇతని వ్యక్తిగత పనుల తరువాత **శ్రీ రాజు శ్రీనివాసరాజా తండ్రి వెంకట సత్యనారాయణ రాజా** కూకట్‌పల్లికి వచ్చినపుడు పైన తెలిపిన ఆస్తికి చెందిన ఒరిజినల్ దాక్యుమెంట్‌లలో ఒకటి **ఎజిమ్ నం. 2126/2010** పోయినట్లుగా కనుగొన్నారు. అందువలన పైన తెలిపిన ఆస్తికి సంబంధించిన పత్రాలు

నిలిచిన వంట గ్యాస్ రాయితీ

మన తెలంగాణ/మేడ్చల్ జిల్లా: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలల్లో 'మహాలక్ష్మి' పథకంలో భాగమైన రూ.500కు గ్యాస్ సిలిండర్' రాయితీ నిలిచింది. వినియోగదారులు రాయితీ డబ్బుల కోసం సుమారు ఆరు నెలలుగా ఎదురు చూస్తున్నారు. ఈ పథకం ప్రారంభించిన నాటి నుంచి కొన్ని నెలల పాటు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో రాయితీ డబ్బులు జమ చేశారు. వంట గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం రూ.905గా ఉంది. మహాలక్ష్మి స్కీమ్ లబ్ధిదారులు ఆ మొత్తం చెల్లించి గ్యాస్ సిలిండర్ తీసుకుంటుండగా, ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రూ.365 సబ్సిడీ అందజేస్తోంది. కేంద్రం సబ్సిడీ రూ.40 కూడా కలిపి లబ్ధిదారులు సిలిండర్ కు పెట్టే ఖర్చు రూ.500 అవుతుంది. ఇలా జమ అయిన రూ.405 రాయితీకి రూ.500 కలిపి లబ్ధిదారులు మరుసటి సారి సిలిండర్ తీసుకుంటున్నారు. గత కొన్ని నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం రాయితీ జమ నిలిచిపోవడంతో మొత్తం చేతి డబ్బులే ఖర్చు చేయాల్సి వస్తోందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాయితీ డబ్బుల కోసం ఎవరిని సంప్రదించాలో అర్థం కాక అయోమయంలో ఉంటున్నారు.

మేడ్చల్ జిల్లాలో 6,11,128 గ్యాస్ కనెక్షన్లు

జిల్లాలో 6,11,128 మంది గ్యాస్ వినియోగదారులు ఉన్నారు. అందులో ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా తెల్లరేషన్ కార్డు కలిగిన 1,89,945 మందిని మహాలక్ష్మి పథకానికి అర్హులుగా అధికారులు ఎంపిక చేశారు. వీరికి మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ సబ్సిడీ రావాల్సి ఉన్నది. వంటగ్యాస్ కు కేంద్ర ప్రభుత్వం అందించే రాయితీ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రెండు, మూడు రోజుల్లో జమ అవుతుండగా రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సిన రాయితీ మాత్రం మహిళల ఖాతాల్లో జమ కావడంలేదు.

పెరిగిన ధరలతో ఇబ్బందులు

గ్యాస్ కంపెనీలు ఒక్కసారిగా ధరలను అమాంతం పెంచడం, ప్రభుత్వ పథకం కింద రాయితీ జమ కాకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై పౌరసరఫరాల శాఖ అధికారులను సంప్రదించగా ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన వారికి గ్యాస్ రాయితీ వర్తింపజేయాలని లబ్ధిదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఫార్మారైతులకు ప్లాట్లు.. పంపిణీకి సిద్ధం

- 5170 మంది రైతులకు డ్రా పద్ధతిన ప్లాట్ నంబర్ల కేటాయింపు
- ఎకరా కోల్పోయిన రైతుకు 1 గుంట చొప్పున ప్లాట్లు అందజేత

మన తెలంగాణ / రంగారెడ్డి : ఫార్మాసీటి నిర్మాణానికి గత బిఆర్ఎస్ ప్ర భుత్వం రైతుల నుండి సేకరించిన భూములకు నష్టపరిహారంతో పాటు ఎకరం భూమి కొల్పొయిన రైతులకు ఒక గుంట చోప్పున ప్లాట్ల పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. మీర్‌ఖాన్‌పేట్ రెవెన్యూలో సుమారు 640 ఎకరాల్లో హెచ్ఎండిఎ లేఔట్ చేయడానికి తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థకు ప్రభుత్వం అప్పగించింది. భూముల సేకరణ సమయంలో అనేక మంది రైతులు తమ భూములును మార్కెట్ ధర కంటే తక్కువకు అమ్మడానికి నిరాకరించినప్పటికి అనేక పోరాటాల నడుమ రైతులను ఒప్పించి భూముల సేకరణ కోనసాగించారు. ఫార్మాసీటిని ఏర్పాటు చేయడానికి అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 19 వేల ఎకరాలుగా నిర్ణయించగా 14 వేల ఎకరాలను కందుకూరు, యాచారం, కడ్తాల్ మండలాల్లో సేకరించి టిజిఐఐసికి అప్పగించింది. ఫార్మాసీటిలో భూములు కొల్పొయిన రైతులకు ప్రతి రైతుకు 1 ఎకరాకు 121 గజాలు (1) గుంట చోప్పున ఇవ్వడానికి నిర్ణయించి ప్లాట్ల సర్టిఫికేట్లు గతంలో రైతులకు అందించారు. కాగా లేఅవుట్ హెచ్ఎడిఎ ప్రకారం ప్లాట్లకు రోడ్డు, కరెంట్ లైన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు జరుగుతుండగా గుంటల చొప్పున ప్లాట్లకు నంబరింగ్ చేపట్టి డ్రా పద్ధతిలో సోమవారం రైతులకు ఇంటి స్థలాలను అధికారులు కేటాయించనున్నారు. అనేక రోజులుగా ఎదురు చూస్తున్న కందుకూరు, ఇబ్రహింపట్నం డివిజన్‌లో 5,170 మంది రైతులకు పట్టా సర్టిఫికేట్ల ప్లాట్ నెంబర్లు అందుకోనున్నారు. అనంతరం సబ్‌రిజిస్టార్ కార్యాలయంలో స్లాట్ బుక్‌చేసిన తర్వాత రైతుల పేరున రిజిస్ట్రేషన్ చేయనున్నారు. ఫార్మాసీటితో సేకరించిన బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పొగా ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మాసీటిని రద్దుచేసి సేకరించిన భూముల్లో ప్రపంచ సుందర నగరం ఫోర్త్‌సీటి నిర్మించడానికి అడుగులు

వేస్తున్నారు.

లేఅవుట్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఫార్మాసీటిలో భూములు కొల్పొయిన రైతులకు ప్రభుత్వం ప్రకటించినట్లుగా నష్టపరిహారంతో పాటు ప్లాట్ల పంపిణికి శ్రీకారం చుట్టగా కందుకూరు మండల పరిధిలోని మీర్‌ఖాన్‌పేట్ రెవెన్యూలో చేపట్టిన 640 ఎకరాల్లో లే అవుట్ పనులను కలెక్టర్ నారాయణ రెడ్డి శనివారం పర్యవేక్షించారు. లే అవుట్‌లో చేపడుతున్న మౌళిక సధుపాయాల కల్పన, కమ్యూనిటి హాల్, ఇతర నిర్మాణ వివరాలను సంబంధిత అధికారులను అడిగితెలుసుకున్నారు. సోమవారం నిర్వహించే పంపిణి కార్యక్రమానికి ఏలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు ఏర్పాటుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి, కందుకూరు, తహసీల్దార్ గోపాల్, ఇబ్రహింపట్నం ఆర్డిఓ ఆనంతరెడ్డి, టిజిఐఐసి అధికారులు పాల్గొన్నారు.

పద్దెనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యం

- డబుల్ బెడ్రూం ఇండ్లను తక్షణమే అప్పగించాలి
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- లింగంపల్లి గేట్‌వద్ద డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సందర్శన

మన తెలంగాణ/మంచాల: పద్దెనిమిది నెలల కా ంగ్రెస్ పాల నలో అడుగడుగునా నిర్లక్ష్యం కనిపిస్తుందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మ ంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని లింగంపల్లి గేట వద్ద ఉన్న డబుల్ బెడ్ రూ మ్ ఇండ్లను ఆయన సందర్శించి, లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో లింగంపల్లి గేట్ వద్ద 96 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. మంచాల, లింగంపల్లి, నోముల గ్రా మాలతో పాటు రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాల కు చెందిన నిరుపేద లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. అప్పటికే పూర్తయిన ఇండ్లకు సంబందించి తాగునీరు, విద్యుత్ సరఫరా కోసం రూ. 30 లక్షలు మ ంజూరు చేయించడం జరిగిందన్నారు. ఆ వెంటనే అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో ఇండ్లను అప్పగించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినా విద్యుత్, నీటి సరఫరా పనుల్లో ఎలాంటి పురోగతి లేదన్నారు. ప్రజాసమస్యలపై స్థానిక ప్రజాప్రతినిధికి పట్టింపే లేకుండా పోయిందని విమర్శించారు. గృహనిర్మాణాలకు అనుసందానంగా కనీసం ఎన్ని శాఖలు ఉంటాయో కూడా తెలియదని ఎద్దేవా చేశారు. ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునే నాధులు లేకనే లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేశారన్నారు. వారిని భయభ్రాంతులకు గురిచేయొద్దని పోలీసులకు సూచించారు. విద్యుత్, తాగునీటి శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి 15 రోజులలో పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని, లేనిపక్షంలో లబ్ధిదారులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. లబ్ధిదారులకు బిఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు చీరాల రమేష్, కాట్రోత్ బహదూర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, మాజీ ఎంపిపిలు మంకు ఇందిరా, జాటోత్ నర్మద, దండేటికార్ రవి, నర్సింగ్ వెంకటేష్ గౌడ్, చిందం రఘుపతి, కిషన్ రెడ్డి, జంగారెడ్డి, బత్తుల కిషన్ రెడ్డి, నూతనగంటి శేఖర్, వనపర్తి బద్రీనాథ్ గుప్తా, గంట విజయ్, జానీపాషా, మహేందర్ యాదవ్, చింతకింది వీరేష్ ముదిరాజ్, మైలారం ప్రభాకర్ పాల్గొన్నారు.

నరసింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఉద్రిక్తత

- కళాశాల అద్దాలు, చెట్ల కుండీల ధ్వంసం
- యాజమాన్యం, ఎన్ఎస్‌యుఐ నేతల వాగ్వాదం
- పోలీసుల అదుపులో ఎన్ఎస్‌యుఐ నేతలు

మన తెలంగాణ/మేడ్చల్: గుండ్ల పోచంపల్లి మైసమ్మ గూడలో ని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ముందు శనివారం ఎ న్ఎస్‌యుఐ విద్యార్థి నాయకులు ధర్నా చేపట్టారు. పరీక్షలు రాసేందుకు హాజరు శాతం లేదని సాకులు చెప్తూ విద్యార్థుల దగ్గర నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ, క ళాశాల ముందు ఆందోళనకు దిగారు. విద్యార్థుల వద్ద అధిక వసూలు చేయడమే కాక,పలు కారణాలు చెప్పి డబ్బులు దండుకుంటున్న యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఎన్ఎస్‌యు నాయకులు కళాశాల అద్దాలు పూల కుండీలు ధ్వంసం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్ఎస్‌యుఐ నేతల వివరణ కండోనేషన్ ఫీజు కింద విద్యార్థుల నుండి నరసింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం భారీ ఎత్తున డబ్బులు వ సూలు చేస్తున్నారని నాయకులు తెలిపారు. తాము సైతం దా డులు దిగడానికి రాలేదని శాంతియుతంగా ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టేందుకు వచ్చామని, అయితే కళాశాల సిబ్బంది తో పాటు ఇతర సిబ్బంది రెచ్చగొట్టడం వల్లే దాడికి దిగాల్సి వచ్చిందని, ఎన్ఎస్‌యుఐ నేతలు పేర్కొంటున్నారు. అయితే కళాశాల యాజమాన్యం ఫిర్యాదు మేరకు పేట్ బషీర్బాగ్ పోలీసులు ఎన్ఎస్‌యుఐ నేతలను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

కళాశాల చైర్మన్ నరసింహారెడ్డి వివరణ

కళాశాల చైర్మన్ నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి సంఘ నే తలు ఆందోళన చేయాలనుకుంటే శాంతియుతంగా చేసుకోవచ్చని ఇలా కళాశాలపై దాడి చేయడం సరైన విధానం కాదని పే ర్కొన్నారు. ఏదైనా సమస్య ఉంటే కళాశాల యాజమాన్యం దృ ష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామని, ఇలా దాడులకు పాల్పడవద్దని కోరారు.

పేదల కళ్ళలో ఆనందమే ప్రభుత్వ లక్ష్యం

మన తెలంగాణ/ మర్పల్లి: పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే ప్రభుత్వ లక్ష్యమని, ఇండ్లు లేని వారికి ప్ర భుత్వం ద్వారా ఇండ్లను మంజూరు చేసి సొంతింటి కలను నెరవేరుస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. శనివారం మర్పల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో మరిపల్లి గ్రామానికి చెందిన కోహిర్ సురేఖకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాన్ని ఇందిరమ్మ కమిటీ సభ్యుడు శివతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ ఎమ్మెల్యే తెలంగాణ స్పీకర్ ప్రసాద్ కుమార్ దూర దృష్టితో మర్పల్లి మ ండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారనీ ముఖ్యంగా నాలుగు వందల చదరపు అడుగుల నుండి 600 చదరపు అడుగులు మించకుండ మా త్రమే ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టాలని వారు లబ్ధిదారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ని ర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు మాత్రమే రూ. 5 లక్షలను ప్ర భుత్వం విడతల వారీగా నిధులు విడుదల చేస్తారని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాచన్న, వినోద్ స్వా మి, శ్రీనివాస్ రెడ్డి, రవి, ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.3.50 లక్షల విలువ చేసే గంజాయి పట్టివేత

మన తెలంగాణ/షాద్‌నగర్: పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులే టార్గెట్‌గా గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని వచ్చిన సమాచారంతోనే దాడులు చేశామని రంగారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారిని ఉజ్వలరెడ్డి తెలిపారు. శనివారం రం గారెడ్డి జిల్లా, షాద్ నగర్‌లో మీ డియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. షాద్‌నగర్ డివిజన్ పరిధిలోని నందిగామ మండల కేంద్రం సమీపంలో పాత జాతీయ రహదారి పక్కన బీహార్ రాష్ట్రానికి చెందిన ఫింటుసింగ్ అనేక యువకుడు కిరాణా దుకాణం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. గత కొన్ని రోజుల నుండి తమ రాష్ట్రం నుండి అక్రమంగా గంజాయి తీసుకువచ్చి విక్రయిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం తమకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకొని కిరాణాషాపును తనిఖీ చేయగా అసలు విషయం బయటపడిందని తె లిపారు. ఫించుసింగ్ నుండి రెండు కి లోల గంజాయి, 9 కిలోల 150 గ్రాముల 40 గంజాయి చాక్లెట్ ప్యాకెట్లు మొత్తం 11 కిలోల 130 గ్రాముల గ ంజాయి లభించినట్లు వివరించారు. పట్టుబడిన గంజాయి విలువ రూ. 3.50 లక్షలు ఉంటుందని తెలిపారు. నిందితుడి నుండి సెల్ ఫోన్‌ను స్వా ధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. మీ డియా సమావేశంలో ఎక్సైజ్ సిఐ టి. శేఖర్, ఎస్ఐలు సునీత, శ్రీనునాయక్, సిబ్బంది రాజయ్య, వినోద్, రవికుమార్, సుధీర్ పాల్గొన్నారు.

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
Karur Vysya Bank – Smart way to bank
అసెట్ రికవరీ బ్రాంచ్, 5-8-356 నుండి 362, 2వ అంతస్తు, చిరాగ్ అలీ లేన్, అబిడ్స్, హైదరాబాద్ - 500001, తెలంగాణ. ఫోన్: 040-23206065

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) నందలి నిబంధనలతో చదవబడిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ తెలిపిన ఋణగ్రహీతల నుండి రావల్సిన బకాయి రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారియైన సెక్యూర్డ్ క్రెడిటార్‌చే **నిర్మాణాత్మక స్వాధీనత** చేపట్టబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులను **తేది. 20-08-2025** న **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అలానే ప్రాతిపదికన"** విక్రయించబడును.

హైదరాబాద్ ఎన్ఆర్ నగర్ బ్రాంచ్ : ఋణగ్రహీత : శ్రీ దండుగుల రాజు, తండ్రి : శ్రీ డి. శివయ్య, ఇ.నెం.13-6-839/1/బి/65/ఎ, భంజవాలి, కర్నూల్, హైదరాబాద్, తెలంగాణ - 500067. **సహ-ఋణగ్రహీత:** శ్రీ రాజు శివరాత్రి, తండ్రి : శివరాత్రి కొమురయ్య, ఇ.నెం.1-144/1ఎ, క్విలేహపూర్, వరంగల్, తెలంగాణ - 506244.
మొత్తం లోను బకాయి : తేది.05.07.2025 నాటికి రూ.10,86,079.38 పై (అక్షరాల పది లక్షల ఎనభై ఆరు వేల డెబ్భై తొమ్మిది రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు, మొ॥నవి.
ఆస్తి వివరములు: తెలంగాణ, హైదరాబాద్, కర్నూస్, ఐజాస్‌నాడి వద్ద 100 చగుల మొత్తంలో 50 చగుల విస్తీర్ణంలో ముచ్చువలే నెం.13-6-839/1/బి/65/ఎతో గల భూమి మరియు అందు గల నివాస భవనం యావత్తు ఆస్తి రిజిస్టరు డీడ్ నెం.5457/2018, తేది. 24.08.2018 ప్రకారం కలదు. **వాల్యుయేషన్ ప్రకారం పొడుగు: ఉత్తరం:** సబ్జెక్ట్ ఇంటి నెం.13-6-839/1/బి/65/ఎ భాగం & రోడ్డు, **తూర్పు :** ఇంటి నెం.13-6-839/3, **దక్షిణం :** నిర్మాణంలో ఉన్న ఇల్లు, **పడమర :** ఇరుగుపొరుగువారి ఇల్లు. **దామ్యమెంట్ ప్రకారం పొడుగు: ఉత్తరం:** ఇంటి భాగం & రోడ్డు, **దక్షిణం :** ఇరుగుపొరుగు వారి ఇల్లు, **తూర్పు:** ఇరుగుపొరుగువారి ఇల్లు, **పడమర :** ఇరుగుపొరుగువారి ఇల్లు.
రిజర్వు ధర : రూ.36,00,000/-, ధరావత్తు : రూ.3,60,000/-, బిడ్ పెంపుదల : రూ.50,000/-
సంప్రదించండి - ఎన్ఆర్ నగర్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్- శ్రీమతి రమ్య వినూష - 99599 88564

అమ్మకం యొక్క ఇతర వివరములు మరియు నియమ నిబంధనల కొరకు మా బ్యాంక్/ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ www.kvb.co.in/Property ని చూడండి వేలం వెబ్‌పోర్టల్ https://bankauctions.in ని చూడండి సర్వీస్ ప్రొవైడర్ చిరునామా మెసర్స్ 4 క్లీజర్ (BankAuctions.in), హైదరాబాద్. హెల్ప్‌లైన్ నెం.లు : శ్రీ జయ ప్రకాష్, నెం. 8142000064, prakash@bankauctions.in, ల్యాండ్ లైన్ : 040-23736405, మొబైల్ : 8142000062/66 & ఇ-మెయిల్ ఐడి: info@bankauctions.in నందు సంప్రదించగలరు.
అనక్షి గల విద్దర్షు అధీకృత అధికారి : శ్రీ ఎన్. వెంకట శేష గిరిధర్ - చీఫ్ మేనేజర్ - 91000 72161, శ్రీ మనీష్ ప్రసాద్ - 94734 74007, శ్రీ సిహెచ్. వి.డి. ప్రసాద్ - సీనియర్ మేనేజర్ - 99088 53192, శ్రీ పివిఎన్‌వి చలపతి రావు - సీనియర్ మేనేజర్ - 96426 36999, ఇ. శ్రీనివాసరావు - మేనేజర్- 94734 74007 మరియు ఇతర సమాచారం / సంపోల కొరకు సంప్రదించవచ్చును.
SARFAESI చట్టం, 2002 యొక్క రూల్ 8(6) క్రింద 30 రోజుల చట్టబద్ధ ప్రకటన
చెల్లింపు తేదీ వరకు వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో పాటు పైన తెలిపిన బకాయిలను వేలం తేదీలోపు చెల్లించవలెనని, లేనిచో, సెమ్యూల్ ఆస్తి వేలం చేయబడుతుందని/విక్రయించబడుతుందని మరియు మిగిలిన బకాయిలు ఏమైన ఉన్నట్లయితే, వడ్డీ మరియు ఖర్చులతో పాటు వసూలు చేయబడతాయని రుణగ్రహీత/లు మరియు గ్యారంటర్/లకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.
తేది : 05-07-2025, ప్రదేశం : హైదరాబాద్ అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
Karur Vysya Bank – Smart way to bank
అసెట్ రికవరీ బ్రాంచ్, 5-8-356 నుండి 362, 2వ అంతస్తు, చిరాగ్ అలీ లేన్, అబిడ్స్, హైదరాబాద్ - 500001. ఫోన్: 040-23206065

ఇ- వేలం తేది: 25.07.2025

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) నందలి నిబంధనలతో చదవబడిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ తెలిపిన ఋణగ్రహీతల నుండి రావల్సిన బకాయి రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారియైన సెక్యూర్డ్ క్రెడిటార్‌చే **నిర్మాణాత్మక స్వాధీనత** చేపట్టబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులను **తేది. 25-07-2025** న **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అలానే ప్రాతిపదికన"** విక్రయించబడును.

1) జూబ్లీహిల్స్ బ్రాంచ్ : ఋణగ్రహీత : శ్రీ గద్దం సరితీశ్వరరావు, తండ్రి : శ్రీ జి.వి. శ్యామ్‌రావు, నివాసం : 2-2-1107/81-81, తిలక్ నగర్, హైదరాబాద్, తెలంగాన - 500044. **వేరొక రియనామా: శ్రీగద్దం సరితీశ్వరరావు,** తండ్రి : శ్రీ జి.వి. శ్యామ్‌రావు, ఫ్లాట్ నెం.జి-1, విజయ రెసిడెన్సీ, రోడ్డు నెం.14, నంది నగర్, బంజారా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ - 500034.
మొత్తం లోను బకాయి : తేది.05.07.2025 నాటికి రూ.93,80,466.33 పై (అక్షరాల తొంభై మూడు లక్షల ఎనభై వేల నాలుగు వందల అరవై ఆరు రూపాయల ముప్పై మూడు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు, మొ॥నవి.
ఆస్తి వివరములు: ఆస్తి-1: (ఇండిపెండెంట్ హౌస్): హైదరాబాద్, న్యూ నల్లకుంట, తిలక్ నగర్ వర్డ నర్సే నెం.578 లోని 168.0 చగులు లేదా 140.44 చదుపుల విస్తీర్ణంలో నెం.2-2-1107/80 మరియు 2-2-1107/81తో గల ఇంటి యావత్తు ఆస్తి బిల్ నెం.119/97, తేది.30.08.1997 ప్రకారం శ్రీమతి జి. మాణిక్యమ్మ గారి ద్వారా శ్రీ గద్దం సరితీశ్వరరావు గారికి ఎగ్జిక్యూట్ చేయబడినది. **పొడుగు: ఉత్తరం:** ఇరుగుపొరుగు వారి ఖాళీ భూమి, **దక్షిణం :** రోడ్డు, **తూర్పు :** ఇంటి నెం.2-2-1107/79, **పడమర :** ఇంటి నెం.2-2-1107/82.
రిజర్వు ధర : రూ.1,17,72,000/-, ధరావత్తు : రూ.11,77,200/-, బిడ్ పెంపుదల : రూ.50,000/-
ఖాతా స్వాధీనత ఉత్తర్లులు అందినాయి, ఇంకా అమలు కాలేదు.
సంప్రదించండి జూబ్లీహిల్స్ బ్రాంచ్ - హైదరాబాద్ బ్రాంచ్ హెడ్ - శ్రీనివాస్ రెడ్డి ఎస్, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం.99599 88563

2) నిజాంద్రాబాద్ బ్రాంచ్ : ఋణగ్రహీత : మెసర్స్ భాగ్యలక్ష్మి జెమ్స్ & జ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (CIN: U36912TG2010PTC070724) 7-2-624, గ్రౌండ్ ఫ్లోర్, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్, తెలంగాణ - 500003. **2.** మెసర్స్ భాగ్యలక్ష్మి జెమ్స్ & జ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (CIN: U36912TG2010PTC070724), **రిజిస్టర్డ ఆఫీస్ :** ట్రూప్ బజార్, టీసెంట్ కాంప్లెక్స్, హైదరాబాద్ - 500001, తెలంగాణ. **డైరెక్టర్స్ : 3.** శ్రీ కునాల్ గుప్త, డైరెక్టర్, మెసర్స్ భాగ్యలక్ష్మి జెమ్స్ & జ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (CIN: U36912TG2010PTC070724) 7-2-624, గ్రౌండ్ ఫ్లోర్, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్, తెలంగాణ - 500003. **4.** శ్రీమతి శిల్పి అగర్వాల్, డైరెక్టర్, మెసర్స్ భాగ్యలక్ష్మి జెమ్స్ & జ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (CIN: U36912TG2010PTC070724) 7-2-624, గ్రౌండ్ ఫ్లోర్, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్, తెలంగాణ - 500003. **హామీదారులు: 5.** శ్రీ కునాల్ గుప్త, తండ్రి : శ్రీ రామన్‌లాల్ అగర్వాల్, 1-2-303, ఫ్లాట్ నెం.303, ఎస్ఎస్ఆర్ లెజెండ్, భారత్ సూపర్ మార్కెట్ ఎదురుగా, గగన్ మహల్ రోడ్డు, దోమలగూడ, హైదరాబాద్ - 500029. **6.** శ్రీమతి శిల్పి అగర్వాల్, భర్త : శ్రీ నికిల్ కుమార్ అగర్వాల్, ఇ.నెం.5-9-122/ఎ/1/31, ఫ్లాట్ నెం.31, మహేశ్వరి రెసిడెన్సీ, అదర్స్ నగర్, హైదరాబాద్ - 500029. **7.** శ్రీ నికిల్ కుమార్ అగర్వాల్, తండ్రి : శ్రీ విశ్వనాథ్ అగర్వాల్, ఇ.నెం.5-9-122/ఎ/1/31, ఫ్లాట్ నెం.31, మహేశ్వరి రెసిడెన్సీ, అదర్స్ నగర్, హైదరాబాద్ - 500029. **8.** శ్రీమతి దుర్గ అగర్వాల్, భర్త : శ్రీ కునాల్ గుప్త, 1-2-303, ఫ్లాట్ నెం.303, ఎస్ఎస్ఆర్ లెజెండ్, భారత్ సూపర్ మార్కెట్ ఎదురుగా, గగన్ మహల్ రోడ్డు, దోమలగూడ, హైదరాబాద్ - 500029.
మొత్తం లోను బకాయి : రూ.11,41,13,369.74 పై (అక్షరాల పదకొండు కోట్ల నలభై ఒక్క లక్షల పదమూడు వేల మూడు వందల అరవై తొమ్మిది రూపాయల డెబ్భై నాలుగు పైసలు మాత్రమే) అనగా **ఎన్‌ఓఏ ఖాతాలకు తేది.30.06.2025** నాటికి **రూ.9,70,38,273.82** పై (అక్షరాల తొమ్మిది కోట్ల డెబ్భై లక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల డె

అల్ ది బెస్ట్ చైతన్య శ్రీ

* ఇండియా టీంకి ఆడాలి
* చైతన్య శ్రీని సన్మానించిన హరీశ్‌రావు

మన తెలంగాణ/సిద్దిపేట అర్బన్: జాతీయ స్థాయి అండర్ 17 ఫుట్‌బాల్ టీం ప్రాబబుల్స్‌కు ఎంపిక అయిన సిద్దిపేట ఫుట్‌బాల్ క్లబ్ క్రీడాకారిణి చైతన్య శ్రీని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ మహిళా ఫుట్‌బాల్ టీంలో ఎంపికయి సిద్దిపేట పేరు నిలబెట్టాలని అల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట కోచ్ అక్బర్ నవాబ్, సిద్దిపేట ఫుట్‌బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ సాజిద్, చైతన్య శ్రీ తండ్రి రాము తదితరులు పాల్గొన్నారు.

గంజిలో పడి బాలుడి మృతి

మన తెలంగాణ/వర్గల్: గంజిలో పడి బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని మాదారం గ్రామంలో చోటు చేసుకుంది. గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గత బుధవారం ఉదయం మాధారం గ్రామానికి చెందిన ముత్తి మహేశ్వరి, స్వామి కొడుకు అయిన ముత్తి మొక్షిత్ 2 సం.లు ఆడుకోడానికి వారి ఇంటి పక్కనే ఉన్న వారి పెద్ద నాన్న ముత్తి ఎల్లం ఇంటికి వెళ్ళాడు. వారి ఇంట్లో కాచి వేడి చేసిన గంజి నీరు పాత్రలో పోసిఉంచగ, మొక్షిత్ అడుకుంటూ వెళ్ళి ప్రమాదవశాత్తూ త న కాలు ఆ పాత్రకి తాకి అందులోనే పడిపోగా అ తని యొక్క వీపు వెనుక భాగంలో చర్మం కాలికి బొబ్బలు రాగా వెంటనే ఆ సుపత్రికి తరలించారు. చికిస్తా పొందుతూ శుక్రవారం రాత్రి 09:40 గంట లకి గాంధీ ఆసుపత్రిలో మరణించాడు. ఈ విషయంపై మొక్షిత్ వాళ్ళ తల్లి ముత్తి మహేశ్వరి ఇచ్చిన ఫిర్యాదుపై ప్రమాదవశాత్తూ మరణంగా కేసు న మోదు చేసి దర్యాప్తు చేయ డం జరగుతుందని తెలిపారు.

ఎఫ్ఎం రేడియో స్టేషన్ ఏర్పాటు చేయాలి

– కేంద్రమంత్రి బండి సంజయ్‌కు వినతి

మన తెలంగాణ/హన్మకొండ : హన్మకొండలో కేంద్ర సమాచార పౌర సంబంధాల మంత్రిత్వ శాఖ ద్వారా ఎఫ్ఎం రేడియో స్టేషన్ ఏర్పాటు చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు పట్టణ బీ జెపి శ్రేణులు వినతిపత్రం అందజేశారు. వరంగల్ ఎఫ్ఎం రేడియో స్టేషన్ నుండి హన్మకొండకు ఎఫ్ఎం రేడియో ప్రసారాలు ఎత్తైన గుట్టల కారణంగా అందుబాటులో లేకుండాపోయాయని.. వరంగల్ ఎఫ్ఎం రేడియో స్టేషన్ కు అనుసంధానంగా హన్మకొండ పట్టణంలో ఎఫ్ఎం రేడియో స్టేషన్ ఏర్పాటు కు కృషి చేయాలని ప్రాంత ప్రజల పక్షాన విజ్ఞప్తి చేసినట్లు.. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. వినతిపత్రం అందించిన వారిలో దొడ్డి శ్రీనివాస్, లక్కిరెడ్డి తిరుమల, రాయికుంట చందు తదితరులు ఉన్నారు.

ఆర్థిక అసమానతలు తొలగించడంలో సహకార సంఘాల పాత్ర కీలకం

* పీఏసిఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి

మన తెలంగాణ/ ములుగు: సమాజంలోని ఆర్థిక అసమానతలు తొలగించడంలో సహకార సంఘాల పాత్ర కీలకమైందని ములుగు వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు బట్టు అంజిరెడ్డి ధీమావ్యక్తం చేశారు. శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన ములుగులోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఘనంగా వేడుకలల్ని నిర్వహించారు.అధ్యక్షుడు బట్టు అంజిరెడ్డి సహకార జెండాను ఎగురవేసి సభ్యులతో కలిసి సహకార గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ సభ్యులను ఆర్థికంగా బలోపేతంచేసి మెరుగైన ప్రపంచాన్ని నిర్మించేందకు సహకార సంఘాలు కృషి చేస్తున్నాయని అన్నారు. అంతేకాక సభ్యుల అవసరాలకు అనుగుణంగా అతి తక్కువ వడ్డీతో రుణాలను అందిస్తూ సమాజంలో ఆర్థిక అసమానతల్ని తొలగిస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కుక్కల నరేష్ గౌడ్, సీఈవో రమేష్ బాబు, డైరెక్టర్లు రమేష్,రాములు గౌడ్,సత్తయ్య,భంగ్యా,నాయకులు నగేష్ ముదిరాజ్, స్వామి, సిబ్బంది స్వరూప, భిక్ష పతి పాల్గొన్నారు.

రైతులను వంచిస్తున్న ప్రభుత్వం

మన తెలంగాణ/చిన్నకోడూరు : రైతులకు సరిపడా ఎరువులు సకాలంలో అందించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం చిన్నకోడూరు తహశీల్దార్ సలీమ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, సొసైటీ చైర్మన్లు కనకరాజు, సదానందం లు మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అంటూ రైతులను వంచిస్తున్న ప్రభుత్వం ఇకనైనా రైతులకు సరిపడా ఎరువులు సకాలంలో అందించాలని డిమాండ్ చే శారు. ఎరువుల కొరత, విత్తనాల కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతు భరోసా, రుణమాఫీ విషయంలో పూర్తిగా విఫలమైందన్నా రు. కార్యక్రమంలో నాయకులు పాపయ్య, వెంకటేశం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీర్ల పండుగలో ఆటాడుతూ.. గుండెపోటుతో వ్యక్తి మృతి

మన తెలంగాణ/నాగలిగిద్ద : నాగలిగిద్ద మండలం కారముంగి గ్రామంలో పీర్ల పండుగలో అపశృతి దొర్లింది. ఊరేగింపులో ఆటాడుతూ మల్లప్ప అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

– ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

మన తెలంగాణ/ హన్మకొండ : నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ.. అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు. శనివారం పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రహదారి విస్తరణలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న పందిల్ల బ్రిడ్జి.. హన్మకొండ నుండి రామవరం డబుల్ రోడ్డు నిర్మాణ పనులను.. పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ పనులను పరిశీలించారు. పట్టణంతోపాటు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల తీరుపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మల్లె చెట్టు చౌరస్తాలో కూరగాయలు విక్రయిస్తున్న మహిళలతో ముచ్చటించి.. వ్యాపారం ఎలా ఉందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేదం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఆర్డీవో రామ్మూర్తి, తాసిల్దార్ లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ బంక చందు, చిత్తారి రవీందర్, ఎండి హసన్, కోమటి సత్యనారాయణ, మెన్న రాజు, భూక్య సరోజన, వల్లపు రాజు, పున్న లావణ్య సది, బూరుగు కృష్ణస్వామి, పెరుమాండ్ల నర్సా గౌడ్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల బాలికల భద్రత చాలా ముఖ్యం

- మంచి చదువు.. రుచికరమైన ఆహారాన్ని అందించాలి
- కామన్ డైట్ మెనూ పాటించాలి
- ఆర్‌బిఎస్‌కే మెడికల్ క్యాంపు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి
- సిద్దిపేట కలెక్టర్ హైమావతి

మన తెలంగాణ/ హన్మకొండ : గురుకుల పాఠశాలలో బాలికల భద్రత అతి ముఖ్యం అని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. శనివారం పట్టణం తోపాటు మండలంలోని పలు గురుకుల పాఠశాలలను, హాస్టల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు మండల పరిధిలోని జిల్లెల గద్ద గ్రామంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, ప్రతిభ కళాశాలను ఆకస్మికంగా పరిశీలించి.. గురుకుల ప్రాంగణం చుట్టూ సర్వే చేసి బౌండరీ హద్దులు వేయాలని తహసిల్దార్ లక్ష్మారెడ్డిని ఆదేశించారు. అదనపు టాయిలెట్స్, సంపు నిర్మాణం కావాలని ప్రిన్సిపల్ రాజు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ప్రాధాన్యత ప్రకారం అన్ని అందజేస్తామని తెలిపారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల (కేజీ టు పీజీ) ను సందర్శించి పరిశీలించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో గురుకుల ప్రాంతం బాగుందని అన్నారు. డైలీ టైంను పరిశీలించి ప్రిన్సిపల్ శ్యామలత కు తగు సూచనలు చేశారు. పోతారం (ఎస్) గ్రామ పరిధిలో గల మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ బాలికల గురుకుల పాఠశాల, వంట గదిని పరిశీలించారు. కామన్ డైట్ మెనూ పాటించాలని.. విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని మంచి చదువును అందించాలని ప్రిన్సిపల్ వీణ చందన ను ఆదేశించారు. పట్టణంలోని తెలంగాణ అల్పసంఖ్యాకుల బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించి పరిశీలించారు. అనంతరం పట్టణంలో తెలంగాణ గిరిజన సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను పరిశీలించి.. తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల, మధ్యాహ్నం భోజనంపై ఆరా తీశారు. గుడ్డు రసంతో భోజనం చేసామని.. బాగుందని విద్యార్థులు తెలిపారు. గురుకులంలో విద్యార్థులకు ఆర్‌బిఎస్‌కె మెడికల్ టీం ద్వారా తరహా వైద్య పరీక్షలు నిర్వహించాలని.. బలహీనంగా ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రిన్సిపల్ సత్యలక్ష్మి ని ఆదేశించారు. తనిఖీలలో భాగంగా కలెక్టర్ వెంట ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

ఆస్తి కోసం అన్నను హత్య చేసిన తమ్ముడు, బావలు

మన తెలంగాణ/జోగిపేట: ఆస్తి కోసం తమ్ముడు సొంత అన్నను హత్య చేయడానికి పథకం రచించాడు. ఈ సంఘటన సంగారెడ్డి జిల్లా పటోల్లి మండలంలోని పల్వట్ల గ్రామంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు జోగిపేట సీఐ అనిల్‌కుమార్ శనివారం తన కార్యాలయంలో విలేకర్లకు వెల్లడించారు. పల్వట్ల గ్రామానికి చెందిన మంగళి సాయిలు(53) తన కుటుంబంతో జోగిపేటలో నివాసముంటున్నాడు. పొలం పనుల నిమిత్తం గత నెల 18న ఇంట్లో చెప్పి తన గ్రామానికి వెళ్లాడు. ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబీకులు బంధువుల వద్ద ఆరా తీసినా ఫలితం లేకపోయింది. భార్య 26న పటోల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు అయింది. పోలీసులు దర్యాప్తు చేయగా తన తమ్ముడికి, బావలకు భూతగాదాలు ఉన్నాయి. అంతేకాక గ్రామంలో నిందితుల ఇళ్లకు తాళాలు వేసి ఉండటంతో అనుమానానికి దారితీసింది. పోలీసులు ముందుగా సాయిలు తమ్ముడు మల్లేశంను అదుపులోకి తీసుకొని విచారించగా గత నెల 18న సాయిలు పొలం పనులు చూసుకొని తిరిగి జోగిపేటకు వెళ్తుండగా మార్గమధ్యలో తాలెల్మ గ్రామశివారులో తమ్ముడు మల్లేశంతో పాటు బావలు సురేష్, లింగయ్య, అల్లుడు మహేష్ లు అడ్డుకొని విచక్షణ రహితంగా రాళ్లతో దాడి చేయడంతో సాయిలు అక్కడికక్కడే మృతిచెందాడు. నిర్మానుష ప్రదేశం గట్టుపైన గోతితీసి అక్కడే పూడ్చిపెట్టారు. నిందితులు నలుగురిని అదుపులోకి తీసుకొని శనివారం శవాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు సీఐ వివరించారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు.

వీక్లీ పరేడ్‌తో సిబ్బందికి ఫిజికల్ ఫిట్‌నెస్

- ఆరోగ్య పరిరక్షణ గురించి వీక్లీ పరేడ్
- విధి నిర్వహణ ఎంత ముఖ్యమో, ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యం
- ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్

మన తెలంగాణ/సిద్దిపేట టౌన్: వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి ఫిజికల్ ఫిట్‌నెస్ లభిస్తుందని ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ అన్నారు. శనివారం సిద్దిపేట పెద్ద కోదూర్ గ్రామ శివారులో ఉన్న సిఏఆర్ హెడ్ క్వార్టర్‌లో జిల్లాలోని సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్, సిబ్బందికి పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం నిర్వహించిన వీక్లీ పరేడ్ ను , సిబ్బంది ప్రదర్శించిన ఆర్వ్ డ్రిల్, స్వార్డ్ డ్రిల్ ప్రదర్శనని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్‌తో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బాగా ఉపయోగపడుతుందని, సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యా యామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విధులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుంది. ఫిట్నెస్‌ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. ఇతర సమస్యలు ఏమన్నా ఉంటేపై ఆఫీసర్లకు చెప్పుకునే వీలుంటుందని, చెడు అలవాట్లకు లోనుకాకూడదు అన్నారు. పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని జిల్లాకు, తెలంగాణ పోలీస్ శాఖకి మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు చేయడం జరిగింది. ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద నమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్ఠకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించరాదని హెచ్చరించారు. రెగ్యులర్‌గా హెల్త్ చెక్ అప్స్ చేయించుకోవాలన్నారు. వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. సమయం దొరికినప్పుడు భార్యా పిల్లలతో ఉల్లాసంగా గడపాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు. సైబర్ నేరాలు సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్, ఆడి జీవితాలు నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. సర్వేసుకు సంబంధించిన మరియు వ్యక్తిగతంగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధరణి కుమార్, రాజేష్, విష్ణు ప్రసాద్, పూర్ణచందర్, ఎస్ఐలు ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇస్నాపూర్‌లో రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

మన తెలంగాణ/పటాన్‌చెరు : ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న ఆహారం, మసతులను పరిశీలించారు. ఇష్టంగా చదువుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలని, తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు.ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్పించిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురుకులాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ నగేశ్

మన తెలంగాణ/ నార్సింగి: రామాయంపేట సాంఘిక సంక్షేమం డిగ్రీ కళాశాల, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, మహాత్మా జ్యోతిభా ఫూలే పాఠశాలలను అదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ సంక్షేమ గురుకులాను సందర్శించి.. అక్కడి మౌలిక వసతులపై అదనపు కలెక్టర్‌ఆరా తీశారు. సాంఘిక, గిరిజన, మైనార్టీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలలను సందర్శించారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలలు, కళాశాలల్లో రికార్డులు , మెనూని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతమైన విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు.

మౌలిక వసతులపై కలెక్టర్ ఆరా

మన తెలంగాణ/కొల్చారం: ప్రభుత్వ రెసిడెన్షియల్ గురుకులాలలో సౌకర్యాలను మెరుగుపరచడంలో, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడంలో ప్రభుత్వం ప్రత్యేక ప్రత్యేక దృష్టి సారించిన దని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం ఆయన ఆకస్మిక పర్యటనలో భాగంగా కొల్చారం మండలం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేశారు. తరగతి గదులు, హాస్టళ్లు, మరుగుదొడ్లను పరిశీలించి, అవసరమైన చోట మెరుగుదలలను సూచించారు. విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, మెనూపై ఆరా తీశారు. కల్పిస్తున్న వసతుల వివరాలను ప్రిన్సిపాళ్లను అడిగి తెలుసుకున్నారు. నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని మరింత సౌకర్యాలు మెరుగు దిశగా కృషి చేస్తామన్నారు.

బాలల సంరక్షణ చట్టాలపై విస్తృత ప్రచారం

– మెదక్ అదనపు కలెక్టర్ నగేష్ పిలుపు

మన తెలంగాణ/మెదక్ ప్రతినిధి: జిల్లాలో బాలల సంరక్షణ చట్టాలపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. శనివారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ప్లాన్ ఇండియా జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ విభాగం సంయుక్తంగా బాలల సంరక్షణ, చట్టపరమైన అవగాహన కార్యక్రమంలో భాగంగా మొబైల్ వ్యాన్‌ను అదనపు కలెక్టర్ నగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మెదక్ జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఆరు రోజులపాటు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నామని,ఈ కార్యక్రమం ద్వారా బాలల సంరక్షణకు సంబంధించిన చట్టాలపై రిపోర్టింగ్, అండ్ సపోర్టింగ్ మెకానిసిమ్స్ గురించి అవగాహన ఇవ్వనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ పద్మలత, జిల్లా చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ గంగాధర్, ప్లాన్ ఇండియా నుంచి ప్రాజెక్టు కోఆర్డినేటర్ రాహుల్, ప్రాజెక్టు ఆఫీసర్స్ సుజాత రాజ్, వెంకటేశ్వర్లు, సోషల్ వర్కర్స్ మంజుల, భార్గవి,రవి, ఉమెన్ ఎంపవర్‌మెంట్ హబ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ధృవ ఆస్పత్రిలో అధిక బిల్లులు వేయలేదు!

– డిఎంహెచ్ఓ వెల్లడి

మన తెలంగాణ/నంగారెడ్డి : సిగాచి పేలుడు బాధితుడి మామ బీరేందర్ చౌదరికి , ధ్రువ ఆస్పత్రిలో సరైన చికిత్సనే చేశామని, ఎక్కడా ఎలాంటి అధిక బిల్లులు వేయలేదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తెలిపారు. పేలుడు ఘటనలో తీవ్ర గాయాలపాలైన మునుముస్ చౌదరి కోసం బీరేందర్ వచ్చినట్టుగా తమకు తెలియదని ఆస్పత్రి యాజమాన్యం చెప్పినట్టు డిఎంహెచ్ఓ పేర్కొన్నారు. పేషంట్ బంధువు వద్ద అధిక బిల్లు వసూలు చేసినట్టుగా వచ్చిన ఆరోపణలు వాస్తవం కాదని అన్నారు. బీరేందర్ తొలుత వేరే ఆస్పత్రికి వెళ్లి వచ్చాడని, అతడు వచ్చినప్పుడు మున్ మున్ చౌదరి బంధువునన్న సంగతిని చెప్పలేదన్నారు. అంతేకాకుండా బెడ్ చార్జిలు, ఇతర చార్జిలు ఆస్పత్రి తారీఫ్ ప్రకారమే వేశామన్నారు. ఇందులో హాస్పిటల్ వారి తప్పు ఏమీ లేదని చెప్పారు.

హంగిర్గ(కె) రోడ్డుపై తండావాసుల ధర్నా, రాస్తారోకో

– శామ్యనాయక్‌తండాకు శాశ్వత రోడ్డు పరిష్కారం చూపాలి

మన తెలంగాణ/నారాయణఖేడ్: మండల పరిధిలోని హంగిర్గ(కె) రోడ్డుపై శామ్యనాయక్ తండావాసులు శనివారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. తండావాసులు మాట్లాడుతూ గత ఎన్నో ఏళ్లుగా ఉన్న రోడ్డును మా పట్టాభూమిలో ఉన్నదంటూ వైజ్యనాథ్, మారుతిలు జేసీబీతో రోడ్డును తవ్వడంతో ధర్నా నిర్వహించామన్నారు. తమ తండాకు అధికారులు శాశ్వత రోడ్డు పరిష్కారం చూపాలన్నారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుతామన్నారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని తండావాసులు విన్నవించారు. ధర్నా విన్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని నచ్చజెప్పి శాంతింపచేశారు. ఈ కార్యక్రమంలో తండావాసులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

సిగాచీ యజమానిని అరెస్టు చేయాలి

– బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

– కలెక్టరేట్ వద్ద సిపిఎం ధర్నా

మన తెలంగాణ/నంగారెడ్డి : సిగాచి పరిశ్రమ ప్రమాదంపై హైకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని, మృతుల కుటుంబాలకు కోటి రూపాయ నష్ట పరిహారం వెంటనే అందజేయాలని,నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సంగారెడ్డిలోని కలెక్టరేట్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చుక్క రాములు మాట్లాడుతూ పరిశ్రమల్లో సౌకర్యాలపై తనిఖీలు నిర్వహించని అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి కారణమయిన ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని ఇప్పటి వరకు అరెస్టు చేయకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. శాశ్వత వైకల్యం పొందిన వారికి రూ.50 లక్షలు ఇవ్వాలని,గాయపడిన వారికి 10 లక్షలు ఇవ్వాలని పేర్కొన్నారు. చికిత్స పొందుతున్న కార్మికుల్లో అనేక మంది విషమంగా ఉన్నదని,మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ఘటనలు జరిగినప్పుడే అధికారులు పర్యటిస్తున్నారే తప్ప, మిగిలిన సమయాల్లో తనిఖీలు ఉండడం లేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో కంపెనీ యాజమాన్యాలకు లాభాలే తప్ప, కార్మికుల భద్రత పట్టడం లేదని అన్నారు. బాధిత కుటుంబాల్లో 11 మందికి 5 వేల చొప్పున అందజేశామని అన్నారు. పార్టీ నేతలు మల్లేశం, రాజయ్య, మాణిక్, సాయిలు, నర్సింలు, నాగేశ్వర్‌రావు,విద్యా సాగర్, కృష్ణ, పాండు రంగారెడ్డి, నర్సింహారెడ్డి, బాగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ట్రంప్ సుంకాలకు మోడీ తలొగ్గుతారు

రాసి పెట్టుకోండి : రాహుల్

న్యూఢిల్లీ : మూడు నెలల క్రితం భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. 90 రోజుల విరామం తర్వాత అది అమలు లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప చేసేదేమీ ఉండదని రాహుల్ పేర్కొన్నారు. ట్రంప్ సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని, తన మాటలు నమ్మకపోతే రాసి పెట్టుకోవాలని వ్యాఖ్యానించారు. అమెరికా పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9 న ముగియనున్నందున ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరు దేశాలూ భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగి ఉందని స్పష్టం చేశారు. గడువు ఆధారంగా కీలకమైన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు దేశం ఎప్పుడూ తొందరపడదని అన్నారు. రెండు వర్గాలకు లాభదాయకంగా ఉంటేనే అంగీకరిస్తుందన్నారు.

ఒప్పందాలకు దేశ ప్రయోజనాలే కీలకం

రాహుల్‌కు మంత్రి పీయూష్ గోయల్ కౌంటర్

బెంగళూరు : అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం విషయంలో కాంగ్రెస్ నేత , లోక్ సభ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేసిన విమర్శలకు కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ శనివారం గట్టి జవాబిచ్చారు. ట్రంప్ సుంకాలకు మోదీ తలొగ్గుతారని రాహుల్ చేసిన వ్యాఖ్యలను దృష్టిలో పెట్టుకుని గోయల్ కౌంటర్ ఇచ్చారు. వాణిజ్య ఒప్పందాల విషయంలో గడువుతో ప్రమేయం లేకుండా దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పటిష్ఠమైన విధానాల ఆధారంగా చర్చలు జరుగుతాయని వివరించారు. యుపిఎ ప్రభుత్వ కాలంలో దేశ ప్రయోజనాలతో నిమిత్తం లేకుండా ఒప్పందాలు జరిగాయని కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. మోదీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత మారిషస్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియాతోపాటు ఐరోపా స్వేచ్ఛా వాణిజ్య అసోసియేషన్ కు చెందిన స్విట్జర్లాండ్, నార్వే, ఐస్‌లాండ్, లైచెన్‌స్టెయిన్ తదితర దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడమైందన్నారు. ''నేడు భారత్ పటిష్ఠమైన విధానంతో చర్చలు జరుపుతోంది. మేం ఆత్మవిశ్వాసంతో ప్రపంచంలో ఎవరితోనైనా పోటీపడగలం అని గోయల్ విమర్శించారు.

థాక్రే సోదరుల ఐక్యగర్జన

• 20 ఏళ్ల తరువాత ఒకే వేదికపై ఉద్ధవ్, రాజ్ థాక్రేల ద్వయం • మహారాష్ట్ర ప్రభుత్వం త్రిభాషా సూత్రానికి వ్యతిరేకంగా ఒక్కటైన అన్నదమ్ములు
• ఫడ్నవీస్ ప్రభుత్వానికి ఘాటైన హెచ్చరికలు • తెలుగు, తమిళులు మాతృభాషలపై చూపే ప్రేమ గర్వంగా అనిపిస్తోందని ప్రశంసలు

ముంబై : విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రేలు దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికను పంచుకున్నారు. మహారాష్ట్రలో త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడంతో ఇది ప్రతిపక్షాల విజయంగా పేర్కొంటూ శనివారం ముంబై వేదికగా 'వాయిస్ ఆఫ్ మరాఠీ ' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో శివసేన యూబీటీ నేత ఉద్ధవ్ థాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన నేత రాజ్ థాక్రేలు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఛత్రపతి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 2005లో విడిపోయిన వీరు దాదాపు 20 ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారనుంది. ఈ కార్యక్రమంలో రాజ్ థాక్రే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అంగ్ల మాధ్యమంలో చదువు కోవడం ద్వారా మన పిల్లలు సరైన విషయాలు నేర్చుకొనే అవకాశం లేకుండా పోతోందని మోదీ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండి పడ్డారు. దక్షిణ భారత దేశంలో ఎందరో సినీనటులు, రాజకీయ నాయకులు ఇంగ్లీష్ మీడియం లో చదువుకున్నప్పటికీ తమ మాతృభాషలైన తెలుగు, తమిళం వంటి భాషల విషయంలో ఎంతో గర్వంగా ఉంటారన్నారు. అలాగే మహారాష్ట్ర నేతలకు, ప్రజలకు కూడా తమ భాషపై అభిమానం ఉంటుందని పేర్కొన్నారు. తమకు హిందీ భాషపై వ్యతిరేకత ఎప్పుడూ లేదని రాజ్ అన్నారు. అయితే ఇతరులపై ఆ భాషను బలవంతంగా రుద్దాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

పట్నాలో వ్యాపారవేత్త ఖేమ్కా దారుణ హత్య

• ఇంటివద్ద కారు దిగుతుండగా కాల్చి చంపిన దుండగులు • గతంలో ఖేమ్కా కుమారుడు సైతం ఇదే తరహాలో మృతి • శాంతిభద్రతలపై సిఎం నితీశ్ సమీక్ష

పట్నా: బీహార్ రాజధాని పట్నాలో ప్రముఖ బిజినెస్ మన్ గోపాల్ ఖేమ్కాను ఆయన ఇంటి వద్దనే మోటర్ సైకిల్ పై వచ్చిన ఇద్దరు దుండగులు కాల్చి చంపారు. ఏడేళ్ల క్రితం ఆయన కుమారుడు కూడా హాజీపూర్ లో దుండగుల కాల్పుల్లో మరణించారు. గాంధీ మైదాన్ ప్రాంతంలోని తన ఇంటి వద్ద ఆయన కారు దిగుతుండగా శుక్రవారం రాత్రి 11.40 నిముషాల ప్రాంతంలో ఈ దారుణం జరిగింది. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వెంటనే స్పందించారు. శనివారం నాడు రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. ఖేమ్కా హత్యపై వీలైనంత త్వరగా దర్యాప్తు పూర్తి చేయాలని, దుండగులను పట్టుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. హత్య జరిగిన వార్త తెలిసిన వెంటనే స్థానిక పోలీసు అధికారులు, పెట్రోలింగ్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని, అక్కడి పరిస్థితి సమీక్షించారని, నేరం జరిగిన స్థలాన్ని అదుపులోకి తీసుకున్నారని పట్నా సెంట్రల్ ఎస్పీ దీక్ష తెలిపారు. దర్యాప్తు జరుగుతోందని, ఫెరెన్సిక్ నిపుణులు ఆధారాలు సేకరిస్తున్నారని, అలాగే, సిసిటివి ఫుటేజ్ ని కూడా పరిశీలిస్తున్నారని ఆమె తెలిపారు. సంఘటనా స్థలంలో ఒక బులెట్, ఒక కార్ట్రిడ్జ్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.గుర్తు తెలియని బైక్ పై వచ్చిన దుండగులు ఆయనపై కాల్పులు జరిపినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని వివరించారు.ఎన్డీఏ ప్రభుత్వం శాంతి భద్రతలకు, చట్టబద్ధమైన పాలనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని సీఎం కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దర్యాప్తులో ఎలాంటి నిర్లక్ష్యం చూపినా పోలీసు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, హత్య జరిగిన రెండు గంటలతర్వాత పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారని ఖేమ్కా బంధువులు, కుటుంబసభ్యులు ఆరోపించారు. ఈ ఆరోపణలను బీహార్ డిజీపీ విజయ్ కుమార్ ఖండించారు. పోలీసులు యాక్షన్ లో ఎలాంటి జాప్యం జరగలేదని, రాత్రి 12.30 గంటల ప్రాంతంలో పోలీసులకు సమాచారం అందిందని, వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నామని డిజిపి తెలిపారు. శుక్రవారం రాత్రి 11.40 గంటలకు కాల్పులు జరిగిన వెంటనే, ఆయన కుటుంబసభ్యులు ఖేమ్కా ను దగ్గరలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లారని, తర్వాత పోలీసులకు సమాచారం అందించారని వివరించారు. 2018 లో ఖేమ్కా కుమారుడు హాజీపూర్ లో హత్యకు గురయ్యాడు.ఆ తర్వాత గోపాల్ ఖేమ్కాకు చెల్లింపు ప్రాతిపదికన భద్రత ఏర్పాటు చేశారు. 2024లో సెక్యూరిటీ ఉపసంహరించుకున్నారు. ఆ తర్వాత కూడా ఎన్నడూ గోపాల్ ఖేమ్కా భద్రతకోసం అడగలేదని పోలీసు అధికారి తెలిపారు. శుక్రవారం నాడు ఖేమ్కా హత్య తర్వాత ఆయన కొడుకు, డాక్టర్ అయిన ఆయన రెండో కొడుకుకు భద్రత కల్పించారు. ఈ హత్యను బీహార్ అసెంబ్లీలో ప్రతిపక్షనాయకుడు తేజశ్వి యాదవ్ ఖండించారు. గోపాల్ ఖేమ్కా ఇంటికి కొద్ది దూరంలోనే పట్నాపోలీసు స్టేషన్ ఉందని , ప్రతినెలా ఎందరో వ్యాపారవేత్తలు హత్యకు గురవుతున్నారని ఆరోపించారు. కాగా, ఈ ఘటన బీహార్‌లో శాంతి భద్రతల పరిస్థితికి అద్దం పడుతోందని కాంగ్రెస్ ప్రతినిధి విమర్శించారు.

టెక్సాస్‌ను ముంచెత్తిన వరదలు
24 మంది మృతి

సమ్మర్ క్యాంప్ నుంచి 20 మందికి పైగా బాలికలు గల్లంతు



కెర్విల్లె: అమెరికాలోని టెక్సస్ రాష్ట్రంలో కొన్ని నెలలపాటు కురిసే వర్షం మొత్తం కేవలం కొన్ని గంటల్లోనే కురిసింది. దాంతో శుక్రవారం 24 మంది చనిపోయారు, సమ్మర్ క్యాంప్‌కు హాజరైన 20 మందికి పైగా బాలికలు గల్లంతయ్యారు. గాలింపు బృందం పడవలు, హెలికాప్టర్ల ద్వారా ఉద్ధృతంగా కొనసాగుతున్న వరదల్లో రెస్క్యూ ఆపరేషన్లు చేపడుతున్నారు. అప్రమత్తంగా ఉండాలని సమాజిక మాధ్యమాల ద్వారా ముందుగానే హెచ్చరించినప్పటికీ జనులు వరదల్లో చిక్కుకున్నారు. కెర్ కౌంటీలో కనీసం 10 అంగుళాలు(25 సెమీ.) భారీ వర్షం కురిసింది. దాంతో గ్వాడాలుపే నది ఆకస్మిక వరదలు చోటుచేసుకున్నాయి. ఇప్పటి వరకు అధికారులు హెలికాప్టర్ల ద్వారా 167 మంది సహా మొత్తం 237 మందిని కాపాడారు. అధికారులు ఇప్పటికీ చనిపోయిన వారిని గుర్తించే పనిలో ఉన్నారు. హంట్‌లో రివర్ గేజ్ దాదాపు రెండు గంటల్లోనే 22 అడుగుల పెరుగుదలను సూచించింది. వరద నీరు చాలా వేగంగా, ఉద్ధృతంగా ప్రవహిస్తున్నట్లు సమాచారం. ఇలా ఆకస్మిక వరదలు చోటుచేసుకుంటాయని ఎవరూ ఊహించలేదు.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్,
1వ అంతస్తు, ప్లాట్ నెం. 50, శ్రీనగర్ కాలనీ, రోడ్ నెం. 3,
బంజారాహిల్స్, హైదరాబాద్-500073.

ఫోన్: 040-23755686/23745686
ఇ-మెయిల్: hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్: www.karnatakabank.com
CIN: L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తుల అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన.

రుణదాతను మార్టిగేజ్ చేసిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్**, అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినదని, సదరు అస్తులను రుణదాతచే **"ఎక్కడ ఉన్నది ఆక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు యదాతథం"** ప్రాతిపదికపై **30.07.2025** అమ్మకానికి తెలిపిన తేదీన విక్రయించబడునని దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు/ హామీదారులు/సహహామీదారులు బకాయిపడిన మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు అస్తులు విక్రయించబడుచున్నవని సాధారణప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వబడినది.

హైదరాబాద్-ఎల్.బి. నగర్ ప్రాంతం, ఫోన్: 040-24039788 (జి), 040-24039799, 9154113095 (బ్రాంచ్), 9154113615 (ఎజిఎం)

ష.నెం. 1: ఋణగ్రహీతలు/అనుభాదారులు/హామీదారుల యొక్క పేర్లు & చిరునామా, స్థానీనత యొక్క తేది మరియు సెక్యూర్డ్ అస్తుల యొక్క వివరములు: (1) మెస్సర్స్ ఐమోకస్ సీడ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధిగా డైరెక్టరు: ఎ) శ్రీ వెదుకు వేదేందర్, బి) శ్రీమతి వెదుకు సర్వత, సి) శ్రీ వెదుకు ధీరజ్, నెం. 1-5-12-2-2, న్యూ మారుతీ నగర్, కొత్తపేట, హైదరాబాద్-500035, తెలంగాణ రాష్ట్రం. (2) శ్రీ వెదుకు వేదేందర్ తండ్రి శ్రీ వెదుకు ఉపేంద్రం, (3) శ్రీమతి వెదుకు సర్వత భర్త శ్రీ వెదుకు వేదేందర్, (4) శ్రీ వెదుకు ధీరజ్ తండ్రి శ్రీ వెదుకు వేదేందర్ మరియు (5) శ్రీ వెదుకు దీపక్ తండ్రి శ్రీ వెదుకు వేదేందర్, ప్రతినిధిగా జిపి హోల్డర్ శ్రీ వెదుకు వేదేందర్, క్ర.సంలు. (2) నుండి (5) వరకు గల చిరునామా: నెం. 10-141/2, ప్లాట్ నెం. 45, గాయత్రి హోమ్స్, అల్లెలగూడ, సరూర్ నగర్ మండ, మీర్‌పేట్, కె.వి. రంగారెడ్డి, హైదరాబాద్-500097, తెలంగాణ రాష్ట్రం. **నిర్మాణాత్మక స్థానీనత తేది: 22.08.2024. బకాయి మొత్తం: PSOD ఖాతా నెం. 4547000600002601** క్రింద **రూ. 1,84,46,850.35** (రూపాయలు ఒక కోటి ఎనభై నాలుగు లక్షల నలభై ఆరు వేల ఎనిమిది వందల యాభై మరియు పైసలు ముప్పై ఐదు మాత్రమే) + **01.03.2025** నుండి తదుపరి వడ్డీ + ఖర్చుల క్రింద వర్తించును.

స్థిరాస్తుల వివరణ:

జిల్లా నెం. 1: శ్రీ వెదుకు వేదేందర్ కి చెంది ఉండి రంగారెడ్డి జిల్లా (ప్రస్తుతం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా), పోచారం ఘట్‌కేసర్ మండ, పోచారం గ్రామ, ఎపి హౌసింగ్ బోర్డ్ సింగపూర్ ఫ్లస్ టౌన్‌షిప్ వద్ద సర్వే నెంలు. 2 భాగము మరియు 10 భాగములలో 1420 చ.గజాలలో 49.70 చ.గజాల భూమి అవిభాజ్యతాలతో పాటు, సాధారణ ప్రాంతాలపై హక్కులతో పాటు 1400 చ.అ.ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. ఎ-21, వవ అంతస్తు, నివాస హెచ్‌ఐజి ప్లాట్ నెం. 204 యూదాస్తి. **ఎ-21 ఫ్లాట్ కొరకు సరిహద్దులు/ప్లాట్ కొరకు సరిహద్దులు: తూర్పు:** ఫ్లాట్ ఎ-22/ఖాళీ ప్రదేశం, **పడమర:** ఫ్లాట్ నెం. ఎ-20/ఖాళీ ప్రదేశం & ప్లాట్ నెం. 203, **ఉత్తరం:** రోడ్ & ఫ్లాట్ ఎ-26/ఖాళీ ప్రదేశం మరియు **దక్షిణం:** ఖాళీ/కామన్ కారిడార్ & ప్లాట్ నెం. 205. **లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 17.441287 &78.650991.**

రిజర్వు ధర: రూ. 62,00,000.00 (రూపాయలు అరవై రెండు లక్షలు మాత్రమే) (1% టిడిఎస్ కలుపుకొని)
ధరావత్తు: రూ. 6,20,000.00 (రూపాయలు ఆరు లక్షల ఇరవై వేలు మాత్రమే)

జిల్లా నెం. 2: శ్రీ వెదుకు దీపక్ ప్రతినిధిగా అతని జిపిఎ శ్రీ వెదుకు వేదేందర్ కి చెంది యుండి తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండ పట్ట కొత్తగూడ గ్రామ లోని సర్వే నెంలు. 26, 27 మరియు 28 మరియు కొండాపూర్ గ్రామ లోని సర్వే నెంలు. 46, 47, 48, 49, 50, 51, 52 మరియు 221 లలో 2191.10 చ.గజాలలో 93.75 చ.గజాల భూమి అవిభాజ్యతాలతో పాటు "ఆర్కస్ అబోడ్" భవనముగా పిలువబడే అపార్ట్‌మెంట్‌లో 2525 చ.అ.ల విస్తీర్ణము కలిగిన 4వ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 404తో పాటు రెండు కార్ పార్కింగ్ స్లాట్లు (సెల్లార్‌లో ఒక పార్కింగ్ మరియు సబ్ సెల్లార్‌లో ఒక పార్కింగ్) గల యూదాస్తి. **భూమి కొరకు/ఫ్లాట్ కొరకు సరిహద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెంలు. 54 నుండి 58/కారిడార్, **పడమర:** 40' వెడల్పు రోడ్డు/ఖాళీ ప్రదేశం, **ఉత్తరం:** ఫ్లాట్ నెం. 128లోని రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్/ఖాళీ ప్రదేశం మరియు **దక్షిణం:** ఫ్లాట్ నెం. 49 & 50/ఖాళీ ప్రదేశం. **లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 17.461976 & 78.368721.**

రిజర్వు ధర: రూ. 2,17,00,000.00 (రూపాయలు రెండు కోట్ల పదిహేడు లక్షలు మాత్రమే) (1% టిడిఎస్ కలుపుకొని)
ధరావత్తు: రూ. 21,70,000.00 (రూపాయలు ఇరవై ఒక్క లక్షల డెబ్భై వేలు మాత్రమే)

గమనిక: DRT II హైదరాబాద్ నందు ఒక SA/134 ఆఫ్ 2025 ఉంది కానీ స్టే లేదు.

ష.నెం. 2: ఋణగ్రహీతలు/అనుభాదారులు/హామీదారుల యొక్క పేర్లు & చిరునామా, స్థానీనత యొక్క తేది మరియు సెక్యూర్డ్ అస్తుల యొక్క వివరములు: (1) శ్రీ సయ్యద్ సూర్‌కాష తండ్రి శ్రీ సయ్యద్ హుసేన్, (2) శ్రీమతి ముంతాజ్ బేగం భర్త శ్రీ సయ్యద్ సూర్‌కాష, ఇరువురి చ్ర.సం. (1) & (2) ల చిరునామా: ఇం.నెం. 3-5-212, పాత పోస్ట్ ఆఫీస్ బేక్ దగ్గర, నవీన ఫైన్స్ వెనుక వైపు, ఎల్.బి. నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా-500074. **నిర్మాణాత్మక స్థానీనత తేది: 07.07.2021. బకాయి మొత్తం: PSTL ఖాతా నెం. 4547001600005001** క్రింద **రూ. 59,54,863.06** (రూపాయలు యాభై తొమ్మిది లక్షల యాభై నాలుగు వేల ఎనిమిది వందల అరవై మూడు మరియు పైసలు ఆరు మాత్రమే) + 11.06.2025 నుండి తదుపరి వడ్డీ + ఖర్చుల క్రింద వర్తించును.

స్థిరాస్తుల వివరణ:

శ్రీ సయ్యద్ సూర్‌కాష మరియు శ్రీమతి ముంతాజ్ బేగం ల పేరున ఉండి రంగారెడ్డి జిల్లా, పాయత్‌నగర్ రెవెన్యూ మండ, బాటసింగారం గ్రామ పట్ట సర్వే నెం. 210/ఎఎలో ప్లాట్ నెం. 1 తూర్పు భాగము 300 చ.గజాల విస్తీర్ణము మరియు పడమటి భాగము 216 చ.గజాల విస్తీర్ణము మరియు ఖాళీ స్థలంలో నిర్మించబడిన భవనము 6872 చ.అ.ల విస్తీర్ణము యూదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు/పడమటి వైపు: ఉత్తరం:** 30' వెడల్పు రోడ్డు/30' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 11/ప్లాట్ నెం. 11, **తూర్పు:** పొరుగువారి భూమి/ప్లాట్ నెం. 1 తూర్పు భాగము మరియు **పడమర:** ప్లాట్ నెం. 1 పడమటి భాగము/ప్లాట్ నెం. 2.

రిజర్వు ధర: రూ. 1,17,58,000.00 (రూపాయలు ఒక కోటి పదిహేడు లక్షల యాభై ఎనిమిది వేలు మాత్రమే) (1% టిడిఎస్ కలుపుకొని)
ధరావత్తు: రూ. 11,75,800.00 (రూపాయలు పదకొండు లక్షల డెబ్భై ఐదు వేల ఎనిమిది వందలు మాత్రమే)

గమనిక: DRT II హైదరాబాద్ నందు ఒక SA/66-2025 ఉంది కానీ స్టే లేదు.

(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించుకోగలరు). (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద ఋణగ్రహీత/హామీదారులకు దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది). అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ లింక్ అనగా www.karnatakabank.com లో "mortgaged assets for sale" హెడ్ క్రింద సందర్శించండి. ఇ-వేలము **30.07.2025**న **ఉ. 11.00** గంగల నుండి **ఉ. 11.20** నిగల వరకు www.auctionbazaar.com పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ వేలను మెస్సర్స్ అర్క ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.auctionbazaar.com నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉపితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను (తాత్కాలికంగా 29.07.2025న) అప్లైన్ ద్వారా మెస్సర్స్ అర్క ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్, 7-1-28/1/2/1, పార్క్ ఎవెన్యూ 1, అమీర్‌పేట, సికింద్రాబాద్, తెలంగాణ-500016, వెబ్‌సైట్: www.auctionbazaar.com, సంప్రదించవలసిన నెం. 9603716999, 9581498999, 8370969696, ఇ-మెయిల్ ఐడి: contact@auctionbazaar.com, support@auctionbazaar.com నుండి పొందవచ్చును.

తేది: 05.07.2025,
ప్రదేశం: హైదరాబాద్,

సం/- అధీకృత అధికారి,
కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

IDBI BANK
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, టోర్ నం. 5-9-89/1 మరియు 2, చాపెల్ రోడ్, హైదరాబాద్-500001, తెలంగాణ.
www.idbibank.in, ఇ-మెయిల్ : dv.krishna@idbi.co.in

అమ్మకం ప్రకటన

ఇ-వేలం ద్వారా అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన
శ్రీ కొత్త హేమశేఖర్ రెడ్డి మరియు శ్రీమతి కొత్త విజయ నిర్మల (రుణగ్రహీతలు) యొక్క స్థిరాస్తుల అమ్మకం విషయమై

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టం")లోని నిబంధనల క్రింద ఇ-వేలం ద్వారా IDBI బ్యాంక్ లిమిటెడ్ వారి AOకే జూలై 16, 2024న స్వాధీనం చేసుకున్న దిగువ స్థిరాస్తుల కొనుగోలు చేయుటకు పేరొందిన మరియు సమ్మతమైన పార్టీల నుండి IDBI బ్యాంక్ లిమిటెడ్ (IDBI) తరపున అధీకృత అధికారి (AO) అయిన దిగువ సంతకంరాలు బిడ్డు/ఆఫర్లను కోరుతున్నారు.

క్ర.సం.	ఆస్తి వివరములు	రిజర్వు ధర	ధరావత్తు
1	1. రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా చౌటుప్పల్ క్రింద యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, మల్కాపూర్ గ్రామం వద్ద హెచ్‌ఎండిఎ ఆమోదిత లేఅవుట్ L.P. No. 000067/L0/Plg/HMDA/2021, తేదీ: 27.01.2021 ప్రకారం "లుంబిని ఎల్లెట్" లోని సర్వే నం.118/భాగములో అస్సెస్‌మెంట్ నం. 3207378009518తో 183.00 చ.గ.లు. తత్మామాయిన 153.00 చ.మీ.ల. విస్తీర్ణంగల ఓపెన్ ప్లాట్ నం. 61 యూదాస్తి. 2. రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా చౌటుప్పల్ క్రింద యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, మల్కాపూర్ గ్రామం వద్ద హెచ్‌ఎండిఎ ఆమోదిత లేఅవుట్ L.P. No. 000067/L0/Plg/HMDA/2021, తేదీ: 27.01.2021 ప్రకారం "లుంబిని ఎల్లెట్" లోని సర్వే నం.118/భాగములో అస్సెస్‌మెంట్ నం.3207378009518తో 183.00 చ.గ.లు. తత్మామాయిన 153.00 చ.మీ.ల. విస్తీర్ణంగల ఓపెన్ ప్లాట్ నం. 63 యూదాస్తి. ప్లాన్ ప్రకారం రిజర్వ్ సేల్ డీడ్ నెం. 9303/2022 తేదీ: డిసెంబర్ 14, 2022 & 8876/2022 తేదీ: నవంబర్ 25, 2022తో జత చేయబడినవి.	రూ. 19.76 లక్షలు రూ. 19.76 లక్షలు	రూ. 1.98 లక్షలు రూ. 1.98 లక్షలు

దిక్కు	ప్లాట్ నెం.61 కొరకు ప్లాట్ సరిహద్దులు	ప్లాట్ నెం.63 కొరకు ప్లాట్ సరిహద్దులు
ఉత్తరం	ప్లాట్ నెం. 60	ప్లాట్ నెం. 62
దక్షిణం	ప్లాట్ నెం. 62	ప్లాట్ నెం. 64
తూర్పు	ప్లాట్ నెం. 46	ప్లాట్ నెం. 44
పడమర	30'-00" వెడల్పు రోడ్డు	30'-00" వెడల్పు రోడ్డు

IDBI బ్యాంక్ లిమిటెడ్‌కు రావలసిన బకాయిలు తేదీ: 26 మే, 2025 నాటికి రూ. 64,81,978 (రూపాయలు అరవై నాలుగు లక్షల ఎనభై ఒక్క వేల తొమ్మిది వందల డెబ్భై ఎనిమిది మాత్రమే) **మరియు తేదీ: 27 మే, 2025** నుండి వర్తింపుతో దానిపై తదుపరి వడ్డీ, వ్యయములు, చార్జీలు మరియు ఒప్పంద రేటు ప్రకారం చక్ర వడ్డీతో చెల్లించవలెను.

బిడ్డు/టెండర్ డాక్యుమెంట్ అమ్మకం తేదీ	తనిఖీ తేదీ	బిడ్ దాఖలుకు ఆఖరి తేదీ	బిడ్డు తెరుచుట	ఇ-వేలం తేదీ మరియు సమయం
జూలై 07, 2025 నుండి	ముందస్తు అభ్యర్థనతో 07 జూలై, 2025 నుండి 21 జూలై, 2025 వరకు ఏదేని పని దినమున ఉ.10.30 గం.ల నుండి సా. 5.00 గం.ల వర్కు	**21 జూలై, 2025**	**21 జూలై, 2025**	**22 జూలై, 2025**న **ఉ.11.00 గం.ల నుండి**

- ధరావత్తు సొమ్ము, ఖాతా నెం. 00234915010026, IFSC Code: IBKL0000002, బ్రాంచ్ పేరు: IDBI బ్యాంక్ లిమిటెడ్, ఐపీర్‌లాగ్ బ్రాంచ్, హైదరాబాద్ వారి ఖాతాకు IDBI బ్యాంక్ లిమిటెడ్ పేరున RTGS ద్వారా మాత్రమే చెల్లించవలెను.
- అంకిత గల బిడ్డరు చెల్లింపు ధృవీకరణలతో పాటు పైన తెలిపిన చిరునామాలో అధీకృత అధికారికి వ్యక్తిగతముగా కిందివి పత్రములు (ఫొటో గుర్తింపు మరియు నివాస గుర్తింపు) అనగా పాన్ కార్డ్ (తప్పనిసరి), ఆధార్ కార్డ్, పాస్‌పోర్ట్, ఓటర్‌ఐడి కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ మొగగుం వాటితో పాటు దాఖలు చేయవలెను. ఆన్‌లైన్ బిడ్డు అనుమతించరు మరియు తిరస్కరించబడును. బిడ్డరు అవసరమైన పత్రములతోపాటు బిడ్డును మరియు పూర్తి చేసిన ఫార్మాట్‌లను వ్యక్తిగతముగా పైన తెలిపిన చిరునామా వద్ద అధీకృత అధికార

గాంధీభవన్ ముఖాముఖి కార్యక్రమానికి స్పందన

- ఎల్ఓసితో క్యాన్సర్ నుంచి బయటపడిన మహిళ
- ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపిన భర్త రామకృష్ణ

మన తెలంగాణ/హైదరాబాద్: పశ్చిమగోదావరి జిల్లా ఏలూరుకు చెందిన రామకృష్ణ హైదరాబాద్‌లో మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆయన భార్య క్యాన్సర్ లంప్‌తో బాధపడుతున్నట్లు గుర్తించి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. కొంతకాలం చికిత్స అనంతరం వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితుల్లో గాంధీభవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం జరుగుతుందని తెలుసుకుని రామకృష్ణ కుమారుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి లిఖితపూర్వకంగా తన తల్లి దండ్రుల ఆవేదనను వివరించడంతో చలించిన డిప్యూటీ సీఎం వెంటనే ఎల్ ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఇచ్చి రామకృష్ణ భార్యకి వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. డిప్యూటీ సీఎం స్పందించడంతో తన కుటుంబం నిలబడిందని శనివారం సచివాలయంలో రామకృష్ణ డిప్యూటీ సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ఐదేళ్ల చిన్నారి దారుణ హత్య

జగిత్యాల జిల్లా, కోరుట్లలో ఘటన

మన తెలంగాణ/కోరుట్ల : జగిత్యాల జిల్లా, కోరుట్ల పట్టణంలో ఐదేళ్ల చిన్నారి దారుణ హత్యకు గురైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఆదర్శనగర్‌కు చెందిన ఆకుల రాము కూతురు హితీక్ష (5) శనివారం సాయంత్రం ఇంటిముందు ఆడుకుంటూ కనిపించలేదు. దీంతో కుటుంబ సభ్యులు, స్థానికులు సుమారు రెండు గంటల పాటు వెతకగా పక్కింటి బాత్‌రూంలో బాలిక రక్తపు మడుగులో శవమై కనిపించింది. చిన్నారిని మెడ కోసి హత్య చేసినట్లుగా గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి మెట్పల్లి డి.ఎస్.పి అడ్డూరి రాములు, కోరుట్ల సిఐ సురేష్ బాబు చేరుకొని సంఘటనపై ఆరా తీస్తున్నారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

శ్రీశైలానికి జలకళ

(మొదటిపేజీ తరువాయి)

దిగువకు వదులుతున్నారు. శ్రీశైలం జలాశయంలో 24 గంటల వ్యవధిలో ఐదు టిఎంసిల మేరకు నీరు చేరనుంది. ప్రస్తుతం జలాశయంలో 215 టిఎంసిల మేరకు నీరు చేరుకుంది. ప్రస్తుతం జలాశయంలో 215 టిఎంసిలకు గాను 175 టిఎంసిల మేర నీరు నిల్వ ఉంది.

శ్రీశైలం విద్యుత్ ఉత్పత్తి షురూ

శ్రీశైలం కుడి ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాల ద్వారా ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రైట్ బ్యాంక్ పవర్ హౌస్ ద్వారా 31 వేల క్యూసెక్కులను వినియోగించి విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు. అదేవిధంగా తెలంగాణకు చెందిన లెఫ్ట్ బ్యాంక్ పవర్ హౌస్ ద్వారా 35 వేల క్యూసెక్కుల నీటిని వినియోగించి విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు. ఏపి పవర్ హౌస్ ద్వారా 16.187 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుండగా తెలంగాణకు చెందిన లెఫ్ట్ బ్యాంక్ పవర్ హౌస్ ద్వారా 17.2341 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు.

నాగార్జునసాగర్‌కు వరద

శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతుండడంతో అధికారులు కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాల ద్వారా ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు. దీంతో శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నాగార్జునసాగర్‌కు 67 వేల క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ వైపునకు వదులుతున్నారు. మరో మూడు రోజుల పాటు శ్రీశైలం జలాశయానికి లక్ష క్యూసెక్కుల మేరకు వరద నీరు వచ్చే అవకాశాలు ఉన్నట్లు శ్రీశైలం ప్రాజెక్టు అధికారులు అంచనా వేస్తున్నారు. వరద కొనసాగితే మరో మూడు రోజుల్లో శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండే అవకాశాలు కనిపిస్తున్నాయి.

జూరాలకు కొనసాగుతున్న వరద

కర్ణాటక జలాశయాల నుంచి జూరాల ప్రాజెక్టు జలాశయంలోకి శనివారం 1,20,000 క్యూసెక్కుల వరద చేరుతోంది. దీంతో డ్యామ్ అధికారులు 14 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. స్పిల్ వే ద్వారా 92,890 క్యూసెక్కులు బయటకు వెళ్తుండగా, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 28,571 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. మొత్తంగా 1,24,710 క్యూసెక్కుల వరద బయటకు వెళ్తున్నది. కాగా, జూరాల డ్యామ్ పూరిస్తాయి నీటి మట్టం 318.518 మీటర్లు ఉండగా... ప్రస్తుతం నీటి మట్టం 317.390 మీటర్ల వద్ద ఉన్నది. మొత్తం నీటి నిల్వ సామర్థ్యం 9.657 టిఎంసిలకుగాను ఇప్పుడు 7.445 టిఎంసిలు ఉన్నాయి.

నిందితులపై నిర్దయ

(మొదటిపేజీ తరువాయి)

డిజిపి జితేందర్‌రెడ్డి, పోలీసు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన చెప్పారు. లైంగిక హింస నుంచి చిన్నారులు, మహిళలను రక్షించేందుకు ఎంత దూరమైనా వెళతామన్నారు. సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, సోషల్ మీడియా అబ్యూజ్‌ను కంట్రోల్ చేయాలని సిఎం సూచించారు.

హైదరాబాద్ భరోసా సెంటర్ ఆధ్వర్యంలో చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టు

'వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్' అనే థీమ్‌తో తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరమని సిఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను ముఖ్యమంత్రి రేవంత్ అభినందించారు. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణతో పాటు లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 29 భరోసా సెంటర్లు ఉన్నాయని, ఈ సెంటర్ల ద్వారా ఫ్రెండ్లీ వాతావరణంలో బాధితులకు పోలీస్, న్యాయ, వైద్య, కౌన్సిలింగ్ సహాయం అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. హైదరాబాద్ భరోసా సెంటర్ ఆధ్వర్యంలో చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టును ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని సిఎం తెలిపారు.

ఫోక్సో చట్టం, జ్యువనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయని సిఎం రేవంత్ తెలిపారు. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలన్నారు. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలన్నారు. పోలీస్‌స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని ప్రక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విషయంలో న్యాయమూర్తులు, పోలీసు అధికారులు, బాలల సంక్షేమ కమిటీలు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరూ తమవంతు సాయం అందించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

అవగాహన కల్పించడం భేష్: సుప్రీం జడ్జి జస్టిస్ సూర్యకాంత్

అంతకు ముందు సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్ తన కీలకోపన్యాసంలో చిన్నారులపై లైంగిక వేధింపులపై తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం, ఉమెన్ సెఫ్టీ విభాగం, రాష్ట్ర పోలీసు యంత్రాంగం, రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఈ సదస్సును అభినందించారు.

ఆందోళనకరంగా కేసులు: హైకోర్టు సిజె సుజయ్‌పాల్

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్ మాట్లాడుతూ పోక్స్ చట్టం కింద నమోదైన కేసులు గతకొన్ని సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆందోళనకరం గా పెరిగిపోతున్నయన్నారు. ఈ కేసుల్లో నిందితులుగా ఉన్న వారు 98 శాతం కుటుంబసభ్యులు, పొరుగువారు, సమీప బంధువులేనని ఆయన పేర్కొన్నారు. ఇది ఎంతో ఆందోళన కలిగించే అంశమన్నారు. ఈ కేసులను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని సంబంధిత వర్గాలకు ఆయన సూచించారు.

ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో నేటినుంచి వెబ్ ఆప్షన్ల నమోదు

మన తెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో ఇంజనీరింగ్ సీట్ల భర్తీకి నిర్వహించే కౌన్సెలింగ్‌లో భాగంగా ప్రస్తుతం స్లాట్ బుకింగ్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగుతుండగా, ఆదివారం(జులై 6) నుంచి కీలకమైన వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ ప్రారంభం కానుంది. వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ప్రారంభంలోగా కాలేజీలు, సీట్ల సంఖ్య ఎంతో తేలాల్సి ఉంది. గతేడాది కన్వీనర్, బి.కేటగిరీ కలిపి మొత్తం 175 కళాశాలల్లో 1,18,989 సీట్లున్నాయి. అయితే ఈసారి రాష్ట్రంలో బి.టెక్ సీట్ల సంఖ్య పెరిగే అవకాశమున్నప్పటికీ మొదటి విడత కౌన్సెలింగ్‌లో ఉండకపోవచ్చనే విద్యాశాఖ వర్గాలు భావిస్తున్నాయి.

ఈ నెల 10వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం ఉన్నప్పటికీ కౌన్సెలింగ్ మధ్యలో కొత్త వాటిని చేరే అవకాశం కూడా ఉంది. రాష్ట్రంలో పలు యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఈ విద్యా సంవత్సరం అదనపు సీట్లు అందుబాటులోకి వచ్చాయి. శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో కొత్తగా 240సీట్లు అందుబాటులోకి రాగా, పాలమూరు యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో 180 సీట్లు, ఎర్త్ సైన్స్ వర్సిటీ ఆఫ్ తెలంగాణగా అప్‌గ్రేడ్ అవుతున్న కొత్త గూడెం యూనివర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజీలో 300 సీట్లు అందుబాటులోకి వచ్చాయి. వీటితోపాటు గతేడాది జెఎన్‌టియుహెచ్‌నో అఫ్లిక్షన్ సర్టిఫికెట్ ఇచ్చి ఎఐసిటిఇ నుంచి ఆమోదం పొందిన సీట్లు 7 వేలు ఉన్నాయి. అలాంటి వాటికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో మొదటి కొత్త సీట్లు అందుబాటులోకి వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, అనుబంధ గుర్తింపు కోసం జెఎన్‌టియుహెచ్‌కు ఈసారి 136 ఇంజనీరింగ్ కాలేజీలు దరఖాస్తు చేసుకోగా, ఆయా కళాశాలల్లో వర్సిటీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అనుబంధ గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్న వాటిలో 70 కాలేజీల్లో వివిధ లోపాలు ఉన్నట్లు గుర్తించింది. అయితే ఆ కాలేజీలు అవసరమైన పత్రాలు సమరించి, సరైన వివరణ ఇచ్చిన నేపథ్యంలో ఆ కళాశాలలకు వర్సిటీ అనుబంధ గుర్తింపు జారీ చేసింది.

సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు 66747 మంది హాజరు

ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా శనివారం నాటికి 94,265 మంది విద్యార్థులు స్లాట్ బుక్ చేసుకోగా, 66,747 మంది విద్యార్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. ఈ నెల 7వ తేదీ వరకు అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ చేసుకునేందుకు అవకాశం ఉంది. స్లాట్ బుకింగ్ ఆధారంగా ఈ నెల 8 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాల్సి ఉంటుంది. ఈనెల 10వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. ఈ నెల 18వ తేదీన సీట్ల కేటాయింపు జరుగనుంది. అంతకుముందు ఈసారి కొత్తగా జోసా తరహాలో ఈ నెల 13వ తేదీన మాక్ సీట్ కేటాయింపు చేయనున్నారు. అనంతరం ఈ నెల 14, 15 తేదీలలో అవసరమైతే వెబ్ ఆప్షన్లు మార్చుకునేందుకు అవకాశం కల్పించారు.

రేపు ఐసెట్ ఫలితాలు

మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో ఎంబిఎ, ఎంసిఎ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన టిజి ఐసెట్ 2025 ఫలితాలను సోమవారం(జులై 7) విడుదల కానున్నాయి. మధ్యాహ్నం 3.30 గంటలకు ఉన్నత విద్యామండలి కార్యాలయంలో చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి ఫలితాలను విడుదల చేస్తారని కన్వీనర్ అలువాల రవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

53 మంది ఎంపిడిఓలు బదిలీ

మన తెలంగాణ/హైదరాబాద్: స్థానిక ఎన్నికలకు ముందు ఎన్నికల సంఘం నిబంధనల్లో భాగంగా వివిధ జిల్లాలకు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీవో)లను ప్రభుత్వం బదిలీ చేసింది. పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో 53 మంది ఎంపిడిఓలను బదిలీ చేస్తూ ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. మరికొందరు కూడా త్వరలో బదిలీ అయ్యే అవకాశం ఉంది.

ఎన్నికల తర్వాత తమను సొంత జిల్లాలకు బదిలీ చేయాలని ఎంపిడిఓలు చేసిన విన్నపాన్ని ప్రభుత్వం అంగీకరించడంతో ఈ బదిలీలు జరిగాయి. మల్టీ జోన్1లో 31 మంది, మల్టీ జోన్2లో 22 మంది ఎంపీడీవోలు బదిలీ అయ్యారు.

స్కూలు గోడలకు పెయింట్ వేసేందుకు 168 మంది కార్మికులు!

- ఖర్చు రూ.1.07 లక్షలు
- మధ్యప్రదేశ్‌లో అధికారుల అవినీతి లీల • సోషల్ మీడియాలో వైరల్

భోపాల్ : మధ్యప్రదేశ్‌లో అవినీతి పరాకాష్ట వంటి ఘటన జరిగింది. మధ్యప్రదేశ్‌లోని షాడోల్ జిల్లాలో సకండి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల గోడకు నాలుగు లీటర్ల పెయింట్‌ను 168 మంది కార్మికులు, 65 మంది మేస్త్రీలు వేశారు. అందుకు అయిన ఖర్చు రూ. 1.07 లక్షలు.. ఆశ్చర్యంగా ఉంది కదూ. సోషల్ మీడియాలో ఈ వార్త వైరల్ అయింది. నిపానియా గ్రామంలోని మరో పాఠశాలకు 20 లీటర్ల పెయింట్ వేయడానికి ఏకంగా రూ.2.3 లక్షలు విత్ డ్రా చేసుకున్నారు. ఈ బిల్లులను సోషల్ మీడియాలో ప్రముఖంగా చూపారు. నిపానియాలో 10 కిటికీలు, నాలుగు తలుపులకు రంగులు వేయడానికి 150 మంది మేస్త్రీలు, 275 మంది కార్మికులు కష్టపడ్డారట. ఈ ప్రతిభ పాఠశాల గోడల మీద కాదు, కాగితాలలో ప్రత్యక్షమైంది. ఈ పెయింట్ వర్క్‌ను నిర్మాణ సంస్థ సుధాకర్ కన్స్ట్రక్షన్స్ నిర్వహించింది.

2025 మే 5న ఈ బిల్లును రూపొందించారు. దీనిని అప్పటికే నెల్లాళ్ల ముందు అంటే ఏప్రిల్ 4నే నిపానియా పాఠశాల ప్రిన్సిపాల్ ధ్రువీకరించడం మరో విచిత్రం. అలాంటి బిల్లులతో పాటు పెయింట్ వేసిన గోడ ఫోటో, పెయింట్ వెయకముందు గోడ పరిస్థితి తెలిపే ఫోటోలను జత చేయాలి. విచిత్రం ఏమిటంటే, ఎలాంటి ఫోటోలను జత చేయకుండానే ఈ బిల్లులను ఆమోదించేశారు. ఈ బిల్లుల విషయంలో స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి పూల్ సింగ్ రెండు పాఠశాలల బిల్లులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని, వాటిపై దర్యాప్తు చేస్తున్నామని, వాస్తవాలు వెలికి వచ్చిన తర్వాత బాధ్యులపై చర్య తీసుకుంటామని తెలిపారు.

భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం

ట్రినిడాడ్-టొబాగో పూర్తి మద్దతు
ఇరు దేశాల నడుమ పలు కీలక ఒప్పందాలు

పోర్ట్ ఆఫ్ స్పెయిన్: ట్రినిడాడ్–టొబాగో దేశానికి గురు వారం అరుదెంచిన భారత ప్రధాని మోదీ అనేక రంగాల్లో ఉభయ దేశాల మధ్య సమన్వయ సహకారం పెంపొందేలా చర్చలు సాగించారు. ఈ చర్చల్లో ముఖ్యమైన అంశం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి విస్తరణలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం లభించేలా గట్టి మద్దతు ఇస్తామని ట్రినిడాడ్ ప్రకటించింది. దీనిపై శనివారం ఉభయదేశాల ఉమ్మడి ప్రకటన వెలువడింది. భారత్, ట్రినిడాడ్–టొబాగో దేశాలు ఫార్మాక్యూటికల్స్, మౌలిక సదుపాయాలతోపాటు అనేక రంగాల్లో సమన్వయ సహకారం పెంపొందేలా మొత్తం ఆరు ఒప్పందాలపై సంతకాలు చేశాయి. ఈ మేరకు అంతకు ముందు భారత ప్రధాని నరేంద్ర మోడీ, ట్రినిడాడ్ –టొబాగో ప్రధాని కమ్లా పెర్సాద్ బిస్సెస్సార్ మధ్య విస్తృతంగా చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన సమావేశంలో ట్రినిడాడ్–టొబాగో దేశంలోని ఆరవతరం భారతీయ ప్రవాసులకు ఓవర్‌సీస్ సిటిజన్‌షిప్ ఆఫ్ ఇండియా (ఓసిఐ) కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు. దీనివల్ల భారతీయ ప్రవాసులు ఎప్పుడైనా భారత్‌కు వచ్చి నివసించే అవకాశం కలుగుతుంది. ఉభయ ప్రధానులు రక్షణ, వ్యవసాయ, ఆరోగ్యభద్రత, డిజిటల్ విని యోగం, తక్షణ చెల్లింపుల యుపిఐ విధానం, సామర్థ్య నిర్మాణం తదితర రంగాలపై చర్చించారు. కుదిరిన ఆరు ఒప్పందాల ప్రకారం రెండు దేశాల మధ్య ఔషధ తయా రీ, సేవల రంగం, త్వరితంగా ప్రాజెక్టులు చేపట్టడం, క్రీడా, సాంస్కృతిక రంగం, క్రీడల్లోనూ దౌత్యపరం గానూ శిక్షణ కల్పించడం, వంటివి అమలు లోకి వస్తా యి. ప్రస్తుత వాస్తవ పరిస్థితులకు తగ్గట్టు ఐక్యరాజ్య సమితి విస్తరణ, సంస్కరణలు అవసరమని ఉభయ దేశాల ప్రధానులు నిర్ధారించారు.

100 సీట్లు పక్కా

(మొదటిపేజీ తరువాయి)

'కాంగ్రెస్ ముక్త్ భారత్' అని లోగడ బిజెపి జాతీయ నాయకత్వం పిలుపుఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా ఇక్కడ కూడా కాంగ్రెస్, బిఆర్ఎస్ ముక్త్ తెలంగాణ అని పిలుపు ఇస్తున్నానని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌ను రాష్ట్రం నుంచి సాగనంపేందుకు ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. ఏఐసిసి అంటే ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కాదని, ఆల్ ఇండియా ఛీటింగ్ కాంగ్రెస్ పార్టీ అని ఆయన దుయ్యబట్టారు.

స్థానిక పోరులో చుక్కలు చూపిస్తాం

తొలుత తమ లక్ష్యం స్థానిక ఎన్నికల్లో విజయం సాధించడం అని ఆయన తెలిపారు. స్థానిక పోరులో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు చుక్కలు చూపిస్తామని ఆయన ధీమాగా చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీ ఏమైందని ఆయన కాంగ్రెస్‌ను ప్రశ్నించారు. ప్రతి ఏడాది రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేస్తామని, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. రైతులను మోసగించినందున వారి ఉసురు సర్కారుకు తగులుతుందన్నారు. ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని, సర్కారు బికారీ అయ్యిందని అధికారంలో ఉన్న వారు మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందన్నారు. సంపన్న తెలంగాణను పేద తెలంగాణగా మార్చారని, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని తెలిపారు.

యూరియా మింగారా?

కేంద్రం నుంచి ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ఉన్నా, కేంద్రంలో ఇద్దరు మంత్రులు ఉన్నా రాష్ట్రానికి అన్యాయమే జరుగుతున్నదని, అదనంగా నిధులేమి తేవడం లేద ని కాంగ్రెస్ విమర్శించడాన్ని రామచందర్‌రావు ప్రస్తావిస్తూ, పన్నెండు లక్షల కోట్ల రూపాయల నిధులు తె లంగాణకు తెచ్చినట్లు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పదిపదే చెబుతున్నారని అన్నారు. రైతులకోసం కేంద్రం రెండు లక్షల టన్నుల యూరియా ఇస్తే ఏమి చేశారు?, మిం ఒగారా, తిన్నారా? అంటూ ఆయన కోపంగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరూ సంతోషంగా ఉంటే ఇటీవల రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించారని, కాంగ్రెస్ ఘోరంగా ఎందుకు ఓడిపోయిందని ఆయన ప్రశ్నించారు. జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో రెండు స్థానాల్లోనే కాం గ్రెస్ గెలుపొందిందని అన్నారు.

కవిత చెప్పాల్సిన అవసరం లేదు

బిసి రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రం వద్దకు తీసుకెళ్లడమే బిజెపి నూతన రథసారధి బాధ్యతగా తీసుకోవాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చెప్పడాన్ని ఓ విలేఖరి ప్రశ్నించగా, ఏయే బాధ్యతలో చేపట్టాలో కవిత తనకు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బిసి రిజర్వేషన్లు ఎందుకు గుర్తురాలేదని ప్రశ్నించారు.

మతపరమైన రిజర్వేషన్లు వద్దు

మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకమని రామచందర్‌రావు మరో ప్రశ్నకు సమాధానంగా అన్నారు. ముస్లింలు, క్రిస్టియన్లు ఇతర ఓబిసిల కోసమే ఓబిసి రిజర్వేషన్లు కల్పించడం జరిగింది కదా అని ఆయన వివరించారు.

బాధ్యతల స్వీకరణ

ఇదిలాఉండగా రామచందర్‌రావు శనివారం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. రెండు రోజుల క్రితం వరకూ బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి రామచందర్‌రావుకు బాధ్యతలు అప్పగించారు. అంతకు ముందు ఆయన చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద అమర వీరులకు నివాళి అర్పించారు. రామచందర్ రావు పదవీ బాధ్యతల స్వీకరణ సందర్భంగా పార్టీ కార్యాలయానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వచ్చారు.

-పోస్టర్లు అంటించా.. సైకిల్‌పై తిరిగాను

ఇదిలాఉండగా రామచందర్ రావు తన గతాన్ని గుర్తు చేసుకుంటూ తాను బిజెపిలో సామాన్య కార్యకర్త స్థాయి నుంచి రాష్ట్ర అధ్యక్ష పీఠాన్ని అధిష్ఠించడం సంతోషంగా ఉందన్నారు. లోగడ తనను ఎమ్మెల్సీగా ఎన్నికయ్యానని ఆయన తెలిపారు. సామాన్య కార్యకర్తగా ఉన్న రోజుల్లో సైకిల్‌పై తిరిగే వాళ్ళమని, పార్టీ పోస్టర్లు గోడలకు అంటించేవాడినని ఆయన గుర్తు చేసుకున్నారు. పోలిం గ్ కేంద్రం స్థాయి కార్యకర్త నుంచి అంచెలంచెలుగా ఎదిగిన తనకు పార్టీ జాతీయ నాయకత్వం అధ్యక్షునిగా అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు.

స్టాంప్ డ్యూటీ తగ్గింపు!

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు. సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకొని, నిబంధనలు కట్టుదిట్టమైన రూపంలోకి తీసుకురావడం కొత్త ఒప్పందాలకు చట్టబద్ధత కల్పించడం లక్ష్యంగా బిల్లును రూపొందించాలని అలాగే పాత చట్టంలో లేనివాటిని కొత్త చట్టం పరిధిలోకి తీసుకురావాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు.

ధరల సవరణపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

సామాన్య మధ్యతరగతి ప్రజానీకంపై ఎలాంటి భారం పడకుండా ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా శాస్త్రీయ పద్ధతిలో భూముల ధరల సవరణ జరగాలన్నారు. ఏఏ ప్రాంతాల్లో ఎక్కువ వ్యత్యాసం ఉంది, అక్కడ హేతుబద్ధంగా ఎంత శాతం పెంచేందుకు అవకాశం ఉంది తదితర అంశాలపై లోతైన అధ్యయనం చేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళాభ్యుదయం కోసం ఎన్నో చర్యలు చేపడుతోందని దీనిలో భాగంగా మహిళలకు స్టాంప్ డ్యూటీ తగ్గించాలని ఆలోచన చేస్తున్నామని అలాగే కొత్త, పాత అపార్ట్‌మెంట్‌లకు స్టాంప్ డ్యూటీ ఒకే విధంగా ఉందని, పాత అపార్ట్‌మెంట్లకు రిజిస్ట్రేషన్ తేదీలను పరిగణనలోకి తీసుకొని స్టాంప్ డ్యూటీ తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని ఈ రెండు అంశాల గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి విధి, విధానాలపై తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.

నేను రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

పిలుస్తారా..? అని ప్రశ్నించారు.ఆయన స్థాయికి కెసిఆర్ అవసరం లేదని, తాను సరిపోతానని అన్నారు. చర్చకు మూడు రోజుల సమయం ఇస్తున్నామని, ప్రిపేరై రావాలన్నారు. లేదంటే చర్చకు వచ్చి బొన్సు, బెండకాయలు అంటే ఇజ్జత్ పోతుందని ఎద్దేవా చేశారు. తెలంగాణ భవన్‌లో శనివా రం మాజీ మంత్రులు మహమూద్ అలీ, వేముల ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపి కవిత తదితరులతో కలిసి కెటిఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, తెలంగాణలో ఏ పంటను అడిగినా, ఏ పైరును అడిగినా.. ఏ రైతును అడిగినా.. ఏ రైతు పక్కనున్న ఎద్దును అడిగినా వ్యవసాయాన్ని పండుగలా మార్చింది కెసిఆర్ అనే

టెట్ ప్రాథమిక కీ విడుదల

8 వరకు అభ్యంతరాలు సమర్పించేందుకు అవకాశం

మనతెంలగాణ/ హైదరాబాద్: రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టిజి టెట్ 2025) పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీ విడుదలైంది. ప్రాథమిక కీ లపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే అభ్యర్థులు ఈ నెల 8వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో అభ్యంతరాలు సమర్పించవచ్చని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ పేర్కొన్నారు. ఈనెల 18 నుంచి 30వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో టెట్ పరీక్షలు జరిగాయి. పేపర్ 1కు 63,261 మంది దరఖాస్తు చేసుకోగా, 47,224 మంది(74.65 శాతం) హాజరయ్యారు. అలాగే పేపర్ 2(మ్యాథ్స్ అండ్ సైన్స్)కు 66,686 మందికి గానూ 48,998 మంది(73.48) హాజరు కాగా, పేపర్ 2(సోషల్ స్టడీస్)కు 53,706 మందికిగానూ 41,207 మంది(76.73 శాతం) మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు.

పరారైన ఖైదీని తిరుపతిలో పట్టుకున్న పోలీసులు

మన తెలంగాణ/ బోధన్: జీవిత ఖైదు పడి జైళ్ల శాఖ పెట్రోల్ బంకులో పనిచేస్తూ పరారైన ఖైదీని నిజామాబాద్ జిల్లా, బోధన్ పోలీసులు ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో పట్టుకున్నారు. సిఐ వెంకటనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. వర్ని మండలం, సైదుపూర్ గ్రామానికి చెందిన కాట్రోత్ జీవన్ తన భార్యను చంపిన కేసులో జీవిత ఖైదీగా నిజామాబాద్ జిల్లా జైలులో శిక్షణ అనుభవిస్తున్నాడు. బోధన్ శివారులోని జైళ్ల శాఖ ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ బంకులో అతనిని జైళ్ల శాఖ తరపున విధులలో ఉంచగా అక్కడి నుంచి జూన్ 29న పరారయ్యాడు. జైలు శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు గాలింపులు చేపట్టారు. ఎట్టకేలకు నిందితుడు తిరుపతిలో ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

సోయా రైతులను ముంచిన నకిలీ గడ్డి మందు

- షాపు ముందు అందోళనకు దిగిన బాధిత రైతులు
- అంతా ఎఒకే తెలుసు: ఫరిలైజర్ షాపు యజమాని

మన తెలంగాణ/ కమ్మర్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం నకిలీ పురుగుమందుల విక్రయాలను అరికట్టేందుకు ఎన్ని రకాల చర్యలు తీసుకున్నా వ్యవసాయ శాఖ అధికారుల అందదండలతో ఫర్టిలైజర్ షాపుల యజమానుల తీరు మాత్రం మారడం లేదు. ఇదే పరిస్థితి నిజామాబాద్ జిల్లా, కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో పలువురు రైతులకు ఎదురైంది. వివరాల్లోకి వెళ్తే..మండల కేంద్రంలోని జే.భూమేశ్వర్ ఫరిలైజర్ షాపులో కమ్మర్‌పల్లి, మోర్తాడ్, జగిత్యాల జిల్లా, ఇబ్రహింపట్నం మండలాలకు చెందిన పలువురు రైతులు సోయా పంటలో గడ్డిని చంపేందుకు మందులను కొనుగోలు చేశారు. తీసుకెళ్లి గడ్డి మందును సోయా పంటలో పిచికారీ చేశారు. అయితే, ఆ మందులకు గడ్డి చనిపోలేదు... సరికదా..సోయా పంటే ఎండిపోయింది. ఎండిన పంటను చూసి తల్లడిల్లిన కమ్మర్‌పల్లి మండలంలోని ఉప్పూర్ గ్రామ రైతులు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదిస్తే గడ్డి మందు విక్రయించిన షాపు యజమానిని అడగాలని ఉచిత సలహా ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. దీంతో అయోమయంలో పడిపోయిన రైతులు గడ్డి మందు విక్రయించిన షాపు యజమానిని నిలదీశారు. ఫర్టిలైజర్ షాపు యజమాని రైతులనే దబాయించాడు. తాను ఇచ్చింది నాణ్యమైన కంపెనీ గడ్డి మందులే అని, మీరే సరిగా పిచికారి చేయలేదని ఎదురు సమాధానం ఇచ్చాడు. షాపు యజమాని జే.భూమేశ్వర్ ఉప్పూర్ గ్రామంలో సుమారు 40 నుండి 50 మంది రైతులకు సంబంధించి 100 ఎకరాల వరకు గడ్డి మందు పిచికారీ చేయడం వల్ల సోయా పంట ఎండిపోయినట్లు ఎఇఒ సర్వే చేసి నిర్ధారించారు. దీంతో ఒక్కో ఎకరానికి రూ.11 వేల 300 ఇస్తానని మధ్యవర్తుల సమక్షంలో బేరం కుదుర్చుకున్నాడు. కష్టాన్ని చెప్పుకున్న స్పందించని అధికారుల వైఖరితో విసిగిపోయిన రైతులు షాపు యజమాని ఇస్తానన్న కాడికి తీసుకునేందుకు సమ్మతించారు. ఈ విషయాన్ని అంతా బయటకు పోనియకుండా లోలోపలే వ్యవసాయ శాఖ అధికారుల అందదండలతో షాపు యజమాని రైతులకు డబ్బులు అప్పజెప్పి చేతులు దులుపేసుకున్నాడు. ఇతర గ్రామాల రైతుల అందోళన.. నకిలీ గడ్డిమందు పిచికారీ మూలంగానే తమ సోయా పంట ఎండిపోయిందని తెలుసుకున్న చౌట్‌పల్లి, హసకోత్తూర్, మోర్తా మండలం, ఓడ్యాట్, సుంకెట్, జగిత్యాల జిల్లా, ఇబ్రహింపట్నం, డబ్బ గ్రామాల రైతులు కమ్మర్‌పల్లికి తరలివచ్చారు. జే.భూమేశ్వర్ ఫరిలైజర్ షాపు ముందు షాపు యజమాని విక్రయించిన గడ్డి మందు డబ్బాలతో అందోళనకు దిగారు.

కంపెనీ ఇచ్చింది.. నేనూ అమ్మిన..

సోయా రైతుల అందోళన నేపథ్యంలో ఈ విషయమై విలేకరులు వివరణ కోరేందుకు ఫరిలైజర్స్ షాపు యజమాని భూమేశ్వర్‌ను సంప్రదించగా, 'కంపెనీ ఇచ్చింది.. నేను అమ్మిన.. అంతా ఎఒమేదంకు తెలుసు' అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడు.

12న ఒయుకు సిజెఐ గవాయి

మనతెలంగాణ/ హైదరాబాద్: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామ్ కృష్ణ గవాయి ఈ నెల 12వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీకి రానున్నారు. 'భారత రాజ్యాంగం.. బాబాసాహెబ్ డాక్టర్ భీం రావ్ అంబేద్కర్ భాగస్వామ్యం' అనే అంశంపై భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్ ప్రసంగించనున్నారు. శనివారం(జులై 12) మధ్యాహ్నం 3.30 ఒయులోని ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించనున్న కార్యక్రమానికి జస్టిస్ గవాయ్ హాజరవుతారని వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ చరిత్రలో ఇదో మైలురాయిగా నిలుస్తుందని ఈ సందర్భంగా వినీ అభిప్రాయపడ్డారు. భారత ప్రధాన న్యాయమూర్తికి అతిథ్యం ఇవ్వటం ఒయు కార్యనిర్వాహక కమిటీ, అధ్యాపకులు, విద్యార్థులు, ఉద్యోగులు గొప్ప గౌరవంగా భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. భారత ప్రధాన న్యాయమూర్తి తన ఆలోచనలు, రాజ్యాంగ తాత్వికత, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలపై లోతైన అవగాహన కల్పించే ఈ కార్యక్రమం విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు, న్యాయవాదులు, సాధారణ పౌరులకు ప్రేరణ ఇస్తుందని అన్నారు. ఈ ప్రసంగం ద్వారా రాజ్యాంగంలో నిక్షిప్తమైన శాశ్వత విలువలపై అందరికీ ముస్ముందు దారి చూపే బలమైన మార్గదర్శకత్వం లభిస్తుందని... ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

గిరి ప్రదక్షిణం.. మహా పుణ్య ఫలం

- స్వాతినక్షత్రం సందర్భంగా అష్టోత్తర శతఘటాభిషేకం

మన తెలంగాణ/ యాదగిరిగుట్ట: తెలంగాణ తిరుపతి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి జన్మనక్షత్రాన్ని పురస్కరించుకొని శనివారం వైభవంగా గిరి ప్రదక్షిణ నిర్వహించారు. యాదగిరిగుట్టలో ఆధ్యాత్మిక వైభవాన్ని చాటుతూ దేవస్థానం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన గిరిప్రదక్షిణలో అశేషంగా భక్తులు పాల్గొన్నారు. యాదాద్రి కొండపైన అర్చకులు అష్టోత్తర శతఘటాభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. గిరిప్రదక్షిణకు వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు, కొండపైన నారసింహుడి నామస్మరణతో మార్మోగింది. గిరిప్రదక్షిణతో పాటు అష్టోత్తర శతఘటాభిషేకంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాన్ని స్వీకరించారు. యాదగిరిగుట్ట సింహద్వారం దగ్గర శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గిరిప్రదక్షిణను భక్తులు, ఆలయ అధికారులు ప్రారంభించారు. గిరిప్రదక్షిణ అనంతరం స్వామివారి కొండపైకి మెట్ల ద్వారా భక్తులు కొండపైకి చేరుకొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారునిర్వహించారు.

మంత్రి సీతక్కపై వచ్చిన ప్రకటనతో సంబంధం లేదు

- పోలీసులే దుష్ప్రచారం చేస్తున్నారు: మావోయిస్ట్ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్

మన తెలంగాణ/ వరంగల్ ప్రత్యేక ప్రతినిధి : తెలంగాణ మావోయిస్టు రాష్ట్ర కమిటీకి చెందిన దామోదర్‌పై పోలీసులు దుష్ప్రచారం చేస్తున్నారని మావోయిస్టు రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ తెలిపారు. దామోదర్ లొంగిపోతాడనే వార్తల్లో ఏమాత్రం నిజం లేదని మీడియాకు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన అనేక విషయాలను ప్రస్తావించారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కపై తమ పేరుతో వచ్చినట్లుగా ప్రచారం అవుతున్న లేఖతో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. మావో నేత దామోదర్ లొంగుబాటు అని జూన్ 1వ తేదీన తెలంగాణ రాష్ట్ర కమిటీ దామోదర్ లొంగిపోతున్నట్లు దినపత్రికల్లో, సోషల్ మీడియాల్లో విస్తృత ప్రచారం చేశారని పేర్కొన్నారు. అయితే, మీడియాలో వచ్చిన ప్రకటనలలో ఎలాంటి వాస్తవం లేదని, పోలీసులే కావాలని ఉద్దేశ పూర్వకంగా ఈ దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో కూడా దామోదర్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయినట్లు లేదా లొంగిపోతున్నట్లు అనేకసార్లు ప్రచారం చేశారని గుర్తుచేశారు. విప్లవ ప్రజలను గందరగోళ పరచడానికి మానసిక యుద్ధంలో భాగంగానే ఈ దుష్ప్రచారం కొనసాగుతోందని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మావోయిస్టు పార్టీపై కొనసాగిస్తున్న పాశవిక ఆపరేషన్ కగార్‌ను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నదని తెలిపారు. ఎన్‌కౌంటర్‌లు ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదని పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ సమస్య సామాజిక, రాజకీయ సమస్య అని స్పష్టం చేశారు. అడవివే తల ద్వారా మావోయిస్టు పార్టీని నిర్మూలించడం సరైనది కాదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంగతి ప్రజలందరికీ తెలిసిందేనని అన్నారు. తెలంగాణలో మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు లేకపోయినప్పటికీ పోలీసులు మాత్రం మావోయిస్టు పార్టీకి ప్రజలు ఎలాంటి సహకారాన్ని అందించకూడదని, సహకరించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని బెదిరింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. మావోయిస్టు పార్టీ వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్ జిల్లాలలో అమాయక ఆదివాసీ ప్రజలను పోలీస్ స్టేషన్‌లకు పిలిచి బెదిరింపులకు గురిచేస్తున్నారని, దీనిని తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు.

నీరవ్ మోడీ సోదరుడు అరెస్టు

- అమెరికాలో అదుపులోకి తీసుకున్న అధికారులు.. • సిఎన్‌బి కుంభకోణం కేసు

న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు రూ. 13,500 కోట్లకు పైగా ఎగనామం పెట్టి విదేశాలకు పారిపోయిన నీరవ్ మోడీ సోదరుడు నేహల్ దీపక్ మోడీని అమెరికాలో అధికారులు అరెస్టు చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థ(సిబిఐ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అభ్యర్థన మేరకు బెల్జియం జాతీయుడైన నేహల్‌ను అమెరికా అధికారులు ఈ నెల 4న అరెస్టు చేశారు. సుదీర్ఘమైన, చట్టపరమైన ఇంకా దౌత్యపరమైన ప్రక్రియ అనంతరం ఎట్టకేలకు నేహల్ మోడీని అరెస్టు చేయగలిగారు. ఇదే సమయంలో నేహల్‌రెడ్‌కార్నర్ నోటీసును సవాలు చేశాడు కానీ సఫలీకృతం కాలేకపోయాడు . దీంతో అయన అరెస్టు అనివార్యమైంది. ఇదిలా ఉండగా 2018 ప్రారంభంలో వెలుగు చూసిన బ్యాంకింగ్ కుంభకోణంలో నేహల్ మోడీ అన్నయ్య నీరవ్ మోడీ ప్రధాన నిందితుడు. ఈ భారీ బ్యాంకింగ్ కుంభకోణంలో సంబంధం ఉందని నేహల్‌పై అభియోగాలు మోపారు.ఈ కుంభకోణం తర్వాత సాక్ష్యాలను ధ్వంసం చేయడం, సాక్షులను బెదిరించడం, దర్యాప్తును అడ్డుకోవడంలో నేహల్ పాత్ర ఉందని భారత అధికారులు ఆరోపిస్తున్నారు. నీరవ్‌మోడీ తన సోదరుడి సహాయంతో ఈ కుంభకోణంనుంచి సంపాదించిన వేల కోట్ల రూపాయలను వైట్‌మనీగా మార్చాడని కూడా ఆరోపణలున్నాయి. నేహల్ ఈ డబ్బును షెల్ కంపెనీలు, విదేశాలలో జరిగిన లావాదేవీల ద్వారా పంపిణీ చేసినట్లు దర్యాప్తులో తేలింది. అయితే నేహల్ మోడీని భారత్‌కు అప్పగించడానికి సంబంధించిన కేసు తదుపరి విచారణ ఈ నెల 17న ఉంది. ఆ సమయంలో నేహల్ మోడీ బెయిల్ కోసం దరఖాస్తు చేయవచ్చు. అయితే అమెరికా ప్రాసిక్యూషన్ ఇప్పటికే బెయిల్‌ను వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేసింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణం భారతీయ బ్యాంకింగ్ వ్యవస్థకు రూ.13,500 కోట్లకు పైగా నష్టాన్ని కలుగ జేసింది. ఇందులో నీరవ్ మోడీ రూ.6,498.20 కోట్లు పక్కదారి పట్టించినట్లు ఆరోపణలుండగా, అయన సమీప బంధువు మెహుల్ చోక్సీ రూ.7,080.86 కోట్లు దోచుకున్నాడని భారత దర్యాప్తు అధికారులు ఆరోపిస్తున్నారు. కుంభకోణం వెలుగు చూసిన తర్వాత విదేశాలకు పారిపోయిన ఈ ఇద్దరూ అక్కడే ఉంటున్నారు. నీరవ్ మోడీని 2019 మార్చిలో బ్రిటన్‌లో అరెస్టు చేశారు. ప్రస్తుతం లండన్ జైల్లో ఉన్న అయన తనను భారత్‌కు అప్పగించడాన్ని న్యాయస్థానాల్లో సవాలు చేస్తూ ఉన్నారు. ఇక ప్రస్తుతం అంటిగ్వాలో ఉన్న మెహుల్ చోక్సీతన పౌరసత్వాన్ని సవాలు చేసే కేసుతో పాటుగా వివిధ కేసులను ఎదుర్కొంటున్నారు.

రాబోయే రెండేళ్లలో రూ.1.40 లక్షల కోట్లకు టోల్ వసూళ్లు: గడ్కరీ

నాగ్‌పూర్: టోల్ బూత్‌ల ద్వారా ప్రస్తుతం ఏటా దాదాపు రూ.55 వేల కోట్లు ఆదాయం వస్తోందని, రాబోయే రెండేళ్లలో ఇది రూ. 1.40 లక్షల కోట్లకు పెరుగుతుందని, 15 ఏళ్లలో రూ. 12 లక్షల కోట్లకు చేరుకుంటుందని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. నాగ్‌పూర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రోడ్ల నిర్మాణం కోసం బిల్ట్ –ఆపరేట్–ట్రాన్స్‌ఫర్ ' విధానాన్ని ప్రారంభించింది తానే అని చెప్పారు. నిధుల విషయంలో విదేశీ సాయం లేకుండా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్టిమెంట్ ట్రస్ట్ (ఇన్విట్) బాండ్ల ద్వారా సేకరణ చేపట్టామని, దేశ ప్రజల నుంచి సేకరించిన డబ్బుతో రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. రూ.100 ఉన్న షేర్ విలువ ఇప్పుడు రూ. 160 కి పెరిగిందని పేర్కొన్నారు. దేశంలో పేదల సంఖ్య పెరుగుతున్నా సంపద కొంతమంది సంపన్నుల చేతుల్లోనే కేంద్రీకృతమవుతోందని, ఇలా జరగకూడదన్నారు. ఉదారవాద ఆర్థిక విధానాలు మాజీ ప్రధానులు పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్ అవలంబించారని ప్రశంసించారు. ఉద్యోగాలు సృష్టించే, గ్రామీణ ప్రాంతాలను వికాసం వైపు నడిపించే విధంగా ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందాలన్నారు.

జూలై 9కి ముందే 12 దేశాలకు ట్రంప్ టారిఫ్ లెటర్‌లు

వాషింగ్టన్ డిసి: ప్రతి సుంకాలకు సంబంధించి ఏప్రిల్ 2న నిర్ణయించిన గడువు జూలై 9తో ముగుస్తుండడంతో 12 దేశాలకు టారిఫ్ లేఖలు పంపాలని అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ నిర్ణయించారు. అమెరికాకు దిగుమతులపై వారు ఎదుర్కొనే సుంకాల రేట్లను పేర్కొంటూ వివిధ దేశాలకు లేఖలు పంపాలని యోచిస్తున్నట్లు శుక్రవారం నాడే ట్రంప్ వెల్లడించారు. ప్రతి సుంకాలు విధిస్తూ లేఖలు పంపే ఏ12 దేశాలను ఖరారు చేశారో ఇంకా స్పష్టంగా తెలియలేదు. పరస్పర సుంకాల రేట్లు తాజాగా 2025 ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తాయని అధికార వర్గాలు తెలిపాయి. భారతదేశంతో అమెరికా వాణిజ్య చర్చలు ఓ కొలిక్కి మస్తున్న వేళ ట్రంప్ ఈ ప్రకటన వెలువడింది. వాణిజ్య ఒప్పంద చర్చలకోసం వాషింగ్టన్ పర్యటనకు వెళ్లి తిరిగి వచ్చిన భారత అధికారులు వాణిజ్య ఒప్పందాలకు పరస్పర సుంకాల గడువులతో సంబంధం లేదని అన్నారు. ఎయిర్ ఫోర్స్ 1పై న్యూజెర్సీకి పర్యటిస్తున్న సమయంలో ఆ 12 దేశాల పేర్లపై మీడియా ప్రతినిధులు పదేపదే అడుగగా, సోమవారం ఆ వివరాలు ప్రకటిస్తామ ంటూ ట్రంప్ దాటవేశారు.

ట్రేడ్

స్టాక్ మార్కెట్ మోసాలను క్షమించేది లేదు: సెబి

ముంబై: స్టాక్ మార్కెట్ మోసాలను ఎట్టి పరిస్థితుల్లోను సహించేదిలేదని మార్కెట్ రెగ్యులేటర్ సెబి చైర్మన్ తుహిన్ కాంత పాండే స్పష్టం చేశారు. స్టాక్ మార్కెట్‌లో భారీగా మోసాలకు పాల్పడిన న్యూయార్క్‌కు చెందిన హెడ్జ్‌ఫండ్ మేనేజర్ జేన్ స్ట్రీట్ సంస్థపై భారీ జరిమానా విధిస్తూ సెబీ శుక్రవారం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాండే శనివారం ఇక్కడ మీడియా ప్రతినిధులతో పాల్గొంటూ రెగ్యులేటర్ స్థాయితో పాటుగా ఎక్స్‌చేంజి స్థాయిలో సైతం నిఘాను పెంచడం జరుగుతుందని చెప్పారు. మిగతా పోర్టుఫోలియో ఇన్వెస్టర్లపైనా ఇదే విధమైన చర్యలు తీసుకుంటారా అని ప్రశ్నించగా, మార్కెట్ మోసాలను ఎట్టి పరిస్థితుల్లోను సహించేది లేదనే చెప్పదలచుకున్నా' అని పాండే చెప్పారు.

లావాదేవీల కోసం యుపిఐనే ముద్దు

- చిన్న వ్యాపారుల్లో నగం మంది దీనికే ప్రాధాన్యత
- తర్వాతి స్థానంలో ఆధార్ ఆధారిత బ్యాంకింగ్ సేవలు
- స్మార్ట్‌ఫోన్‌తోనే ఎక్కువ శాతం లావాదేవీలు

ముంబై: సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పారిశ్రామికవేత్తల్లో ఎక్కువ మంది యుపిఐని తమ వ్యాపారాభివృద్ధికి లావాదేవీల కోసం ఎక్కువగా ప్రిఫర్ చేస్తున్నారని తాజాగా నిర్వహించిన ఓ సర్వేలో వెల్లడయింది. ఆధార్ ఆధారిత బ్యాంకింగ్ లావాదేవీలు ఆ తర్వాతి స్థానంలో ఉన్నాయి. ఎంఎస్ఎంఇ రంగంలో డిజిటల్ చెల్లింపులను ఎక్కువ మంది అంగీకరిస్తున్నారని ఇందులో యుపిఐని ఎంచుకునే వారు 48 శాతం ఉండగా,ఆధార్ ఆధారిత బ్యాంకింగ్ సేవలను 38 శాతం ఎంచుకుంటున్నారని 'పే నియర్ బై' సంస్థ రూపొందించిన ఎంఎస్ఎంఇ డిజిటల్ సర్వీస్ ఇండెక్స్ సర్వే వెల్లడించింది. మహిళా వ్యాపారవేత్తల్లో ఆధార్ ఆధారిత బ్యాంకింగ్‌ను ఎక్కువ మంది అంటే 42 శాతం ఎంచుకొంటున్నారని. వేలిముద్రలు, ఫేస్ రికగ్నిషన్ అథెంటికేషన్ లాంటి సాంకేతిక ఆధారిత సేవలు ఉండడంతో అవి ఎక్కువ భద్రమైన సర్వీసుగా వారు భావిస్తున్నారని ఆ నివేదిక పేర్కొంది. దేశవ్యాప్తంగా కిరాణా షాపులు, మొబైల్ రీచార్జి దుకాణాలు, మెడికల్ షాపులు, క్యమర్ సర్వీస్ పాయింట్లు, ట్రావెల్ ఏజన్సీలు లాంటి 10,000కు పైగా వ్యాపారాలు ఈ సర్వేలో పాలుపంచుకున్నాయి.అంతేకాదు స్మార్ట్‌ఫోన్లు ప్రధానమైన వ్యాపార పరికరంగా ఉందని, 71శాతం మంది దీన్నే ఉపయోగిస్తున్నారని ఆ సర్వేలో వెల్లడయింది. మహిళల్లో అయితే 84శాతం మంది స్మార్ట్‌ఫోన్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుండడం గమనార్హం. డిజిటల్ లావాదేవీలను ఎంచుకోవడంలో ఉన్న లాభాలేమిటని ప్రశ్నించగా, ఆపరేషన్‌పరంగా మెరుగైన సామర్థ్యం ప్రధానమైన అంశంగా సర్వేలో పాల్గొన్న వారిలో మూడింట ఒక వంతు మంది పేర్కొనడం గమనార్హం. అంతేకాదు, దేశవ్యాప్తంగా చిన్న పట్టణాలు,సెమీ అర్బన్ ప్రాంతాల్లో 73 శాతం మంది డిజిటల్ లావాదేవీల కారణంగా తమ ఆదాయాలు, లేదా ఆపరేషనల్ సామర్థ్యాలు మెరుగుపడ్డాయని చెప్పడం విశేషం. కాగా వీరిలో దాదాపు 7 శాతం వ్యాపారులయితే ఇన్వెంటరీ యాప్‌లు, ఆటోమేటెడ్ బిల్లింగ్ వ్యవస్థలు, కస్టమర్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లు లాంటి ఎఐ(కృత్రిమ మేధ) ఆధారిత టూల్స్‌ను కూడా ఉపయోగించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు సర్వేలో వెల్లడయింది. భారత ఆర్థిక వ్యవస్థకు ఎంఎస్ఎంఇ రంగం వెన్నెముకలాంటిదని, ఈ రంగం శరవేగంగా స్మార్ట్‌ఫోన్లు, యుపిఐ, ఆధార్ ఆధారిత బ్యాంకింగ్‌లాంటి డిజిటల్ పరికరాలను ఉపయోగించడానికిఅలవాటు పడుతోందని, ఏఐ ఆధారిత సేవలు కూడా విస్తరించడాన్ని బట్టి ఈ రంగం ఆధునికతను అందిపుచ్చుకుంటోందని స్పష్టమవుతోందని సర్వే నిర్వహించిన పే నియర్‌బై సంస్థ వ్యవస్థాపకుడు, ఎండి, సిఇఓ కూడా అయిన ఆనంద్ కుమార్ బజాజ్ అభిప్రాయపడ్డారు.

ఉత్పత్తి పెంచాలని ఒపెక్+ నిర్ణయం

- చమురు ధరలు మరింత తగ్గే అవకాశం

దుబాయ్: చమురు ఉత్పత్తి దేశాల సమాఖ్య(ఒపెక్+) తన పంథాను మార్చుకుంది. అంతర్జాతీయంగా చమురు ధరలు తక్కువగా ఉన్నప్పటికీ ఉత్పత్తిని మరింతగా పెంచాలని నిర్ణయించింది. శనివారం వర్చువల్‌గా సమావేశమైన ఆ దేశాలు ఆగస్టు నెలలో రోజుకు 5,48,000 బ్యారెళ్ల చమురును అదనంగా ఉత్పత్తి చేయాలని నిర్ణయించాయి.ఈ ఏడాది మే, జూన్, జులై నెలలకు గాను రోజుకు 4,11,000 బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేయాలని ఆ దేశాలు ఇంతకు ముందు నిర్ణయించాయి. ఇది గత ఏడాది ప్రణాళికతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ. దాంతో పోలిస్తే తాజా నిర్ణయం మరింత అధికం కావడం గమనార్హం. ఒపెక్+ దేశాల నిర్ణయంతో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు మరింత తగ్గే అవకాశం ఉంది. సాధారణంగా చమురు ధరలు తక్కువగా ఉన్నప్పుడు ఉత్పత్తిని తగ్గిస్తారు.దీని వల్ల చమురుకు గిరాకీ పెరిగి ధరలు కూడా పెరుగుతాయి. కానీ సౌదీ అరేబియా నే తృత్వంలోని చమురు ఉత్పత్తి దేశాలు ఈ ఏడాదినుంచి తమ పంథాను మార్చుకున్నాయి. అమెరికా షేల్ ఆయిల్ ఉత్పత్తిదారులనుంచి పోటీని తట్టుకోవడానికి ఉత్పత్తిని తగ్గించడానికి బదులు మార్కెట్ వాటాను మరింతగా పెంచుకోవడంపై దృష్టి సారించాయి.దీంతో పాటుగా చమురు ధరలు తక్కువగా ఉండేలా చూడాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడి కూడా మరో కారణం.

రెండు కొత్త డామినర్ మోడల్స్‌ను ప్రవేశపెట్టిన బజాజ్

ముంబై: ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ బజాజ్ ఆటో తన టూరింగ్ మోటార్ సైకిల్ డామినర్ అప్‌డేటెడ్ మోడళ్లను విడుదల చేసింది. 2025 డామినర్ 400, డామినర్ 250 మోడళ్లను తాజాగా దేశీయ మార్కెట్లో విడుదల చేసింది.డామినర్ 250 ధరను రూ.1.92 లక్షలుగాను(ఎక్స్ షోరూమ్), డామినర్ 400వేరియంట్ ధరను రూ.2.39 లక్షలు గాను కంపెనీ నిర్ణయించింది.గత మోడళ్లతో పోలిస్తే వీటిలో కొన్ని మార్పులు చేసింది. రెండు డామినర్ మోడల్స్‌లోను నాలుగు రైడింగ్ మోడ్స్ రెయిన్, రోడ్,స్పోర్ట్స్, ఆఫ్ రోడ్ ఉన్నాయి. ఈ మోడల్స్‌ను బట్టి థ్రోటల్ రెస్పాన్స్, ఇంటర్వెన్షన్ లెవల్స్ ఆధారపడి ఉంటాయి. డామినర్ 400లో రైడ్–బై–వైర్ లేదా ఎలక్ట్రానిక్ థ్రోటల్ కంట్రోల్ ఉంది. 250 మోడల్‌లో మాత్రం మెకానికల్ థ్రోటల్ కంట్రోల్ ఇచ్చారు. ఇందులోనూ నాలుగు ఎబిఎస్ మోడ్స్ ఉన్నాయి. పల్సర్ ఎన్ఎస్ 400 జడ్ తరహాలో రెండింటిలోను డిజిటల్ డిస్‌ప్లే ఇచ్చారు.కలర్ స్క్రీడో మీటర్ ఇచ్చారు.దూరప్రయాణాలు చేసే వాహనదారుల కోసం హ్యాండిల్ బార్‌లోనూ మార్పులు చేసినట్లు బజాజ్ తెలిపింది. ఇవి తప్ప పెద్దగా మార్పులు చేయలేదు.ఇక మోటార్ సైకిళ్ల ఇంజిన్ కెపాసిటీ విషయానికి వస్తే బజాజ్ 400 డామినర్‌లో 373 సిసి కెపాసిటీలిక్విడ్ కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజిన్‌ను అమర్చారు. డామినర్ 250లో 248లిక్విడ్ కూల్డ్ సింగిల్ సిలిండర్‌ను ఇచ్చారు.

ఇంగ్లండ్ సిరీస్‌లో వరుస వైఫల్యాలు చవిచూస్తున్న టీమిండియా ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణపై అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు ఆడిన రెండు టెస్టుల్లోనూ ప్రసిద్ధ్ పేలవమైన బౌలింగ్‌తో నిరాశ పరిచాడు. అతన్ని వైఫల్యాన్ని అభిమానులు జీర్ణించుకోలేక పోతున్నారు. అతన్ని ఇంగ్లండ్ సిరీస్ నుంచి తప్పించి ఇతర బౌలర్లకు అవకాశం ఇవ్వాలని వారు సూచిస్తున్నారు. రెండు మ్యాచుల్లో ఛాన్స్ లభించినా దాన్ని సద్వినియోగం చేసుకోలేక పోయాడని, అతన్ని మిగిలిన టెస్టులకు దూరంగా ఉంచాలని వారు సూచిస్తున్నారు. ఇక బ్యాటర్ కరుణ్ నాయర్‌పై కూడా నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. రానున్న మ్యాచుల్లో అతనికి ఉద్వాసన పలకాలని సూచిస్తున్నారు.

ఇంగ్లండ్ ఉత్కంఠ విజయం

- భారత మహిళలకు తొలి ఓటమి

లండన్: భారత్‌తో జరిగిన మూడో టి20లో ఇంగ్లండ్ మహిళా క్రికెట్ టీమ్ ఐదు పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. ఈ గెలుపుతో ఇంగ్లండ్ సిరీస్‌లో భారత్ ఆధిక్యాన్ని 2–1కి తగ్గించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. ఓపెనర్లు సోఫియా డంక్లె, వ్యాట్ హడ్జ్‌లు అద్భుత బ్యాటింగ్‌తో అలరించారు. కీలక ఇన్నింగ్స్ ఆడిన సోఫియా 53 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 75 పరుగులు చేసింది. వ్యాట్ 42 బంతుల్లోనే ఏడు ఫోర్లు, 3 సిక్సర్లతో 66 పరుగులు సాధించింది. కానీ తర్వాత వచ్చిన బ్యాటర్లు నిరాశ పరిచారు. సోఫి ఎక్లెస్టోన్ (10) తప్ప మిగతా వారు సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. భారత బౌలర్లలో అరుంధతి, దీప్తి శర్మ మూడేసి వికెట్లను పడగొట్టారు. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన టీమిండియా నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 166 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. ఓపెనర్లు స్మృతి మంధాన (56), షఫాలీ వర్మ (47) మెరుపులు మెరిపించినా ఫలితం లేకుండా పోయింది.కీలక సమయంలో ఇంగ్లండ్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో భారత్ విజయానికి ఐదు పరుగుల దూరంలో నిలిచిపోయింది. ఇక సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో జరిగిన తొలి రెండు మ్యాచుల్లో టీమిండియా జయభేరి మోగించిన సంగతి తెలిసిందే.

సబలెంక, అండ్రీవా ముందంజ

- నాలుగో రౌండ్‌లో సినర్, అల్కరాజ్
- వింబుల్డన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ

లండన్: ప్రతిష్టాత్మకమైన వింబుల్డన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్‌లో టాప్ సీడ్ జన్నిక్ సినర్ (ఇటలీ), రెండో సీడ్ కార్లోస్ అల్కరాజ్ (స్పెయిన్) మూడో రౌండ్‌లో విజయం సాధించారు. మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్ అరినా సబలెంక (బెలారస్), ఏడో సీడ్ మిరా అండ్రీవా (రష్యా) క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లారు. ఉత్కంఠభరితంగా సాగిన మూడో రౌండ్‌లో అగ్రశ్రేణి క్రీడాకారిణి 7–6, 6–4తో బ్రిటన్ ఆశాకిరణం ఎమ్మా రదుకానును ఓడించింది. ఆరంభం నుంచే పోరు హోరాహోరీగా సాగింది. ఇద్దరు ప్రతి పాయింట్ కోసం సర్వం ఒడ్డారు. అయితే చివరి వరకు ఆధిక్యాన్ని కాపాడుకోవడంలో సఫలమైన సబలెంక వరుసగా రెండు సెట్లు గెలిచి నాలుగో రౌండ్‌కు చేరుకుంది. ఇక అండ్రీవా మూడో రౌండ్‌లో అలవోక విజయాన్ని అందుకుంది. హైలీ బాప్‌టిస్ట్ (అమెరికా)తో జరిగిన పోరులో అండ్రీవా 6–1, 6–3తో జయభేరి మోగించింది. ఇతర పోటీల్లో 23వ సీడ్ టౌసన్ (కెనడా), 16వ సీడ్ దారియా కసట్కినా (ఆస్ట్రేలియా) విజయం సాధించి ముందంజ వేశారు. మరోవైపు బొజాస్ (స్పెయిన్) కూడా మూడో రౌండ్‌లో విజయం సాధించింది.

ఎదురులేని సినర్..

ఇక పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్ సినర్ అలవోక విజయాన్ని అందుకున్నాడు. స్పెయిన్ ఆటగాడు పెడ్రో మార్టినెజ్‌తో జరిగిన మూడో రౌండ్‌లో సినర్ 6–1, 6–3, 6–1 తేడాతో జయభేరి మోదిగించాడు. ఆరంభం నుంచే సినర్ ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం చెలాయించాడు. తన మార్క్ షాట్లతో మార్టినెజ్‌ను ఉక్కిరిబిక్కిరి చేశాడు. అతనికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా ముందుకు సాగాడు. ఇదే క్రమంలో వరుసగా మూడు సెట్లు గెలిచి నాలుగో రౌండ్‌కు దూసుకెళ్లాడు. మరో మ్యాచ్‌లో 22వ సీడ్ ఫ్లావియో కొబొల్లి (ఇటలీ) విజయం సాధించాడు. చెక్ ఆటగాడు జాకబ్ మెన్సిక్‌తో జరిగిన మూడో రౌండ్‌లో కొబొల్లి 6–2, 6–4, 6–2తో జయకేతనం ఎగుర వేశాడు. డిఫెండింగ్ ఛాంపియన్ అల్కరాజ్ కూడా నాలుగో రౌండ్‌కు చేరుకున్నాడు. జర్మనీకి చెందిన స్ట్రఫ్‌తో జరిగిన మూడో రౌండ్‌లో అల్కరాజ్ 6–1, 3–6, 6–3, 6–4తో విజయం సాధించాడు. ఇతర పోటీల్లో 17వ సీడ్ కరెన్ కచనొవ్ (రష్యా), ఐదో సీడ్ ఫ్రిట్జ్ (అమెరికా) తదితరులు విజయం సాధించి ముందంజ వేశారు.

నీరజ్ చోప్రాకు స్వర్ణం

బెంగళూరు: ఒలింపిక్ స్వర్ణ పతక విజేత, భారత దిగ్గజ అథ్లెట్ నీరజ్ చోప్రా అరుదైన రికార్డును నెలకొల్పాడు. తన పేరిట జరుగుతున్న అంతర్జాతీయ పోటీలో తానే స్వర్ణం సాధించిన తొలి అథ్లెట్ నీరజ్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. శనివారం బెంగళూరు వేదికగా జరిగిన నీరజ్ చోప్రా జావెలిన్ త్రో క్లాసిక్ లీగ్‌లో అతను పసిడి పతకం గెలుచుకున్నాడు. ఈ సీజన్‌లో నీరజ్‌కు ఇది హ్యాట్రిక్ స్వర్ణం కావడం విశేషం. శనివారం జరిగిన పోటీలో నీరజ్ 86.18 మీటర్ల దూరంలో ఈటెను విసిరి ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నాడు. కెన్యాకు చెందిన జూలియస్ చెగో రజతం, శ్రీలంక అథ్లెట్ రమేశ్ పతిరగె కాంస్యం గెలుచుకున్నారు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు బరిలోకి దిగిన మూడు అంతర్జాతీయ లీగ్‌లలో కూడా నీరజ్ పసిడి పతకాలు గెలిచి సంచలనం సృష్టించాడు. పారిస్ డైమండ్ లీగ్, ఓస్ట్రావా గోల్డెన్ స్పైక్ టోర్నమెంట్‌లో నీరజ్ స్వర్ణాలు సాధించాడు.

బంగ్లాదేశ్ పర్యటనకు టీమిండియా దూరం

ఢాకా: బంగ్లాదేశ్ గడ్డపై భారత్‌తో జరగాల్సిన పరిమిత ఓవర్ల సిరీస్ రద్దయ్యింది. ఈ విషయాన్ని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు శనివారం అధికారికంగా ప్రకటించింది. బంగ్లాదేశ్ పర్యటనలో టీమిండియా మూడు వన్డేలు, మరో 3 టి20 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఆగస్టులో ఈ సిరీస్ జరగాల్సి ఉండేది. అయితే బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో టీమిండియాను అక్కడ పర్యటించేందుకు భారత ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. దీంతో సిరీస్‌ను రద్దు చేయక తప్పలేదు. పరిస్థితులు మామూలుగా మారితే మళ్లీ ఇరు జట్ల మధ్య సిరీస్ జరిగే అవకాశాలున్నాయి. ఇదిలా వుంటే భారత్‌తో సిరీస్ రద్దు కావడం తమను ఎంతో బాధకు గురి చేసిందని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఒక ప్రకటనలో వెల్లడించింది.

శుభ్‌మన్ అదరహో..

- భారత్ 427/6 డిక్లేర్డ్
- ఇంగ్లండ్ లక్ష్యం 608..
- ప్రస్తుతం 72/3



బర్మింగ్‌హామ్: ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా మ్యాచ్‌ను శాసించే స్థితికి చేరింది. అతిథ్య టీమ్ ఇంగ్లండ్ ముందు క్లిష్టమైన 608 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. శనివారం నాలుగో రోజు 64/1 ఓవర్‌నైట్ స్కోరుతో తిరిగి బ్యాటింగ్ చేపట్టిన టీమిండియా 6 వికెట్ల నష్టానికి 427 పరుగులు సాధించి ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసింది. ఈ క్రమంలో ఇంగ్లండ్ ముందు భారీ టార్గెట్‌ను నిర్దేశించింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 180 పరుగుల ఆధిక్యం సాధించిన సంగతి తెలిసిందే. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మరోసారి విధ్వంసక బ్యాటింగ్‌తో అలరించాడు. రిషబ్ పంత్, రవీంద్ర జడేజాలతో కలిసి శుభ్‌మన్ గిల్ కీలక పార్ట్‌నర్‌షిప్‌లను నమోదు చేశాడు. ఇంగ్లండ్ బౌలర్లను హడలెత్తించిన రాహుల్, పంత్‌లు అర్ధ సెంచరీలతో అలరించారు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు దిగిన కరుణ్ నాయర్ (26) మరోసారి నిరాశ పరిచాడు. అద్భుత బ్యాటింగ్‌ను కనబరిచిన రాహుల్ 10 ఫోర్లతో 55 పరుగులు చేసి ఔటయ్యాడు. ఇక వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. ఇంగ్లండ్ బౌలర్లపై ఎదురు దాడికి దిగిన పంత్ 58 బంతుల్లోనే 3 సిక్స్‌లు, 8 ఫోర్లతో 65 పరుగులు చేశాడు. ఈ క్రమంలో నాలుగో వికెట్‌కు 110 పరుగుల జోడించాడు. కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో అకట్టుకున్న శుభ్‌మన్ గిల్ 162 బంతుల్లోనే 8 భారీ సిక్సర్లు, 13 బౌండరీలతో 161 పరుగులు చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో గిల్ 269 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. ఇక భారత్ తరఫున ఒకే టెస్టు మ్యాచ్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా గిల్ చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో గిల్ 430 పరుగులు సాధించి గవాస్కర్ పేరిట ఉన్న (344) పరుగుల రికార్డును తిరగరాశాడు. ఇక జడేజా 68 పరుగులతో అజేయంగా నిలిచాడు. తర్వాత రెండో ఇన్నింగ్స్ చేపట్టిన ఇంగ్లండ్ నాలుగో రోజు ఆటముగిసే సమయానికి మూడు వికెట్ల నష్టానికి 72 పరుగులు చేసింది.

సినిమా

విదేశాల్లో వినోదాత్మక, ఎనర్జీ సీక్వెన్స్‌లు



హీరో వరుణ్ తేజ్.. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో ఇందో, కొరియన్ హారర్ కామెడీ 'విటి15'తో సర్‌ప్రైజ్ చేయ బోతున్నారు. యూవీ క్రియే షన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టై న్‌మెంట్ సంయుక్తంగా భారీగా నిర్మిస్తున్న ఈ సిని మాకు తమన్ సంగీతం అందిస్తు న్నారు. హైదరాబాద్, అనంతపురం షెడ్యూల్స్ తర్వాత ఇప్పుడు ఈ సినిమా ఫారిన్ షెడ్యూల్ శరవేగంగా జరుగుతోంది. వరుణ్ తేజ్, ప్రధాన తారా గణం పాల్గొంటున్న ఈ షెడ్యూల్‌లో వినోదాత్మక, ఎనర్జీ సీక్వెన్స్‌లని చిత్రీక రిస్తున్నారు. ఈ షెడ్యూల్ తో 80 శాతం షూటింగ్ పూర్తవుతుంది. టైటిల్, గ్లింప్స్‌తో సహా మరిన్ని అప్ డేట్స్ త్వర-లోనే తెలియజే స్తారు మేకర్స్.

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ద్వారా తెలుగులో 'వార్ 2'

వరుస విజయాలతో దూసుకుపోతూ వైవిధ్యమైన సినిమాలను రూపొందిస్తూ, అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ సంస్థ డిస్ట్రిబ్యూషన్ కూడా నిర్వహిస్తోంది. హ్యాట్రిక్ విజయాల కోసం ఎన్టీఆర్ నటించిన అరవింద సమేత, దేవర వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల తర్వాత సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ 'వార్ 2' కోసం కలిసి పని చేస్తోంది. వైఆర్‌ఎఫ్ బ్లాక్‌బస్టర్ స్పై యూనివర్స్‌లో భాగంగా రానున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ వార్ 2 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆగస్ట్ 14న వరల్డ్ వైడ్‌గా ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ విడుదల చేయటానికి సిద్ధమైంది. వార్ 2 తెలుగు థియేట్రికల్ హక్కులను సితార ఫ్యాన్సీ రేటుకి కొనుగోలు చేసింది. ఈ విషయాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధికారికంగా తెలియజేస్తూ ట్వీట్ చేసింది. ''హ్యాట్రిక్ హిట్ కోసం సరికొత్త ఎనర్జీ, ప్యాషన్‌తో ..మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, గ్రీక్ గాడ్ హృతిక్, పవర్ హౌస్ యష్ రాజ్ ఫిలిమ్స్ కాంబోలో రానున్న వార్ 2 సినిమాను తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేయటం ఎంతో ఆనందంగా ఉంది. ఆగస్ట్ 14 న థియేటర్స్‌లో ఈ ఉత్సవం మొదలు కానుంది''అని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాత పేర్కొంది. వార్ 2 మూవీలో ఇండియన్ సినీ హిస్టరీలో ఇద్దరు బిగ్ స్టార్స్ అయిన హృతిక్ రోషన్, ఎన్టీఆర్ మధ్య ఉండే పోటీ ప్రేక్షకులకు ఓ విజువల్ ఫీస్ట్‌లా ఉంటుంది. బ్రహ్మాస్త్ర, యేహ్ జవానీ హై దీవానీ వంటి హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించిన అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యష్ రాజ్ ఫిలిమ్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో కూడా విడుదల కానుంది.

జెట్ స్పీడ్‌లో 'పెద్ది' షూటింగ్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వంలో గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ నటిస్తున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'. ప్రముఖ పాన్‌ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అయితే పెద్ది సినిమా షూటింగ్ ప్రస్తుతం లీడ్ నటీనటులతో శరవేగంగా జరుగుతోంది. ఇక ఈ చిత్రం కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్‌కి మరో ఆసక్తికర మైన అప్డేట్ తెలిసింది. ఈ సినిమా షూటింగ్ అప్పుడే ఏకంగా 55 శాతానికి పైగా పూర్తయిపోయిందట. మొన్న మార్చినాటికి 30 శాతం మేర పూర్తయిన ఈ సినిమా ఈ గ్యాప్‌లోనే మరో 30 శాతం దగ్గరకి వచ్చేసిందని చెప్పాలి. ఇలా మొత్తానికి అయితే పెద్ది సినిమా జెట్ స్పీడ్‌లో పూర్తవుతోందని చెప్పొచ్చు. ఇక జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం 2026 మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజున ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

ఓం శాంతి శాంతి శాంతిః

తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా

ఇప్పటికే పలు సినిమాల్లో తన నటనతో ఆకట్టుకున్న తరుణ్ భాస్కర్ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ లో లీడ్ రోల్ పోషిస్తున్నారు. ఈషా రెబ్బా కథానాయికగా నటిస్తోంది. రూరల్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రానికి నూతన దర్శకుడు ఎ ఆర్ సజీవ్ దర్శకత్వం వహిస్తున్నారు. సృజన్ యరబోలు, ఆదిత్య పిట్టీ, వివేక్ కృష్ణని, అనుప్ చంద్రశేఖరన్, సాధిక్ షేక్, నవీన్ నవీవరపు నిర్మిస్తున్నారు. ఇది ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ జాయింట్ ప్రొడక్షన్. షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. 2డి యా నిమేషన్ స్టయిల్‌లో చూపించిన కాన్సెప్ట్ వీడియోతో పాటు ఆకట్టుకునే టైటిల్ పోస్టర్‌ను రిలీజ్ చే యడంతో మేకర్స్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. గ్రామీణ నేపథ్యంలో రూపొందిన ఈ పోస్టర్ గొడవ పడుతున్న జంట చేతులను చూపించడం ఆసక్తికరంగా వుం ది. 'ఓం శాంతి శాంతి శాంతిః 'అనే టైటిల్ విజువల్స్‌లో చూపించిన గొడవకు ఫన్ యాడ్ చేసిం ది. కాన్సెప్ట్ వీడియోలో ఈషాను కొండమీటి ప్ర శాంతి అనే పల్లెటూరి అమ్మాయిగా, తరుణ్‌ను వ్యాన్ యజమాని అంబటి ఓంకార్ నాయుడుగా పరిచయం చేశారు. వారి పెళ్లి తర్వాత కథ మలు పు తిరుగుతుంది. ఇద్దరి మధ్య వాగ్వాదాలు, గొడవలు పందెంకోళ్ల తలపింపేట్టుగా చూపించారు. ఈ చిత్రం ఆగస్టు 1న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని మేకర్స్ ప్రకటించారు.

సస్పెన్స్, థ్రిల్స్‌తో ట్రైలర్

ఆర్యే సాగర్ కమ్‌బ్యాక్ ఫిల్మ్ 'ది 100'జూలై 11న థియేటర్స్‌లోకి రానుంది. ఈ క్రైమ్ థ్రిల్లర్‌కు రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకత్వం వహించారు. కెఆర్‌ఐ ఫిల్మ్ కార్ప్, ధమ్ము ప్రొడక్షన్స్ బ్యానర్‌లపై రమేష్ కరుటూరి, వెంకి పుషడపు సంయుక్తంగా నిర్మించారు. తాజాగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ట్రైలర్‌లో పాత్ర కోసం పూర్తిగా మేకోవర్ అయిన ఆర్కె సాగర్.. విక్రాంత్ ఐపీఎస్‌గా ఫిట్‌గా, అద్భుతంగా కనిపించారు. తన పర్ఫార్మెన్స్ అదిరిపోయింది. మిషా నారంగ్ తన లవర్‌గా కనిపించి కథకు రొమాంటిక్ టచ్‌ను జత చేసింది. దర్శకుడు రాఘవ్ ఓంకార్ ది 100 చిత్రాన్ని ప్రారంభం నుండి ముగింపు వరకు సస్పెన్స్, థ్రిల్స్‌తో నిండిన మంచి క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందించాడు. శ్యామ్ కె నాయుడు సినిమాటోగ్రఫీ ఆకట్టుకుంటుంది, హర్షవర్ధన్ రామేశ్వర్ పవర్ ఫుల్ సంగీతం యాక్షన్‌ని మరింత బాగా చూపించింది.

పవన్‌కళ్యాణ్, చిత్రంలో ఆర్యే సాగర్

యూత్‌కు బయోపిక్ లాంటి సినిమా

రాజా దారపునేని నిర్మాతగా రాజ్ గురు బ్యానర్‌పై దయానంద్ గద్దం రచనా దర్శకత్వంలో జులై 11వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం వర్జిన్ బాయ్స్. ఈ చిత్రంలో మిత్ర శర్మ, గీతానంద్, శ్రీహాన్, జెన్నీఫర్ ఇమాన్యుల్, రోనిత్, అన్వుల ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో వర్జిన్ బాయ్స్ చిత్ర ట్రైలర్‌ను లాంచ్ చేయడం జరిగింది. అలాగే ఈ సినిమా టికెట్ కొన్న 11 మందిని ఎంపిక చేసి ఐఫో న్లు గిఫ్ట్‌గా ఇస్తామని ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో చిత్ర బృందం తెలిపింది. ఈ సందర్భంగా నిర్మాత రాజా దారపునేని మాట్లాడుతూ... ''ఈ చిత్రానికి వర్జిన్ బాయ్స్ అనే టైటిల్ ఖచ్చితంగా సరిపోతుంది. ఎన్నో సర్‌ప్రైజ్‌లతో ఈ సినిమాతో జులై 11వ తేదీన ప్రేక్షకుల ముందుకు వస్తున్నాము''అని అన్నారు. దర్శకుడు దయానంద్ మాట్లాడుతూ మేము కాలేజీ రోజుల్లో జరిగిన కొన్ని సంఘటనలను ఆధారంగా చేసుకుని ఈ సినిమా చేయడం జరిగిందని తెలిపారు. గీతానంద్ మాట్లాడుతూ ఈ సిని మా యూత్‌కు బయోపిక్ లాంటిదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర శర్మ, రోనిత్, శ్రీహాన్ పాల్గొన్నారు.

మిత్ర శర్మ, గీతానంద్, రాజా దారపునేని, దయానంద్ తదితరులు

Printed and Published by **Anjaiah Polisetty** on behalf of Moveon Media Private Limited, Printed at M/s. JAGATI PUBLICATIONS LIMITED, Sakshi Press, D-75 & C-52, Industrial Estate (APIE), Balanagar-500037 Medchel-Malkajgiri District, TELANGANA and Published from MRL HOUSE, H.No.6-3-663/B, 2nd & 3rd Floor, Behind TOPAZ Building, Punjagutta, Hyderabad-500082, Telangana state, Editor : **Amar Devulapalli**, RNI No. TELTEL/2012/42234. Email Id. editor@manatelangana.org. Phone No.040-23400515

మన తెలంగాణ

మేడ్చల్
వికారాబాద్

www.manatelangana.news

ఆదివారం
6, జులై 2025

3
పేజీలు

హైదరాబాద్ గచ్చిబౌలిలోని సిద్ధిక్‌నగర్‌కు చెందిన గుర్రం రమాదేవి, రమేష్ దంపతుల ఇంటి ఆవరణలో బుధవారం సాయంత్రం బ్రహ్మ కమలం వికసించింది. హిమాలయాల్లో మాత్రమే కనిపించే ఈ బ్రహ్మకమలం తమ ఇంటి ఆవరణలో వికసించడంతో దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.
మన తెలంగాణ/ ఆమనగల్లు

ఏరువాకలో రైతులు

నారును తీస్తున్న మహిళలు

• పంట పొలాల్లో అన్నదాత వరినాట్లతో బిజీబిజీ

• అందుబాటులో ఎరువులు, విత్తనాలు: ఏవో విద్యాధరి

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో అన్నదాతలు పంట పొలాలల్లో చేరి పొలం పనులలో బిజీ బిజీగా ఉన్నారు. గత నెల రోజుల నుండి ఎప్పుడెప్పుడాని ఎదురు చూసిన రైతన్నలకు ఈ వర్షం కాస్త ఊరట నిచ్చిందనే చెప్పాలి.వానాకాలం ప్రారంభం కాకముందె వ్యవసాయ అధికారులు విత్తనాలు , ఎరువులు రైతులకు కావాల్సిన విత్తనాలను సర్వం సిద్ధం చేశారు. ఈ సీజన్‌లో రైతన్నకు ఎరువులు , విత్తనాల కొరత లేకుండా ఉండడంతో రైతులు పొలం పనుల్లో నిమగ్నమైనారు. ప్రభుత్వం ఉప్పటికే రైతులకు పెట్టుబడి సాయం రావడంతో వ్యవసాయంపై పెట్టుబడి పెట్టిందుకు ఏలాంటి సంకోచం లేకుండా పొలం పనుల్లో ఉన్నారు. పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం ఈ నెలలోనే జమ చేసింది. ప్రభుత్వం సీజన్ నుండి కొత్తగా నియంత్రిత సాగు విధానాన్ని ప్రవేశ పుపెట్టడంతో రైతులు ప్రభుత్వం సూచించిన మేరకె పంటలను వేసేందుకు సిద్ధమయ్యారు. అధికారులు ,ప్రజా ప్రతినిధులు సైతం రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నారు. మార్కెట్‌లో కల్తీ విత్తనాలు విక్రయించకుండా కట్టుదిట్టమైనా చర్యలు తీసుకుంది. ప్రభుత్వం పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ ప్రత్యేక నిఘా బృందాలు గ్రామాల్లో పర్యటిస్తు ఇప్పటికే అక్రమ వ్యాపారులపై కేసులు పెట్టి ఆలోచనలో ఉంది. అన్నదాతకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా వ్యవసాయ శాఖ అన్ని విధాలుగా జాగ్రత్తలు తీసుకుంది.

2

మన తెలంగాణ/ ఇబ్రహీంపట్నం

పొలంను ఎద్దులతో దున్నుతున్న రైతు

మెయిన్‌లో...

నిలిచిన వంట గ్యాస్ రాయితీ

• రాయితీ డబ్బుల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులు • మొత్తం చేతి డబ్బులే ఖర్చు చేయాల్సిన పరిస్థితి

• మేడ్చల్ జిల్లాలో 6.11.128 మంది గ్యాస్ వినియోగదారులు • 1,89,945 మంది మహాలక్ష్మి పథకంకు అర్హులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలల్లో 'మహాలక్ష్మి' పథకంలో భాగమైన రూ.500కు గ్యాస్ సిలిండర్' రాయితీ నిలిచింది. వినియోగదారులు రాయితీ డబ్బుల కోసం సుమారు ఆరు నెలలుగా ఎదురు చూస్తున్నారు. ఈ పథకం ప్రారంభించిన నాటి నుంచి కొన్ని నెలల పాటు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో రాయితీ డబ్బులు జమ చేశారు.

మెయిన్‌లో...

మన తెలంగాణ/ మేడ్చల్ జిల్లా

స్పీకర్‌పై వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆరోపణలు సమంజసమేనా ?

• మెతుకు ఆనంద్‌పై కాంగ్రెస్ మర్పల్లి మండల నాయకుల ఆగ్రహం

మర్పల్లి మార్కెట్ ఆవరణలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మన తెలంగాణ/ మర్పల్లి : రాష్ట్రంలో రాజకీయ పార్టీలపరంగా ఎవరికి ఎంత ఉన్నత పదవిలో ఉన్నప్పటికీ, వారి యొక్క సొంత నియోజకవర్గం పార్టీకి సంబంధించిన విషయాలను, కార్యకర్తలకు సంబంధించిన విషయాలను మాట్లాడే అర్హత హక్కు, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు కానీ మంత్రులకు కానీ ఇన్చార్జిలకు కానీ ఉంటుందని, మర్పల్లి మండల కాంగ్రెస్ నాయకులు రామేశ్వర్, పట్లూరు సురేష్, దివాకర్ , శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం మర్పల్లి మార్కెట్ కమిటీ ఆవరణలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారిపై రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ పార్టీకి సంబంధించిన విషయాలను ఎలా మాట్లాడుతారని మాట్లాడటం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. గతంలో స్పీకర్ పదవుల్లో ఉన్నవారు కూడా వారి వారి నియోజకవర్గాలలో పార్టీలకు సంబంధించిన కానీ అభివృద్ధి విషయంలో కానీ కార్యకర్తల విషయంలో గానీ మాట్లాడారన్న విషయాన్ని ఆనంద్ గమనించకపోవడం విచారకరమని వారు పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నవారు ఎవరైనా సరే సొంత నియోజకవర్గం మాట్లాడతారని వారి పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం

మిగతా2లో..

పద్దెనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యం

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే మందిరెడ్డి కిషన్‌రెడ్డి

• డబుల్‌బెడ్రూం ఇండ్లను తక్షణమే అప్పగించాలి

• బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

మెయిన్‌లో...

• లింగంపల్లి గేట్ వద్ద డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సందర్శన

ఫార్మారైతుల ప్లాట్ల

పంపిణీకి సిద్ధం

నరసింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో

ఉద్రిక్తత

• కళాశాల అద్దాలు, చెట్ల కుండీల ధ్వంసం

• యాజమాన్యం, ఎన్ఎస్‌యుఐ నేతల వాగ్వాదం • పోలీసులు అదుపులో ఎన్ఎస్‌యుఐ నేతలు

మెయిన్‌లో...



కళాశాల ఛైర్మన్ నరసింహారెడ్డితో గొడవ పడుతున్న ఏబీవీపీ నాయకులు

వ్యక్తిగత స్వేచ్ఛను హరించే హక్కు 2 ఎవరిచ్చారు?

• చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఫోన్లు ట్యాపింగ్ చేయడం రాజ్యాంగ విరుద్ధం

• షాద్‌నగర్ మార్కెట్ వ్యవసాయ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్‌ఖాన్



కార్మికులే టార్గెట్‌గా గంజాయి విక్రయాలు

• జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారిణి ఉజ్వలరెడ్డి

• రూ. 3.50 లక్షల విలువల గల గంజాయి పట్టివేత

మెయిన్‌లో...

గంజాయి వివరాలను వెల్లడిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

విహారయాత్రలో

విషాదం

మెయిన్‌లో...

• ఇద్దరు మహిళల మృతి

• మరో ముగ్గురికి గాయాలు

• విల్డర్నెస్ రిసార్ట్‌లో ఘటన

ఏరువాకలో రైతులు

మన తెలంగాణ/ ఇబ్రహీంపట్నం : గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో అన్నదాతలు పంట పొలాల్లో చేరి పొలం పనులలో బిజీ బిజీగా ఉన్నారు. గత నెల రోజుల నుండి ఎప్పుడెప్పుడాని ఎదురు చూసిన రైతన్నలకు ఈ వర్షం కాస్తా ఊరట నిచ్చిందనే చెప్పాలి. వానాకాలం ప్రారంభం కాకముందె వ్యవసాయ అధికారులు విత్తనాలు , ఎరువులు రైతులకు కావాల్సిన విత్తనాలను సర్వం సిద్ధం చేశారు. ఈ సీజన్‌లో రైతన్నకు ఎరువులు , విత్తనాల కొరత లేకుండా ఉండడంతో రైతులు పొలం పనుల్లో నిమగ్నమైనారు. ప్రభుత్వం ఉప్పటికే రైతులకు పెట్టుబడి సాయం రావడంతో వ్యవసాయంపై పెట్టుబడి పెట్టెందుకు ఏలాంటి సంకోచం లేకుండా పొలం పనులలో ఉన్నారు. పెట్టుబడి సాయం క్రింద ప్రభుత్వం ఈ నెలలోనే జమ చేసింది. ప్రభుత్వం సీజన్ నుండి కొత్తగా నియంత్రిత సాగు విధానాన్ని ప్రవేశ పుపెట్టడంతో రైతులు ప్రభుత్వం సూచించిన మేరకె పంటలను వేసేందుకు సిద్ధమైనారు. అధికారులు ,ప్రజా ప్రతినిధులు సైతం రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నారు. మార్కెట్‌లో కల్తి , విత్తనాలు విక్రయించకుండా కట్టుదిట్టమైనా చర్యలు తీసుకుంది. ప్రభుత్వం పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ ప్రత్యేక నిఘా బృందాలు గ్రామాలలో పర్యటిస్తు ఇప్పటికే అక్రమ వ్యాపారులపై కేసులు పెట్టి ఆలోచనలో ఉంది. అన్నదాతకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా వ్యవసాయ శాఖ అన్ని విధాలుగా జాగ్రత్తలు తీసుకుంది.

వర్షంతో రైతన్నలు పొలం పనులలో బిజీబిజీ

ఇటివల కురుస్తున్న వర్షాలకు రైతులు పొలం బాట పట్టారు. దీంతో రైతులు పొలం పనులలో బిజీ బిజీగా ఉన్నారు. ఉదయం నుండి వర్షంను లెక్కచేయక నారుమడులను తయారు చేసి వరినాట్లకు సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వం ముందస్తుగానే పంట పెట్టుబడి సాయం రైతుల ఖాతాలో ఈ నెలలోనే జమ చేసిన సంఘతి తెలిసిందె. దీంతో రైతులు పెట్టు బడి సాయంతో రైతన్నలు ఎరువులు , విత్తనాలు కొనుగోలు చేశారు.. ఈ ఏదాది రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం డివిజన్‌లోని మంచాల, యాచారం, ఇబ్రహీంపట్నం , అబ్దుల్లాపూర్ , హయత్‌నగర్, మాడ్గుల మండలాలలో మొత్తం సాగు లక్ష్యం గతం కన్నా ఎక్కువ సాగు చేసేందుకు వ్యవసాయాఖ సిద్ధంగా ఉందని చెప్పారు. రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రవేటు డీలర్ల వద్ద ఎరువులు, అందుబాటులో ఉంచారు.

కల్తి విత్తనాలకు తావు లేకుండా కఠిన చర్యలు

ఇబ్రహీంపట్నం డివిజన్‌వ్యాప్తంగా ఈ ఏడు ఖరీఫ్‌లో 90 వేల హెక్టార్లను లక్ష్యంగా చేసుకున్నామని ఇబ్రహీంపట్నం ఏడిఏ సుజాత తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల వారిగా వెళ్ళి ఏ పంటలను వేశారో పరిశీలించి రైతుల వారిగా లిస్టు ఆదారంగానే పంటల నమూన పట్టిక తయారు చేయడం జరిగిందని చెప్పారు.. ఏది ఏమైనప్పటికి వ్యవసాయ శాఖ అధికారులు నేరుగా రైతుల వద్ద సేకరించిన పంటల వివరాలు . రైతులకు అందులబాటులో ఎరువులు విత్తనాలు ఉంచామని తెలిపారు. కల్తి విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బాధితుడికి ఎల్ఓసి చెక్కు అందజేత

బాధిత కుటుంబసభ్యులకు చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే

మన తెలంగాణ/ ఆమనగల్లు : ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు పట్టణానికి చెందిన ఆయుబు అనారోగ్యానికి గురై హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యం ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అభ్యర్థించగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రెండు లక్షల ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించారు. అట్టి చెక్కును శనివారం నగరంలోని తన నివాస గృహంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తల్లోజు రామకృష్ణ, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

చిన్నారుల వైద్యానికి ఆర్థిక సాయం

నగదును అందజేస్తున్న మాజీ ఎంపీపీ

మన తెలంగాణ/ ఆమనగల్లు: ఆమనగల్లు మండలం మేడిగడ్డ గ్రామ పంచాయతీకి చెందిన మధు ఇటీవల ఆత్మహత్యకు పాల్పడింది. ఈ క్రమంలో మృతురాలికి ఇద్దరు కవల పిల్లలు ఉన్నారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితి బాగాలేక ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న తండ్రి గోపికి శనివారం తండావాసులు తోచిన విధంగా 52800 రూపాయల ఆర్థిక సాయం అందించారు. అందులో భాగంగా మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగ్లీ రాములు రూ. 10 వేలు, మాజీ ఎంపీపీ నేనావత్ అనిత విజయ్ రూ.5 వేల నగదును అందించారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని తండ్రి గోపి ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో తండావాసులు కృష్ణ, తౌర్య, శంకర్, పాండు, రాజ్ కుమార్, రమేష్, మణిపాల్, రఘు తదితరులు ఉన్నారు.

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా రాచమల్ల ప్రవీణ్ గుప్తా

నియామక పత్రం అందుకుంటున్న రాచమల్ల ప్రవీణ్ గుప్తా

మన తెలంగాణ/మంచాల: మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా రాచమల్ల ప్రవీణ్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం మండల కేంద్రంలో ఆ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు తాడేపల్లి వెంకటేశం గుప్తా, జిల్లా కోశాధికారి వనపర్తి బద్రినాథ్ గుప్తా సమక్షంలో సమావేశం నిర్వహించి అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంపై ప్రవీణ్ గుప్తా జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు చీకటిమల్ల హనుమంత్ గుప్తా, బిలకంటి బాలజీ గుప్తా, చంద్రమౌళి, సాతెల్లి శ్రీను, కండె మల్లేష్, విడియాల వెంకన్న, నరేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

9న మహేశ్వరం వ్యాపార సముదాయాల సంఘం సమావేశం

మన తెలంగాణ/మహేశ్వరం: మహేశ్వరం పట్టణ కేంద్రం ఘడికోట ప్రాంగణంలో మహేశ్వరం వ్యాపార సముదాయాల సంఘం కార్యకవర్గ సమావేశం నిర్వహించారు. సంఘం అధ్యక్షులు ఓగ్గుశ్రీశైలం మాట్లాడుతూ ఈనెల 9న మహేశ్వరం గ్రామానికి చెందిన 20 దుకాణాల సముదాయం ప్రమాణ స్వీకారోత్సవం ఉంటున్నందున 20 దుకాణాల వ్యాపారస్తులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో అధ్యక్షుల ఓగ్గు శ్రీశైలం,ఉపాధ్యక్షులు ఎంఎ సలీమ్,ఎం,మహేష్,ప్రధాన కార్యదర్శి పులిపాటి శ్రీనివాస్,కార్యదర్శులు కాశాధికారులు ఉపకోశాధికారులు ప్రచార కార్యదర్శులు వర్తక సంఘం అధ్యక్షులు హర్వేర్‌షాఫ్ అధ్యక్షులు అటోమోబైల్ అధ్యక్షులు మెడికల్ షాప్ అధ్యక్షులు మోదిని శివప్రసాద్,ఇంటర్‌నేట్,బ్యాంగిల్,హోటల్, మంగలిషాప్. టైలర్,పోటోస్టుడియో సంఘాల నాయకులు హాజరు కావాలని కోరారు.

9న అఖిల భారత సార్వత్రిక సమ్మె

మన తెలంగాణ/మహేశ్వరం : జూలై 9న జరిగే అఖిల భారత సార్వత్రిక విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి బి.దత్తు నాయక్ అన్నారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గంలో ఏఐటియుసి దత్తునాయ క్,, ఐఎన్‌టియుసి మండల అధ్యక్షులు శివలు పాల్గొన్నారు. సమావేశం సిపిఐ మండల కార్యదర్శి పి.దేవేందర్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈసందర్భంగా వారు బి.దత్తునాయక్ శివలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్‌కోడ్‌లు తెచ్చి కార్మిక హక్కులను హరిస్తుందని లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దుచేయాలని 29న కార్మిక చట్టాలను పురుద్ధరించాలని డిమాండ్ చేశారు.సార్వత్రిక సమ్మెలో యావత్ కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.తుక్కుగూడ, మంఖాల్,రావిరాల,ఆదిబట్ల మహేశ్వరం,కందుకూర్,ప్రాంతాల ప్రజలు వేలాది మంది కార్మికులు పనిచేస్తున్నారని వారికి ఆరోగ్య భీమా వంటి సౌకార్యం లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కారించాలని వారు డిమాండ్ చేశారు. దేవేందర్‌గౌడ్,కె.రాజు, యాదగిరి,శివ, రమేష్,జోసఫ్ పాల్గొన్నారు.

మెడిసిటీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మన తెలంగాణ/మేడ్చల్: మేడ్చల్ మండలం ఘనపూర్ గ్రామ పరిధిలోని మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. మెడిసిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎంఐఎంఎస్) కాలేజీలో 2005 లో చేరి వైద్య విద్య ద్వారా వైద్య వృత్తిలోనికి ప్రవేశించి 20 సంవత్సరములు పూర్తి చేసుకొన్న పూర్వ విద్యార్థుల బృందం కళాశాలను సందర్శించి సంబరాలను జరుపుకున్నారు. కళాశాల ఆడిటోరియంలో చిరస్మరణీయమైన పునఃకలయిక కోసం ప్రపంచం నలుమూలనుండి పూర్వ విద్యార్థులు విచ్చేశారు. వారందరికీ మెడిసిటీ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ రాకేష్ రెడ్డి సంస్థలోని ఇతర సభ్యులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అధ్యక్షుడు, ప్రొఫసర్ కె.శివ రామకృష్ణ, మాట్లాడుతూ తిరిగి వచ్చిన పూర్వ విద్యార్థులకు హృదయపూర్వక స్వాగతం పలికారు, పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్ యొక్క లోతైన ప్రాముఖ్యతను సంస్థతో దాని శాశ్వత సంబంధం యొక్క అవసరాన్ని వివరించి తెలిపారు. మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఎందరినో మంచి పట్టభద్రులుగా తీర్చిదిద్దిందని, వారందరినీ భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా విజయవంతమైన వైద్యులుగా మారడానికి అవసరమైన దారిని చూపిందని అన్నారు. పూర్వ విద్యార్థులు ఎలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించాలనుకున్న మెడిసిటీ కళాశాల తోడుగా నిలుస్తుందని తెలిపారు. మెడిసిటీలో వైద్య విద్యను పూర్తి చేసుకొని ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ 25 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శైలేంద్ర, అధ్యాపకులు హాజరయ్యారు. అనంతరం పూర్వ విద్యార్థులు తరగతి గదులను సందర్శిస్తూ తాము చదువుకున్న రోజులను గడిపిన క్షణాలను గుర్తు తెచ్చుకొన్నారు. అనంతరం క్యాంపస్ చుట్టూ కలియతిరుగుతూ పాత జ్ఞపకాలను గుర్తుకు చేసుకున్నారు.

గీత కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

మన తెలంగాణ/ ఇబ్రహీంపట్నం : తాటీ చెట్టుపై జారీ పడి మృతి చెందిన గుండ్ల జంగయ్యగౌడ్ కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ కల్లుగీత వృత్తి సంఘం అధ్యక్షులు టి.దానయ్యగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలియజేస్తు ..జీవనోపాధికై శుక్రవారం తాటి చెట్టు ఎక్కుతుండగా జారీ పడి మృతి చెందిన విషయం తెలిసిందెనని చెప్పారు. ఆయనకు ఏలాంటి ఆస్తులు కానీ ఆదాయం కానీ లేవు. వృత్తినే నమ్ముకొని జీవణం కొనసాగిస్తున్నారు. నిరుపేద కుటుంబమైనా గుండ్ల జంగయ్య కుటుంబానికి ప్రభుత్వం రూ.20 లక్షల ఎక్స్ గ్రేషియే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వ్యక్తిగత స్వేచ్ఛను హరించే హక్కు ఎవరిచ్చారు?

మన తెలంగాణ/షాద్‌నగర్: వ్యక్తిగత స్వేచ్ఛను హరించే హక్కు బిఆర్ఎస్ నేతలకు ఎవరు ఇచ్చారని మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ బాబర్‌ఖాన్ ప్రశ్నించారు. శనివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబర్‌ఖాన్ మాట్లాడుతూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఫోన్లు ట్యాపింగ్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని, ప్రజాస్వామ్య దేశంలో ఎవరు ఎవరితోనైనా మాట్లాడే స్వేచ్ఛ ఉంటుందని, ఫోన్ ట్యాపరింగ్ చేయడం అంటే వ్యక్తి గత స్వేచ్ఛను హరించడమేనని వాపోయారు. ఫోన్ ట్యాపరింగ్‌లో వ్యక్తిగత సంభాషణ విన్నోడు తెలిస్తే వారిని బట్టలూడదీసి కొట్టడం ఖాయమని హెచ్చరించారు. పదేళ్ళు అధికారంలో ఉండి ఫోన్ ట్యాపరింగ్ చేయడమే కాకుండా కాంగ్రెస్ నాయకులను బెదిరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ నుండి ఏసిపి వెంకటగిరి నుండి తమకు ఫోన్ ట్యాపరింగ్ అయిందని సమాచారం వచ్చిందని, విచారణకు హాజరు కావాలని చెప్పారని వివరించారు. యువ నేతను విమర్శించారని ఆరోపిస్తూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ 48గంటల్లో సమాదానం చెప్పాలని లేనిపక్షంలో న్యాయపరంగా విచారణతోపాటు తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించడం ఏమిటని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపరింగ్ విషయంలో బిఆర్ఎస్ నేతలు పెట్టిన మీడియా సమావేశానికి ఏమి సంబందమో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ధ్యునాయక్ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి ఎమ్మెల్యేకు బిఆర్ఎస్ నేతలు వార్నింగ్ ఇవ్వడం వెనుక అంతర్యమేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన బాబర్ ఖాన్ నుండి మొదలుకొని రఘునాయక్, కృష్ణారెడ్డి, జమ్మద్‌ఖాన్, శ్రావణి వంటి వారి ఫోన్లు ట్యాపరింగ్ చేశారని స్వయంగా పోలీసులు విచారణకు రావాలని నోటీసులు సైతం ఇచ్చారని తెలిపారు. ఇంత జరుగుతుంటే స్థానిక బిఆర్ఎస్ నేతలు మన్నె నారాయణ, లక్ష్మణ్‌నాయక్, పిల్లి శేఖర్, గుండు అశోక్, శీలం శ్రీకాంత్, జుపల్లి శంకర్, సంజునాయక్‌లపై షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఫోన్ ట్యాపరింగ్ విషయంలో ఇప్పటికే సిటి అధికారులు దర్యాప్తు చేస్తుంటే వీళ్లు ఎందుకు నోరు పారేసుకుంటున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మీడియాలో వార్తలు రాస్తే బెదిరించడం, మీడియా సంస్థలపై దాడులు చేయడం రాజ్యాంగ విరుద్ధమని, తక్షణమే వీరిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో కొత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, ఓబిసి సెల్ తాలుకా చైర్మెన్ చంద్రశేఖర్, శంకరయ్యలు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్లు అందజేత

ఫోన్లను అందిస్తున్న సీఐ గంగాధర్

మన తెలంగాణ/కడ్తాల్ : పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అతి తక్కువ సమయంలోనే రికవరీ చేసి బాధితులకు కడ్తాల్ సీఐ చందా గంగాధర్ అందజేశారు. హైదరాబాద్ కు చెందిన నాగేందర్ మైసిగండిలో సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడు. కడ్తాల్ చెందిన ఆదిత్య కడ్తాల్ లో తన ఫోన్ పోగొట్టుకున్నాడు. శనివారం బాధితులకు పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్ఐలు వరప్రసాద్, చంద్రశేఖర్, ఏఎస్ఐ బాల్ రెడ్డి , క్రైమ్ కానిస్టేబుల్ రామకోటి లతో కలిసి సిఐ గంగాధర్ అందించారు. సిఈఐఆర్ వెబ్ సైట్ లో నమోదు Aచేయాలని. అలా చేస్తే మీ ఫోను వాడాలి అన్న, కొత్త సిమ్ వేసి యూజ్ చెయ్యాలి అనుకున్న రాదని, వేరే వాళ్ళకి ఇచ్చిన వెంటనే తెలిసిపోతుందని సీఐ తెలిపారు.

7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మన తెలంగాణ/మహేశ్వరం: దేశ కులవ్యవస్థలో అణగారి పోయిన కులాలన్ని ఆకులం సామాజిక చైతన్యమై అంతిమంగా మహాజన సమూహంగా అన్ని కులాలు ఏకం కావాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పిఎస్ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల ఇంచార్జీ బక్కని రవి అన్నారు.ఈసందర్భంగా ఘట్టుపల్లిలో గ్రామంలో ఆయన మాట్లాడుతూ జూలై 7న ఎమ్మార్పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంద కృష్ణమాదిగ జన్మదినాన్ని ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ జన్మదిన వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించాలని కార్యకర్తలను పిలుపు నిచ్చారు.అణగారిన కులాల్లో సామాజిక చైతన్యానికి రగిలించాలని ప్రతి కులం తమ అస్తిత్వాన్ని చాటుకోవాలని సంఘం ఏర్పాటు చేసుకొని పోరాట బాటలోకి వచ్చాయని వారికి కావాల్సినంత ప్రోత్సాహాన్ని సహకారాన్ని మంద కృష్ణమాదిగ అందించారన్నారు.అందుకే ఎమ్మార్పిఎస్ ఉద్యమం కేవలం మాదిగలకే పరిమితం కాకుండా అన్ని అణగారిన కులాల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు.కార్యక్రమంలో ఎర్రగడేష్, కృష్ణ,ఎర్రనవీన్‌కుమార్,ఎర్రశివ,రవి,ప్రవీణ్, బావ య్య, బి.రవి ,రాము చంద్రి,కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పెన్షన్లను మంజూరు చేయాలి

మన తెలంగాణ/ ఇబ్రహీంపట్నం : పెండింగ్ పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని ఎన్పీఆర్‌డీ ప్రధాన కార్యదర్శి జెర్కోని రాజు ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. శనివారం మండల ...తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 43.02 లక్షల మంది వికలాంగులు ఉన్నారని వీరిలో 24.85 లక్షల మంది చేయూత పెన్షన్‌కోసం ధరాఖాస్తు చేసుకుని పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. తెలంగాన ప్రభుత్వం తక్షణమే చట్టం చేసి వికలాంగులకు పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేయాలని డి మాండ్ చేశారు. సంఘం నాయకులు కలెడ్ బాయి పాల్గొన్నారు.

స్పీకర్‌పై వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే...

(మొదటి పేజీ తరువాయి)

లాల్ బద్రి స్టేడియంలోజరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశానికి సంబంధించి స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు కాంగ్రెస్ పార్టీ గురించి మాత్రమే మాట్లాడారని, మరే ఇతర పార్టీల గురించిమాట్లాడలేదని వారు గుర్తు చేశారు. ఇతర పార్టీలకు సంబంధించిన విషయాలను మాట్లాడేటప్పుడు ఆత్మ విమర్శ చేసుకొని మాట్లాడాలని వారు సూచించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పాలించిన పది సంవత్సరాలలో గ్రామాలలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని వారు దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వికారాబాద్ నియోజకవర్గానికి సుమారుగా 800 కోట్ల రూపాయల నిధులు రోడ్ల కోసం వచ్చాయని పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు. ఐదేండ్ల మీ పదవి కాలంలో మీరు మీతో పాటు అనుచరులు ఆస్తులు పెంచుకున్నారే తప్ప బీద ప్రజలకు కార్యకర్తలకు ఎటువంటి ఆర్థిక సహాయాలు చేసిన పాపాన పోలేరని ఘాటు విమర్శలు చేశారు. మర్పల్లి మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు విషయమై ప్రసాద్ కుమార్ గారికి అన్ని విషయాలు తెలుసని అందరికి మంచే చేస్తారని వారి నిర్ణయానికి మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఐక్యమత్యంగా ఉంటుందని ఈ విషయమై రెండు రోజుల క్రితం భూ బాధితులతో సమావేశం నిర్వహించి వారిని మభ్య పెడుతు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు చూస్తుండటం విచారకరమని వారు పేర్కొన్నారు. మర్పల్లి రోడ్డు వెడల్పు పనులకు రూ. 12 కోట , 780ఇదిరమ్మ ఇల్లు మంజూరైయాయ్యని, రైతు భరోసా పథకం కింద రైతులకు డబ్బులను వేశారని పేర్కొన్నారు. ఎవరైనా సరే ఎదుటి వ్యక్తులను విమర్శించేముందు సంబంధిత విషయాలపై పూర్తి అవగాహన ఉండి విమర్శించాలని లేనిపోని నిరాధారణ విమర్శలు చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఆనంద్ పై తీవ్రంగా వారు మండిపడ్డారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడిన విషయమై కాంగ్రెస్ పార్టీ గురించి నాయకుల గురించి మాత్రమే మాట్లాడారని వేరే వ్యక్తుల విషయం కానీ పార్టీల విషయం కానీ మాట్లాడలేదన్న విషయం మీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. మీ ప్రభుత్వంలో ఒకరిద్దరికీ దళిత బంధు ఇచ్చి చేతులు దులుపుకున్నారని డబుల్ బెడ్రూంలను ఇవ్వలేదని, రేషన్ కార్డులు ఇవ్వలేదని, వ్యవసాయ పరికరాలు ఇవ్వలేదని వారు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో దళితులకు అత్యున్నతమైన పదవులు లభిస్తున్నాయని, పదవులు లభించడం మీకు ఇష్టం లేదా అంటూ వారు ప్రశ్నించారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన స్కీం లన్ని స్కామ్ట్ గా మారాయని వారు పేర్కొన్నారు.అభివృద్ధి విషయంలో మీ అయనలో జరిగిన అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ అధికారంలో జరిగిన అభివృద్ధి విషయమై చర్చించేందుకు మీరు సిద్ధంగా ఉన్నారా అంటూ వారు ప్రశ్నించారు. సమావేశంలో మర్పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు సురేష్ యాదవ్, సీనియర్ నాయకులు రాములు యాదవ్, ఉప్పరి నగేష్, కాల్ కూడా రాచన్న అశోక్ రెడ్డి మల్లికార్జునగిరి అశోక్ సాయి పటేల్ అబ్రహం, రతన్, శ్రీనివాస్, వినోద్ స్వామి లడ్డు హర్ష వర్ధన్, వివిధ గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు ఉన్నారు.

మాజీ సిఎం కెసిఆర్‌కు ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి పరామర్శ

మన తెలంగాణ/షాద్‌నగర్: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. శనివారం హైద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి తోపాటు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, సీనియర్ నేత రావుల చంద్రశేఖర్‌రెడ్డి, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నట్లు ఎమ్మెల్సీ తెలిపారు. త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో బయటకు రావాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతోపాటు నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని నేతలు ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగానికి సిద్ధమైన కెసిఆర్ ఆరోగ్యంగా ఉండాలని భగవంతుడిని వేడుకున్నట్లు తెలిపారు.

యువత రాజకీయాల్లో రాణించాలి

మన తెలంగాణ/ ఆమనగల్లు : చట్టసభల్లో బలమైన చర్చలు జరగాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్కమల్ల జగన్, ఆదివాసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కృష్ణ నాయక్ ఆకాంక్షించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అబ్బుల్ అలీమ్ జన్మదిన వేడుకలు పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అలీమ్ కు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జగన్, కృష్ణ నాయక్ మాట్లాడుతూ..దేశ రాజకీయాల్లో పాతతరం అంతరించిపోయిందనీ, మారుతున్న రాజకీయ పరిస్థితుల్లో యువత రాజకీయాల్లోకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్ఎస్ఈయూఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, సోషల్ మీడియా కన్వీనర్ దేవరశెట్టి మహేష్, శేఖర్ గౌడ్, గౌస్, శ్రీను, కుమార్ గౌడ్, సురేష్ నాయక్, అంజాత్ తదితరులు ఉన్నారు.

శంషాబాద్‌లో బీఎస్పీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఈసి సమావేశం

మన తెలంగాణ/శంషాబాద్: రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆదేశాల మేరకు శంషాబాద్ లో రాజేంద్రనగర్ నియోజకవర్గం కార్యవర్గ సమీక్ష సమావేశం రాజేంద్రనగర్ అసెంబ్లీ అధ్యక్షులు యాప చెట్టు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బహుజన్ సమాజ్ పార్టీ మహోన్నత యుల ఆశయాల సిద్ధాంతాలతో బడుగు బలహీన వర్గాల కోసం పని చేస్తున్నటువంటి పార్టీ బిఎస్పి పార్టీ అని యొక్క సమావేశంలో పాల్గొన్న అసెంబ్లీ ఇన్చార్జిలకు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, బీఎస్పీ పార్టీ సిద్ధాంతాలతో నియోజకవర్గ పరిధిలో కమిటీలను వేస్తూ పార్టీని బలోపేతం చేయడమే తమ లక్ష్యంగా బిఎస్పి పార్టీ ముందుకు సాగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మల్ల గళ్ళ యాదన్న, సయ్యద్ హబీబ్, బూడిద దశరథ్, అబ్దుల్ ఖలీల్, ఆదిలా శ్రీనివాస్, దేశపాగ రవితేజ, అశోక్, పెద్ద గండు నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు టీకాలు వేయించాలి

మన తెలంగాణ/ శంకర్ పల్లి: కుక్కలకు వచ్చే ప్రాణాంతక వ్యాధి రేబీస్ ను అరికట్టేందుకు పెంపుడు కుక్కల యజమానులు యాంటీ రేబిస్ టీకాలను వేయించుకోవాలని శంకర్ పల్లి పశువైద్యాధికారి డాక్టర్ మానసారెడ్డి తెలిపారు. శనివారం ప్రపంచ జోనోటెక్ డేను పురస్కరించుకొని మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో కుక్కలకు యాంటీ రాబిస్ టీకాలను వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ రేబిస్ వ్యాధి ప్రాణాంతకమైనదని తెలిపారు. అందుకోసం మండలంలోని ప్రతి కుటుంబంలో ఉన్న తమ పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాను వేయించుకోవాలని సూచించారు. ఈ టీకా తో రేబిస్ వ్యాధిని నియంత్రించవచ్చని తెలిపారు.

9న దేశవ్యాప్త కార్మికుల సమ్మె

మన తెలంగాణ/శామీర్ పేట : దేశవ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు శామీర్ పేట మండల అధ్యక్షుడు కిష్టప్ప పిలుపునిచ్చారు. శనివారం అలియాబాద్ మున్సిపాలిటి వద్ద మున్సిపల్ కార్మికులతో కలిసిదేశవ్యాప్త కార్మికుల సమ్మె 'పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 9నదేశవ్యాప్తంగా చేపడుతున్న సమ్మెలో కేంద్ర, రాష్ట్ర, కార్మిక సంఘాలు ఫెడరేషన్లు, అసోసియేషన్లు అన్నిరంగాల కార్మికులు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులుసుధాకర్, ముత్యాలు, హరికృష్ణ, ఆరోగ్యం, అనిత, లక్ష్మి, లావణ్య, పోచయ్య, సంగప్ప, శోభ, కృష్ణవేణి,నవనీత, భారతమ్మ, సత్యనారాయణ పాల్గొన్నారు.

బాసర ట్రిపుల్ ఐటికి ఎంపికైన ఇర్విన్ విద్యార్థులు

మన తెలంగాణ/మాధ్గుల: రంగారెడ్డి జిల్లా మాధ్గుల మండలం ఇరవైన్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు బాసర ట్రీబుల్ ఐటీ కి ఎంపికయ్యారు. ఇరవైన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ట్రిబుల్ ఐటీ బాసర ఎంపికలో మహా ప్రభంజనం సృష్టించారు.. పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించి అందరి ప్రశంసలు అందుకున్న ఇర్విన్ విద్యార్థులు, అదే స్ఫూర్తితో రాష్ట్రంలోని అత్యుత్తమ టెక్నాలజికల్ యూనివర్సిటీ అయిన ట్రిపుల్ ఐటి బాసర క్యాంపస్ కు 8 మంది విద్యార్థులు ఎంపికైనారు. రంగారెడ్డి జిల్లా నుంచి బాసర మరియు మహబూబునగర్ క్యాంపస్ లకు మొత్తం 59 మంది విద్యార్థులు ఎంపిక కాగా, ఒక్క ఇర్విన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచే ఏకంగా 8 మంది విద్యార్థులు ఎంపికై ప్రభంజనం సృష్టించారు. బాసర ట్రిబుల్ ఐటీ యాజమాన్యం విడుదల చేసిన ఫలితాల్లో జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో ఇర్విన్ పేరును మరోసారి మారుమోగించారు.

బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులు

రాజమౌని అశ్విని,మారం సౌమ్యశ్రీ,పాలకూర్ల స్పందన,సామల రమ్యశ్రీ,, మహమ్మద్ జునేద్,ఆకుతోట స్నేహిత్, ఆకుతోట స్రోహిత్,కేశమోని వైష్ణవిలు ఉన్నారు.బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థులు ఆరు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించనున్నారు. బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.39 కోట్లకు పైగా నిధులు

మన తెలంగాణ/షాద్‌నగర్: మున్సిపాలిటి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ39.72కోట్లకు పైగా నిధులు మంజూరు చేసిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. శనివారం షాద్‌నగర్ మున్సిపాలిటి పరిధిలోని ఆరు వార్డుల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సుడిగాలి పర్యటనలు చేసి రూ.21.58కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. స్థానిక మున్సిపల్ కమీషనర్ సునీతారెడ్డి ఆధ్వర్యంలో సిసి రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటికి చెందిన మాస్టర్ ప్లాన్‌ను సక్రమంగా ఏర్పాటు చేయకపోవడం వల్లనే అభివృద్ధి పనులు అస్తవ్యస్థంగా మారినట్లు వివరించారు. మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఇష్టానుసారంగా వ్యవహరించడంతోనే షాద్‌నగర్‌కు ఈ దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. వేల కోట్ల నిధులు గత పాలకుల నిర్లక్ష్య వైఖరీ కారణంగా బుడిదలో పోసిన పన్నీరు మాదిరిగా తయారైందని తెలిపారు. గతంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రామాణాలు ఏమి పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపటడం వల్ల పూర్తిగా దెబ్బతిన్నాయని వివరించారు. పార్కులు, సిసిరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిగణలోకి తీసుకొని రాజకీయాలకు అతీతంగా నాణ్యత ప్రమాణాలతో చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మున్సిపాలిటిని అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే రూ.39కోట్లకు పైగా నిధులు తీసుకువచ్చామని, మరో రూ.50కోట్ల నిధులకు ప్రతిపాధనలు పంపించడం జరిగిందని గుర్తు చేశారు. దినదినంగా మున్సిపల్ విస్తరిస్తుందని, అభివృద్ధి, సంక్షేమాన్ని పూర్తి స్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్ళెందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు అభివృద్ధి పనులు ప్రణాళిక బద్దంగా అమలు చేసే విధంగా కృషి చేయాలని సూచించారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నదే లక్ష్యం

త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నదే లక్ష్యంగా పని చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. మున్సిపాలిటిలో ఉన్న 28వార్డులతోపాటు కొత్తగా మరికొన్ని వార్డులు విస్తరించే అవకాశాలు ఉంటాయని, ఎన్ని వార్డులు అనే విషయంపై స్పష్టత లేదని వివరించారు. ఎన్నిక వార్డులు విస్తరించినా కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవులతోపాటు నామినేటేడ్ పోస్టులు వస్తాయని గుర్తు చేశారు. ప్రభుత్వ స్థలాలతోపాటు పార్కులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఇందుకు ప్రజలందరు సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, మాజీ చైర్మన్ విశ్వం, నేతలు సయ్యద్ ఇబ్రహీం, మహ్మద్ ఇబ్రహీం, జమ్మద్‌ఖాన్, సర్వర్‌పాషా, శ్రావణి, చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, లింగారెడ్డిగూడ అశోక్‌లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసుల పహరాలో ఎన్కెపల్లి భూముల సర్వే

- భూములు లాక్కుంటే ఆత్మహత్యలే దిక్కంటున్న రైతులు

మన తెలంగాణ /మొయినాబాద్: తమకు భూమి కేటాయించినప్పుడు ఆ భూమిలో బండరాళ్లు, చెట్ల పొదలు ఉన్నాయని, ఆ భూమిని సాగు చేసుకొని జీవనం సాగిస్తుంటే ప్రభుత్వం తమపై పిడుగులా పడిందని మొయినాబాద్ మండలంలోని ఎన్కెపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ తాత ముత్తాతల నుంచి సాగు చేసుకుంటున్న భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని, కాంగ్రెస్‌ను నమ్మి ఓటు వేస్తే తమపైనే పడి వేధిస్తోందని మండిపడ్డాడు. ఈ సందర్భంగా మండలంలోని ఎన్కెపల్లి గ్రామంలో హెచ్ఎండీఏ, రెవెన్యూ అధికారులు సర్వే చేశారు. దీంతో భూ బాధితుల్లో మరింత ఆందోళన నెలకొని ఆందోళనకు దారి తీసింది. గ్రామంలోని సర్వే నెంబర్ 180లోని 99.14ఎకరాల భూమిని ప్రభుత్వం గోశాలకు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ విషయమై ఇంత వరకు సాగులో ఉన్న రైతులకు ప్లాట్లను పరిహారంగా ఇచ్చి భూములను తీసుకుందామని ప్రభుత్వం భావించింది. పలు మార్లు రెవెన్యూ అధికారులతో రైతులు చర్చలు జరిపి ఎకరానికి 200గజాల స్థలం ఇస్తామని చెప్పారు. అధికారులు చర్చలు జరిపినప్పుడు రైతులు సంతృప్తి చెందకపోవడంతో 300గజాల స్థలం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని అధికారులు తెలిపారు. దీంతో రైతులు ఎకరానికి 500గజాల స్థలం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై అధికారులు అంగీకరించకపోవడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు నడుచుకుంటామని తెలిపారు. భూములను తీసుకోవడంలో జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి తీసుకురావడంతో అధికారులు చేసేదిలేక సర్వేకు సిద్ధమయ్యారు. చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, హెచ్ఎండీఏ అధికారులు భారీ పోలీసు బందోబస్తు మధ్య సర్వే చేయించారు. భూమికి రెండు వైపులా బారీకెడ్లను ఏర్పాటు చేసి పోలీసుల పహరా మధ్య సర్వే చేశారు. 200మందికిపైగా పోలీసు బలగాలు రావడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలి

మన తెలంగాణ/యాచారం: ఉపాధి హామీ రక్షణ కోసం ఈ నెల 9వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య,రాష్ట్ర కమిటీ సభ్యురాలు సిహెచ్.పుష్ప పిలుపునిచ్చారు.శనివారం యాచారం మండలం మొగుళ్లవంపు గ్రామంలో ఉపాధి కూలీలతో కలిసి మాట్లాడారు.ఎర్రజెండా పోరాటాల ఫలితంగా గ్రామీణ పేదలకు ఆసరాగా నిలుస్తున్న ఉపాధిహామీ చట్టాని నిర్వీర్యం చేసే కుట్ర కేంద్రంలోని బిజెపి సర్కార్ పన్నుతుందని వారు ఆరోపించారు.అందులో భాగంగానే బడ్జెట్‌లో రూ.2.50కోట్ల నుంచి రూ.86వేల కోట్లకు కుదించి ఉపాధి హామీ పథకానికి కోత విధించిందని మండిపడ్డారు.ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడం కోసం 9న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్‌లో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

మత్తు పదార్థాలు దొరికితే కఠిన చర్యలు

మన తెలంగాణ /నందిగామ: ఎవరైనా మత్తు పదార్థాలు వాడినట్లుకానీ, లేదంటే ఇళ్లు, పరిసరాల్లో మత్తు పదార్థాలు దొరికితే కఠిన చర్యలు తప్పవని నందిగామ సీఐ ప్రసాద్ అన్నారు. నందిగామలో 11కిలోల గంజాయి పట్టుబడిన నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నందిగామ పారిశ్రామికవాడలో ఉత్తరభారతీయులు అధికంగా ఉంటారని, అయితే స్థానికంగా పరిశ్రమల్లో పని చేసే కార్మికులను లక్ష్యంగా చేసుకొని గంజాయి ముఠా వ్యాపారం చేస్తుందన్నారు. కార్మికులు సైతం మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించినట్లు గుర్తిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు.

కంటి వైద్య శిబిరం అభినందనీయం

- కల్వకుర్తి సీనియర్ న్యాయమూర్తి శ్రీదేవి

మన తెలంగాణ/ ఆమనగల్లు : ఉచిత కంటి వైద్య శిబిరం అభినందనీయం అని కల్వకుర్తి సీనియర్ న్యాయమూర్తి శ్రీదేవి అన్నారు. కల్వకుర్తిలో టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శనివారం న్యాయమూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యులు అందిస్తున్న సేవలను పరిశీలించారు. శిబిరంలో 600 మందికి పరీక్ష నిర్వహించి అందులో 35 మంది కి చికిత్సలకు ఎంపిక చేసి 300 మందికి కంటి అద్దాలను పంపిణీ చేసినట్లు రాఘవేందర్ రెడ్డి తెలిపారు

సత్తా చాటిన మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు

మన తెలంగాణ/మేడ్చల్ : మల్లారెడ్డి మహిళ ఇంజినీరింగ్ కాలేజ్ 20212025 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ప్రాంగణ నియామకాల్లో సత్తా చాటారు. మల్లా రెడ్డి మహిళ ఇంజినీరింగ్ కాలేజ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సి ఎస్ ఈ) విభాగానికి చెందిన డి.శ్రుతి (21ఆర్‌హెచ్1ఈ0565), డి. శ్రావ్య (21ఆర్ హెచ్1ఏ0556) విశిష్టమైన విజయాన్ని సాధించారని మల్లారెడ్డి మహిళ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మాధవి లత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇద్దరు విద్యార్థినులు ప్రఖ్యాత అంతర్జాతీయ ఐటీ సంస్థ అయిన ఆమెజాన్ లో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ఇంజినీర్ (ఎస్‌డిఈ) గా నియమితులయ్యారని తెలిపారు. వీరు ఇద్దరు రూ.46 లక్షల వార్షిక వేతనం (సిటిసి) పొందినట్లు తెలిపారు. అత్యుత్తమ స్థాయి వేతనం అని పేర్కొన్నారు. 2021 2025 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులలో ఇది అత్యున్నత స్థాయిలో పొందిన ఆఫర్ కావడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ మల్లారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులకు ఉన్నత స్థాయి శిక్షణ, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రోగ్రామింగ్, ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్, ఇంటర్న్‌షిప్‌లు, మాక్ ఇంటర్వ్యూలు వంటి అనేక అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. ఇది మా విద్యార్థినుల ప్రతిభకు, నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఈ గొప్ప విజయానికి దోహదపడిన అధ్యాపకులకు, శిక్షణ విభాగం, విద్యార్థుల తల్లిదండ్రులకు, కళాశాల యాజమాన్యం తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

గుర్తు తెలియని
మృతదేహం లభ్యం

మన తెలంగాణ/శంషాబాద్: రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఓ గుర్తు తెలియని మృతదేహం ఉందని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డ్యూటీలో ఉన్న 100 మొబైల్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా అక్కడ ఓ మగ వ్యక్తి 40 సంవత్సరాల వయసుగల ఓ వ్యక్తి మృతి చెంది ఉన్నాడని తెలిపారు. స్థానిక పోలీసులు తెలిపిన విషయం మేరకు ఇన్స్పెక్టర్ బాలరాజు వివరాలు ఇలా ఉన్నాయి. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ పట్టణ పరిధిలోని పాత ఓల్డ్ పిఎస్ రోడ్డు పాండు బట్టల దుకాణం ముందు ఒక గుర్తు తెలియని మృతదేహం ఉందని తెలిసిన వెంటనే సిబ్బంది అక్కడికి చేరుకోవడం జరిగిందని అతని శరీరంపై ఎలాంటి దుస్తులు లేకుండా బూడిద రంగులో గోధుమ రంగులో ఉన్న ప్యాంట్ మాత్రమే ధరించి ఉన్నాడని అతను మూర్ఛ వారితో మరణించి ఉండవచ్చునని చుట్టుపక్కల స్థానికులను విచారించగా అతను కొన్ని రోజులుగా అక్కడే విచారణ చేస్తూ ఉండేవాడని తెలిపినట్లు చెప్పారు. భిక్షాటన చేయడం వల్ల సరైన ఆహారం అందకపోవడంతో అనారోగ్యానికి గురై మృతి చెంది ఉండవచ్చునని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని ఉస్మాని ఆసుపత్రికి తరలించి దర్యాప్తు ప్రారంభించారు.

7న ఆర్యవైశ్య సంఘం మండల సమావేశం

మన తెలంగాణ/ యాచారం: ఆర్యవైశ్య మహాసభ మండల సమావేశం నెల 7వ తేదీన యాచారం మండల కేంద్రంలోని చౌదర్‌పల్లి గేటు సమీపంలోని రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షులు వీరబొమ్మల శ్రీనవాస్‌గుప్త ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 10 గం.లకు ప్రారంభ మయ్యే మండల సర్వసభ్య సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఆర్యవైశ్య సంఘం సభ్యులు సమయానికి విచ్చేసి నూతన అధ్యక్షుని ఎన్నికపై తమ తమ అభిప్రాయాలు తెలియజేయాల్సిందిగా ఆయన కోరారు.

నేడు తాండూర్‌కు ఎంపీ కొండావిశ్వేశ్వర్‌రెడ్డి రాక

మన తెలంగాణ/ తాండూర్ రూరల్ : నేడు మధ్యాహ్నం ఒంటిగంటకు తాండూరు పట్టణంలోని వీరశైవ కళ్యాణమండపం దగ్గర నిర్మించిన సీసీ రోడ్డును చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి హాజరై ప్రారంభిస్తారు. అనంతరం తపస్సు ఉపాధ్యాయ సంఘం నేతలతో సమావేశంలో పాల్గొంటారు ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు కార్యకర్తలు హాజరు కావాలని తెలిపారు.

రహదారికి మరమ్మతులు

మన తెలంగాణ /తలకొండపల్లి: వర్షాకాలంలో బురదమయంగా మారిన రహదారికి మాజీ సర్పంచ్ శ్రీశైలం మరమ్మతులు చేయించాడు. మండలంలోని దేవునిపడకల్ గ్రామంలో నిర్మించిన శ్మశానవాటికకు వెళ్లే రహదారిపూర్తిగా బురదమయంగా మారిందని, దీంతో స్పందించిన మాజీ సర్పంచ్ రూ.25వేల సొంత ఖర్చులతో రహదారిపై మట్టిని వేయించి చదును చేయించారు. కార్యక్రమంలో అంబటి భిక్షపతి, రాజమోని శంకర్, కృష్ణ, స్వామి, వేణు, శ్రీను, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

వసంతమ్మ మృతి పట్ల ఎమ్మెల్యే సంతాపం

మన తెలంగాణ/ ఆమనగల్లు : మాడుగుల మండలం చంద్రాయన్ పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి మాతృమూర్తి వసంతమ్మ శనివారం ఉదయం మృతి చెందారు. నగరంలోని ఆమె నివాసంలో మృతదేహాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సందర్శించి పూలమాలు వేసి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు

మన తెలంగాణ

హైదరాబాద్

www.manatelangana.news

ఆదివారం 6, జులై 2025

3 పేజీలు

మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు కృషి

– కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ వెల్లడి

మన తెలంగాణ/మియాపూర్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని అల్లూరి సీతారామరాజు కాలనీలో తలెత్తిన డ్రైనేజీ సమస్యను మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కాలనీ వాసులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా తలెత్తిన డ్రైనేజీ సమస్యను జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామన్నారు. పొంగుతున్న మ్యాన్‌హూల్ వద్ద పునరుద్ధరణ చేస్తామని, అదేవిధంగా కాలనీలో మంచినీటి వ్యవస్థను కూడా మెరుగుపరుస్తామని ఆయన అన్నారు. ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సుధాకర్ రెడ్డి, రామకృష్ణ వర్మ, బలరాం, రాము, మహేశ్వర్ రెడ్డి, దుర్గరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

డిఈగా బాధ్యతలు స్వీకరించిన ఇంద్రసేనారెడ్డికి శుభాకాంక్షలు

మన తెలంగాణ/అబ్దుల్లాపూర్‌మెట్ : అబ్దుల్లాపూర్‌మెట్ పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్ సబ్ డివిజన్(డిఈ)గా బాధ్యతలను స్వీకరించిన గుర్రం ఇంద్రసేనారెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. 1991లో హయత్‌నగర్ మండలంలో వర్క్ ఇన్స్‌పెక్టర్‌గా పని చేసి 2005లో ఏఈఈగా ప్రమోషన్‌పై నల్గొండ జిల్లాలోని చౌటుప్పల్, పోచంపల్లి, వలిగొండ మండలాలో పని చేసి 2018లో బదిలీపై ఇబ్రహింపట్నం మండలానికి వచ్చారు. అనంతరం అబ్దుల్లాపూర్‌మెట్ మండల పంచాయతీ రాజ్ ఏఈఈగా బాధ్యలను నిర్వహిస్తు 2025 జూలై 1న అబ్దుల్లాపూర్‌మెట్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(డిఈఈ)గా ఇంద్రసేనారెడ్డి పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా శనివారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలోని పలువురు పంచాయతీ కార్యదర్శులు ఇంద్రసేనారెడ్డిని శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్, రాజశేఖర్‌రెడ్డి, శివప్రసాద్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ కమిషనర్ల విధులు ముచ్చటేనా?

– బిఆర్ఎస్ గోషామహల్ నేత ఆనంద్ కుమార్ గౌడ్

మన తెలంగాణ/గోషామహల్ : జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ల విధుల నిర్వహణ మూన్నాళ్ళ ముచ్చటేనా అని గోషామహల్ బిఆర్ ఎస్ నేత ఏం ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. డిప్యూటీ కమిషనర్ల మూడేళ్ల పదవీ కాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలలకే పరిమితం చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం ఇష్టారాజ్యంగా డిప్యూటీ కమిషనర్లను మూడు నెలలకే బదిలీలు చేయడం వల్ల అభివృద్ధి మాట దేవుడెరుగు కనీసం మౌలిక సదుపాయాల కల్పన కూడా సాధ్యం కాదన్నారు. అసలే వర్షాకాలం.. ఆపై వరద నీటి సమస్యలు, రాబోయే బోనాల ఉత్సవాల ఏర్పాట్లను ఎలా పర్యవేక్షిస్తారని ప్రశ్నించారు. గత నాలుగు నెలలుగా గోషామహల్ నియోజకవర్గం లో పార్టీలకు అతీతంగా అన్ని సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్న డిప్యూటీ కమిషనర్ను బదిలీ చేసి కొత్త కమిషనర్ను నియమించడం వల్ల సర్కిల్ పరిధిలో సమస్యలు మరింత జటిలం కావడమే తప్ప పరిష్కారానికి నోచుకోవన్నారు. కొత్తగా వచ్చిన డిప్యూటీ కమిషనర్ సర్కిల్ పరిధిలోని ప్రాంతాలపై పట్టు సాధించేందుకే మూడు నాలుగు నెలల సమయం పడుతుందని, అప్పటివరకు బోనాల ఉత్సవాలు, వరద నీటి సమస్యలను ఎవరు పరిష్కరిస్తారని ఆనంద్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. జిహెచ్ఎంసి కమిషనర్ గొప్పగా ఉపన్యాసాలు ఇవ్వడమే తప్ప, ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించే అధికారులను మూడు నాలుగు నెలలకే బదిలీలు చేసి, విధి నిర్వహణలో అవినీతి, అక్రమాలకు పాల్పడే అధికారులను మాత్రం బదిలీలు చేయకుండా ప్రేక్షక పాత్ర వహించడం తగదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే అధికారులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. బదిలీ చేయడం తప్పనిసరి అయినట్లయితే బోనాల పండుగ తర్వాత బదిలీ చేసిన తమకు అభ్యంతరం లేకపోయేది అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిహెచ్ఎంసి కమిషనర్ ఈ విషయంలో జోక్యం చేసుకొని బదిలీ చేసిన డిప్యూటీ కమిషనర్ దుబ్బాక లావణ్యను బోనాల పండుగ ఉత్సవాలు పూర్తయ్యేంత వరకు తిరిగి డిప్యూటీ కమిషనర్ బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బోనాల ఉత్సవాల సందర్భంగా ఎలాంటి సమస్యలు తలెత్తిన, వరద నీటి సమస్యలు సంభవించిన జిహెచ్ఎంసి కమిషనరే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని ఆనంద్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మహేందర్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వరద సమస్య పరిష్కారానికి కన్సల్టెన్సీ సిబ్బంది సర్వే



మన తెలంగాణ/చార్మినార్ : పాతబస్తీ గౌలిపురా డివిజన్‌లోని ముంపు ప్రాంత ప్రజలకు వరద సమస్య నుండి శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రైవేటు కన్సల్టెన్సీ ఎజెన్సీ ఆధ్వర్యంలో శనివారం సర్వేను ప్రారంభించారు. గత కొన్ని రోజులుగా గౌలిపురా రెయిన్ వాటర్ జెమిసి అందోళనలు, ఆ డివిజన్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి , మాజీ కార్పొరేటర్ ఆలె జితేంద్రల ముమ్మర ప్రయత్నాలతో జీహెచ్ఎంసి అధికారులు ఎట్టకేలకు సమస్యకు తగిన పరిష్కారం చూపాలని ప్రైవేటు కన్సల్టెన్సీ ఎజెన్సీని రంగంలోకి దింపారు. ఎజెన్సీ సిబ్బంది ఛత్రినాక అచ్చయ్యనగర్, హనుమాన్‌నగర్, అంబికానగర్, పటేల్‌నగర్, లలితాబాగ్ బ్రిడ్జి వరకు గల ప్రస్తుత నాలాపై అధ్యయనం చేస్తున్నారు. జంగమ్మెట్ డివిజన్‌లోని ఫలక్‌నుమా, మక్కోజీతోట, రాజన్న బావి, శివాజీనగర్, లక్ష్మి నగర్, మొరం బావి, శివగంగానగర్, ఛత్రినాక కూడలి మీదుగా పెద్ద ఎత్తున వచ్చే వరదతో లోతట్టు ప్రాంత ప్రజలను కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నారు. చినుకు పడితే వణికి పోతున్నారు. ఎజెన్సీ అందించే సర్వే నివేదిక ఆధారంగా శాశ్వత పరిష్కారం దిశగా జీహెచ్ఎంసి అధికారులు తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఎట్టకేలకు అధికారులు వరద సమస్యకు పరిష్కారం కనుగొనేందుకు నడుం బిగించిటం పట్ల గౌలిపురా డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆలె జితేంద్ర సంతోషం వ్యక్తం చేశారు.

నిధులు మంజూరైనా..

రోడ్డు లేక స్థానికుల పాట్లు

బస్తీ వాసుల ఫిర్యాదుతో సంబంధిత అధికారులపై ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ ఆగ్రహం

మన తెలంగాణ/కూకట్‌పల్లి : కూకట్‌పల్లి సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో స్థానిక బస్తీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిధులు మంజూరైన పలు బస్తీలు, కాలనీలలో అభివృద్ధి పనుల విషయంలో అధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపనలు వెల్లువెత్తుతున్నాయి. వర్షాకాలానికి ముందే భూగర్భ డ్రైనేజీ నిర్మాణాలు, సిసి రోడ్లు వేయాల్సిన ప్రాంతాలను గుర్తించి పూర్తి చేయాలన్న ఆదేశాలను సైతం విస్మరించడంతో స్థానికులకు పాట్లు తప్పడం లేదు. అత్యధిక పన్నులను వసూలు చేస్తున్న కూకట్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో అదే విధంగా అభివృద్ధి చేపట్టాలన్న ఆలోచన అధికారుల్లో కలగడం లేదని స్థానిక కాలనీలకు చెందిన వెల్ఫేర్ సభ్యులు వాపోతున్నారు. కూకట్‌పల్లి సర్కిల్ పరధిలోని కూకట్‌పల్లి, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ డివిజన్లలో వర్షాకాలం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ దెబ్బతినడంతో పాటుగా రోడ్లపై మట్టి తేలి వాహనదారులు కిందపడి గాయాలపాలవ్వడం నిత్యం జరుగుతుంది. అభివృద్ధి పనుల్లో రాజీ పడొద్దన్న ప్రజాప్రతినిధుల మాటలను పెడచెవిన పెట్టే అధికార, కాంట్రాక్టర్ల అసలు నిజం వర్షాకాలంలోనే బయటపడుతుంది. అయినా ఉన్నతాధికారులు కలుగజేసుకుని వారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కనబడవు. ప్రజలు చూస్తూ ఊరుకోవడం తప్ప ప్రశ్నించే తత్వాన్ని ఎప్పుడో వదిలేసారు. ఇప్పటికైనా అధికారులు, కాంట్రాక్టర్లు తన జేబులను నింపుకోవడం కాకుండా భూగర్భ డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రజలకు ఉపయోగపడేలా పనులను చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నిధులు మంజూరైన పనులు చేపట్టని అధికారులపై ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ ఫైర్...

కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని హనుమాన్‌నగర్‌లో సిసి రోడ్ల కోసం నిధులు మంజూరైనా వేయక పోవడం పట్ల స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సంబంధిత అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రోడ్డు లేక పోవడంతో బస్తీ వాసులు ఎదురుకుంటున్న విషయాన్ని కార్పొరేటర్‌కు వివరించారు. శనివారం సంబంధిత అధికారులతో ఆయా ప్రాంతాల్లో పర్యటించిన ఆయన నిధులు మంజూరైన రోడ్లు ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. డివిజన్ ప్రజల సమస్యలను పరిష్కరించాలని, ముఖ్యంగా నిధులు మంజూరైన బస్తీలు, కాలనీలను తక్షణమే అభివృద్ధి పరచాలను అధికారులను ఆదేశించారు. అధికారులు శ్రావణి, రవికుమార్‌తో పాటుగా నేతలు, బస్తీ వాసులు యువనేత రామకృష్ణా గౌడ్, పోశెట్టిగౌడ్, లక్ష్మణ్, సందీప్, శంషాద్, వెంకటేష్, హరిశంకర్, నిరంజన్, రమేష్ పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వైద్య శిబిరం

మన తెలంగాణ/శేరిలింగంపల్లి : చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ 12వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బా మల్లేష గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పిఏసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, తెలంగాణ రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన యువకులకు వారు సర్టిఫికేట్స్ అందజేశారు. అనంతరం ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ తల సేమియా వ్యాధి గ్రస్తులకు సహాయం చేయడానికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ చేస్తున్న కృషిని అభినందించారు. చందానగర్‌లో ఇంత పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటు చేని నిర్వహకులను అభినందించారు. దీని ద్వారా రాజేంద్ర నగర్‌లోని హాస్పిటల్‌కు ఇప్పటివరకు నాలుగు వేల యూనిట్ల రక్తాన్ని అందించామని, మరో నాలుగు రోజుల్లో వెయ్యి యూనిట్లు అందజేయనున్నామని తెలిపారు. అనంతరం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బా మల్లేష్ గుప్తా మాట్లాడుతూ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వైశ్య సభ్యులకు ఉపాధి పరంగా, విద్యా పరంగా సహాయం అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చందానగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, గంప సత్యనారాయణ గుప్త, దారం లక్ష్మయ్య గుప్త, చిన్నం సత్యనారాయణ, కంచర్ల వెంకటేష్ గుప్త, ఉట్కూరి శ్రీనివాస్ గుప్త, గౌరీ శంకర్ గుప్త, ముత్యాల శ్రీనివస్ గుప్త, పబ్బ శ్రీనివాస్ గుప్త, సంపత్ గుప్త, మురళి గుప్త, జయకృష్ణ గుప్త, ఐత భాస్కర్ గుప్త, కోటేశ్వర రావు గుప్త, పచ్చిపులుసు శ్రీనివాస్ గుప్త, పృథ్వీ గుప్త, మల్లికార్జున్ గుప్త, కెవి గుప్త, నటరాజు గుప్త, సాయిబాబా గుప్త, మారం వెంకట్ గుప్త, ప్రభాకర్ గుప్త, జయకిశోర్ గుప్త, ఎంఎస్ శ్రీధర్ గుప్త, రాచూరి కృష్ణ, వినీత్ గుప్త, గాయత్రి, లలిత, హెల్త్ క్యాంపు నిర్వహకులు డాక్టర్స్ సుశ్రుత్, డాక్టర్ పిఎస్ రాహుల్, డాక్టర్ ఎన్.నీలిమ తదితరులు పాల్గొన్నారు.

చాతుర్మాస్య దీక్ష ఎంతో ప్రత్యేకం

మన తెలంగాణ/కంటోన్మెంట్ : చాతుర్మాస్య దీక్ష జైన్‌సమాజ్‌కు ఎంతో విశిష్టమైన దీక్ష అని గురు లలిత్ ప్రభు పేర్కొన్నారు. శనివారం ఉదయం సిఖ్ విలేజ్ బాంటియా గార్డెన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో చాతుర్మాస్య దీక్షకు సంబందించిన వివరాలను వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రపంచశాంతి, మానవజీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవటంతో పాటు లోకకళ్యాణార్థం లోక కళ్యాణకారి దివ్యస్తంగ్ చాతుర్మాస్య సమితి ఆధ్వర్యంలో 2025 చాతుర్మాస్యదీక్ష పెద్ద మొత్తంలో నిర్వహించటం సంతోషకరమని అన్నారు. చాతుర్మాస్య దీక్ష లో భాగంగా రెండు నెలలు హైదరాబాద్ నగరంలో గురులలిత్ ప్రభు ఉంటారని నిర్వహకులు పేర్కొన్నారు. ఆదివారం నుంచి రెండు నెలల ఆరు విభాగాలుగా విభజించి ప్రతి వారం వివిధ అంశాలపై ప్రవచానాలను వినిపించనున్నారు. ప్రధానంగా మానవ జీవన ప్రమాణాలు, సాంస్కతిక ధార్మిక పరిరక్షణ, నైతిక విలువలు, యువత వికాస నైపుణ్యం, కుటుంబ విలువలతో కూడిన ప్రవచనాలను బోధించనున్నారు.ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి 10.30 గంటల వరకు తిరిగి సాయంత్రం ప్రవచాలను బోధించనున్నారని అన్నారు. చాతుర్మాస్య దీక్షలో దైవస్మరణ, యోగాభాస్యం, మిత భోజనం వంటి అనేక క్రియల ద్వారా ఆర్యోగానికి మెలుకలిగే అంశాలు లాభాపేక్ష లేకుండా సేవ మార్గంలో నడవటం వంటి అంశాలు ఉంటాయని అన్నారు. ఈకార్యక్రమంలో చంద్రప్రభు, చైర్మన్ మోతిలాల్ బల్కట్, చైర్మన్ ప్రధీప్ సూరాన తదితరులు పాల్గొన్నారు.

కైదమ్మకుంట చెరువును సుందరశోభితవనంగా తీర్చిదిద్దుతాం

పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ భరోసా

మన తెలంగాణ/మాదాపూర్ : కైదమ్మకుంట చెరువు పునరుద్ధరణతో దశ దిశ మారునని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శనివారం హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మకుంట చెరువు పునరుద్ధరణ పనులను ఇరిగేషన్, రెవెన్యూ, జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కైదమ్మకుంట చెరువు పునరుద్ధరణతో దశ దిశ మారుననన్నారు. చెరువును సుజల జలంతో అపురూప దృశ్యకావ్యంగా ఆవిష్కృతగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. వర్షాకాలంలోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, కైదమ్మకుంట చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం మధ్యభాగస్వామ్య ప్రయత్నాలు అద్భవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తి వంతమైన ఉదాహరణగా నిలుస్తుందన్నారు. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీయడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుందన్నారు. కైదమ్మకుంట చెరువుకు నేటితో దశ దిశగా చెరువును చేపట్టడం జరిగిందన్నారు. మురికి కుపంలాంటి చెరువు స్వచ్ఛమైన మంచినీటి లాంటి చెరువుగా తీర్చిదిద్దాడమే ధ్యేయంగా పని చేసి నిరూపించడం జరుగుతుందన్నారు. చెరువులో మురుగు నీరు కలవకుండా చెరువు చుట్టూ ప్రత్యేకంగా యుజిడి పైప్‌లైన్ నిర్మాణము చేపడుతున్నామన్నారు. దీని ద్వారా మురుగు నీరు మల్లింపు ప్రక్రియ చేపట్టి చెరువులో ఎటువంటి కలుషిత నీరు కలవకుండా స్వచ్ఛమైన సుజల మంచి నీరు చెరువులో చేరేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. పనులు త్వరితగతిన చేపట్టి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు డిఈ నళిని, ఏఈ పావని, రెవెన్యూ అధికారులు సర్వేయర్ జగదీష్, జలమండలి మేనేజర్ శ్రీహరి, సిఎస్ఆర్ ఐటీ సంస్థ ప్రతినిధులు చైతన్య, రాము తదితరులు పాల్గొన్నారు.

శ్రీ త్రివేణి పాఠశాలలో ఇన్వెస్టిచర్ వేడుకలు

– పాల్గొన్న ఎసిపి చంద్రకుమార్

మన తెలంగాణ/సిటీ బ్యూరో : శ్రీత్రివేణి పాఠశాలలో నిర్వహించిన ఇన్వెస్టిచర్ వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు. విద్యార్థుల నుంచి గౌరవ వందనాన్ని పాఠశాల డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ శారద స్వీకరించారు. ముఖ్యఅతిథిగా సౌత్‌జోన్ ఎసిపి చంద్రకుమార్ పాల్గొన్నారు.

శిల్పారామంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

మన తెలంగాణ/కొండాపూర్ : మాదాపూర్ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం నిర్వహించిన ఫ్యూషన్ స్కూల్ ఆఫ్ మ్యూజిక్ అండ్ డాన్స్ విద్యార్థులు హిందుస్తానీ గాత్రం కథక్, భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. హిందుస్తానీ గాత్రంలో రాగ్ యమన్, రాగ్ దుర్గ, రాగ్ బైరవి మొదలైన రాగాలను దృశ్య, ఇషాన్వి, అరుషి, దియా, దర్శిని మొదలైన వారు గీతాలాపన కావించారు. కథక్ నృత్య ప్రదర్శనలో దుర్గ స్తుత్తి, హోలీ, తరణ తీన్తాల్ అంశాలను చవి, శ్రేయ, షిలా, ఖుషి, తనిష్క, బియాంకా మొదలైనవారు ప్రదర్శించారు. భరతనాట్య ప్రదర్శనలో శ్లోకాంజలి, సరస్వతి పుష్పాంజలి, పదం, తిల్లాన అంవాలను సాక్షి, అధ్య, వైభవి, మీరా, ఆకాంక్ష, సహస్రలు ప్రదర్శించి మెప్పించారు.

భాగ్యలక్ష్మి అమ్మవారికి రామ్‌చందర్‌రావు పూజలు

మనతెలంగాణ/చార్మినార్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు శనివారం చారిత్రక చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి మందిరాన్ని దర్శించుకున్నారు. అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టనున్న సందర్భంగా ఆపార్టీ నేతలతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నేతలను అమ్మవారి దుపట్టాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆశ్వీరచనాలు పలికారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలు సుఖ శాంతులతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు.

యూపీఎస్సీ పరీక్షల్లో టాపర్లకు సన్మానం

మన తెలంగాణ/ నాంపల్లి : జాతీయ స్థాయిలో 2025 యూపీఎస్సీ పోటీ పరీక్షల్లో సత్తా చాటిన టాపర్లను ఘనంగా సత్కార కార్యక్రమాన్ని క్రివి ఇషాఫౌండేషన్ పక్షాన నిర్వహించారు. ఈ మేరకు శనివారం ఆదర్శనగర్‌లోని బిర్లా ప్లానెటేరియం వేదికగా ఉన్నత స్థాయిలో ప్రతిభావంతంగా రాణించిన వారిని ప్రోత్సాహించేందుకు కార్యక్రమం ముఖ్యోద్దేశం.. ఈ సందర్భంగా '' ప్రేరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అదనపు డీజీ మహేశ్ భగవత్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ మాజీ చైర్మన్ ఎ. వెంకటేశ్వర రెడ్డి, యాంత్రోపిక్ గ్రూప్ ఎండీ మహమ్మద్ అయాజ్, ఏబీవీపీ నాయకులు మురళీమోహన్, బిర్లా సైన్స్ కేంద్రం కార్యదర్శి శ్యాం కోతారి తదితరులు పాల్గొని ఉన్నత స్థాయి టాపర్లను సత్కరించి అభినందించారు.యూపీఎస్సీ బ్యాంకింగ్, రక్షణ 150 కంటే ఎక్కువ పోటీ పరీక్షల కోసం స్మార్ట్ బుక్స్‌ని క్రివి ఇషా ఫౌండేషన్ ఆవిష్కరించింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పుస్తకాలు గ్రామీణ, నగర ప్రాంతాల్లో ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులకు నాణ్యమైన అధ్యయన వనరులు అందించేందుకు దొహదం చేస్తుందని పేర్కొన్నారు. విజయానికి శ్రద్ధ, అంకితభావం, పట్టుదల, సంకల్పం వంటి అంశాలు ఉపయుక్తంగా నిలుస్తోయని పేర్కొన్నారు. టాపర్లు కట్ట గుణవంత్, దేవడ దీపక్, అభినవ వర్మ, మహేశ్ చెబ్రోలు, బీఎల్‌వి ప్రసాద్, అజయ్, నరసింహ అనీల్‌కుమార్, కర్నాల రాము తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానం కోల్పోయిన స్థలానికి నష్టపరిహారం చెల్లించాలి : రాజశేఖర్‌రెడ్డి

మన తెలంగాణ/ఎల్బీనగర్ : మాల్ మైసమ్మ దేవస్థానం స్థలం కోల్పోయిన నష్టపరిహారం చెల్లించాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు కర్ణన్‌కు కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎల్బీనగర్ శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవస్థానం (ఎల్బీనగర్) ఫ్లైఓవర్ నిర్మాణం కోసం సర్వే నెం 49/ 13 లో 1232 గజాల భూమిని, దేవస్థాన భూములను జీహెచ్ఎంసీ స్వాధీనం చేసుకుంది. ఫ్లైఓవర్ పూర్తిగా నిర్మించబడి ప్రజల వినియోగంలోకి వచ్చిందని, నష్ట పరిహారం పెండింగ్‌లో ఉందని, దీంతో దేవస్థానం అభివృద్ధి, నిర్వహణపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి నష్టపరిహారాన్ని విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక అధికారి ప్రేంకుమార్, పూజారి శంకర్, శ్రీధర్ గౌడ్‌లు పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు

మన తెలంగాణ/ ఎల్బీనగర్ : పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని ఎల్బీనగర్ కాంగ్రెస్ ఇంఛార్జి, మాజీ ఎంపి మధు యాష్కీ తెలిపారు. ఎల్బీనగర్ మన్సూరాబాద్ డివిజన్ టీనగర్ కాలనీలో ఎల్బీనగర్ కాంగ్రెస్ కార్యకర్తలతో శనివారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్బీ స్టేడియంలో జరిగిన గ్రామ, వార్డు, డివిజన్ స్థాయి కార్యకర్తలతో సమ్మేళనానికి ఎల్బీనగర్ నుంచి భారీగా తరిలివచ్చి విజయవంతం చేసినందుకు కార్యకర్తలు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర గడిచినా కార్యకర్తలకు పదవులు కేటాయింపులపై సీఎం రేవంత్‌రెడ్డి, అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లి, సానుకూల నిర్ణయాలు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమంగా బనాయించిన కేసులను తొలగింపబడేటట్లు చేస్తానని హామీఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలి

* కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ హితవు



మన తెలంగాణ/కూకట్‌పల్లి: కుల మతాలకు అతీతంగా పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని కూకట్‌పల్లి సర్కిల్ అల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తెలిపారు. మొరహం (పీర్ల పండుగ వారోత్సవాల) సందర్భంగా ముస్లిం సోదరులు డివిజన్‌లోని శంషి గూడ దర్గాలో నిర్వహించిన వేడుకలకు శనివారం ఆయన హాజరై పీర్ల వద్ద ప్రార్థనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నిర్వాహకులు కార్పొరేటర్‌ను శాలువాతో సత్కరించి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, ఇమ్రాన్, పద్మారావు, సుబాబా, కల్యాణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రరావు బాధ్యతలు స్వీకరణ సందర్భంగా బిజెపి నేతల ర్యాలీ

మన తెలంగాణ/ఉప్పల్: భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్ర రావు పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా.. బిజెపి ఉప్పల్ నేతలు ర్యాలీ నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీలోని శ్రీ సరస్వతి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తాను చదివిన లా, ఆర్ట్స్ కాలేజీ మైదానం మీదుగా భాగ్యనగరం నడిబొడ్డున ఉన్న చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మి అమ్మవారి దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు. అటు నుంచి గన్‌పార్క్ లోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్దకు చేరుకుని తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలిదశ, మలి దశలలో అమరులైన తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పించారు. నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి సమక్షంలో పదవీ బాధ్యతలను చేపట్టిన కార్యక్రమంలో బిజెపి ఉప్పల్ నియోజకవర్గ కన్వీనర్ దేవసాని బాలచందర్, గోపాల్ గౌడ్, సోమశేఖర్ గౌడ్, రఘుపతి గౌడ్, సంగి స్వామి యాదవ్, నారాయణ దాసు, తిరుపతి, సత్యనారాయణ, షామీర్‌పేట్ చంద్రయ్య, ఆలే నరేందర్, బోడ విద్యాసాగర్, చోటే మియా, వాసు పాల్గొన్నారు.

మేడిపల్లి - పర్వతాపూర్ బీటీ రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభం

హెచ్ఎండిఏ, మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన తుంగతుర్తి రవి

మన తెలంగాణ/బోడుప్పల్ : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి పర్వతాపూర్ చెరువు అరోరా కాలేజ్ వరకు బీటీ రోడ్ అభివృద్ధి పనులకు అనుమతి లభించింది. ఈ రోడ్డు పరిస్థితిని, ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకొని కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పలు సందర్భాలలో పీర్జాదిగూడ కమిషనర్, హెచ్ ఎండిఏ కమిషనర్‌లను కలిసి పరిస్థితిని విన్నవించడంతో హెచ్ఎం డిఏ అధికారుల సమన్వయంతో రోడ్డు పనులకు అనుమతి లభించింది. వెంటనే సంబంధిత కాంట్రాక్టర్ మెజర్మెంట్ పనులు చేపట్టడం ద్వారా రోడ్డు అభివృద్ధికి తొలి అడుగు పడింది.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ...రోడ్డు పనులు రాబోయే బోనాల పండుగ లోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సదరు కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు, సహాదేవ్ మాజీ ఉప సర్పంచ్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్కుల సుందరీకరణకు ప్రాధాన్యత

మన తెలంగాణ/విద్యానగర్ : పార్కుల సుందరీకరణకు ప్రాధాన్యత ఇస్తూ అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ. పావని చెప్పారు. గాంధీనగర్ డివిజన్ పరిధిలోని పార్క్‌ల సుందరీకరణ, అభివృద్ధి పనులను శనివారం ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. కెనరా బ్యాంక్ పార్క్, సురభి పార్క్, టి ఆర్ టీ గ్రౌండ్‌లలో దాదాపు 25 లక్షల రూపాయలతో జరుగుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజక వర్గంలోనే గాంధీనగర్ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. పార్కుల్లో పచ్చదనం పెంచడంతో పాటు క్రీడా పరికరాలు ఏర్పాటు చేసి వాకింగ్ పాత్ నిర్మాణాలు చేపడుతున్నామని వివరించారు. బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ కమిటి జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేష్, బీజేపీ నాయకులు ఆనంద్ రావు, సాయి కుమార్, అరుణ్ కుమార్, జ్ఞానేశ్వర్, నీరజ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నర్తకి అనన్య కూచిపూడి నృత్య ప్రదర్శన

మన తెలంగాణ/నాంపల్లి : నర్తకి అనన్య పర్సు తన అద్భుత నృత్య విన్యాసాలతో సంప్రదాయ కూచిపూడి అరంగేట్రం ప్రదర్శన అద్యంతం కనుల పండువగా సాగి.. కళాప్రియులను విశేషంగా ఆకట్టుకున్నది. తెలుగు గడ్డపై ఆవిర్భావించి దేశ, విదేశాల్లో ఖ్యాతి గడించిన మన కూచిపూడి నృత్యాంశాలను చక్కని ఆహార్యం, అభినయం, హవభావాలతో రస హృదయాలను మెప్పించిన తీరు అమోఘం. శనివారం రాత్రి ప్రతిష్టాత్మక రవీంద్ర భారతి కళావేదికపై అందరి సమక్షంలో అనన్య తన నృత్య రంగ ప్రవేశం ప్రదర్శన వారిని మంత్రముగ్ధుల్ని చేశాయి. నాట్య గురువు కుబేరిని మార్గదర్శకం, శిష్యరీకంలో కూచిపూడి నాట్యంలో ఎంతో ఆసక్తి, మక్కువతో ఓనమాలు అభ్యసించి తన తొలి ప్రదర్శన ఎంతో పరిణితి చెందిన నర్తకిగా నర్తించారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో తన నృత్య విన్యాసాలను శ్రీకారం చుట్టారు. శ్రీ గణపతిని స్తుతిస్తూ ప్రదర్శనకు సభీకులు ఆధ్యాత్మిక తన్మయత్వం చెందారు. రుక్మిణి ప్రవేశ దరువు, కలవై ఉన్నదే దేవ దేవుడు, దుర్గా తరంగం, స్వాగతం కృష్ణ అంశాల్లో నృత్య ప్రదర్శన వారిని భక్తి సాగరంలో ముంచెత్తాయి. నట్టువాంగంపై కుభేరిని, గాత్రం మృదురవళి, మృదంగం వేముగంటి శ్రీధరాచార్య, ఫ్లూట్‌పై ఉమా వెంకటేశ్వర్లు, వయోలిన్‌పై కంకం చందర్‌రావులు తమ సంగీత వాద్యలపై సహకరించారు. పలువురు వక్తలు, ఆహుతులు నర్తకి అనన్య నృత్య ప్రదర్శనను తిలకించి అద్భుంగా చేశావంటూ మెచ్చుకుని, భవితలో దేశ, విదేశా ల్లో తన ప్రదర్శనలతో కూచిపూడి నృత్యానికి ఖ్యాతి తేవాలని ఆకాంక్షించారు.

సమ్మె జయప్రదం చేయాలని కార్మిక సంఘాల బైక్ ర్యాలీ

మన తెలంగాణ/ఉప్పల్: జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ఉప్పల్ పారిశ్రామిక వాడలో సిఐటియూ, ఏఐటియూసీ యూనియన్ల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, ఆటో ప్రచారం నిర్వహించారు. సమ్మెలో పారిశ్రామిక వాడలోని కార్మికులు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కార్డులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొని కార్మిక చట్టాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు జె. వెంకన్న, ఊర్మిళ, గౌస్, వై. వెంకటేశ్వర్లు, భీష్మాచారి, ఆంజనేయులు, స్వామి, జంగయ్య, గంగారాం, నరసింహ, రాజు, వెంకటేష్, ఎల్లయ్య, ఏఐటీయూసీ నాయకులు పరమేష్, జగ్గారెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

మన తెలంగాణ/గండిపేట్ : హైదర్‌కోట్ ప్రభుత్వ పాఠశాలను అన్ని సౌకర్యాలు కల్పిస్తామని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం బండ్ల గూడ జాగీర్ మున్సిపల్ పరిధిలోని హైదర్‌కోట్ ప్రభుత్వ పాఠశాలలో ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ప్రతినిధులు బ్రెయిన్ ఏకేస్ రౌండ్ టెబుల్ ప్రతినిధులు నిర్మల్ లతో కలిసి మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి అధనపు గదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు ప్రైవేట్కు దీటుగా సౌకర్యాలు కల్పిస్తామని, విద్యార్థులు చదువును ఇష్టపడి చదవి ఉన్నత శిఖరాలు చేరాలని అన్నారు. ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని విద్యార్థులకు ఆయన నుచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు సంతోషి రాజి రెడ్డి, పుష్ప శ్రీనివాస్ రెడ్డి, గండిపేట మండల ఎంఈఓ విజయ్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు కవిత, స్కూల్ హెడ్ మాస్టర్ సైది రెడ్డి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌కు ప్రజాప్రతినిధుల పరామర్శ

మన తెలంగాణ/కూకట్‌పల్లి: జగద్గిరిగుట్ట కన్యనా పరమేశ్వరి ఆలయం చైర్మన్ , కూకట్‌పల్లి సర్కిల్ కాంట్రాక్టర్ నేతి శంకర్ గుప్త ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకుని డిశ్చార్జి అయ్యాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ శనివారం శంకర్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలంటూ ధైర్యాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దుంబాల శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, అరుణ్‌కుమార్, లక్ష్మణ్, జయకృష్ణ, తరిదరులు పాల్గొన్నారు.

శంకర్‌కు ఎమ్మెల్యే వివేక్ పరామర్శ

నేతి శంకర్‌ను శనివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్, అల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘం సభ్యులు, కన్యకా పరమేశ్వరి ఆలయం కమిటీ సభ్యులు కలిసి వెళ్లి పరామర్శించారు. అనంతరం శంకర్‌కు ధైర్యం చెప్పి ఎలాంటి అవసరమున్నా తమకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

బోనాలు తెలంగాణ భక్తి, సంస్కృతికి ప్రతీక

* శాసన మండలి సభ్యుడు బొగ్గారపు దయానంద్ గుప్తా



మన తెలంగాణ/ నాంపల్లి : ఆషాడ మాసం బోనాల ఉత్సవాలు నెల రోజులపైగా తెలంగాణ భక్తిసంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకగా ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారని రాష్ట్ర శాసనమండలి సభ్యులు బొగ్గారపు దయానంద్ గుప్తా పేర్కొన్నారు. ఏటా ఉత్సవాల్లో ప్రజలు పాల్గొని అత్యంత భక్తి ప్రవత్తుల మధ్య ఆనందోత్సాహాల మధ్య ఈ వేడుకలను నిర్వహిస్తున్నారని, ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహకారంతోపాటు ఏర్పాట్ల నిర్వహణకు నిధులు ఇస్తోందన్నారు. ఈమేరకు శనివారం విజయనగర్‌కాలనీలోని శ్రీహనుమాన్ ఆలయంలో నాంపల్లి నియోజకవర్గంలోని 81 బోనాల ఉత్సవాల నిర్వహణకు ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం 81 ఆలయాల నిర్వాహకులకు చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సర్కార్ ఆర్థిక పరిస్థితి ధృష్ట్యా ఈ దఫా బోనాలకు దబ్బులు పెంచలేదు. వచ్చే ఎడాది పెంచే దిశగా తన వంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. 15వేల నుంచి 5 లక్షల వరకు ఆలయాల స్థాయిని బట్టి చెక్కులు అందించామన్నారు. తెలంగాణ ప్రజలకు బోనాల ఉత్సవాల నిర్వహణ భక్తిశ్రద్ధలతోపాటు గౌరవంగా భావిస్తున్నారు. ప్రతిచోట నెల రోజులపైగా శ్రీ అమ్మవారి ఉత్సవాలను అత్యంత భక్తి భావాలతో నిర్వహిస్తున్నారని, దీనికి ప్రభుత్వపరంగా అన్ని విధాలా తొడ్పాటు అందిస్తోందన్నారు. శ్రీ హనుమాన్ దేవాలయ ట్రస్టీ కమిటీ చైర్మన్ అనీత సంజీవ్ యాదవ్ ఆహుతులను స్వాగతించారు. నాంపల్లి నియోజకవర్గం శాసనసభ్యుడు మాజీద్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఫీరోజ్‌ఖాన్, శ్రీ హనుమాన్ దేవాలయ కమిటీ ట్రస్టీ పాలక వర్గ సభ్యులు జి. సుభాష్, గోవిందరాజులు, చక్రవర్తి, ప్రదీప్ భార్గవ్ వివిధ ఆలయాల కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పెంచి పెద్ద చేయాలి

* కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు హితవు

మన తెలంగాణ/ కూకట్‌పల్లి : మొక్కలు నాటి పెంచి పెద్ద వృక్షాలుగా తీర్చిదిద్దాలకి కూకట్‌పల్లి సర్కిల్ హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు తెలిపారు. గ్రీన్ ఇండియా మిషన్‌లో భాగంగా డివిజన్ లోని నిజాంపేట్ రోడ్డులోని ఓ ప్రైవేట్ పాఠశాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి కార్పొరేటర్ మొక్కలు నాటారు. ప్రతీ ఒక్కరూ నాటిన మొక్కలను పెంచి పెద్ద వృక్షాలుగా తీర్చిదిద్దాలని శ్రీనివాస్ రావు సూచించారు. భావితరాలకు అవసరమైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహంకాళి జాతరకోసం పద్మారావుగౌడ్‌కు ఆహ్వానం

మన తెలంగాణ/మారేడ్‌పల్లి : చారిత్రాత్మక ఉజ్జయిని మహంకాళి బోనాలు వేడుకలు సంప్రదాయ బద్ధంగా, ఏ ఇబ్బందులు లేకుండా నిర్వర్తించాలని సికింద్రాబాద్ శాసన సభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ప్రభుత్వానికి కోరారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి దేవాలయాన్ని సందర్శించి, బోనాలు వేడుకల్లో భాగస్వామ్యం కావాలని ఆలయం కార్యనిర్వహణాధికారి మహేందర్ రెడ్డి, ప్రధానార్చకుల నేతృత్వంలోని బృందం మోండా మార్కెట్ టకార బస్తీలోని పద్మారావు గౌడ్ నివాసాన్ని శనివారం సందర్శించి ఆహ్వాన పత్రికను అందించింది. ఆలయం సాంప్రదాయ బద్ధంగా పద్మారావు దంపతులను సత్కరించి ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మినీ శిల్పారామంలో సందర్శకుల సందడి

* ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన

మన తెలంగాణ/ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామం శనివారం సందర్శకులతో కిటకిటలాడింది. వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఎస్ కె ఎన్ కళాక్షేత్రం డాన్సర్ కృష్ణ కుమారి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో వినాయక కౌతం, దశావతార శబ్దం, శుక్లమ్ భరధరం, కంజదళాయతాక్షి, అదిగో అల్లదిగో, పలుకే భాగవతమాయెనా, కాదనకుతల తిల్లాన, శ్రీ విజ్ఞారాజం భజే, తరంగం గరుడ గమన, మహాగణపతిమ్, బాలకనకమయి, ఒకపరికొకపరి, కులుకగనడవరో మొదలైన అంశాలను కళాకారులు ప్రదర్శించారు. సాన్విశ్రీ, సంవేదశ్రీ, వేదం వర్ధిత్, వరుణ్య, హరియా, దక్షత, నిశ్చల , రిషిత శ్రీ, శ్రీ ధాత్రి, జయని, లక్ష్మి మనస్వి, ఆశ్రిత, పునర్విక్షా, లోకపావని, దర్శిక మొదలైన వారు ప్రదర్శించి సందర్శకులను మెప్పించారు. ముఖ్య అతిథులుగా ప్రముఖ అంత్య గురువర్యులు పసుమర్తి శేషు బాబు విచ్చేసి కళాకారులను అభినందించారు.

దివ్యాంగురాలికి ఎమ్మెల్యే సబితఇంద్రారెడ్డి బాసట

మన తెలంగాణ/బాలాపూర్ : మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్‌నగర్‌లో నివాసం ఉండే దివ్యాంగురాలు దేవపత్ మంగమ్మకు మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సబితఇంద్రారెడ్డి జిల్లెలగూడలోని తన క్యాంప్ కార్యాలయంలో శనివారం బ్యాటరీతో నడిచే ట్రైసైకిల్‌ను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేశ్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి జెటావత్ శ్రీనివాస్ నాయక్,మాజీ కార్పొరేటర్ అర్కల భూపాల్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు పల్లె జంగయ్యగౌడ్, ఎంఎ రజాక్, కార్పొరేషన్ బిఆర్ఎస్ మహిళ విభాగం అధ్యక్షురాలు జమాల్‌పూర్ సునీత బాలరాజ్, నాయకులు సిద్ధాల పెద్దబీరప్ప, గడ్డమీది లక్ష్మణ్,పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గోడపత్రిక విష్కరణ

మన తెలంగాణ/బాలాపూర్: పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మికవర్గాన్ని బలిపశువులుగా మార్చే 4 లేబర్‌కోడ్ల రద్దు ప్రధాన డిమాండ్‌గా జాతీయ, రాష్ట్ర, కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లతో కలిసి సిఐటియూ ఆధ్వర్యంలో ఈనెల 9న చేపట్టనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించిన గోడపత్రికను పలువురు పారిశుద్ధ్య కార్మికులతో కలిసి యూనియన్ బాలాపూర్ మండలశాఖ అధ్యక్షుడు దాసరి బాబు మీర్‌పేట్ కార్పొరేషన్ కార్యాలయం ముందు శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య సిబ్బంది అశోక్, నర్సింహ్మా, అంజయ్య, ఎన్ అంజయ్య, ఆంజనేయులు, కిష్టప్ప, కె. నర్సింహ్మా పాల్గొన్నారు.

ఘనంగా జంగల్ విఠోబా ఆలయ బ్రహ్మోత్సవాలు

* నేడు సాయంత్రం 5 గంటలకు విఠలేశ్వరస్వామి రథోత్సవం

మన తెలంగాణ/గోషామహల్: ఉస్మాన్‌షాహీలోని చారిత్రాక జంగల్ విఠోబా ఆలయంలో ఆషాడ మాసం తొలి ఏకాదశి పూజా మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పూజా మహోత్సవాల్లో భాగంగా శ్రీ విఠలేశ్వర బాలభక్త సమాజం ఆధ్వర్యంలో స్వామివారి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ చైర్మెన్ జి శంకర్‌యాదవ్, అధ్యక్షులు వి కిషన్‌యాదవ్‌ల నేతృత్వంలో భారీఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఆలయ కమిటీ చైర్మెన్ జి శంకర్‌యాదవ్, అధ్యక్షులు వి కిషన్‌యాదవ్‌లతో కలిసి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి పి మాణిక్‌రావు, కోశాధికారి పాండుయాదవ్, ఉపాధ్యక్షులు గోవింద్‌రాజ్ మహారాజ్, బోయిని వెంకటేష్ యాదవ్, రఘునందర్ యాదవ్, కట్ట మల్లేశం, ఆర్ నరేందర్, కట్ట రమేష్ ముదిరాజ్ తదితరులు ధ్వజారోహణ, గోపూజ, కలశ స్థాపన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆదివారం నిర్వహించనున్న విఠలేశ్వర రుక్మాబాయిల రథోత్సవం, పూజా కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఏకాదశి పూజా మహోత్సవాల సందర్భంగా నేటి నుంచి జులై 13వ తేదీ వరకు ప్రతి రోజు మధ్యాహ్నం 1 గంటకు ఆలయానికి వచ్చే భక్తులకు తీర్థ, ప్రసాద వితరణతో పాటు ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు విఠలేశ్వర ఆలయం ప్రాం గణం నుండి శ్రీ విఠలేశ్వర రుక్మాబాయిల ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా రంగురంగు పూలతో అలంకరించిన శేష వాహనంపై 29వ తేదీ సాయంత్రం 5 గంటలకు స్వామివారి గరుడ సేవ అనంతరం శేష వాహనంపై పురవీధుల్లో స్వామి వారి ఊరేగింపు ప్రారంభమై ఉస్మాన్‌షాహీ నుండి అఫ్జల్‌గంజ్ పాత పోలీస్‌స్టేషన్, మున్నాలాల్ దవాసాజ్, శంకర్‌షేర్ హోటల్, గౌలిగూడ ఛమన్ మీదుగా, పాత బస్ డిపోల మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంటుందని వెల్లడించారు. దాదాపు 10 వేలమంది భక్తులు పాల్గొంటారన్న అంచనాతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, రోడ్లపై ట్రాఫిక్‌జామ్ సమస్యలు తలెత్తకుండా ఆలయకమిటీ తరపున ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. జులై 13న ఆలయ ప్రాంగణం నుండి ఇమ్లీబన్‌లోని జగన్నాథ్ మఠం వరకు స్వామివారిని ఊరేగింపుగా తీసుకువెళ్లి స్వామివారికి చక్రస్నానం తదితర పూజా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతీ యేటా మాదిరిగానే ఈ యేడాది కూడా అంగరంగ వైభవంగా నిర్వహించనున్న శ్రీ విఠలేశ్వర స్వామివారి ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, విఠలేశ్వరుని కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు సత్యప్రకాష్ రెడ్డి, వెంకటరత్నం, ప్రకాష్ చారి, రాంచందర్, గోపీ యాదవ్, శ్రీశైలం యాదవ్, ధనరాజ్ యాదవ్, సాయిరామ్ యాదవ్, గలిబే విశాల్ తదితరులు పాల్గొన్నారు.

శేషాద్రినగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా సోమయ్య

మన తెలంగాణ/బాలాపూర్: మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని 4వ డివిజన్ పరిధిలో గల శేషాద్రినగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా సోమయ్య ఎన్నికయ్యారు.ఈ మేరకు శనివారం కాలనీపార్క్‌లో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో సోమయ్యతో పాటు గౌరవ అధ్యక్షుడిగా కాలనీ ఫౌండర్ అయిన రాజనాయక్‌ను కాలనీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి కాలనీ వాసులను అడిగి సమస్యలు తెలుసుకోవడంతో పాటు కాలనీలో అసంపూర్తిగా మిగిలిన రోడ్ల పనులు త్వరలో పూర్తయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష , గౌరవ అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

బిజెపి రాష్ట్ర చీఫ్‌కు అభినందనల వెల్లువ

మన తెలంగాణ/నాంపల్లి : రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన పార్టీ సీనియర్ నేత ఎన్. రామ చంద్ర రావుకి పార్టీ శ్రేణుల నుంచి అభినందనలు వెల్లు వెత్తాయి. శనివారం నాంపల్లి రాష్ట్ర ఆఫీస్‌లో తన ఛాంబర్‌లో ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. వెంటనే జాతీయ బీజేపీ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు పేరిక సురేశ్ రామ చంద్రరావుని అభినందించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సారథ్యంలో రాష్ట్రంలో పార్టీ క్షేత్ర స్థాయి నుంచి బలోపేతంగా తయారవుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన సారథ్యంలో పార్టీ విజయధంకా మొగించడం ఖాయ మని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నేతలు, వివిధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు రామచంద్రరావుని పూలమాల లతో ముంచెత్తి అభినందించారు.

విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రమాదాలు జరగకుండా భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

▸▸ విద్యుత్ ఎడీఈ బిక్కునాయక్ సూచన

మన తెలంగాణ/నాంపల్లి : ప్రస్తుతం వర్షాల సీజన్ కావడం కరెంట్ ప్రమాదాలు జరగకుండా సిబ్బంది పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలి, అలానే ప్రజలు కరెంట్ పోల్ ను ముట్టుకోవద్దు.. కరెంట్ వైర్లు తెగిపడితే వెంటనే తమకు ఫిర్యాదులు చేయాలి విద్యుత్ శాఖ మసాబ్‌టాంక్ ఎడీఈ బిక్కునాయక్ కోరారు. వానలు పడుతున్న నేపద్యంలో అటు ప్రజలు, ఇటు సిబ్బంది తమ భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి, నిర్లక్ష్యం వహిస్తే ఆది ప్రాణాల మీదకు వస్తుందని హెచ్చరించారు. ఈమేరకు విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా పోచమ్మబస్తీలో విద్యుత్ శాఖ ఆఫీస్‌లో సిబ్బందికి భద్రత పనిముట్లు, పరికరాలు అంద జేశారు. ఈ సందర్భంగా బిక్కు నాయక్ మాట్లాడుతూ 24 గంటల పాటు విధులు నిర్వ హిస్తున్న సిబ్బంది తమ స్వీయ భద్రతకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలి, నిర్లక్ష్యం, ఆశ్రద్ధ చేయవద్దని కోరారు. రోడ్ల మీద కరెంట్ స్తంభాలను చేతితో ముట్టుకోవద్దు.. వర్షాలు పడి పోల్ మీద కరెంట్ సరఫర ఉండి షాక్ కొట్టి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. ఎక్కడైన కరెంట్ తీగలు నేలపై పడిన వెంటనే ప్రజా ప్రయోజనల, వారి భద్రత మేరకు వెంటనే ఫ్యూజ్ ఆఫ్ కాల్‌కు ఫిర్యాదులు చేయాలని బిక్కు నాయక్ కోరారు. సిబ్బంది పనిచేస్తున్నపుడు హ్యాండ్ గ్లోవ్స్, హెల్మెట్లు, ఇతర సామగ్రి ఉంచుకోవాలన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలి, ప్రమాదాలు నివారణ, ముందు జాగ్రత్త చర్యలు, భద్రత పనిముట్లు వాడితే ప్రమాదాలు నియంత్రించవచ్చన్నారు. స్తంభాలు ఎక్కుటపుడు ముందు జాగ్రత్త చర్యలు తప్పనిసరి . ఇదివరలో నిర్లక్ష్యం వల్లనే పలువురు మృత్యువాత పడ్డారని ఆయన గుర్తుచేశారు. విద్యుత్ శాఖ డీఈ సుధీర్, సీబీడీ విభాగం ఎడీఈ సాయి, అధికారులు యుసుఫ్ బాబా, శ్రీనివాస్, కటారియా సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ స్థంభాల తరలింపును పర్యవేక్షించిన బిఆర్ఎస్ నేతలు

మన తెలంగాణ/బాలాపూర్: మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ గ్రామంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సబితఇంద్రారెడ్డి శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో నాదర్‌గుల్ ప్రధాన రోడ్డుపై విద్యుత్ స్థంభాలను తరలించి ఈనెల 20వ తేదీలోపు సిసిరోడ్డు పనులను పూర్తిచేయాలిందిగా జారీచేసిన ఆదేశాల మేరకు విద్యుత్‌శాఖ అధికారులు జెసిబి సహాయంతో శనివారం చేపట్టిన విద్యుత్ స్థంభాల తరలింపును పలువురు స్థానిక బిఆర్ఎస్‌పార్టీ నాయకులు పర్యవేక్షి ంచారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిల్ అం కంగారి కుమార్‌గౌడ్,ఆపార్టీ కార్పొరేషన్ బిసిసెల్ అధ్యక్షుడు కోటగిరి జంగయ్య,27వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొండ విజయ్‌కుమార్‌యాదవ్,నాయకులు రామోజి నరేష్‌చారి, అంకంగారి శశిపాల్‌గౌడ్, దండు కొమురయ్యయాదవ్, నెమలి వెంకటేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బోనాలకోసం ఊదరి గోపాల్‌కు ఆహ్వానం

మన తెలంగాణ / గోషామహల్ : జిహెచ్ ఎంసి ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించనున్న బోనాల పండుగ ఉత్సవా లను ముఖ్యఅతిథిగా విచ్చే యాలని గ్రేటర్ హైదరా బాద్ మున్సిపల్ ఎంప్లా యిస్ యూనియన్ అధ్య క్షులు ఊదరి గోపాల్‌ను ఆహ్వానించారు. ఈ మేరకు శనివారం అంబర్‌పేట్ జిహెచ్ఎంసి జవాన్‌లు రాందాస్, శ్రీహరిలు అంబర్‌పేట్‌లో నిర్వహించ నున్న బోనాల పండుగ ఉత్సవాలను రావాలని జిహెచ్ఎంఇయు అధ్యక్షులు ఊదరి గోపాల్‌ను కలిసి ఆహ్వానపత్రం అందజేశారు. బోనాల ఉత్సవాలను తప్పనిసరిగా హాజరవుతానని ఊదరి గోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు డి నర్సింగ్ రావు, కృష్ణ, హన్మంతు, ముస్తఫా, సంజు, అనిల్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్, మల్లాపూర్‌లలో అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

* బడంగ్‌పేట్ కమిషనర్‌కు ఎంఆర్‌పిఎస్ నేత బొర్ర రవికుమార్ వినతి

మన తెలంగాణ/బాలాపూర్: మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ రెవెన్యూ పరిధిలో గల సర్వే నెం. 272, 273, 275, 276, 277, 278, 281,మల్లాపూర్ రెవెన్యూ పరిధిలో గల సర్వే.నెం: 59లలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తిచేస్తూ కమీషనర్ పుష్పాల సరస్వతికి ఎంఆర్‌పిఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి బొర్ర రవికుమార్ శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరు అక్రమ వెంచర్లను కమీషనర్ దృష్టికి తీసుకువచ్చి నెల రోజులు గడుస్తున్నా ఎటువంటి చర్యలు తీసుకోకపోగా వివిధ సాకులు చెప్తూ దాటవేత ధోరణిని ప్రదర్శిస్తుందని ఆరోపించారు.అదేవిధంగా ఈ అక్రమ వెంచర్ల జోలికి వెళ్లకుండా కొంతమంది స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు తనపై ఒత్తిడి తీసుకువస్తున్నారని సాక్ష్యాత్తూ కమీషనర్ చెప్తూండడం అత్యంత శోచనీయం అని అన్నారు. ఇప్పటికైనా కమీషనర్ ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా అక్రమ వెంచర్లపై ఉక్కుపాదం మోపి విధుల నిర్వహణ పట్ల తనకు ఉన్న నిబద్ధతను కమీషనర్ నిరూపించుకోవాలని రవికుమార్ కోరారు.

నృసింహస్వామి సన్నిధిలో టీజీవోల సమావేశం

మన తెలంగాణ/గోషామహల్: హైదరాబాద్ జిల్లా పరిధిలో పని చేస్తున్న జేడి, డిడి, ఏడీ క్యాడర్ అధికారులకు రాబోయే రోజుల్లో కంప్యూటర్ ఐఏఎస్ నాన్ రెవెన్యూ కోటాలో వచ్చేలా చొరవ చూపాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబీ కృష్ణాయాదవ్ టీజీవో కేంద్ర సంఘం అధ్యక్ష , కార్యదర్శులు ఏలూరు శ్రీనివాస్, సత్యనారాయణలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం యాదాద్రిలోని నృసింహ స్వామి స్నధిలో నిర్వహించిన తెలంగాణ గెజిటెల్ అధికారుల సంఘం రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, కార్యవర్గ సభ్యులు వెంకటరమణ, ఏంజులారెడ్డి, శ్రవణ్‌కుమార్ గౌడ్‌లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర సంఘం ప్రవేశపెట్టిన తీర్మానాలను ఎంబీ కృష్ణాయాదవ్ నేతృత్వంలో హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా ఎంబీ కృష్ణాయాదవ్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో పని చేస్తున్న జేడి, డిడి, ఏడిలకు న్యాయం చేయాలని టిజిపో కేంద్ర సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణలను కోరారు.

మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారించి లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలి

● అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే వివేకానంద

మన తెలంగాణ/పేట్ బషీరాబాద్ : పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద మౌలిక వసతుల అభివృద్ధిపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హౌసింగ్ కార్పొరేషన్, మున్సిపల్ శాఖతోపాటు వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మౌలిక వసతుల కల్పనలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల వద్ద మంజీరా నీటి సౌకర్యం సివరాజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, లిఫ్ట్ ల నిర్వహణతో పాటు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. కరెంట్ మీటర్లను జిహెచ్ఎంసి పేరు మీద కాకుండా లబ్ధిదారుల పేరుకు మార్చి బిల్లును ఇవ్వాలి. పారిశుద్ధ నిర్వాహణలో భాగంగా చెత్త సేకరణను చేపట్టి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశుభ్రంగా ఉంచాలి. ఎమర్జెన్సీ సమయంలో అందరికీ ఉపయోగపడే విధంగా ఆరోగ్య కేంద్రంతో పాటు మహిళ, శిశు, గర్భిణీ స్త్రీలకు ఉపయోగపడే అంగన్వాడి సెంటర్లను ఏర్పాటు చేయాలి. దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయడంతో పాటు ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలి. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమీషనర్లు సాబేర్ అలీ, వెంకటేష్ నాయక్, హౌసింగ్ కార్పొరేషన్ ఈఈ రవీందర్, నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ ప్రజాప్రతినిధులు బాలాజీ నాయక్, జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్, సునీల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం

* మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పురుషోత్తంరావు

మన తెలంగాణ/కాచిగూడ: ఐకమత్యమే బలం, మనమందరం మరింత ఐక్యతతో రాజ్యాధికారం వైపు వడివడిగా అడుగులేద్దామని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్థార్ పుటం పురుషోత్తమరావు పటేల్ పిలుపు నిచ్చారు. సంఘం నూతన అధ్యక్షుడుగా పురుషోత్తమరావు, ప్రధాన కార్యదర్శిగా పెంటయ్య, మహిళా విభాగం రాష్ట్ర అధ్య క్షురాలు గా బండి పద్మక్కలు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా శనివారం అంబర్‌పేట మున్నూరుకాపు ప్రము ఖులు అలీ కేఫ్ లోని కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్‌లో గజమాలలు, శాలువా లతో వారిని ఘనంగా సత్కరించారు. సీనియర్ కాంగ్రెస్ నాయ కులు పి.రామ్మోహన్ రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి పురుషోత్త మరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసం గించారు. ఇతర బీసీ కులాల వారితో స్నే హంగా ఉంటూ రాజ్యాధికారమే లక్ష్యం గా, ధ్యేయం గా, క్రమశిక్షణ, దృఢ సంక ల్పంతో ముందుకు సాగుదామన్నారు. ఈ కార్య క్రమంలో పి. రామ్మోహన్ రావు, రాం పల్లి జైహింద్, బోనం వీర బాబు, సిహెచ్ శ్రీని వాస్, చెంగలి చంద్రమోహన్, మిరి యాల శ్రీనివా స్, శ్రీధర్, ఉప్పు సత్యనా రాయణ, పలువురు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

మన తెలంగాణ/కంటోన్మెంట్ : విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని రిటైర్డ్ కల్నల్ ప్రశాంత్ పటేకర్ అన్నారు. ఆయనతో పాటు సేయింట్ పీటర్స్ పాఠశాలల చైర్మన్ టి.బాల్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శనివారం బోయిన్‌పల్లి సేయింట్ పీటర్స్ పాఠశాలల్లో 2025/26 సంవత్సరాలనికి స్టూడెంట్ క్యాబినేట్ కార్యక్ర మంలో భాగంగా విద్యార్థులను వివిధ విభాగాలకు సంబందించిన టీమ్ లీడర్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు వచ్చేలా సేయింట్ పీటర్స్ పాఠశాల విద్యార్థులను తీర్చిదిద్దటం అభినందనీయమని విద్యార్థులకు ఒక్కో బాధ్యతను అప్పగించటం ద్వారా వారిలో నాయకత్వ లక్షణాలు, వివిధ అంశంపై అవగాహన, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ టి.ఎ.రెడ్డి, డైరెక్టర్ అరుణారెడ్డి, ప్రిన్సిపల్ సువర్ణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

తొర్రూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ట్రిబుల్ ఐటికి ఎంపిక

మన తెలంగాణ / తుర్కయంజాల్ : తుర్కయంజాల్ మున్సి పాలిటీ తొర్రూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన కె. ధనుష్ ట్రిబుల్ ఐటి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా ర్థి యొక్క నిబద్ధత, కృషి మరియు ఉపాధ్యాయుల ప్రోత్సహం వల్ల ధనుష్ కు విజయం సాధ్యమైందన్నారు. ఉపాధ్యాయులు, గ్రామస్థులు, తల్లిదండ్రులు ధనుష్ విజయాన్ని హర్షించారు. విద్యార్థులు చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాక్షించారు.

రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగిని మోసగించిన మరో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి

మన తెలంగాణ/కంటోన్మెంట్ : రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి అయన సహ ఉద్యోగిని స్థలం విషయంలో మోసం చేసిన సంఘటన కార్ఖాన పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. తిరుమలగిరి ఏసిపి రమేష్ కార్ఖాన సిఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... కార్ఖాన గన్‌రాక్ కాలనీ లో రామనంద్ జైకర్ నివాస ముంటు గన్‌రాక్ కాలనీలోని 209 ప్లాట్ నెంబర్ 450 గజాల స్థలాని 1984లో కొనుగోల్ చేసాడు.జైకర్ 2022 ఆగష్టులో మరణించటంతో ఈవిషయం తెలుసుకున్న అదే ప్రాంతానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి డి.కె.గిరి మధ్యవర్తి అశోక్ రాంచెందర్ చందానితో కలిసి 2023లో ఫిబ్రవరిలో తమకు2కోట్ల 30 లక్షలకు విక్రయించినట్లు నకిలీ ప్రతాలను సృష్టించి పోర్జరీ సంతకాలు చేసారు.కాగా రామనంద్ జైకర్‌కు ఇద్దరు సంతానం కొడుకు అభిలాష్, కూతరు దివ్య అమెరికాలో ఉంటున్నారు. అస్థుల పంపకాల్లో భాగంగా కొడుకు అభిలాష్ గన్‌రాక్ ప్లాట్ రాగా తన మామకు స్థలానికి చూసుకోవాల్సిందిగా మామకు జిపిఎ ఇచ్చాడు. విషయం తెలుసుకున్న నిందితులు ప్లాట్‌ను విక్రయిస్తారన్న అనుమానంతో తనకు అగ్రిమెంట్ చేసి వేరోకరికి ప్లాట్‌ను విక్రయిస్తున్నారని సికింద్రాబాద్‌లో కోర్టు లో పిటిషన్ వేసాడు. దీంతో కోర్టు నిందితులకు అనుకూలంగా తీర్పు ఇవ్వటంతో ఇటివల అందులో నిర్మాణాలు చేపట్టడంతో విషయం తెలుసుకున్న బాధితుడు సంఘటన స్థలానికి చేరుకొని ప్రశ్నించగా తనకు నిందితులు బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో బాధితుడు కార్ఖాన పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేసాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేసి నకిలీ పత్రాలను సృంటించి మోసం చేసినందుకు నిందితులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

పండ్ల వ్యాపారిపై ముగ్గురు వ్యక్తుల దాడి

మన తెలంగాణ/కంటోన్మెంట్ : వ్యాపారంలో విభేదాల కారణంగా పండ్ల వ్యాపారిపై ముగ్గురు వ్యక్తులు దాడికి పాల్పడిన సంఘటన బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బోయిన్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఓల్డ్‌బోయిన్‌పల్లి ఎమ్ఎమ్ఆర్ గార్డెన్ సమీపంలో నివసించే రఫత్‌అలీఖాన్ (45) ఎమ్ఎమ్ఆర్ గార్డెన్ సమీపంలోని జాతీయ రహదారిపై పండ్ల వ్యాపారం చేసుకుంటు జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం అర్థరాత్రి ఒంటి గంట ప్రాంతంలో గుల్లు, సమీర్ మరో వ్యక్తితో కలిసి వచ్చి నిద్రిస్తున్న సమయంలో రఫత్ అతని బంధువుపై దాడికి పాల్పడి అక్కడి నుంచి పారిపోయారు. గాయాల పాలైన బాధితులు చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి వెళ్లారని అనంతరం బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కాపు సంఘం కూకట్‌పల్లి అధ్యక్షుడిగా పిఎస్ఆర్‌కే భగవాన్ ఎన్నిక

మన తెలంగాణ/ కేపీహెచ్‌బి : కూకట్‌పల్లి కాపు సంఘం అధ్యక్షుడిగా పిఎస్ఆర్‌కే భగవాన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బి ఎన్ మల్లేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా ఆడబాల నరేన్ , జాయింట్ సెక్రటరీ పి. నారాయణరావు, కోశాధికారి కె. సుబ్బారావు, కార్యవర్గ సభ్యులుగా పి. వెంకట సుభాష్, వలవలనాయుడులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కూకట్‌పల్లిలో వేలాదిగా నివసిస్తున్న కాపుల ఐక్యంచేసి వారి సంక్షేమం కోసం తమ సంక్షేమ సంఘం పనిచేస్తుందని అధ్యక్షుడు పిఎస్ఆర్‌కే భగవాన్ తెలిపారు.

కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ నూతన సిఐగా వెంకట సుబ్బారావు

మన తెలంగాణ/కూకట్‌పల్లి: కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ నూతన సి.ఐగా కె. వెంకట సుబ్బారావు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన రాజేష్‌ను ఐదు నెలలు కూడా కాకముందే సైబరాబాద్ కమిషనర్ బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. అయన స్థానంలో సుబ్బారావు శనివారం బాధ్యతలను చేపట్టారు. నేరాల నియత్రణ కోసం ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. మాదకద్రవ్యాలను సరఫరా చేసినా, వినియోగించినా వదిలే ప్రసక్తే లేదని హెచ్చ రించారు.

మన తెలంగాణ



మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

www.manatelangana.news

ఆదివారం 6, జులై 2025

4 పేజీలు

సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలి

మన తెలంగాణ/అక్కన్నపేట : లోడీ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మనోస్ యూనిడాస్ సహకారంతో సంస్థ డైరెక్టర్ ఫాదర్ సింగారెడ్డి ఇన్నారెడ్డి ఆదేశానుసారం శనివారం అక్కన్నపేట మండలంలోని గొల్లపల్లి గ్రామంతో పాటు మండల పరిధిలోని వివిధ తండాలలో రైతులకు భూమిలోని తేమ, నీటి నిల్వలపై శిక్షణ నిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాజెక్టు కోఆర్డినేటర్ బాలశౌరి హాజరై మాట్లాడుతూ రైతులు పంట పొలాలల్లో అధిక మోతాలలో రసాయనక ఎరువులు వాడడం వల్ల భూసారంతో పాటు భూమిలోని తేమశాతం పూర్తిగా అంతరించిపోతుందన్నారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచి భూమిలోని తేమశాతాన్ని కాపాడుకోవాలన్నారు. అంతేకాకుండా వేసవి తాపానికి భూగర్భ జలాలు కూడా అడుగంటుతున్నాయి కాబట్టి ఇంకుడు గుంతలు, రాతి కట్టలు, మట్టి కట్టలు, ఏటవాలుగా ఉన్న పొలాల్లో కందకాలు లాంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇలా చేయడం వల్ల భూమిలో నీరు ఇంకడంతో భూగర్భ జరాలు పెరిగే అవకాశాలు ఉన్నట్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఫీల్ కోఆర్డినేటర్ కొండం సత్యనారాయణ, ఫీల్ సిబ్బంది కనకం, రవీందర్, బిచ్య, తిరుమల, రమేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల జోలికి వెళ్ళొద్దు

- అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- హుస్నాబాద్ ఏఎస్ఐ మణెమ్మ

మన తెలంగాణ/ హుస్నాబాద్ : డ్రగ్స్, గంజాయి ఇతరత్రా మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని విద్యార్థులకు హుస్నాబాద్ ఏఎస్ఐ మణెమ్మ తెలిపారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు.. సైబర్ నేరాలు.. గుడ్ టచ్ బ్యాడ్ టచ్.. ఈవిటీజింగ్, బాల్య వివాహాలు, మైనర్ డ్రైవింగ్, నూతన చట్టాల గురించి షీటీం బృందం తోకలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని.. జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఎవరైనా అవహేళన చేసిన.. అసభ్యకరంగా మాట్లాడిన.. వేధింపులకు గురిచేసిన వెంటనే డయల్ 100, సిద్దిపేట షీటీం నెంబర్ 8712667434 కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గంగాధర్, అధ్యాపకులు, షీటీం బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళా కానిస్టేబుల్‌లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణలు పాల్గొన్నారు.

సిరిపురంలో మెగా వైద్య శిబిరం

మన తెలంగాణ/హన్మకొండ : హన్మకొండ మండలం సిరిపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. హైదరాబాద్ లోని మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య బృందం, మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో దాదాపు 306 మంది ఉచితంగా పలు రకాల పరీక్షలు నిర్వహించుకున్నట్లు క్యాంప్ ఇంచార్జ్ ఎండి మహమ్మద్ తెలిపారు. ఇందులో భాగంగా బీపీ,షుగర్, మోకాళ్ళ నొప్పులు,నడుము నొప్పులు,దగ్గు, జ్వరం, ఆయాసం,తల నొప్పి,ఆకలి లేకపోవడం, రక్తహీన పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులను అందజేయడం జరిగిందన్నారు. మిగతా 70 మంది రోగులను పరీక్షల నిమిత్తం అడ్మిట్ చేసుకొని ఉచితంగా బస్సు ఏర్పాటు చేసి ఆసుపత్రికి తీసుకు వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నరేందర్, శ్రీకాంత్ రెడ్డి, సంగన్న గారి నాగేష్ గౌడ్,రంగారెడ్డి, భిక్షపతి, లచ్చయ్య, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంయుక్త స్కూల్‌లో నూతన విద్యార్థి మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం

మన తెలంగాణ/కొండాపూర్: పాఠశాల స్థాయిలోనే ఓటు ప్రాధాన్యతను తెలియజేసి చిన్నప్పుడే రాజకీయాలపై అవగాహన వస్తేనే పెద్దాయక ఒక మంచి రాజకీయ నాయకుడిని ఎన్నుకుంటారని సంయుక్త స్కూల్ చైర్మన్ కాశీ విశ్వనాథ్‌గౌడ్ అన్నారు. శనివారం కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్‌లోని సంయుక్త స్కూల్‌లో నూతన విద్యార్థి మండల సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్‌లు రితేష్‌గౌడ్, తేజస్ గౌడ్‌లు మాట్లాడుతూ పాఠశాలలో చదువులతో పాటు ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులే వారికి కావాల్సిన హెడ్‌ను ఎన్నుకున్నారు. స్కూల్‌లో హెడ్‌బాయ్ గర్ల్, స్పోర్ట్స్, ఎంటర్‌టైన్‌మెంట్ బాధ్యతలను విద్యార్థులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంతోష్ కుమార్, ఉప ప్రధానోపాధ్యాయుడు బీనా, అపరేషన్ హెడ్ రామకృష్ణ, విద్యార్థులు తదితరులున్నారు.

కేంద్రీయ విద్యాలయంలో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

మన తెలంగాణ/ సిద్దిపేట అర్బన్: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో 7, 9, 10 వ తరగతి చదవడానికి ఆసక్తిగా ఉన్న విద్యార్థులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేంద్రీయ విద్యాలయ ఇన్చార్జి ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025–26 విద్యా సంవత్సరానికి గాను ఇప్పటివరకు 158 అడ్మిషన్లు చేసామని ఇంకా 13 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. తరగతుల వారిగా ఏడవ తరగతికి మూడు సీట్లు, 9వ తరగతికి మూడు సీట్లు, అలాగే పదవ తరగతికి ఏడు సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 10వ తేదీ లోపు సిద్దిపేట కేంద్రీయ విద్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రైతులకు కేంద్రం అందించే అన్ని సౌలభ్యాలు అందేలా చూడాలి

- జిల్లాలో ఫర్టిలైజర్ దుకాణాల పర్యవేక్షణ పూర్తి చెయ్యాలి
- పంటలను క్షేత్రస్థాయిలో విక్షీంచేందుకు చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ హైమావతి ఆదేశం

మన తెలంగాణ/సిద్దిపేట అర్బన్: ఫార్మసీ రిజిస్ట్రీ పూర్తి చేసి రైతులకు కేంద్రం అందించే అన్ని సౌలభ్యాలు అందేలా పని చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆయిల్ ఫెడ్, వ్యవసాయ మరియు ఉద్యానవనశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ హైమావతి సమీక్షా నిర్వహించారు.ముందుగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జిల్లాలో ఇప్పటి వరకు 12339 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగవుతుందని అలాగే 2025–26 సంవత్సరానికి గాను 6500ఎకరాల లక్ష్యం పెట్టుకొని ఇప్పటివరకు 3400 ఎకరాలు 847 మంది రైతులను గుర్తించడం 258 రైతుల నుండి 1901 ఎకరాల డిడి కలెక్షన్ జరిగిందని 61 రైతుల నుండి 350ఎకరాల మొక్కలు పెట్టామని జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట 1850 టన్నుల గెలలు కటింగ్ చేసి ఖమ్మం జిల్లా అశ్వారావుపేటలో ఉన్న ఫ్యాక్టరీ పంపిన్టు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫార్మసీ రిజిస్ట్రీ పూర్తి చేసి జిల్లా రైతులకు కేంద్రం అందించే అన్ని సౌలభ్యాలు అందేలా పని చేయాలని జిల్లాలో పర్టిలైజర్ దుకాణాల పర్యవేక్షణ సైతం పూర్తి చెయ్యాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫాం సాగు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని జిల్లాకు ఇచ్చిన 6500ఎకరాల లక్ష్యాన్ని తప్పనిసరిగా పూరి చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు రైతుల ఇంటికి వెళ్ళి ఆయిల్ పాం వల్ల కలిగే లాభాలు తెలుపి ప్రేరణ కల్పించాలన్నారు. గ్రామాల్లో అయిల్ ఫాం సాగు గుర్చి పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యాలన్నారు. రైతులకు ఆయిల్ ఫాం గుర్చి వివరంగా తెలియడం కోసం ఇది వరకు ఆయిల్ ఫాం పంట వేసి లాభాలను ఆర్జించిన రైతులను , ఆయా పంటలను క్షేత్ర స్థాయిలో విక్షీంచేందుకు చర్యలు తీసుకోవాలని అదికారులకు తెలిపారు. ఆయిల్ పాం సాగులో దశలు రైతులను ఎంపిక చెయ్యడం, డిడి కలెక్షన్లు, మార్కింగ్, డ్రిప్ ఫిట్టింగ్, మొక్కలు పెట్టడం అనే పక్రియను వెంట వెంటనే పూర్తి చెయ్యాలన్నారు. పెద్ద భూస్వాములనే కాకుండా చిన్న, సన్న కారు రైతులను కూడా ఆయిల్ ఫాం వైపు మళ్ళించాలి. ప్రోగ్రెస్ తక్కువ ఉన్న క్లస్టర్‌లలో ఈ సీజన్ పంట పూర్తైన తర్వాత రైతులను గుర్తించాలన్నారు. ఆయిల్ ఫ్రెడ్ అధికారులు ఇదివరకు వేసిన రైతులను ఒక ప్రణాళిక ప్రకారం తరచు కలిసి వారి యొక్క అనుభవాలను, సమస్యలు, ఇతరత్రా విషయాల గూర్చి చర్చించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, ఆయిల్ ఫ్రేడ్ కార్పొరేషన్ అధికారులు రైతు వేదిక మరియు డివిజన్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి రైతులు ప్రోత్సహించాలని కలెక్షన్ సెంటర్ సైతం ప్రోగ్రెస్ ఉండేలా చూసుకోవాలని అందరు సమన్వయంతో 100% పూర్తి లక్ష్యాన్ని చేరేవిధంగా పని చేయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయిల్ ఫ్రెడ్ జాయింట్ డైరెక్టర్ సునీత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతో మెలిగే వారికి ఎల్లప్పుడూ పోలీస్ సహకారం

- ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకొని మంచిగా మెలగాలి
- సిద్దిపేట ఏసీపి రవీందర్ హితవు

మన తెలంగాణ/సిద్దిపేట రూరల్: సత్ప్రవర్తన తో మెలిగే వారికి, పోలీస్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సిద్దిపేట ఏసీపి రవీందర్ అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్ సర్కిల్ పరిధిలో రౌడీ షీటర్స్, సస్పెక్ట్ లకు గంజాయి కేసులో ఉన్న నిందితులకు సిద్దిపేట రూరల్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో సత్ప్రవర్తన గురించి సిద్దిపేట రూరల్ సిఐ శ్రీనుతో అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క రౌడీ షీటర్, సస్పెక్ట్స్ వారి వివరాలు, కుటుంబాల వివరాలు వారి స్నేహితుల వివరాలు, చేసిన నేరాల వివరాలు, వారు చేసిన చివరి నేరం, ప్రస్తుతం వారి జీవన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట ఏసీపీ మాట్లాడుతూ సత్ప్రవర్తనతో మెలిగే రౌడి షీటర్ లకు, సస్పెక్ట్ లకు పోలీస్ సహకారం ఎల్లపుడూ ఉంటుందని, అలాగే మళ్లీ నేరాలకు పాల్పడే రౌడీ షీటర్ల పై పీడి యాక్ట్ నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీషీటర్లు పై నిరంతరం నిఘా కొనసాగుతుందని భూకబ్జాలు సెటిల్మెంట్లు లలో తల దూర్చిన, అల్లర్లకు పాల్పడిన, మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన, చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎటువంటి గొడవలు సృష్టించడం గాని, వేరే వ్యక్తులను రెచ్చగొట్టడం వంటివి చేయకూడదని శాంతి భద్రతలకు, ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగేలాగా ప్రవర్తించ కూడదని శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదని, గొడవలు, అల్లర్లు, అవాంచనీయ సంఘటనలకు పాల్పడితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని మరియు చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోబడునని, నేరస్తుల కదలికలపై పూర్తి నిఘా పెంచడం జరుగుతుందన్నారు.. సాధారణ ప్రజల లాగా రౌడీ షీటర్లకు వారి కదలికల పై మరియు కార్యకలాపాలకు నిఘా ఉంటుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని, శాంతియుత వాతావరణానికి భంగం కలిగేస్తే కఠిన చర్యలు తీసుకొవడం జరుగుతుందని, తీవ్రతరమైన నేరాలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితిలలో ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రజల భద్రత, శాంతియుత వాతావరణం నెలకొల్పి, నేరాల నియంత్రణే లక్ష్యంగా ముందుకు సాగుతాం అన్నారు. సివిల్ పంచాయితీలలో, భూ పంచాయితీల విషయాలలో కలుగ చేసుకోని బెదిరింపులకు పాల్పడడాలు, ఎక్కడైన నేరాలకు పాల్పడిన, మహిళలపై వేధింపులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడంతోపాటు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, సప్త ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరి పని వారు, ఎవరి వ్యాపారాలు వారు, ఎవరి వృత్తి వారు చేసుకుంటూ ప్రశాంతంగా జీవించాలని, ముందు ముందు వీరి పై కూడా పోలీస్ నిఘా ఉంచడం జరుగుతుందనీ, ప్రశాంతంగా బతకాలని, అలాంటి వారికీ పోలీస్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భవిష్యత్తులో కూడా ఎలాంటి గొడవలకు వెళ్లకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. గంజాయి కేసులో ఉన్న నిందితులపై నిఘా ఉంటుందని గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దు అని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఉన్నట్లు ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100 లేదా సంబంధిత పోలీసు లకు సమాచారం అందించాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళమని, అక్రమ రవాణా చేయమని, సత్ప్రవర్తనతో ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో రూరల్ సర్కిల్ ఎస్ఐలు అపూర్వ రెడ్డి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట పిఎసిఎస్‌లో అంతర్జాతీయ సహకార దినోత్సవం

- పాల్గొన్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆవుల రాజిరెడ్డి

మన తెలంగాణ/శివ్వంపేట: శివ్వంపేట మండలంలోని ప్రాథమిక సహకార సంఘం లిమిటెడ్ (పాక్స్) శివ్వంపేట కార్యాలయంలో అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి హాజరయ్యారు. కార్యాలయ ఆవరణలో పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి జెండా ఆవిష్కరణ చేసిప్రాథమిక సహకార సంఘం ప్రాంగణంలో చెట్లను నాటి సహకార సభకు ప్రాతినిధ్యం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంస్థల అభివృద్ధి గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో రైతులు ఉపాధి కార్మికులు సంక్షేమానికి సహకార వ్యవసాయ దోహదపడుతుందని వాటి పాత్ర పై మాట్లాడారు. ఈ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం 18 నెలల్లో రైతు భరోసా వడ్లకు బోనస్ పేదలకు సన్నబియ్యం రైతు రుణమాఫీ ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి, పిఎసిఎస్ ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, పాక్స్ సీఈవో మధు యాదవ్, కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, నరసింహారెడ్డి, సుధీర్ రెడ్డి, కమలపూల్ సింగ్, రవినాయక్, కామునీ శ్రీనివాస్, కుమ్మరి ఆంజనేయులు, మురళీధర్ రెడ్డి, మంగలి ఆంజనేయులు, గణేష్, కృష్ణ, తిరుపతి రాథోడ్, సత్తయ్య పాక్స్ డైరెక్టర్లులు పాల్గొన్నారు.

9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ పిలుపు



మన తెలంగాణ/సిద్దిపేట రూరల్: ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిస్టాపురం లక్ష్మణ్ పిలుపునిచ్చారు. శనివారం సిద్దిపేటలోని ఎర్ర గురువారెడ్డి భవనంలో ఏఐటీయూసీ జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల పైన రైతుల పైన దాడి మొదలు పెట్టారని కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోర్డులను తీసుకువచ్చి పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయానికి గురి చేస్తున్నారని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పనంగా అప్పజెబుతున్నారని కార్మిక సమస్యలు పరిష్కరించడం ఇష్టంలేని కేంద్ర ప్రభుత్వం కార్మికుల పైన రైతుల పైన సామాన్య ప్రజల పైన కన్నెర్ర చేస్తున్నారని ఇలాంటి చర్యలు రాజ్యాంగ విరుద్ధం అని మేడే స్ఫూర్తితో సాధించుకున్న 8 గంటల పని దినాన్ని కూడా అరించి 12గంటల పని దినాన్ని అమల్లోకి తేవాలని చూస్తున్నారని అన్నారు. ఒకప్పుడు ఏడుగురుతో యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కును హరించి యూనియన్ ఏర్పాటును అడ్డుకుంటున్నారని గతంలో సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం నెలకు 26,000 రూపాయలు ఇవ్వాలని తీర్పు చెప్పిందని అయినా కూడా ప్రభుత్వం అమలు చేయడం లేదు ముఖ్యంగా టెలికం రైల్వే ఎల్ఐసి సంస్థలో పోస్టల్ డిపార్ట్మెంటులను ప్రైవేట్ పరం చేయకుండా ప్రభుత్వ పరం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు పెరుగుతున్న నిత్యవసర ధరలను అరికట్టాలని సామాన్య ప్రజలకు ధరలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఏ నిత్యవసర వస్తువు కొనాలన్న విపరీతంగా ధరలు పెరిగాయని ధరలను నియంత్రించి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు రైతులకు చేస్తున్న అన్యాయంపై హక్కులపై పోరాటం చేయాలని జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని రంగాల కార్మికులు సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిట్ల మల్లేశం, తవసుపల్లి బిక్షపతి, భవన నిర్మాణ రంగా అధ్యక్షులు బేకంటి సంపత్, కార్యదర్శి శివలింగ కృష్ణ,జిల్లా నాయకులు ఐలయ్య , అంజనేయులు, రాజు, శీను పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా భూక్య దామోదర్

మన తెలంగాణ/అక్కన్నపేట : అక్కన్నపేట మండలం మల్చరుతండా గ్రామపంచాయతీ పరిధికి చెందిన భూక్యా దామోదర్‌ను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా గ్రామ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షులు బానోతు గోపాల్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు ఎల్లవేళలా పనిచేస్తామని అన్నారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పోరాడుతామని హామీనిచ్చారు. మాపై నమ్మకంతో అధ్యక్ష, ఉపాధ్యక్షుల పదవిలను ఏకగ్రీవం చేసినందుకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలకు దూరంగా జగ్గారెడ్డి

మన తెలంగాణ/సంగారెడ్డి: జులై7 తేదీన జగ్గారెడ్డి బర్త్‌డే వేడుకలను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు జరపకూడదని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి కోరారు. పాశమైలారం సిగాచ పరిశ్రమలో 39మంది చనిపోయారని ఈ బాధతో పుట్టిన రోజు వేడుకలకు దూరంగా ఉంటున్నాని జగ్గారెడ్డి పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లాలో ప్రమాదం జరగడంతో జిల్లా అధికారులు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారన్నారు. ఇంకా కొంత మంది ఆచూకి తెలియడం లేదన్నారు. ప్రస్తుతం ఈ విషాద సమయంలో నా పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం కరెక్ట్ కాదన్నారు. కార్యకర్తు నాయకులు, అభిమానులు నా బర్త్‌డే వేడుకలను ఎక్కడ కూడా జరపరాదని, ఎక్కడ కార్యకర్తలు ప్లెక్సీలు ఏర్పాటు చేయరాదని శనివారం ఒక ప్రకటనలో జగ్గారెడ్డి కోరారు.

పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

- ఆర్డీఓ సదానందం

మన తెలంగాణ/చిన్నకోడూరు : ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని ఎవ్వరూ ఆందోళన చెందవద్దని సిద్దిపేట ఆర్డీఓ సదానందం పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని మైలారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతి పేదవాడి సొంతింటి కల నేరవేర్చాలనే సంకల్పంతో ముందుకు సాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. సకాలంలో లబ్ధిదారులకు బిల్లులు అందే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జనార్దన్, ఎంపీఓ సోమిరెడ్డి, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వారాహి గుప్త ఉత్సవాలు

మన తెలంగాణ/నారాయణఖేడ్ టౌన్: ఖేడ్ పట్టణంలోని శ్రీ చక్ర లలిత త్రిపుర సుందరి దేవి ఆలయంలో గత వారం రోజులుగా వారాహిగుప్త ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆలయ నిర్వాహకులు శ్రీపంతులు ఆధ్వర్యంలో హోమం, సామూహిక కుంకుమార్చన, లలితా సహస్ర నామావళి కార్యక్రమాలు కొనసాగించారు. భక్తులకు అమ్మవారు శాకంబరీ మాత అలంకరణలో దర్శనమిచ్చారు. కార్యక్రమంలో మహిళలు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనగా అన్నదానం చేపట్టారు.

చిన్నశంకరంపేట తహశీల్దార్‌గా మాలతి

మన తెలంగాణ/చిన్నశంకరంపేట: చిన్నశంకరంపేట తహశీల్దార్‌గా మాలతి శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన తహశీల్దార్ అబ్బుల్ మన్నన్ పదవీ విరమణ చేసిన విషయం తెలిసిందే. నిజామాబాద్ జిల్లా ధరిపల్లి నుంచి మాలతి బదిలీపై ఇక్కడకు వచ్చారు. రైతులు రెవెన్యూ సమస్యలు ఉంటే నేరుగా తన వద్దకు వచ్చి పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు.

డబుల్ రోడ్డు పనుల ప్రారంభం హర్షణీయం

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు

మన తెలంగాణ/అక్కన్నపేట : రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, పొన్నం ప్రభాకర్ గౌడ్ చొరవతో హుస్నాబాద్ నుండి రామవరం వరకు రెండు వరుసల రోడ్డును రూ. 25కోట్ల నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడం హర్షనీయమని సింగిల్ విండో డైరెక్టర్, మాజీ సర్పంచ్ బుర్ర ప్రభాకర్‌గౌడ్ అన్నారు. గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కనీసం రోడ్డులను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడవకముందే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి సింగిల్ రోడ్డుతో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నామని తీసుకువెళ్లిన వెంటనే నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడం ఈ ప్రాంత ప్రజలు అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో డబుల్ రోడ్డు పనులు ప్రారంభించడంతో రామవరం, గౌరవెల్లి, సేవాలాల్ తండా, చౌటకుంట తండా, నందారం, పోతారం (జె), ధర్మారం గ్రామాల ప్రజలంతా హర్షిస్తున్నారు. డబుల్ రోడ్డుతో దూర ప్రాంతంలో ఉన్న గ్రామాలవారంతా హుస్నాబాద్‌కు వెళ్లే ప్రయాణం సులభతరంగా ఉంటుందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఈ ప్రాంత ప్రజలమంతా కృతజ్ఞతలు తెలిపి, ఎల్లవేళలా రుణపడి ఉంటామని స్పష్టం చేశారు.

తల్లిదండ్రులకు దూరంగా ఉన్నామని బెంగపడొద్దు

- కలెక్టర్ హైమావతి హితవు

మన తెలంగాణ/సిద్దిపేట రూరల్(నారాయణరావుపేట): తల్లిదండ్రులకు దూరంగా ఉన్నామని బెంగపడవద్దని బాగా చదువుకోని ఉన్నత స్థాయికి చేరాలని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ హైమావతి సూచించారు. శనివారం నారాయణరావుపేట మండలం గుర్రాల గొంధీ, సిద్దిపేట రూరల్ మండలం చింతమడకలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో,మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బిసి బాలికల గురుకుల పాఠశాల ,జూనియర్ కళాశాలను కలెక్టర్ ఆకస్మిక పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల తో మాట్లాడుతూ బాగా చదవాలని ఆహారం బాగా తీసుకోవాలని తల్లిదండ్రులకు దూరంగ ఉన్నామని బెంగపడవద్దని అన్నారు. ఉన్నత స్థాయి కి చేరితే మీకు మీ తల్లి దండ్రులకు గురుకులానికి మంచి పేరు వస్తుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడే ఫోన్‌ని పరిశీలించారు. మంచి బిల్డింగ్ అన్ని సౌకర్యాలు ఉన్నాయని బాగా చదవాలని తెలిపారు. వంట గదిలో పిల్లలకు నాణ్యమైన ఆహార పదార్థాలు వాడుతూ రుచికరమైన భోజనం పెట్టాలని వంట గదిని ఎల్లపుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్‌ని ఆదేశించారు.

త్రిబుల్ ఐటీ బాసరకు ముస్లాపూర్ విద్యార్థుల ఎంపిక

మన తెలంగాణ/అల్లాదుర్గం: మండల పరిదిలోని ముస్లాపూర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల పీఎంశ్రీ విద్యార్థులు త్రిబుల్ ఐటీ బాసరకు ఎంపికయ్యారు. ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాలలో ముస్లాపూర్ జడ్పీ హెచ్ఎస్ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదు గురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఉన్నత పాఠశాలలో విద్యా అభ్యసించిన తేజశ్రీ, పిట్ల అఖిల్, నందు, చాకలి కీర్తన, బి. ప్రవంతి బాసర త్రిబుల్ ఐటీకి ఎంపికైనట్లు ప్రదానోపాధ్యాయులు రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజనేయులు, జనార్ధన్, సంజీవయ్య,అరుణ, దీన, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ భద్రతపై అవగాహన

మన తెలంగాణ/జహీరాబాద్: కొత్తూర్ బి గ్రామంలోమల్లారెడ్డి విశ్వవిద్యాలయ విద్యార్థులు గ్రామస్థులతో వ్యవసాయ భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. డిడిఎస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ప్రియాంం,భూసార పరీక్ష నిపుణులు ఈ స్వామి సహకారంతో విద్యార్థులు సునీల్ రాథోడ్,శివశరత్‌రెడ్డి, మహేష్ యాదవ్, శశాంక్ వాగ్దర్గి, ఎం. రవిచంద్ర, బి. రక్షిత్, టి. రవితేజ, ఆర్. రోహిత్మోహన్, ఆర్. రోహిత్, సంగమేష్, దాసి, సాధ్విక్యుపరాజ్ మూడు నెలలు గ్రామంలో నివసిస్తూ వివిధ విభాగాల్లో గ్రామీణ అభివృద్ధిపై కృషి పై అధ్యయం చేసి పిఆర్.ఏ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఎక్కువగా ఉన్న నేల రకాలు, సాగు చేయబడుతున్న పంటల రకాలు, గ్రామానికి దగ్గరలో ఉన్న సామాజిక సంస్థలు వాటి దూరం, గ్రామం ఏర్పడినప్పటినుంచి సంవత్సరాలుగా సాదించిన అభివృద్ధి పురోగతి వివిధ కాలాల్లో వచ్చే తెగుళ్లు, వ్యాధులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే గ్రామ ప్రజల జీవనోపాధిని మెరుగుపరచడంలో కేవికే పాత్ర గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ సంగారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నాచగిరి క్షేత్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వ సంపూర్ణ సహకారం

- సిద్ధం చేసిన మాస్టర్ ప్లాన్ సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెస్తాం
- భక్తుల సౌకర్యాల కల్పనలో పాలకమండలి సభ్యులు నిమగ్నం కావాలి
- డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

మన తెలంగాణ/వర్గల్: నిర్లక్ష్యానికి గురైన నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ క్షేత్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వ సంపూర్ణ సహకారం ఉంటుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా ప్రసిద్ధ నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ ఆలయ పాలక మండలి సన్మాన, అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పేరిట నాచగిరి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసినట్లు పలుమార్లు ప్రకటించగా, అది కార్యరూపం దాల్చలేదని స్పష్టం చేశారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెచ్చి యాదాద్రి తరహాలో నాచగిరి ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా పాలకమండలి చైర్మన్ రవీందర్ గుప్త నేతృత్వంలోని పాలక మండలి సభ్యులు భక్తుల సౌకర్యాలు కల్పనలో నిమగ్నం కావాలని కోరారు. కార్పొరేషన్ మాజీ చైర్మన్లు భూమ్ రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ కృషితోపాటు దాతల సహకారం ఎంతో అవసరమని చెప్పారు. దినదినాభివృద్ధి చెందాల్సిన ఈ ఆలయం పాలకుల నిర్లక్ష్యంతో సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు తీర్చిదిద్దే బాధ్యత పాలకమండలిపై ఉందని అన్నారు. నాచగిరి క్షేత్రాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్ది కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి, సంపూర్ణ సహకారం అందించిన నర్సారెడ్డికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు, పాలక మండలి సభ్యులు జగ్గయ్యగారి శేఖర్ గుప్త, దేశపతి ఉషశ్రీ, గాలి కిష్టయ్య, కరె పద్మ, సురేందర్ రెడ్డి, తిరుమల రావు, రుద్ర శ్రీహరి, కొత్తపల్లి శ్రీనివాస్, చందా నాగరాజు గుప్త, ఎక్స్‌అఫీషియా సభ్యులు జగన్నాథ ఆచార్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, మండల పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, నాచగిరి ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు నర్సింలు గౌడ్, మాజీ జడ్పిటిసిలు ప్రభుదాస్ గౌడ్, భాస్కర్ రెడ్డి, నేతలు వేమారెడ్డి, విద్యాకుమార్, మాధవరావు, శ్రీనివాస్ గుప్త, హరినాథ్ గుప్త, నవీన్ గుప్త, వెంకటయ్య గుప్త, నంగునూరి సత్యనారాయణ గుప్త, సిద్ధి భిక్షపతి గుప్త, రంగయ్య గుప్త, విశ్వనాథం గుప్త తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మన తెలంగాణ/పెద్దశంకరంపేట: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ సిద్ది సంజీవరెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా పీఏసీఎస్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించినఅ నంతరం సిబ్బందితో కలిసిమొక్కలను నాటారు. రైతులకు ఎరువులుతక్కువ వడ్డీకి వ్యవసాయ ఎల్టీలోన్లు ఇతర వాణిజ్యరుణాలను అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ రవీందర్,డైరెక్టర్ శశిధర్‌రెడ్డి, సిబ్బంది సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

మన తెలంగాణ/జహీరాబాద్: దేశవ్యాప్తంగా కార్మిక సమస్యలు పరిష్కారం, లేబర్ కోడ్స్‌రద్దు, కార్మిక చట్టాల పరిరక్షణకు జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలోభాగంగా జహీరాబాద్ పట్టణంలోని షాపింగ్ మాల్స్, షాపులు, విద్యాసంస్థలలో ప్రభుత్వహాస్పటల్‌లోను పనిచేసే కార్మికులు పాల్గొంటారని అందుకు సహకరించి ఆ కార్మికులు కూడాసమ్మెలో పాల్గొంటారని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ విజ్ఞప్తి చేశారు. విద్యాసంస్థలు షాపింగ్ మాల్స్‌లకు ఆపోసియేషన్లకు సమ్మె నోటీసులు సీఐటీయు ఆద్వర్యంలో అందజేసిన సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ... కేంద్రప్రభుత్వం తీసుకువచ్చే నాలుగు లేబర్ కోడ్స్‌తో కార్మిక వర్గం పూర్తిగా నష్టపోయే అవకాశం ఉందని అరకొరగా అమలు అవుతున్న కార్మికుల హక్కుల పరిరక్షణకు జరిగే ఈ సమ్మెకు సహకరించి, బంద్ నిర్వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీఐటీయు నాయకులు ఉమామహేశ్వరరావు, బాలరాజు, రాజు, విజయ్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

'ఉమెన్స్ హెల్త్ అండ్ వెల్నెస్'లో అవగాహన

మన తెలంగాణ/వర్గల్: మహాత్మ జ్యోతిబాపూలే వర్గల్ మహిళా డిగ్రీకళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ మన్ తరపున'ఉమెన్స్ హెల్త్ అండ్ వెల్నెస్ సెమినార్'అనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మహిళలు భౌతిక మరియు మానసిక ఆరోగ్యం పట్ల ఎలాంటి శ్రద్ధ తీసుకోవాలో చర్చించడానికి ప్రముఖులు డా. బొక్క లక్ష్మీ అనన్య (ఎంబిబిఎస్ గాంధీ మెడికల్ కాలేజ్), డా. సిద్ధంకి యాగ్నిక్ రెడ్డి (ప్రతిమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) కళాశాలకు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు డా. జి. భాస్కర్ రావు మాట్లాడుతూ'విద్యార్థినులు ఆరోగ్యం పట్ల ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలని, కళాశాలకు వచ్చిన ప్రముఖుల సలహాలు సూచనలు పాటించి వాటి ప్రాముఖ్యతను గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి.గోవిందరావు, అర్థశాస్త్ర అధ్యాపకురాలు జి.భాగ్యలక్ష్మి విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎంపీ రఘునందన్‌రావును పరామర్శించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్‌గౌడ్

మన తెలంగాణ/సంగారెడ్డి: మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు గత కొన్ని రోజుల క్రితం కాలుకు శస్త్ర చికిత్స చేయించుకోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ శనివారం ఎంపీ రఘునందన్‌రావు నివాసానికి వెళ్లి వారిని మర్యాద పూర్వకంగా కలిసి పరామర్శించారు. ఆయనతోపాటు ఎస్టీ మోర్చా జిల్లా ప్రదాన కార్యదర్శి రాములు నాయక్, పట్టణ ప్రదాన కార్యదర్శి సంఘు సాని రాజు, మండల సీనియర్ నాయకులు నాగేష్‌గౌడ్, మహేందర్‌గౌడ్, నరేష్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

వయోజన విద్య, ఓపెన్ స్కూల్ నమోదు పెంచాలి

- జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి

మన తెలంగాణ/సిద్దిపేట టౌన్: సిద్దిపేట జిల్లలో వయోజన విద్య ఓపెన్ స్కూల్ ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ నమోదు పెంచాలని జిల్లా విద్యాధికారి ఈ.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం ఉల్లాస్ టాస్ రాష్ట్ర బృందం జిల్లాలో పర్యటించి వారితో సమావేశమైన సందర్భంగా మండల విద్యాధికారుల సమావేశంలో ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు సంబంధించిన ప్రాస్పెక్టస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అర్హత కలిగిన డిఆర్‌డిఏ, ప్రధానోపాధ్యాయుల సహకారంతో ఉల్లాస్, టాస్ నమోదు టార్గెట్లను పూర్తి చేయాలని తెలిపారు. ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు 11 తేదీ వరకు గడవు ఉన్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వయోజన విద్య డిడి వెంకట్ రెడ్డి స్వామి , ఏఎంఓ భాస్కర్ , ఏసిజిఈ లక్ష్మ య్య , రాష్ట్ర బృందం సభ్యులు విజయకృష్ణ , శివకృష్ణ , ఖాదీర్ అన్ని మండలాల విద్యాధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి

- టిపిటిఎఫ్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి డిమాండ్

మన తెలంగాణ/సిద్దిపేట అర్బన్: విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ పోస్టులను సర్దుబాటు చేయాలని టిపిటిఎఫ్ అధ్యక్షులు జి. తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా శాఖ శనివారం ఉపాధ్యాయ భవన్లో జిల్లా అధ్యక్షులు సి హెచ్. విజయేందర్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులను విద్యార్థుల సంఖ్యకు అనుగునంగా సర్దుబాటు చేయాలని, విద్యార్థులు అధికంగా ఉన్న పాఠశాలల్లో సరిపోను పద్యాలు లేనందున తీవ్రంగా నష్టపోతున్నా యని,బడిబాటలో విద్యార్థులు అధిక సంఖ్యలో చేరిన పాఠశాలను విద్యాశాఖ గుర్తించాలన్నారు .విద్యా శాఖలో పర్యవేక్షణ అధికారులు ఎంఈఓ లకు మాత్రమే ఉండాలని, ఉపాధ్యాయుల ద్వారా పర్యవేక్షణ చేయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు నాలుగు నెలల నుండి వేతనాలు, బిల్లులు అందడం లేదని వెంటనే బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు .నాలుగు నెలల నుండి స్కాచెంజర్ల వేతనాలు రావడం లేదని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు .కొత్తగా ప్రాథమిక పాఠశాలలో యూకేజీ నుండి ప్రారంభమైన వాటికి పర్మిషన్ ఇవ్వాలని కోరారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక తరగతి గది నిర్మించాలని, తరగతికి ఒక ఉపాధ్యాయుని కేటాయించాలని, ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు తెలుగు హిందీ, వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి రాజయ్య మాట్లాడుతూ 2023 నుండి రావాల్సిన పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని ,పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను విడుదల చేయాలని, మెడికల్ బిల్లులు, జిపిఎఫ్ డబ్బులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నరేందర్ జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ ,రామ్ రెడ్డి ,పాపిరెడ్డి, నరసింహారెడ్డి ,శివాజీ మల్లేశం ,సత్య కృష్ణ, శ్రీనివాస్ ,రాములు ,అజీజ్ ,రాష్ట్ర కౌన్సిలర్ లు రాజులు ,జమీర్ మోహియోద్దీన్, రామస్వామి ,మండల నాయకులు కృష్ణ ,శ్రీనివాస్, రామచంద్రం ,హరికృష్ణ, సుధాకర్ రెడ్డి ,శ్రీధర్, బాల రాజు ,కనకయ్య, రామకృష్ణ, సుధాకర్, ఎల్లం, రాజు, నాగరాజు, విద్యాసాగర్ ,నరసయ్య, దేవ ఋషి ,రవీందర్ రెడ్డి, నర్సింహులు, సత్తయ్య, రాజసింహ పాల్గొన్నారు.

పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

మన తెలంగాణ/జహీరాబాద్: జహీరాబాద్ మండలం కొత్తూర్ బి. గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి మాతృమూర్తి స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు గ్రామానికి చేరుకొని పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యేతో పాటుగా మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, యువ నాయకులు మిథున్‌రాజ్, చిన్నరెడ్డి, దీపక్, శ్రీకాంత్, పాండునాథ్, విజయ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

మన తెలంగాణ/చేర్యాల: పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం రోజున చేర్యాల కొత్త బస్టాండ్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి తాహసిల్దారు దిలీప్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాడూరి భరత్ మాట్లాడుతూ గతంలో అధికారం లో ఉన్న బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం వహించిందని, నేడు అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం పై చదువులకు విద్యార్థులను విద్యను అభ్యసించకుండా చదువుకు దూరం చేస్తుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న రూ. 8200 వేయిల కోట్లు విడుదల చేయలనీ , లేని పక్షంలో జిల్లా కలెక్టరేట్ ల ముందు దీక్షలకు కూర్చుంటమని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు లెనిన్ ,రాజ్, సాయి ,రమ్య ,జ్యోతి, రాకేష్ ,అఖిల్ ,నదేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయాని కాంగ్రెస్

- సిఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చింది ఎంత.. ఎగొట్టింది ఎంతో చెప్పాలి
- ఎకరాకు ఒకే యూరియా సంచి అని షరతులు విధించడం తగదు
- బిఆర్ఎస్ మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ కోల రమేష్ గౌడ్

మన తెలంగాణ/చేర్యాల: పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం రోజున చేర్యాల కొత్త బస్టాండ్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి తాహసిల్దారు దిలీప్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాడూరి భరత్ మాట్లాడుతూ గతంలో అధికారం లో ఉన్న బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం వహించిందని, నేడు అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం పై చదువులకు విద్యార్థులను విద్యను అభ్యసించకుండా చదువుకు దూరం చేస్తుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న రూ. 8200 వేయిల కోట్లు విడుదల చేయలనీ , లేని పక్షంలో జిల్లా కలెక్టరేట్ ల ముందు దీక్షలకు కూర్చుంటమని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు లెనిన్ ,రాజ్, సాయి ,రమ్య ,జ్యోతి, రాకేష్ ,అఖిల్ ,నదేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

మన తెలంగాణ/సిద్దిపేటఅర్బన్ (నంగునూర్): ప్రజా ప్రభుత్వం అని ప్రగల్భాలు పలికే కాంగ్రెస్ గవర్నమెంట్ అమలు కానీ హామీలను ఇచ్చి ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేక పోతుందని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు బిఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడారు. వాన కాలం సీజన్ మొదలై రెండు మాసాలు పూర్తి కావస్తున్నా ఇప్పటివరకు రైతులకు ఎరువులను, విత్తనాలను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని వారు ఆరోపణలు చేశారు. ఈ ప్రాంతంలో రైతులకు వానాకాలం సీజన్ కు సంబంధించి ఎంత మేర ఎరువులు, విత్తనాలు అవసరమో సంబంధిత మంత్రులు అంచనాలు వేయకుండా కాలయాపన చేస్తూ గుడ్డి ఎద్దు చేనులో పడిన చందంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఎద్దేవా చేశారు. సిఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చింది ఎంత.. ఎగొట్టింది ఎంతో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఎరువుల కొరత, విత్తనాల కొరతతో రైతులు ఆగమాగం అవుతున్నారని చెప్పారు. ఒక ఎకరాకు ఒకే యూరియా అందిస్తామని షరతులు విధించడం తగదని, గతంలో అందించిన విధంగానే రైతులకు సరిపడా యూరియాను అందజేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, సిఎం రేవంత్ రెడ్డిపై సవాల్ విసరగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ భవన్‌కు వచ్చి బట్టలు విప్పి చూపిస్తానని మాట్లాడడం సరైన విధానం కాదని మండిపడ్డారు. హరీష్ రావు విసిరిన సవాల్‌కు ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడిన విధానానికి ఎక్కడైనా పొంతన ఉందా అని ప్రశ్నించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ గవర్నమెంట్ కు చూపించేది చాలా ఉందని అన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి ఏదైనా చూపించుకునేది ఉంటే తమ పార్లమెంటు పరిధిలో చూపించుకొమ్మని, ప్రతిపక్ష నాయకులు అడిగినా ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా బురద జల్లే ప్రయత్నం కాంగ్రెస్ వాళ్ళు మానుకోవాలని సూచించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రతిపక్ష నాయకులు అడిగినా ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా వంకర మాటలు మాట్లాడడం మానుకోవాలని చామల కిరణ్ కుమార్ రెడ్డికి హెచ్చరించారు. రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలు అందించే సోయి లేని కాంగ్రెస్ గవర్నమెంట్ ఇది రైతు ప్రభుత్వం, రైతుల సంక్షేమం కోసం పని చేస్తున్నామని చెప్పుకుంటూ మరో పక్క కాంగ్రెస్ గవర్నమెంట్ రైతుల ఉసురు పోసుకుంటుందని అన్నారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని అన్నారు. నేడు కాంగ్రెస్ పాలనలో అనేక మంది రైతులు ఆత్మహత్యలు పాల్పడడం జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ వస్తే మార్పు అన్నారు.. మార్పు అంటే రైతుల ఉసురు పోసుకోవడమేనా అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు కిష్టారెడ్డి, సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య, సంగు పురేందర్, బెదురు తిరుపతి, మహేందర్ గౌడ్, రంగు రాజు గౌడ్, ఉల్లి చిన్నమల్లయ్య, మల్లేశం, రహీం పాషా, ఆజీద్, నాయకులు పాల్గొన్నారు.

అటవీ, రెవెన్యూ భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశం

మన తెలంగాణ/మెదక్ ప్రతినిధి: అటవీ, రెవెన్యూ భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులకు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ నగేష్, డీఎఫ్ఓ జోజి, ఆర్డీవోలు రమాదేవి,మహిపాల్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, సంబంధిత తహశీల్దార్లతో టెలికాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి ఫారెస్ట్ రెవెన్యూ భూ సమస్యలపై చర్చించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అటవీ రెవెన్యూ రికార్డులఫ్రకారంభూ సమస్యలను రికాన్సిలేషన్ చేసి తక్షణచర్యలు తీసుకోవాలని అదికారులకు ఆదేశించారు. అటవీ భూములు, రెవెన్యూ భూములకు సంబందించి అధికారులు జాయింట్ తనిఖీ చేసి రిపోర్ట్ ఇవ్వాలన్నారు. మండలాల వా రీగా అసైన్మెంట్ రిజిస్టర్ వెరిపై చేసిపూర్తిస్థాయిలో తనిఖీ చేసిరిపోర్ట్ ఇవ్వాలని అదికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మండలాలవ ఆరీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఏడీ సర్వే ల్యాండ్, ఫారెస్ట్‌రేంజ్ అధికారులు, తహశీల్దార్లు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు విఠలేశ్వర ఆలయం ముస్తాబు

- నేటి నుంచి ఉత్సవాలు ప్రారంభం



మన తెలంగాణ/పెద్దశంకరంపేట: స్వస్తి శ్రీ విశ్వావసునామ సంవత్సరం ఆషాడశుద్ధ తొలి ఏకాదశి ఈనెల 8నుంచి జూలై 10 వరకు విఠలేశ్వర ఆలయంలో ఆషాఢమాస ఉత్సవాలునిర్వహిస్తున్నట్లు విఠలేశ్వర దేవస్థానం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా విఠలేశ్వర కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలకు విఠలేశ్వర ఆలయాన్ని అందంగా ముస్తాబు చేస్తున్నారు. ఈనెల 8న తొలి ఏకాదశి సందర్భంగా రుక్మిణి విఠలేశ్వర స్వామికి అభిషేకాలు, సాయంత్రం పల్లకీసేవ జరపనున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈనెల 7న స్వామివారికి అభిషేకాలు, హవనం, ఎదుర్కోలు, జూలై 8న ఉదయం 10:30 నిమిషాలకు రుక్మిణి విఠలేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం, అన్నదానం,సాయంత్రం పల్లకీసేవ ఊరేగింపు నిర్వహిస్తామన్నారు. జూలై 9న అభిషేకాలు భజనలు, సామూహిక కుంకుమార్చనలు, పల్లకీసేవ రథోత్సవం, పల్లకీసేవ, జూలై 10న సామూహిక కుంకుమార్చనలు, గోపాల కాలువలు, పల్లకీసేవ తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులందరు అదిక సంఖ్యలో తరలివచ్చి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

నర్సారెడ్డిని విమర్శించే నైతిక హక్కు బిజెపి నాయకులకు లేదు

*** ఆ పార్టీ నేత ఎంపిగా ఉండి గజ్వేల్‌కు ఏమి చేశారో చెప్పాలి**

*** మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సర్దార్ ఖాన్**

మన తెలంగాణ/గజ్వేల్ : జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిపై అసత్య ప్రచారం చేస్తే సహించేది లేదని గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ అన్నారు. ఆదివారం గజ్వేల్‌లో కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ నిత్యం ప్రజాకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఏ అర్హతతో అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కొబ్బరి కాయలు కొడుతున్నారని బిజెపి నాయకులు అర్థం లేని మాటలు అనడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. బిజెపి నేత ఎంపిగా ఉండి గజ్వేల్ కు ఏమి చేశారో చెప్పాలని, దమ్ముంటే ఎంపిని గజ్వేల్ లో పర్యటింపజేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిని విమర్శించే నైతిక హక్కు బిజెపి నాయకులకు లేదని , మళ్లీ నర్సారెడ్డిపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

చేగుంటలో అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలు

మన తెలంగాణ/చేగుంట: అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా చేగుంట మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయం వద్ద సోసైటీ చైర్మన్ బొనగిరి బాగులు సంఘ సభ్యులతో కలిసి సహకార జండాను ఎగరవేసి మొక్కలు నాటారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రైతులకు న్యాయం జరగాలన్నా సహకార సంఘాల ద్వారానే జరుగుతుందని రైతుల కోసమే సహకార సంఘాలు ఉన్నాయని వాటిని రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు. అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా రైతు లకు, సహకా సంఘ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట సొసైటీ చైర్మన్ బోనగిరి బాగులు, వైస్ చైర్మన్ రాములు, సోసైటీ డైరక్టర్లు అయిత రఘురాములు,స్వర్గం సిద్ధిరాములు, వడ్ల మోహన్, రమేశ్, అరిగె సత్యనారాయణ, సీఈఓ సందీప్, సిబ్బంది లక్ష్మణ్, విష్ణు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేపై బూత్ స్థాయి అధికారులకు శిక్షణ

మన తెలంగాణ/అక్కన్నపేట : ఇంటింటి సర్వేపై బూత్ స్థాయి అధికారులు అవగాహన కలిగి ఉండాలని అక్కన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మాస్టర్ ట్రైనర్స్ మహమ్మద్ రజాక్, బోడ ప్రభాకర్ రెడ్డి, గుగులోతు శంకర్ లు మండలంలోని అన్ని బూతు స్థాయి అధికారులకు శనివారం శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ తరగతులలో భాగంగా బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి ఐదు రకాలైనా ఫోరం6, ఫోరం6ఏ, ఫోరం6బి, ఫోరం7, ఫోరం8 ఎలా నింపాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఐదు రకాల ఫోరంలలో కొత్త ఓటరు నమోదు, విదేశీలో ఉన్న వారి ఓటు హక్కు నమోదు, ఓటర్ కార్డ్ ఆధార్ లింక్, మరణించిన లేక వేరే ప్రాంతమునకు వెళ్లిన వారి ఓటు హక్కును తొలగించడం, గుర్తింపు కార్డులో ఏదైనా సవరణలు వంటి వాటిపై బూతు స్థాయి అధికారులకు వ్రాతపూర్వకంగా శిక్షణానందించడం జరుగుతుందన్నారు. ప్రతి బూత్ స్థాయి అధికారికి ఫోరంలను నింపించి పూర్తిస్థాయిలో అర్థమయ్యే విధంగా ద్రామాను వేయించడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా వచ్చే 30 ప్రశ్నల పత్రాన్ని ప్రతి బూత్ స్థాయి అధికారితో నింపించి శిక్షణను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ 4 రోజుల శిక్షణలో ఎవరైనా తప్పులు, శిక్షణ తరగతులకు హాజరై కాకపోయినా సైదాపూర్, ఎల్కతుర్తి మండలాలలో జరిగే శిక్షణ తరగతులు పాల్గొనాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనంతరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా పాటించాలి

*** గురుకుల పాఠశాలలను సందర్శించిన కలెక్టర్ హైమావతి**

మన తెలంగాణ/కొండపాక : గురుకులాల్లో విద్యార్థులకు అందించే ఆహారం కామన్ డైట్ మెనూ ను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆయా గురుకులాల సిబ్బందికి ఆదేశించారు.శనివారం కొండపాక మండలంలోని దుద్దెడ గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా పరిశీలించారు.అనంతరం కొండపాక మండల కేంద్రంలోని పాత మెదక్ ఇంజనీరింగ్ కళాశాలలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బిసి బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను పరిశీలించారు. కామన్ డైట్ మెనూ ను తప్పనిసరిగా పాటించాలని విద్యార్థులకు క్రమశిక్షణ ముఖ్యమని ప్రిన్సిపల్ నీ ఆదేశించారు.ఆ తర్వత కొండపాక మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాలలో జిల్లా కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థుల తో మాట్లాడుతూ ఆహారం బాగుందా బాగా చదవండి అని తెలిపారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. బాలికలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్ కు సూచించారు. ఇలా ఆకస్మికంగా తనిఖీకి వస్తానని మీతో కలిసి భోజనం చేస్తానని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా గురుకులా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

2,938 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు

- **రైతు భరోసా కింద రైతుల భాతాలలో రూ. 9 వేల కోట్లు జమ**
- **పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల వర్తింపు**
- **మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి**

మన తెలంగాణ/వర్గల్: పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమ పథకాలు వర్తింపజేస్తుండగా, అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తున్నట్లు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వర్గల్, తునికి ఖల్సా, మినాజి పేట, జబ్బాపూర్, శేరిపల్లి గ్రామాలలో లబ్ధిదారులతో కలిసి ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజక వర్గానికి 3 వేల ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటికే అర్హులైన 2938 మంది లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. మరిన్ని ఇండ్లు మంజూరీకి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉండగా, ప్రజా పాలనలో పేదలు సంతోషంగా ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాలను రైతులు, మహిళలు, యువత, పేదల చెంతకు చేర్చుతూ వారి కళ్ళల్లో ఆనందం చూస్తున్నట్లు చెప్పారు. దివంగత ప్రధాని ఇందిరమ్మ పేదలకు ఇండ్లను అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోగా, పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కేవలం తొమ్మిది రోజుల్లో రూ 9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాలలో జమ ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. పేదల ఆరోగ్యాన్ని పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ 10 లక్షలకు పెంచి కార్పొరేట్ వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వానికి భిన్నంగా సీఎం రేవంత్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఇప్పటికే రూ 900 కోట్లను మంజూరి చేయగా, ఇచ్చిన హామీ మేరకు రైతులు పండించిన సన్నధాన్యానికి రూ 500 బోనస్ జమ చేస్తున్నట్లు చెప్పారు. పేదల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో లక్షా 86 వేల గృహాలకు 200 ల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తుండగా, లక్షా 79 వేల గృహాలకు రూ 500 లకే వంట గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. సొంత ఇంటి కల నెరవేరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు రుణపడి ఉండాలని, ఆరు నెలల్లో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసి పండగ వాతావరణంలో గృహప్రవేశాలు చేసుకోవాలని కోరారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ శ్రీనివాస్, నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు విజయ మోహన్, ప్రభాకర్ గుప్త, మాజీ జెడ్పిటిసి ప్రభుదాస్ గౌడ్, మాజీ ఎంపీపీ విద్యాకుమార్, మండల పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సాయి గౌడ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నేతలు గోపాల్ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్, ప్రవీణ్ గౌడ్, రామచంద్రం, భూమయ్య, శంబయ్య, కుమార్, రవి, కొండల్ రెడ్డి, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో సమస్యల సత్వర పరిష్కారం

- తహశీల్దార్ దశరథ్‌కు ప్రజల కృతజ్ఞతలు

మన తెలంగాణ/జహీరాబాద్: జహీరాబాద్ తహశీల్దార్ కార్యాలయం పరజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తుంది. తహశీల్దార్ ధశరథ్ నాయకత్వంలో కార్యాలయం ప్రజల వద్దకు స్వయంగా చేరుకొని వారి సమస్యలను వినడం, తక్షణ స్పందనతో పరిష్కారాలు అందిస్తూ ప్రశంసలు అందుకుంటుంది. భూ సంబందిత సమస్యలు, రెవెన్యూ రికార్డుల సవరణ, ధృవీకరణపత్రాలు వంటి అంశాలపై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తహశీల్దార్ దశరథ్ సమర్థవంతంగా పరిష్కరిస్తున్నారు. స్థానిక ప్రజలుతమ సమస్యలను తీర్చడంలో తహశీల్దార్ చూపిస్తున్న చొరవ సత్వర స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు. తహశీల్దార్ దశరథ్ మా సమస్యలను ఓపికగా విని వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. ఇంత త్వరగా సమస్యలు పరిష్కారం అవుతాయని ఊహించలేదని స్థానిక రైతులు తెలిపారు. మా భూ రికార్డుల సమస్యను కొద్ది రోజుల్లోనే పరిష్కరించారు. ఇలాంటి అధికారులు ఉంటే ప్రజలకు ఎంతో ఊరటగా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు. తహశీల్దార్ దశరథ్ మాట్లాడుతూ... ప్రజల సమస్యలను పరిష్కరించడమే మా ప్రధాన లక్ష్యం. పారదర్శకత, సమర్థతతో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించడానికి మా బృందం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. జహీరాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో సమస్యల సత్వర పరిష్కారం తహశీల్దార్ దశరథ్‌కు ప్రజల కృతజ్ఞతలు తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఇతర సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు సేవలను మరింత సులభతరం చేసేందుకు కార్యాలయం చర్యలు చేపడుతుంది. ఈ సేవలు జహీరాబాద్‌లో రెవెన్యూ శాఖ పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చాకరిమెట్లలో ఆంజనేయస్వామికి మొక్కులు చెల్లించుకున్న భక్తజనం

మన తెలంగాణ/శివ్వంపేట: శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్కుల గ్రామ పంచాయతీ పరిధిలో వెలిసిన చాకరిమెట్ల శ్రీ సహకార స్వయంభు ఆంజనేయ స్వామి ఆలయనికి శనివారం భారీ సంఖ్యలో భక్తులు రావడంతో శ్రీ ఆంజనేయస్వామి దర్శన నిమిత్తం రాగ ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ, ప్రధాన అర్చకులు దేవదత్త శర్మ అర్చకుల ఆధ్వర్యంలో స్వామి వారి సన్నిధిలో వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అండజేశారు. ఆలయ సమీపంలో గల శ్రీ సీతారామచంద్రుల ఆలయాన్ని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీసత్యనారాయణ స్వామి వ్రత మండపంలో పెద్దఎత్తున భక్తులు ఉదయం నుండే భారీగా భక్తులు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రభురాజా శర్మ, శ్రీవత్సవశర్మ, ప్రసాద్ శర్మ, శ్రీ హర్ష శర్మ, చరణ్ శర్మ, సిబ్బంది రామకృష్ణ భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయురాలికి డాక్టరేట్

మన తెలంగాణ/మెదక్ టౌన్: మెదక్ పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సిహెచ్ స్రవంతి ఉస్మానియా యూనివర్సిటి నుంచి డాక్టరేట్‌ను పొందారు. ఉస్మానియా యూనివర్సిటిలోని ఆర్ట్స్ కాలేజీలో హింది విభాగంలో ప్రొపెసర్ డా. ధరంపాల్ పీహాల్ పర్యవేక్షణలో అంతిమ్ దశక్ కే దళిత్ కథ సాహిత్య్ మే వైచారిక్ సంఘర్ష్ అనే అంశంపై పరిశోదన పూర్తి చేసినందుకుగాను ఓయూ నుంచి డాక్టరేట్ పొందారు. డా. సిహెచ్ స్రవంతి ప్రస్తుతం మెదక్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. తన పరిశోదనకు సహకరించిన డా. దరంపాల్ పీహాల్, ఉస్మానియా విశ్వవిద్యాలయం హెచ్ఓడి డా. మాయాదేవి, ప్రొపెసర్ సంగీత వ్యాస్, ఓయూ అద్యాపకులకు డా. స్రవంతి కృతజ్ఞతలు తెలిపారు.

బీసీలకు పెనుముప్ప ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు

- పుస్తకాలను ఆవిష్కరించిన బీసీ నాయకులు

మన తెలంగాణ/జహీరాబాద్: జహీరాబాద్ నియోజకవర్గం తీన్మార్ మల్లన్న టీమ్, బీసీ నాయకుల ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న రాసిన బీసీలకు పెనుముప్పు ఈ డబ్ల్యుయస్ రిజర్వేషన్ల శాసనమండలిలో ప్రజాగొంతుక అనేక పుస్తకాలనుశనివారం పద్మశాలిభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల కోట వల్ల విద్యా, ప్రభుత్వ రంగాల్లో బీసీ బిడ్డలకు జరుగుతున్న అన్యాయాన్ని రిజర్వేషన్ వల్ల కలిగే నష్టాలు వివరిస్తూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాసిన పుస్తకంలో చాలా విషయాలు వాస్తవాలుగా ఉన్నాయని వారు రాసిన పుస్తకం ప్రజల్లో చైతన్యం తెచ్చేలా ఉందన్నారు. అన్ని రంగాల్లో బీసీలకు జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు వారు తమ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం జహీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ నర్సింహా, హనుమంత్, బీసీ నాయకులు డా. పెద్దగొల్ల నారాయణ, బీసీ తాలుకా కోర్ కమిటీ సభ్యులు కె. నర్సింలు ముదిరాజ్, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, బీసీ నాయకురాలు జ్యోతిపండాల్, అశోక్, శేఖర్, తాలుకా బీసీ కోర్ కమిటీ సభ్యులు విశ్వనాథ్ యాదవ్, యువ జర్నలిస్టు శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మన తెలంగాణ/చేగుంట: చేగుంట మండలం మక్కరాజిపేట గ్రామానికి చెందిన జింక రవి మరణించిన విషయం తెలుసుకున్న గ్రామ నికి చెందిన బీఆర్ఎస్ యువజన సీనియర్ నాయకులు యండి హవం మొహియుద్దీన్ జునేద్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సాయంగా 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఆయనతో పాటు గ్రామ పెద్దలు, మాజి వార్డు సభ్యులు, గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

వర్క్‌లోడ్‌పై ఐఎన్‌టియుసి ధర్నా

మన తెలంగాణ/కంది : ఎద్దుమైలారం ఓడిఎఫ్ కర్మాగారంలో వర్క్ లోడ్‌ను పెంచాలని డిమాండ్ చేస్తూ ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో శనివారం నాడు లంచ్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి జోగన్నగారి యాదగిరి మాట్లాడుతూ గతంలో ఈఆయుధ కర్మాగారంలో వర్క్‌లోడ్ సమృద్ధిగా ఉండేదని, కొన్ని సంవత్సరాలుగా సరయిన వర్క్ ఉండడం లేదని పేర్కొన్నారు. దీని వల్ల ఉత్పత్తిలో కర్మాగారం వెనుకబడిపోతున్నదని చెప్పారు. కార్మికులకు కూడా ఓవర్‌టైం వర్క్ ప్రయోజనాలు అందడం లేదని చెప్పారు. తమ యూనియన్ ఆధ్వర్యంలో అనేక సార్లు విన్నవించిన ప్పటికీ యాజమాన్యం వినిపించుకోవడం లేదని నాయకులు రవీందర్‌గౌడ్, మల్లికార్జున్‌రెడ్డి, లక్ష్మినారాయణ,నరేందర్‌రెడ్డి, అంకుష్‌శర్మ, వీరారెడ్డి, రాంచందర్,సురేష్ నాయక్,రవీంద్రనాయక్ పేర్కొన్నారు. దీనికి నిరసనగా ధర్నాను జరిపామని చెప్పారు. కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలంటే లెక్క లేకుండా పోయింది

- మాజీ జడ్పీటీసీ లక్ష్మీ బాయిరవీందర్‌నాయక్

మన తెలంగాణ/నారాయణఖేడ్: ఖేడ్ నియోజకవర్గంలోని ర్యాకల్, సిర్గాపూర్, మాసన్‌పల్లి సింగిల్ రోడ్డును గత ప్రభుత్వం డబుల్ రోడ్డుగా మార్చడం కోసం రూ.16కోట్ల నిధులు కేటాయించగా రోడ్డు కాంట్రాక్టర్ అట్టి పనులను నత్తనడకన కొనసాగిస్తున్నారని తాజా మాజీ జడ్పీటీసీ లక్ష్మీ బాయిరవీందర్‌నాయక్ అన్నారు. ఈ మార్గంలో ప్రమాదాలుజరగడం, ప్రజలు విపరీతమైన ఇబ్బందులు పడడం, ప్రాణాలు పోవడం జరిగిందన్నారు. గతంలో ఆర్డీఓ మరియు కలెక్టరేకు వినతిపత్రం కూడా సమర్పించడం జరిగిందన్నారు. అయినా అధికారుల్లో ఎలాంటి చలనం లేదన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం చర్యలు తీసుకొని పనులు చేపట్టి త్వరగా ఈ రోడ్డును పూర్తి చేయాలని విద్యాకమిటీ చైర్మన్ తిమ్మాపురం జ్ఞానేశ్వర్, పండరి, నెహ్రూ, పరిసర గ్రామ ప్రజలు కోరుతున్నారు. కాగా శనివారం మండల పరిధిలోని ర్యాకల్ సమీపంలో రోడ్డు కంకర తేలి గుంతలు పడిన కారణంగా కారు అదుపుతప్పి బోల్తా పడి పలువురికి గాయాలయ్యాయి.

మంద కృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తాం

- జిల్లా అధికార ప్రతినిధి సుంచు రమేష్

మన తెలంగాణ/తొగుట: మందకృష్ణ మదిగ అడుగుజాడల్లో నడుస్తామని సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి సుంచు రమేష్ అన్నారు. నివారం తొగుట మండల పరిధిలోని ఎమ్మార్పీఎస్.గ్రామ కమిటీలతో పాటు మండల కమిటీని నియమించడం జరిగింది. తెలిపారు. తొగుట మండల అధ్యక్షుడిగా మన్నే కనకరాజు. అధికార ప్రతినిధి నర్సింలు, ఉపాధ్యక్షుడిగాముంత ముత్యంపేట రాజును నియమించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ. మందకృష్ణ మాదిగ నేతృత్వం గత 30 సంవత్సరాలుగా ఏబీసీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తే ఇప్పుడు మొన్న సాధించుకోవడం జరిగిందన్నారు. వాటిని ప్రజలలో తీసుకపోవాలని చెప్పి మందకృష్ణ మాదిగ నూతన కమిటీలు వేయాలని గద్దెల నిర్మాణాలు చేయాలని జరిగింది దాంట్లో భాగంగా గ్రామ కమిటీలతో పాటు మండల కమిటీలు కూడా వేసుకోవడం జరిగింది గద్దెలో నిర్మాణాలు కూడా జరుగుతూనే కాబట్టి వీళ్ళందరి కూడా మా జిల్లా పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ సహకరించారన్నారు. ప్రతి గ్రామం నుండి కూడా నూతనంగా ఎన్నికైన ప్రతి ఒక్కరు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు గంట రవీందర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

మన తెలంగాణ/సర్సాపూర్: ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్ అన్నారు. శనివారం సర్సాపూర్ మున్సిపాలిటీ పరిదిలోని హన్మంతపూర్ 1వ వార్డులో ప్రభుత్వం నుంచి మంజూరైన ఇండ్లకు రాజు యాదవ్ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎద్దు మల్లేష్ యాదవ్, కుమ్మరి సురేష్, కృపాచారి, ఉమర్, వీరేశం, నర్సింలు, సుదీప్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

త్రిబుల్ ఐటీకి వడియారం విద్యార్థి ఎంపిక

మన తెలంగాణ/చేగుంట: చేగుంట మండలం వడియారం ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివిన పున్నం శ్రీనిజ బాసర త్రిబుల్ ఐటికి ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లీలావతి తెలిపారు. పాఠశాలలో చదివిన శ్రీనిజ 10వ తరగతిలో 550మార్కులు సాధించి బాసర త్రిబుల్ ఐటి కి ఎంపైనందున పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనిజకు అభినందనలు తెలిపారు.

టెన్షన్‌లో సమస్య ఎలా పరిష్కరించుకోవాలో ఆటలు నేర్పిస్తాయి

– జిల్లా కలెక్టర్ హైమావతి వ్యాఖ్య

మన తెలంగాణ/తొగుట: తల్లిదండ్రులకు దూరంగా ఉన్నామని బాధపడవద్దని జిల్లా కలెక్టర్ హైమావతి విద్యార్థులకు సూచించారు. దుబ్బాక మండలం రామక్కపేట గ్రామ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల , జూనియర్ కళాశాలను , హబ్సిపూర్ గ్రామ పరిధిలో గల మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బిసి బాలుర గురుకుల పాఠశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులుతో మాట్లాడుతూ తల్లిదండ్రులకు దూరంగా ఉన్నామని బాధపడవద్దని తాను కూడా హాస్టల్ లో చదువుకుని వచ్చా అందరూ బాగా చదవాలిని అన్నారు. యోగ, కోకో చాలా ఆటలు బాగా ఆడాలని టెన్షన్ లో సమస్య ఎలా పరిష్కరించుకోవాలో ఆటలు నేర్పిస్తాయని మరి ఒక రోజు నైట్ డిన్నర్ సమయంలో వస్తానని విద్యార్థులకు తెలిపారు. బాలికలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుని బాధ్యత ప్రిన్సిపల్ , సిబ్బంది అని తెలిపారు. కామన్ డైట్ మెనూ తప్పని సరిగా పాటించాలని పప్పు చారు, బెండకాయ కూర ను పరీక్షించారు. నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలి. గురుకులని కావలసిన అన్ని మౌలిక వసతులు ప్రాధాన్యత ప్రకారం అందిస్తామని తెలిపారు. అనంతరం వనమహోత్సవం లో భాగంగా మైదానం లో మేపు మొక్కను నాటారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీని గెలిపించాలి

– పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్

మన తెలంగాణ/హుస్నాబాద్ : రానున్న జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల తోపాటు స్థానిక సంస్థల ఎన్నికలలో బిఎస్పి పార్టీని ప్రజలు ఆదరించి.. గెలిపించాలని నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. శనివారం పట్టణంలోని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో అవకతవకలు జరగాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భూకబ్జాలు పెరిగాయన్నారు. అస్సైన్డ్ భూములు, ప్రభుత్వ భూములు కాంగ్రెస్ పార్టీ నాయకుల అన్నదండలతో కొంతమంది నాయకులు అమాయక ప్రజలకు నోటరీ ద్వారా అమ్మారని.. రిజిస్ట్రేషన్ కాకుండా.. లోన్ లు రాకుండా ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీఎస్పీ పార్టీకి అధికారం ఇస్తే అవినీతిపై విచారణ జరిపి బాధ్యులను శిక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎలగందుల శంకర్, పార్టీ అధ్యక్షులు వేల్పుల రాజు, జేరిపోతుల జనార్ధన్, ఖాతా శ్రీకాంత్, పొన్నాల స్వామి, జేరిపోతుల రాజు, విక్రం, మొగిలి పాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

* ఆరు నెలల్లో గృహాల నిర్మాణం పూర్తి చేయాలి
* పండుగ వాతావరణంలో గృహ ప్రవేశాలు చేపట్టాలి
* జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి

మన తెలంగాణ/గజ్వేల్ : ప్రజాహితం కోరుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 6, 7 వార్డులలో లబ్ధిదారులతో కలిసి ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గానికి 3 వేల ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటికే అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేసినట్లు తెలిపారు. అవసరం మేరకు మరిన్ని ఇండ్ల మంజూరికి సిఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా సొంత ఇంటి కల నెరవేరుస్తున్న సిఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు రుణపడి ఉండాలని కోరారు. ఆరు నెలల్లో ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి పండుగ వాతావరణంలో గృహ ప్రవేశాలు చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుభేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మొసగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నక్క రేగొండ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సేవలో వ్యవసాయ సహకార సంఘం

– పీఏసీఎస్ ఛైర్మన్ మాచునూరి రాజు యాదవ్

మన తెలంగాణ/నర్సాపూర్: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని పీఏసీఎస్‌చైర్మన్ మాచునూరి రాజు యాదవ్‌అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వార్షోత్సవాల సందర్భంగా శనివారం చైర్మన్ రాజు యాదవ్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించి అనంతరం సోసైటీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులుపండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంతోపాటు రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకే ఎరువులను విక్రయించడం జరుగుతుందన్నారు. సహకార సంఘం సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, డైరెక్టర్లు కమ్మరి కృపాచారి, రవిగౌడ్, రూప్ల నాయక్, కమ్మరిమమత, జెర్య నాయక్, సీతఒ వెంకటస్వామిగౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వికసించిన బ్రహ్మకమలానికి ప్రత్యేక పూజలు

మన తెలంగాణ /నిజాంపేట్: మండల కేంద్రమైన నిజాంపేట్‌లోని హట్కరి కమలాబాయి రామచందర్ రావు ఇంట్లో మూడేళ్ల క్రితం బ్రహ్మ కమలం చెట్టు పెట్టారు. కాగా శుక్రవారం రాత్రి 12గంటలకు బ్రహ్మ కమలం పువ్వు వికసించి సుగంధమైన వాసనలు వెదజలడంతో కుటుంబ సభ్యులతో పాటుగా చుట్టు పక్కల ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏ ఇంట్లో అయితే పుష్పం పూసిందో ఆ ఇంట్లో శుభ పరిణామాలు జరుగుతాయని, వారు అదృష్టవంతులు అని కుటుంబ సభ్యులు అన్నారు. కాగా కమలం పువ్వు ప్రత్యేకత ఏటంటే రాత్రి 12గంటలకు పూసి ఉదయం 6గంటలలోపు ముడుచుకుంటుంది. ఒకసారి మాత్రమే పూసే పువ్వుకు చుట్టు పక్కల ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

గజ్వేల్ అభివృద్ధిపై బిఆర్ఎస్‌కు చిత్తశుద్ధి లేదు

- అసంపూర్తి పనులకు గులాబీ నాయకుల అసమర్థతే కారణం
- సిద్దిపేట అభివృద్ధితో పోలిస్తే గజ్వేల్ అభివృద్ధి శూన్యం
- చిల్లర రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ గజ్వేల్ కారు పార్టీ నాయకులు
- బిజెపి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్

మన తెలంగాణ/గజ్వేల్ : ప్రజాధనంతో నిర్మించిన గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌ను బిఆర్ఎస్ పార్టీ వ్యవహారాలకు వాడుకోవటాన్ని బిజెపి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ అన్నారు. శనివారం దేవులపల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్ కుమార్, బిజెపి నాయకులు మామిళ్ల నాగు ముదిరాజ్ తదితరులు గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ప్రజాధనంతో నిర్మాణమై కేవలం బిఆర్ఎస్ పార్టీ వ్యవహారాలకు వాడుకోవడాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తూ శుక్రవారం రోజు ఆర్డీఓకు వినతి పత్రం అందించి క్యాంపు ఆఫీస్ ఎదురుగా ప్రెస్ మీట్ నిర్వహిస్తే కొంత మంది స్థానిక బిఆర్ఎస్ నాయకులు మాపై చేసిన అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. చిల్లర మాటలకు కేరాఫ్ అడ్రస్‌గా బిఆర్ఎస్ నాయకులు మారారని, గజ్వేల్ లో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులకు స్థానిక బిఆర్ఎస్ నాయకుల అసమర్థత, చేతగాని తనంగా అభివర్ణించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి హరీశ్ రావు గజ్వేల్ నిధులను సిద్దిపేటకు తరలించుకపోతే స్థానిక బిఆర్ఎస్ నాయకులు నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరించారని మండిపడ్డారు. గజ్వేల్ లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు కనీసం నిధులు తెలేని అసమర్థ బిఆర్ఎస్ స్థానిక నాయకులు మాపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. 2014 లో ముఖ్యమంత్రి హోదాలో కేసిఆర్ ఇచ్చిన 5 వేల ఇండ్ల హామీతో మొదలైన మీ ఫెల్యూర్ ఇక్కడ వరకు కొనసాగుతూ వచ్చిందని దెప్పిపొడిచారు. ఆరు నెలల్లో ఆరుసార్లు డబుల్ బెడ్ రూమ్ అర్హులు , బాధితులు ధర్నా చేసినా మీరు ఎందుకు చర్యలు చేపట్టలేదని ప్రశ్నించారు. గజ్వేల్ పర్యటనకు వస్తున్న రాష్ట్ర మంత్రులను ముందు ధర్నా నిర్వహించాలని కోరారు. గతంలో అవినీతి ఆరోపణలు చేస్తూ మీ పార్టీ కౌన్సిలర్లు క్యాంపులు నిర్వహిస్తే గజ్వేల్ మున్సిపల్ అభివృద్ధి కుంటుపడుతుందని భారతీయ జనతా పార్టీ నిలదీసిందని గుర్తు చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో అనేక ప్రజా సమస్యలపై భారతీయ జనతా పార్టీ ముందుండి పోరాడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకట్ రెడ్డి, మన్నె శేఖర్, బిజెపి నాయకులు పంజాల రాజు గౌడ్, గజ్వేల్ పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు మైస విజయ్, మంద వెంకట్, బిజేవైయం నాయకులు గడియారం రాజేశ్వర చారి, రోహిత్, కొక్కొండ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

సాహితీ రాము ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

మన తెలంగాణ/సంగారెడ్డి : సామాజిక బాధ్యతను ముందుకు తీసుకెళ్తూ, సేవా దృక్పథంలో ముందంజ వేసిన సాహితీ హాస్పిటల్ డైరెక్టర్ రాము తన జన్మదినం సందర్భంగా శనివారం నాడు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పట్టణంలోని సాహితీ ఆస్పత్రి ఆవరణలో ఈ శిబిరాన్ని టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంతకిషన్, యువజన సంఘాల నాయకుడు వేణు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి వినూత్న సేవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సాహితీ రాముని అభినందించారు. శిబిరంలో యువతీ, యవకులు పెద్దఎత్తున పాల్గొని,100 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. అయ్యప్ప గురుస్వాములు, భక్తులు, మిత్రులు పాల్గొన్నారు.

బొల్లారం మున్సిపల్‌లో కొవ్వొత్తుల ర్యాలీ

మన తెలంగాణ/జిన్నారం : సంగారెడ్డి జిల్లా పాశమైలారం లో జరిగిన దుర్ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ బిజెపి పట్టణ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. శనివారం బొల్లారంలోని హనుమాన్ మందిరం నుంచి గాంధీ చౌరస్తా వరకు కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మృతులకు నివాళిగా శ్రద్ధాంజలి ఘటించారు. వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు వారికి మనోధైర్యాన్ని ఇవ్వాలని. మృత్యువాతకు గురైన వారికి శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, బొల్లారం యువకులు తదితరులున్నారు.

తెలంగాణ స్టేట్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీనివాస్ గుప్తా

మన తెలంగాణ/శివ్వంపేట: మెదక్ జిల్లాకి సంబంధించి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ 2025 సమావేశంలో తూప్రాన్ లో నిర్వహించగా దొంతి గ్రామానికి చెందిన చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్త తెలంగాణ స్టేట్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నుకోబడినందుకుగాను కొంగరి అనిల్ కుమార్, నేషనల్ ప్రెసిడెంట్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్, పుచ్చల రాంబాబు నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ చిగుళ్ళపల్లి శ్రీనివాస్ గుప్తా కి సన్మానం చేశారు. శాలువాతో సత్కరించి హ్యూమన్ రైట్స్ గురించి వివిధ అంశాలు తెలియజేయడం జరిగింది. అట్టడుగు వర్గాలకి ఏ విధంగా హ్యూమన్ రైట్స్ తరపున లా భాలు చేకూర్చాలో తెలియజేశారు. చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ, ఇకపై బీద ప్రజలకు మన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫడరేషన్ తరపున సహాయ సహకారాలు అందజేయాలని కోరుకున్నారు. అదే విధంగా దొంతి గ్రామానికి చెందిన బొడ్డు సుధాకర్ కి కూడా తూప్రాన్ జరిగినటువంటి సమావేశంలో నర్సాపూర్ కాన్స్టెన్సీ ప్రెసిడెంట్ గా ఎన్నుకొని శాలువాతో సత్కరించడం జరిగింది. ఇందులో తూప్రాన్ ఎంపీడీవో సతీష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం... భవిష్యత్తును కాపాడుకుందాం

* సిద్దిపేట త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్ హితవు

మన తెలంగాణ/కొండపాక : డ్రగ్స్ ను నిర్మూలించి, భవిష్యత్తును కాపాడుకుందాం అని సిద్దిపేట త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్ అన్నారు.శనివారం సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్, దుద్దెడ కబడ్డీ క్లబ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన, సిద్దిపేట హాఫ్ మారథాన్ అవగాహన కార్యక్రమాన్ని కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్ పాల్గొని రన్నింగ్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత గంజాయి లాంటి మత్తుపదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు నడుచుకోవాలని తెలిపారు.సమాజంలో ప్రభుత్వం నిషేధించిన మాదక ద్రవ్యాలు సమూలంగా నిర్మూలించటలో యువత, విద్యార్థులు, ప్రజలు పోలీసువారికి సహకరించుటలో కీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అరేపల్లి మహాదేవ్ గౌడ్, సిద్దిపేట రన్నింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజు, దుద్దెడ కబడ్డీ క్లబ్ అధ్యక్షులు పెద్దంకుల శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్ ,రోషిల్ కిషన్, తొగుట మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ మంచాల చిన్న శ్రీనివాస్, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.





హుస్నాబాద్ నియోజకవర్గం కేంద్రంలో ఎల్లమ్మ చెరువుతోపాటు మండల కేంద్రంలో పందిల్ల వాగు వంతెన నిర్మాణ పనులను స్థానిక అధికారులు ఆర్డిఓ,రెవిన్యూ జాతీయ రహదారి కాంట్రాక్టర్‌తో పాటు స్థానిక నాయకులతో కలిసి పనులను పరిశీలించి వర్షాకాలం మొదలవక ముందే పనులు వేగవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

– మన తెలంగాణ/హుస్నాబాద్

మాజీ ఎమ్మెల్యేని కలిసిన మోదుగుల శ్రీశైలం

మన తెలంగాణ /హత్నూర : నర్సాపూర్ మాజీ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డిని శనివారం టీపీసీసీ హత్నూర మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోదుగుల శ్రీశైలం మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మందలానికి ఆయ న నాయకత్వంలో ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఆయన త్వరగా కోలుకొని పూర్తి ఆరోగ్యంతో తిరిగి ప్రజా సేవకు రావాలని ఆకాంక్షించారు. వీరితోపాటు నాయకులు తదితరులు ఉన్నారు.

బాసర త్రిబుల్ ఐటీకి మిర్జాపూర్ విద్యార్థుల ఎంపిక

మన తెలంగాణ/న్యాల్‌కల్: పదవతరగతిలో ఉత్తమ మార్కులు సాధించి బాసర ఐఐఐటికి ఎంపికయ్యారు మిర్జాపూర్(ఎన్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు. గ్రామీణ ప్రాంతాల్లో ఉంటు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగావిని పదవతరగతిలో రాణించడమే కాకుండా ఐఐఐ టికి ఎంపిక కావడంతో విద్యార్థులను తల్లి దండ్రుల తో పాటు పా ఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్ తోపాటు ఉపాధ్యాయులు కూడ అభినందించారు. మండల పరిధిలోని మి ర్జాపూర్ చెందిన యం నవీన్, హద్నూర్ గ్రామానికి చెందిన మొమ్మద్ జెనేద్‌లు శుక్రవారం బాసర ఐఐఐటి వారు విడుదల ఫలితాలలో విద్యార్థులు ఇద్దరు ఎంపికైనట్లు తెలుసుకున్నారు. గ్రామస్థులు విద్యార్థులను అభినందించారు.

నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్‌కు ఘన సన్మానం

మన తెలంగాణ/గజ్వేల్: సిద్దిపేటజిల్లా గజ్వేల్ మండలం ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షుడు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ నాచారం దేవస్థానం డైరెక్టర్‌గా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా శనివారం గజ్వేల్‌లో జగ్గయ్యగారి శేఖర్‌ను యాదగిరి గుట్ట భువనగిరి జిల్లా కాచారం శ్రీరేణుక ఎల్లమ్మ దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు, ఆధ్యాత్మిక ధార్మిక పరిషత్ అధ్యక్షులు వాసవి ఉపాసకులు డాక్టర్ వంగపల్లి ఆంజయ్య స్వామి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గయ్యగారి శేఖర్ సేవలను గుర్తించి కాంగ్రెస్ , గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి నేతృత్వంలో నాచారం దేవస్థానం డైరెక్టర్‌గా జగ్గయ్యగారి శేఖర్‌కు అవకాశం ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఆ పదవికి వన్నె తెచ్చే విధంగా వారు కృషి చేస్తారని ఆకాంక్షించారు. వ్యాపార, రాజకీయ రంగంలో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న జగ్గయ్యగారి శేఖర్ రాబోవు కాలంలో మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించాలని కోరుకుంటూ మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

హాస్టల్ వాతావరణం క్రమశిక్షణ నేర్పిస్తుంది

– జిల్లా కలెక్టర్ హైమావతి

మన తెలంగాణ/తొగుట: హాస్టల్ వాతావరణం క్రమశిక్షణ నేర్పిస్తుందని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. తొగుట మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను ఆస్మికంగా తనిఖీ చేశారు. గురుకుల విద్యార్థులు కలెక్టర్ కి ఘన స్వాగతం పలికారు. విద్యార్థులను అభినందించారు. మిషన్ భగీరథ నీటి సరఫరా సరిగ్గా రావట్లేదని తాగు నీటికి సమస్య అధికంగా ఉందని సిబ్బంది తెలపగా మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.విద్యార్థులతో మాట్లాడుతూ భోజనం చేశారా ఏం పెట్టారు అని ఆరా తీశారు. బాగా చదువుకోవాలని ఆటలు బాగా ఆడాలని ఏదైనా ఆట ఆడితే పెద్ద పెద్ద టోర్నమెంట్ అదేవిదంగా స్కిల్స్ నీ పెంపొందించుకోవాలని నేను కూడా మీ లాగే హాస్టల్ లో ఉండి చదువుకుని ఈ స్థాయికి వచ్చానని హాస్టల్ వాతావరణం క్రమశిక్షణ నేర్పిస్తుందని సమయానుకూలంగా భోజనం చదువు అందిస్తారని స్వేచ్ఛగా చదువుకునేందుకు ఒక మంచి వేదిక అని విద్యార్థులకు తెలిపారు.

సత్తాచాటిన టిఆర్టియు యూనియన్

– ఐఎన్టీయూసీపై 119 ఓట్లతో గెలుపు

మన తెలంగాణ/జిన్నారం : బొల్లారం మున్సిపాలిటీ లోనిహార్డెక్స్ పరిశ్రమ యూనియన్ ఎన్నికల్లో ఐఎన్టిసిపై టిఆర్టియుసి 119 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. శనివారం పరిశ్రమ యూనియన్ ఎన్నికల్లో టిఆర్టియుసికి చెందిన నాయకులు వరప్రసాద్ రెడ్డి ప్రత్యర్థి ఐఎన్టియుసి అభ్యర్థి నరసింహారెడ్డి పై 119 ఓట్ల తో విజయం సాధించారు. ఎన్నికల్లో వరప్రసాద్ రెడ్డికి 337 ఓట్లు రాగా, నరసింహారెడ్డికి 218, బిఎంఎస్ కి 60 ఓట్లు వచ్చాయి. వరప్రసాద్ రెడ్డి విజయంతో కార్మికులు విజయోత్సవ సంబరాలు జరుపుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసమే టిఆర్టియుసి అహర్నిశలు పనిచేస్తుందని ఈ విజయం కార్మికులకు అంకితమన్నారు. ఈ కార్యక్రమంలో హార్డెక్స్ కంపెనీ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ,నాయకులు దినానాథ్, శ్రీమన్నారాయణ, రాజారామ్, జనరల్ సెక్రటరీ లక్కన్ సింగ్, కార్మిక నాయకులు ఉద్యానంద్, ధర్మేందర్ యాదవ్, ఉమాకాంత్ యాదవ్, తీవారీ తదితరులు పాల్గొన్నారు.